తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com | WWW.VAARTHA.COM | హైదరాబాద్ సిటీ | fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

29-1-2018 సోమవారం సంపుటి :23 సంచిక : 358 పేజీలు :16 వెల : 5.00

అందరూ ఆ 'అమ్మ'ల చెంతకే..


సమ్మక్క-సారలమ్మ ఆలయం వద్ద ఆదివారం క్రిక్కిరిసిన భక్తజన సందోహం

మేడారానికి వెల్లువెత్తిన భక్తజన సందోహం

భక్తులతో మాట్లాడుతూ కాలినడకన తిరుగుతూ, ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం కడియం ఆరా

ప్రతీ జాతరకు పెరుగుతున్న భక్తులు


మేడారంలోని జంపన్నవాగువద్ద కడియం శ్రీహరి తదితరులు

హైదరాబాద్ /మంగపేట, జనవరి 28, ప్రభాతవార్త: మేడారం జాతరలో ఆదివారం నాయకుల హడావిడి అంతా ఇంతా కాదు ఎక్కడ చూసినా టిఆర్‌ఎస్ నాయకులే కన్పించారు. భక్తులు సైతం మేడారానికి పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మేడారంలో భక్తులు కికి క్కిరిసిపోయారు. సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి బృంధం ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఛైర్మెన్‌లు అమ్మ వార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అక్కడి నుండి నేరుగా వివిఐపి పార్కింగ్ స్థలంలో కడియం శ్రీహరి ఇచ్చిన విందుకు హాజరయ్యారు. సాయంత్రం నాలుగుగంటలకు మేడారంలోని అధికారులతో పనులపై, భక్తులకు ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించారు. పనులు వెంటనే పూర్తి చేయాలని జాతర కేవలం రెండు రోజులు మాత్రమే ఉండటంతో పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని ఆధికారులపై కడియం మండిపడ్డారు. మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను చేస్తున్నారని, గతంలో ఎడ్లబండిపై వచ్చే ≫2

ప్రగతి పద్దులు షురూ



- బడ్జెట్ ప్రతిపాదనలపై కసరత్తుచేస్తున్న ముఖ్యమంత్రి
- సిఎం కెసిఆర్ మార్కు ఉండేలా ఆర్థిక శాఖ ప్రణాళిక
- కేంద్ర పన్నుల వాటాపై స్పష్టత కోసం ఎదురుచూపు
- వ్యవసాయ ప్రత్యేక బడ్జెట్ రూపకల్పనకు కసరత్తు
- నీటిపారుదల, బిసి సంక్షేమానికి కేటాయింపులు పెంపు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 28: వచ్చే 2018-19 ఆర్థిక సంవత్సర వార్సిక బడ్జెట్‌కు పూర్తి రూపం ఇచే ్చందుకు ఆర్థికశాఖ కసరత్తును వేగంచేసింది. మార్చి 12న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవు తున్ననేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనపై సమీక్షల వేగం పెరిగింది. అన్ని శాఖల నుంచి వచ్చిన బడ్జెట్ ప్రతిపాదనలను క్రోడీకరించి అందు బాటులో ఉన్న ఆర్థికవనరుల మేరకు మార్పులు, చేర్పులు జరుగుతున్నాయి. బడ్జెట్ రూపకల్ప నపై సిఎం కెసిఆర్ మార్కు పూర్తి స్థాయిలో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు. అన్నిశాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు అందినక్రమంలో ఆర్థికశాఖతీవ్రకసరత్తు చేస్తోంది. ఈసారి ప్రతిశాఖ నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు భారీగా అందాయి. వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయం, చేయాల్సిన వ్యవయాన్ని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రతిపాదనలకు జాగ్రత్తగా తుది రూపం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం 2017-18 వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం రూ.1,49.646 కోట్లుగా ప్రతిపాదించింది. ఇందులో ప్రగతి పద్దు రూ.88వేల071 కోట్లు, కాగా నిర్వహణ వ్యయంకింద రూ.61వేల కోట్లను ప్రతిపాదించారు. నిర్వహణ వ్యయం



కంటే ప్రగతి పద్దు ఎక్కువగా చూపడం విశేషం. ఫి బ్రవరి నెల ఒకటో తేదిన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. మార్చిలో రాష్ట్రంలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతు న్నందున అంతకంటే ముందే రాష్ట్రానికి వచ్చే నిధులు, కేంద్ర పన్నుల్లో వాటాలపై ఓ అంచనా వస్తుంది. ఈసారి సాధారణ, వ్యవసాయ బడ్జెట్లతో పాటు సంక్షేమానికి ప్రత్యేకంగా బడ్జెట్‌ను ప్రతిపా దించాలని ప్రభుత్వం భావిస్తోంది.

బీసీల అభివృద్ధికి, సంక్షేమానికి కేటాయింపులు పెరగనున్నాయి. పంచాయతీలకు నేరుగా బడ్జెట్ లోనే నిధులు కేటాయిస్తామని సిఎం కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారు. రైతులకు ఏడాదికి ఎకరాకు రూ.8వేల చొప్పున పంటల పెట్టుబడి పథకానికి కూడా కేటాయింపులు చేయనున్నారు. రైతు రుణమాఫీ పూర్తికావడంతో ప్రభుత్వం రైతులకు పంటల పెట్టుబడిని ఇవ్వనున్నది. వచ్చే బడ్జెట్‌లో కూడా ప్రగతి పద్దు సైజు పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వచ్చే బడ్జెట్‌లోనే ప్రగతి పద్దులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసే అవకాశం ఉంది. బీసీల సంక్షేమానికి ఈ ఏడాది రూ.5,071 కోట్లు కేటాయించింది. వచ్చే వార్షిక బడ్జెట్‌లో దీనిని భారీగా పెంచే అవకాశాలు ఉన్నాయి. ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం నిధులను వెంట వెంటనే ఖర్చు చేస్తున్నారు. పైసాపైసాకు పక్కాగా లెక్క చెబుతు న్నారు. బడ్జెట్‌లో కేటాయించిన దానికంటే ఎక్కువ నిధులను వెచ్చిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2017 డిసెంబర్ వరకు రాష్ట్రా నికి అన్నిరకాల వస్తువులు, జీఎస్టీ వాటా పరి హారంద్వారావచ్చినమొత్తం రూ.29వేల 811 కోట్ల 30లక్షలు, కాగా, గత ఆర్థిక ≫2


ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, జైట్లీ, అనంతకుమార్, కాంగ్రెస్ అగ్రనేత గులాంనబీ తదితరులు

బడ్జెట్ బాటలో పార్లమెంటు



నేటి నుంచి సమావేశాలు

ట్రిపుల్ తలాక్ బిల్లును ఆమోదించే అవకాశం

వాడి, వేడిగా సాగిన అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ,జనవరి 28: బడ్జెట్ పార్లమెంటు సమావేశాల్లోనేట్రిపుల్ తలాక్ సవరణబిల్లు ఆమోదానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ అఖిలపక్ష సమావేశంలో వెల్లడిం చారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం ప్రభుత్వాన్ని వివిధ అంశాలపై ఎదురుదాడికిదిగాలని నిర్ణయిం చాయి. రాజ్యాంగబద్ధమైన సంస్థలు, అత్యాచా రాలు, వ్యాపారుల సమస్యలపై పార్లమెంటును స్తంభింపచేయాలని నిర్ణయించాయి. అయితే అధికారపక్షం మాత్రం ట్రిపుల్ తలాక్ సవరణ బిల్లు ఆమోదం పొందేందుకువీలుగా వివిధ పార్టీ లనుసంప్రదించి ఏకాభిప్రాయసాధనకు కృషిచేస్తా మని వెల్లడించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన ఆదివారం పార్లమెంటు సమావేశాల సందర్భంగా అఖిలపక్షసమావేశం నిర్వహించారు. పార్లమెంటు హౌస్‌లో జరిగిన ఈసమావేశంలో అన్ని పార్టీలు బడ్జెట్ సమావేశాలు సజావుగాసాగేందుకు సహక రించాలని కోరారు. ప్రధానితోపాటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అరుణ్‌జైట్లీ, అనంత్ కుమార్ తదితరులుహాజరయ్యారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్‌కుమార్ మాట్లా డుతూ అఖిలపక్ష సమావేశం మంచి ఫలితాలి చ్చిందని అన్నారు. బడ్జెట్‌సమావేశాలు విజయ వంతం అయ్యేందుకు సహకరించాలని ప్రధాని కోరారని వెల్లడించారు. ప్రభుత్వం ట్రిపుల్‌తలాక్ సవరణ బిల్లు ఆమోదం పొందేందుకువీలుగా అన్నిచర్యలు తీసుకుంటున్నదని అన్నారు. అన్ని పార్టీలనుంచి ఏకాభిప్రాయంసాధనకు ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. అప్పటికప్పుడు తలాక్ చెప్పే ట్రిపుల్ తలాక్‌బిల్లుతోపాటు ప్రభుత్వం ఒబిసి కమిషన్‌కు రాజ్యాంగహోదా కల్పించే బిల్లునుకూడా ప్రవేశపెడుతోంది. అయితే ప్రతి పక్షం మాత్రం ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు మహిళలపై అత్యాచారాలు, వివిధ ప్రాంతాల్లో దాడులు, రాజ్యాం సంస్థల హోదా, వ్యాపారుల సమస్యలు వంటి వాటిని ప్రస్తావించాలని చూస్తోంది. ప్రభుత్వం సహకారతత్వాన్ని పెంచు కోవాల్సి ఉంటుందని, ప్రతిపక్షం లేవనెత్తిన అంశాలపై స్పందించేందుకు కృషిచేయాలని కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారి పేర్కొన్నారు. ప్రతిపక్షాలనుంచి కాంగ్రెస్‌పరంగా మల్లిఖార్జున ఖర్గే, సమాజ్‌వాది పార్టీనుంచి ములాయంసింగ్ యాదవ్, సిపిఐనుంచి డి.రాజా, డిఎంకెనుంచి కణిమోజి, టిఎంసినుంచి డెరెక్ ఓ బ్రైన్, సుదీప్ బంధోపాధ్యాయ్, ఎన్‌సిపినుంచితారిఖ్ అన్వర్‌లు పాల్గొన్నారు. పార్లమెంటు సమావేశం తొలుత రాష్ట్రపతిఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. తదనంతరం ఆర్థికసర్వేను ప్రవేశపెడతారు. ఆర్థికమంత్రిఅరుణ్‌జైట్లీ కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటవ తేదీ పార్లమెంటులో ప్రవేశపెడతారు. మొదటివిడత సమావేశాలు వచ్చేనెల 9వ తేదీతో ముగుస్తాయి. తదనంతరం మళ్లీ మార్చి ఐదు నుంచి ఏప్రిల్‌ఆరవ తేదీవరకూ కొనసాగుతాయి.


ఆదివారం యుఎఇలో పారిశ్రామిక ఒప్పందాలు కుదుర్చుకున్న మంత్రి కెటిఆర్

భారీగా ప్రవాస నిధులు

రూ.3500కోట్ల పెట్టుబడులపై సంతకాలు

లాలూ గ్రూపుతో మూడు ఒప్పందాలు

యుఎఇలో మంత్రి కెటిఆర్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ.3500కోట్ల పెట్టుబడులపై సంతకాలు చేశారు. యుఎఇలో పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్ పెట్టుబడులపై సంతకాలు చేశారు. మూడు మెగా ప్రాజెక్టులపై ఈ సంతకాలు చేశారు. డా.బి.ఆర్ శెట్టి గ్రూపు రూ.1000కోట్లు పెట్టుబడులు ≫2

ఏఏ పదాలను నిషేధించాలి!

కోనేటి రంగయ్య / హైదరాబాద్

తెలంగాణలో పదకోశంపై ప్రత్యేక చర్చ జరుగుతోంది. కోర్టుల ప్రమేయం లేకుండా దూషణ పర్వంపై తనకుతానుగా పోలీసులే కేసులు నమోదు చేసే అధికారం ఆపాదించుకు నేలా తీసుకున్న నిర్ణయంతో తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు వెలువడుతాయనే నేపథ్యంలో ఏఏ మాటలు నిషేధం జాబితాలో చేర్చితే సమంజసంగా ఉంటాయే ముందుకు నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. అంతా పార్లమెంటరీ సంప్రా యాల ప్రకారం భాషను తప్పనిసరిగా వినియో గించే అలవాటును ఇక నుంచి అందరూ విధిగా పాటించేలా ఎవరికి వారు సంస్కరించుకోవాల్సి ఉంటుంది. ఇదిఎవరినుంచి ప్రారంభం కావాలి, ఎక్కడ నుంచి అనే వివాదం కంటే ఇక నుంచి అందరూ ప్రభుత్వ ఉత్తర్వుల అమలు ప్రారంభ మైతే తమకు తాము నియంత్రించుకోవాలి. ఇక సామాజిక మీడియాలోనూ ఇదే పరిస్థితి వస్తుందని భావిస్తున్నందున స్మార్టు ఫోన్స్ వాడే వారందరూ ఇక తమ వాట్స్ అప్‌ల వినియో గంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సందేశాలు లేదా మెసేజ్‌లను పంపడంలోనూ సమస్యలు రాకుండా చూసుకో వాలి. అయితే ఈ మార్పు చేర్పులు ఎవరిని ఉద్దేశించి జరుగుతున్నాయి?ఎవరెవరిని అదుపు

రాజకీయ నేతలందరూ... నోటిని అదుపులో పెట్టుకోవడం సాధ్యమేనా?

సామాజిక మాధ్యమాల్లో నియంత్రణ తప్పదా?



చేయాలి? అసెంబ్లీలోనే కాదు ,ఇంటాబయటా అవి పాటించాల్సిందేనా? ఏ అవసరం కోసం ఇదంతా అనే ప్రశ్నలు ముందుకుస్తున్నా... ఇదంతా తర్వాతిదశలో ఉన్నత న్యాయ స్థానాల్లో ఎంతవరకు నిలబడతాయనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. వ్యక్తి స్వాతం త్ర్యం, భావప్రకటనాస్వేచ్ఛ లను నియంత్రించేందుకు ఏ దశలో అయినా చర్యలు ప్రారంభమైతే అవి కోర్టుల్లోకి వెలితే పరిస్థితి వేరుగా ఉంటుందని ఇప్పటికే పలు సందర్భాల్లో వ్యక్తమైన విషయం తెలిసిందే.

దూషణలు ఇవే? నిషేధించాలా...

రాజకీయ నేతలు కాని, సోషల్ మీడియా కాని వాడకూడని మాటలను ముందుగా నిర్వచించి ప్రకటిస్తేతప్ప తర్వాతి కాలంలో వాటిని వినియో గించిన వారిపై చర్యలు తీసుకోవడానికి వీలు కాదేమో. పరుషపదాలు ఏమిటి? తిట్లు ఎలా ఉండాలి? దూషణ రాతలుఏవి? అనేవి ముందుగా నిర్ధారించాలి. సెక్షన్ 506,507 కింద మినహాయింపు పొందినతర్వాత ప్రభుత్వం ఎవరెవరిపై ఏఏ పరుషపదాలు వాడారో చర్యలు ప్రారంభించడానికంటే ముందు ఈ ప్రధాన కార్య క్రమం పూర్తిచేయాల్సి ఉంటుందేమో. బూతు మాటలు సోషల్ మీడియాలో వస్తే అవి ఏఏ పదాలో కూడాతెలియాలి. ఇప్పటివరకు రాజ కీయ నేతలు పార్టీలతో ప్రమేయం లేకుండా వినియోగించిన పరుషపదాలన్నీ సేకరించి, వాటిని ప్రకటించి ఇక ఇలాంటి పదాల విని యోగం నేరంగా పరిగణిస్తామని వెల్లడించాలి.

సన్యాసి, చవట, గలీజు, వాడు, వీడు, బోషిడికే, లంగా, దద్దమ్మలు, చెంచాలు, బఫూన్, దగు ల్బాజి, బేకారుగాడు, లుచ్చాలు, లత్కోరులు, లఫంగాలు, పోరంబోకులు, ఫాల్తుగాళ్లు, దమ్ముందా, ఖబడ్దార్, రాక్షసులు, చీరేస్తా, పాత రేస్తా, తాట తీస్తా, వంటి తిట్లు, సిగ్గూ శరం ఉంటే......వంటి పరుషపదజాలం, బెదిరిం పులు ఇప్పటివరకు రాజకీయ నేతలు సర్వసాధా రణంగా తమ ప్రత్యర్థి విషయంలో ఎప్పుడో ఒకప్పుడు వాడుతున్న మాటలుగా పత్రికల్లోనూ తరుచుగా కనిపిస్తున్నాయి. ఈ తిట్లు శాపనా ర్థాలు ఏస్థాయి నేతలు వాడుతున్నారనేది అప్ర స్తుతం. చోటనేతలే ఈ మాటలు వాడతున్నా రంటే అది పొరపాటే..పెద్ద నేతలు కూడా అనేక సందర్భాల్లో తిట్ల పురాణం మొదలు పెట్టారు.ఏ నాయకుడైన తనకు వచ్చే కోపం బట్టి, ఎదుటి వాని విమర్శలనుబట్టి తమ ముఖత: ముందుకు వస్తున్న మాటలే.ప్రత్యర్థిని ఎంత బాగా తిట్టాలో ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చి రాజకీయ నేతల ఈ దూషణ-భాషణ ప్రారంభిస్తున్న విషయం గత మూడు దశాబ్దాలుగా జరుగు తున్నది. లట్టుగాడు-పొట్టుగాడు జమ అయ్యా రనే మరో దూషణకూడా వినిపించింది. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తర చుగా తన ప్రత్యర్థులను కుక్కమూతి ≫2

ఒక వ్యక్తికి ఒకే అకౌంట్

బ్యాంకులకు మొబైల్ పోర్టబులిటీ

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ఒకే వ్యక్తికి ఒకే బ్యాంక్ అకౌంట్ ఉండేలా చర్యలు తీసుకు నేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సన్నాహాలు చేస్తోంది. అంతేకాకుండా ఇప్పటి వరకూ మొబైల్ నెంబర్లకు మాత్రమే ఉన్న పోర్ట బులిటీ వ్యవస్థను బ్యాంకులకు కూడా తీసుకు వచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్బీఐ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. వినియోగ దార్లకు మెరుగైన, వేగవంతమైన సేవలందిం చడంతోపాటు, చట్ట విరుద్ధమైన లావాదేవీలకు చెక్ పెట్టేందుకు పోర్టబిలిటీ సేవలను తేవాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆధారతో బ్యాంక్ అకౌంట్ల అనుసంధానం చురు కుగా సాగుతోంది. ఆధార్‌తో అనుసంధానం పూర్తి అయితే ఒక వ్యక్తికి ఎన్ని బ్యాంకుల్లో ఎన్ని అకౌంట్లు ఉన్నాయనేది తేలనుంది. ఆధార్‌తో అనుసంధానం పూర్తయిన తరువాత ముందుగా సేవింగ్ అకౌంట్ పోర్టబిలిటీని అందుబాటులోకి తీసుకొస్తారు. అకౌంట్ పోర్టబిలిటీఅనేది బ్యాంకు లకు సవాలే అయినా దీన్ని తప్పనిసరిగా అమ లుకు ఆర్బీఐ సిద్ధమవుతోంది. ఖాతా ప్రారంభంలోచేసే ఫైల్ స్ట్రక్చర్, బ్యాం ≫2

జాడ లేని మాఫీ

అమలు కాని రుణాల రద్దు

బ్యాంకుల జప్తు నోటీసులు

దిక్కుతోచని స్థితిలో రైతాంగం

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు విలీనమైన ప్రాంతాల్లో వ్యవసాయ రుణా మాఫీ జాడ లేదు. ఏడు విలీన మండలాల్లో అన్ని అర్హతలూ ఉన్నా రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ మాత్రం ఎక్కడా అమలు కాలేదు. పైగా రుణాల బకాయిలను వసూలు చేసుకునేందుకు బ్యాంకర్లు రైతులపై వత్తిడి తెస్తున్నారు. ఇందులో భాగంగా జప్తు నోటీసులు పంపుతున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో రైతాంగం కొట్టుమిట్టాడుతోంది. ఆయా గ్రామాల్లో వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం రైతులు తీసుకున్న రుణాలు వేటినీ ఏ ప్రభుత్వం మాఫీ చేయ లేదు. రైతులు తీసుకున్న రుణాలకు సంబంధించిన బ్యాంకులు తెలంగాణ పరిధిలో ఉండడంతో మాకు సంబంధం లేదని ఆంధ్రప్రదేశ్, ఆ మండలాలన్నీ ఏపీలో ఉండడంతో వాళ్లే చేయాలని తెలంగాణ ప్రభుత్వం చెబుతుండడంతో స్పష్టత లేకుండా పోయింది. మరోపక్క తాజాగా పంట రుణాలను తీర్చలేని పక్షంలో ఆస్తులను వేలం వేస్తామంటూ బ్యాంకర్లు రైతులకు నోటీసులు ఇవ్వడం వివాదాస్పద మవుతోంది. అసలు తాము ఏరాష్ట్రానికి చెందినవారమో అర్థకం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు రైతులకు రుణ మాఫీ ప్రకటించిన ముఖ్యమంత్రి తమకు రుణఉపశమన పత్రాలను అందించి ఊరుకున్నారని రైతులు విమర్శిస్తు న్నారు. తమఖాతాలో నగదు జమ చేయకుండా మోసగించారని కుక్క నూరు మండలం లోని చీరవెల్లి గ్రామానికి చెందిన రైతులు ఆవేదన ≫2



31న ఎర్రెర్రని జాబిలి

గ్రహణం రోజున చందమామ కొత్తరూపం

2లో

మాఫీ

≫ వ్యక్తం చేశారు. తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని లేదా వడ్డీలు చెల్లించి కొత్త రుణాలు తీసుకున్నట్లుగా రెన్యువల్ చేసుకోవాలని అదికూడా సాధ్యంకాకపోతే ఆస్తులను జప్తు చేస్తామని బ్యాంకులనుండి రైతులకు నోటీసులు పంపుతున్నారు. ఒక రైతు భద్రాచలం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం 50 వేల రూపాయల మేర రుణం తీసుకున్నారు. రుణ మాఫీ చేస్తామంటూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలు చేయడంతో రుణం కట్టకుండా వదలివేశారు. దాంతో తీసుకున్న అసలుతో పాటు వడ్డీ కూడా కలిపి 1.20 లక్షల రూపాయలు చెల్లించాలని బ్యాంకు నుండి నోటీసులు వచ్చాయి. 50 వేల రూపాయల రుణానికి వడ్డీ 70 వేల రూపాయలు కావడంతో సంబంధిత రైతు అవాక్కయారు. తెలంగాణలోనూ, ఎపిలోనూ కాస్తో కూస్తో రుణాలు మాఫీ అయ్యాయని, అయితే తమకు మాత్రం ఇది వర్తింప చేయాలేదని రైతులు వాపోతున్నారు. రుణాలు మాఫీ అవుతాయని ఆశతో ఎదురు చూస్తే అది కాలేదు సరికదా అసలు కంటే వడ్డీ రెండింతలు అయ్యిందని వాటిని ఎక్కడ నుండి చెల్లించాలని పలువురు రైతులు గగ్గోలు పెడుతున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితుల్లో లక్షలాది రూపాయలు ఏవిధంగా కట్టాలని ప్రశ్నిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న తమను వంచనకు గురిచేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు.

ఒకే అకౌంట్

≫ కులు వినియోగించే సాఫ్ట్‌వేర్‌లను మార్చాల్సి ఉంటుంది. అన్ని బ్యాంకులూ ఒకే డేటాబేస్‌ను వినియోగించాలి. ఇది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. అలాగే బ్యాంక్‌లకు సంబంధించిన ఇండియన్ ఫైనాన్షియల్ సిస్టమ్ కోడ్ (ఐఎఫ్ఎస్‌సీ), మొబైల్ మనీ ఐడెంటిఫియర్ (ఎంఎంఐడీ)ల్లో కూడా మార్పులు చేయాల్సి ఉంటుందని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు అకౌంట్ నంబర్‌లో ఉండే సంఖ్య కూడా ఒకే వ్యక్తికి ఒకే బ్యాంక్ అకౌంట్ పద్ధతిని తీసుకు రావడంలో సమస్యలు ఉత్పన్నం కానున్నాయి. ఒక్కో బ్యాంకుకు వారి ఖాతాలు ఒక్కో విధంగా ఉన్నాయి. ఎస్‌బీఐకు అకౌంట్ నెంబర్లు 11 అకెంలు ఉండగా, ఐసీఐసీఐకి 12, హెచ్‌డి ఎఫ్‌సికి 14, సిటీ బ్యాంక్ ఖాతాకు 10 అంకెలు ఉన్నాయి. అత్యధికంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఖాతాకు 16 అంకెల అకౌంట్ నెంబర్లు ఉన్నాయి. పోర్టబిలిటీలో అన్ని బ్యాంక్ ఖాతాల నంబర్లు సంఖ్య సమానంగా ఉండాల్సి ఉంటుంది. దీంతో ఒకే వ్యక్తికి ఒకే ఖాతా అనే విషయంలో కూడా సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని బ్యాంక్ వర్గాలు వెల్లడి స్తున్నాయి.

వారం - వర్జ్యం

29-1-2018 సోమవారం

హేవళంబి నామ సంవత్సరం ఉత్తరాయణం
పుష్యమాసం శుక్లపక్షం
త్రయోదశి రా. 1.53
ఆర్ద్రా రా 11.04
రా. ఉ. 7.30-9.00
యమ. ఉ. 10.30-12.00
వ. ఉ. 9.11-10.36

'అమ్మ'ల చెంతకే..

≫ భక్తులు నేడు హెలీకాప్టర్ సౌకర్యం కూడా భక్తులకు కల్పించడం జరిగిందని రోజు రోజుకూ మేడారానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగారని భక్తులను దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లను కూడా అదే విధంగా ఎన్నడూ లేని విధంగా బడ్జెట్‌ను కెటాయించి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పక్కా నిర్మాణాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఆయన మేడారంలో అన్నిప్రాంతాల్లో ఏర్పాట్లను, నిర్మాణంలో ఉన్న పనులను పరిశీలించారు. జంపన్నవాగులో ఆయన భక్తులను కలుసుకున్నారు ఏర్పాట్లు ఎలా ఉన్నాయని అడిగి తెలుసున్నారు. అక్కడే ఉన్న భక్తులతో కొద్దిగ సేపు ముచ్చటించారు అక్కడ నుండి చిలకల గుట్ట, కన్నెపల్లి సారలమ్మ ఆలయాలను దర్శించుకున్నారు. జాతరకు సమయం ఆసన్నమైందని అసంపూర్తిగా ఉన్న పనులను యుద్ద ప్రాతిపధికన పూర్తిచేయాలని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈసారి జాతరకు సుమారు కోటీ 25లక్షల మంది భక్తులు జాతరకు వస్తారని అనుకుంటున్నామని వారికి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేశామన్నారు. సాయంత్రంవరకుఐటిడిఏ క్యాంపు కార్యాలయంలో విశ్రాంతి తీసుకున్న మంత్రి సాంత్రం అధికారులతో రివ్యూమీటింగ్ నిర్వహించిన అనంతరం మళ్లీ సాయంత్రం ఆలయ ఆవరణలో ఉన్న భక్తులను కలుసుకుని మాట్లాడారు. రాత్రికి మంత్రి మేడారంలోనే బస చేశారు.

మంత్రి కడియం విందు

ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఆదివారం ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు, చైర్మన్‌లకు విందు ఇచ్చారు. ఈ విందుకు నాయకులంతా కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈవిందులో ఉమ్మడి జిల్లానేతలే కాకుండా ఇతర జిల్లా నేతలు పాల్గొన్నారు. ఎంపిలు విశ్వేశ్వం రెడ్డి, బాల్క సుమన్, ఆజ్మీరా సీతారాంనాయక్, పసునూరి దయాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీబీ పాటిల్, ప్రభాకర్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రావు, పూల రవిందర్, ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి, కొండా మురళి, ఎమ్యెల్యేలు ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, శంకర్‌నాయక్, కొండా సురేఖ, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డీ్స చైర్మెన్ గద్దల పద్మ, చైర్మెన్‌లు గు ండు సుధారాణి, రాజయ్యయాదవ్

పరిశుభ్రత, భద్రతపై దృష్టి సారించాలని మంత్రి కడియం ఆదేశం

డిప్యూటీ సీఎం కడియం ఐటీడీఏ గెస్ట్ హౌజ్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సమయంలో పరిశుభ్రత, భక్తుల భద్రతపై ఎక్కువ దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యాలలో లోపాలను పూర్తి స్థాయిలో ఈనెల 30వ తేదీ లోపే సరిదిద్దాలని ఆదేశించారు. అనేక వ్యయ ప్రయాసల కోర్చి తల్లులను కొలిచేందుకు వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో తాను పర్యటించినప్పుడు ప్రభుత్వం కల్పించిన వసతులపై భక్తులు సంతోషం వ్యక్తం చేశారనీ, అదే సమయంలో కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నట్లు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. అందులో ప్రధానంగా జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు నాణ్యతతోనే నిర్మించినప్పటికీ సరైన నీటి వసతి కల్పించకపోవడంతో నిరుపయోగంగా మారుతున్న అంశాన్ని భక్తులు తనకు చెప్పారని చెప్పారు. అదేవిధంగా, తల్లులను కొలిచేందుకు వచ్చిన భక్తులు దర్శనం అనంతరం గుడికి దాదాపు కిలోమీటర్ నుంచి 10 కి.మీ.ల పరిధిలో ఉన్న అడవిలోకి వెళ్లి భోజనాలు చేసుకుంటున్నారని చెప్పారు. అయితే, అడవిలో వారి భద్రత అత్యంత ప్రధానమైనదనీ, పోలీసులు అక్కడ కనిపెట్టుకుని ఉండాలన్నారు.



మేడారంలో అమ్మవారిని దర్శించుకుంటున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎర్రబెల్లి తదితరులు

అమరావతికి కేంద్రీకృత వ్యూహం

అమరావతి, జనవరి28 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఆర్థిక, సాంకేతిక ఫలాలు అందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ఈ ప్రయోజనాలన్నీ ముఖ్యంగా సామాను ్యలకు దక్కాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రజా కేంద్రీకృత వ్యూహాన్ని సిద్ధం చేయాలని సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. ఆదివారం తన నివాసం నుంచి ముఖ్యమంత్రి సీఆర్డీఏ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్‌లో జరగనున్న 'సంతోష నగరాల సదస్సు అమరావతి 2018'లో దాన్ని ప్రదర్శించాలని తెలిపారు. అమరావతి సంతోషకమరమైన నగరంగా తీర్చిదిద్దమే తన లక్ష్యమన్నారు. ప్రజల సంతోష సూచీలో అమరావతిని అగ్రస్థానంలో నిలబడెతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దేశంలోనే అతి చిన్న వయసున్న అమరావతి నగరం అంతర్జాతీయ పెట్టుబడిదారులకు భవిష్యత్ ఆర్థిక, వాణిజ్య కేంద్రంగా నిలవనుందని, ఇది తనకెంతో సంతోషకరమని సీఎం చంద్రబాబు చెప్పారు.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:137 DrawDate on:28/01/18

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 765355
2nd Prize Rs.7,000/- 60017
3rd Prize Rs.3,500/-
02501 08649 33185 42502 45525
48620 57682 86907 90065 98616
4th Prize Rs.200/-
0901 1013 3871 4019 4217 5586 5770
5854 7027 9992
5th Prize Rs.100/-
0128 1778 3223 5068 5678 5887 6895
7106 7690 8903
6th Prize Rs.50/-
0014 1419 2966 4695 5984 7729 9220
0110 1606 3006 4813 6075 7737 9279
0256 1619 3059 4851 6405 7974 9388
0448 1628 3075 4912 6483 8134 9469
0485 1669 3133 4931 6516 8138 9474
0525 1821 3460 5184 6616 8152 9579
0794 1998 3586 5190 6621 8178 9640
0896 2023 3684 5226 6905 8346 9733
0897 2033 3824 5283 7019 8460 9821
1015 2060 3906 5475 7056 8617 9931
1070 2243 4152 5549 7080 8665
1239 2559 4211 5559 7133 8855
1240 2607 4250 5807 7377 9124
1269 2768 4487 5892 7605 9136
1385 2784 4506 5962 7668 9189

KUIL SERIES
1st Prize Rs.50,000/- 445569
2nd Prize Rs.7,000/- 31175
3rd Prize Rs.3,500/-
11024 17509 25417 45181 48083
61230 67379 91279 92790 99426
4th Prize Rs.200/-
0191 2992 3974 4326 5401 6590 8767
9029 9309 9411
5th Prize Rs.100/-
0103 1448 1617 4223 4640 5817 7228
7332 8603 9659
6th Prize Rs.50/-
0326 1387 3277 5001 6437 7719 9171
0327 1643 3331 5116 6505 7728 9182
0351 1867 3335 5169 6509 7842 9498
0612 2032 3499 5223 6627 7907 9519
0684 2066 3611 5318 6813 8044 9546
0697 2159 3671 5356 6887 8105 9566
0764 2175 3943 5419 6948 8106 9711
0767 2486 3960 5431 6963 8133 9779
0798 2511 4171 5515 7042 8251 9910
0951 2734 4237 5763 7178 8315 9956
1225 2865 4366 5776 7275 8386
1330 2885 4522 5951 7301 8466
1345 2952 4742 5963 7319 8728
1360 3163 4815 6179 7334 8741
1361 3220 4890 6363 7600 9007

ROSA DEER SILVER SUNDAY
Draw No:137 DrawDate on:28/01/18

ROSA SERIES
1st Prize Rs.50,000/- 187066
2nd Prize Rs.7,000/- 07998
3rd Prize Rs.3,500/-
00266 08595 13199 40550 49359
50734 65022 67833 79386 95785
4th Prize Rs.200/-
0272 1604 2682 3167 4181 5390 5529
5636 8421 9873
5th Prize Rs.100/-
1833 2492 2914 4297 5177 5643 6537
6929 7316 9370
6th Prize Rs.50/-
0209 1785 3242 4846 6184 7470 8930
0267 2126 3391 4868 6589 7713 8947
0491 2163 3505 4952 6666 7799 9229
0587 2306 3547 5221 6710 7898 9243
0589 2329 3594 5398 6798 7923 9405
0682 2353 3803 5423 6838 7989 9444
0838 2658 3870 5465 6869 8029 9509
0839 2665 3915 5470 6892 8142 9851
1038 2726 3929 5493 6916 8170 9906
1059 2791 4007 5533 6928 8309 9912
1068 2848 4136 5597 6970 8452
1201 2877 4350 5604 6992 8654
1299 2916 4383 5780 7244 8672
1455 2991 4548 5864 7283 8730
1590 3240 4697 6145 7446 8836

DEER SERIES
1st Prize Rs.50,000/- 376217
2nd Prize Rs.7,000/- 17297
3rd Prize Rs.3,500/-
27811 31715 35816 37464 45849
47347 50047 64060 68036 93343
4th Prize Rs.200/-
0286 1415 2423 3092 4401 4619 5716
5819 6027 6033
5th Prize Rs.100/-
0360 0513 0975 1726 3584 5374 6794
7038 8427 8746
6th Prize Rs.50/-
0168 1511 2406 4280 5491 6757 9339
0241 1658 2427 4351 5687 6778 9347
0490 1724 2513 4398 5692 7187 9350
0680 1868 2749 4621 5926 7263 9376
0713 1900 2868 4643 5953 7309 9552
0757 1936 3004 4691 6216 7592 9564
1042 1981 3102 4745 6262 7744 9712
1135 1992 3132 4903 6439 7828 9880
1169 2131 3385 5093 6480 7976 9913
1206 2192 3590 5138 6520 8077 9990
1243 2225 3610 5149 6526 8238
1303 2228 4001 5308 6664 8327
1305 2274 4107 5334 6673 8847
1378 2383 4148 5370 6714 8881
1416 2385 4210 5408 6733 8994

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:137 DrawDate on:28/01/18

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 844456
2nd Prize Rs.7,000/- 89276
3rd Prize Rs.3,500/-
02353 15455 19077 47420 55471
56391 58018 74797 85848 88384
4th Prize Rs.200/-
2604 3124 4600 5631 5680 5796 7447
8203 8354 9076
5th Prize Rs.100/-
2164 2433 3003 3629 4489 5384 6312
6398 8492 9103
6th Prize Rs.50/-
0034 1694 3655 5338 6930 8279 9382
0095 1698 3784 5381 7030 8406 9383
0193 1772 3829 5605 7113 8522 9439
0334 1774 4114 5709 7164 8541 9570
0551 1964 4162 5745 7179 8542 9689
0723 2368 4163 5940 7290 8596 9717
0729 2414 4179 6229 7394 8683 9730
0774 2471 4225 6258 7617 8703 9813
0992 2678 4233 6266 7706 8867 9838
1016 2938 4466 6375 7779 9086 9839
1048 2944 4508 6452 7975 9117
1462 3350 4549 6787 7990 9218
1464 3434 4653 6830 8154 9237
1592 3489 5160 6911 8185 9274
1690 3495 5314 6926 8188 9326

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 787544
2nd Prize Rs.7,000/- 88542
3rd Prize Rs.3,500/-
03360 04897 09898 20131 64522
70494 73682 78537 84050 96689
4th Prize Rs.200/-
0519 0695 1010 1262 2352 5127 6115
8116 8587 9147
5th Prize Rs.100/-
2631 4553 5014 5322 5325 5869 7064
7611 8738 9693
6th Prize Rs.50/-
0236 1651 2946 4507 5588 7214 8691
0290 1673 2970 4583 5715 7261 8806
0308 1904 2981 4606 5789 7294 8933
0317 2022 3015 4644 5930 7474 9264
0332 2133 3069 4679 6358 7773 9320
0431 2161 3087 4818 6468 7886 9410
0567 2235 3494 4888 6566 7925 9414
0575 2393 3631 4942 6654 7933 9702
0661 2422 3756 4957 6765 7953 9844
1080 2645 3855 5140 6854 8125 9964
1096 2661 3989 5210 6899 8198
1109 2746 4085 5263 6980 8286
1150 2776 4154 5383 7063 8299
1557 2785 4313 5392 7129 8332
1595 2933 4430 5395 7157 8664

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:137 DrawDate on:28/01/18

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 922733
2nd Prize Rs.7,000/- 33382
3rd Prize Rs.3,500/-
06785 08492 37423 38633 45038
60717 66932 74311 89880 99636
4th Prize Rs.200/-
2609 2648 3914 5075 5575 5798 7751
7915 7939 8164
5th Prize Rs.100/-
0708 1115 1117 2628 5519 5554 6976
8233 8546 8554
6th Prize Rs.50/-
0063 1288 2580 3937 5675 7585 8980
0129 1350 2593 4011 5756 7661 8995
0172 1408 2646 4126 6006 7847 9065
0204 1548 2837 4372 6107 7863 9114
0216 1567 3093 4478 6170 8122 9260
0357 1652 3098 4519 6226 8195 9438
0536 1722 3275 4638 6322 8275 9648
0571 1759 3429 4723 6419 8317 9892
0843 1826 3444 4774 6692 8350 9929
0949 1851 3561 4794 6939 8361 9988
1067 1889 3711 4860 7239 8521
1152 2030 3746 4925 7317 8551
1154 2051 3786 5061 7338 8592
1222 2248 3798 5312 7378 8687
1233 2254 3917 5464 7551 8819

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 772980
2nd Prize Rs.7,000/- 36561
3rd Prize Rs.3,500/-
01400 04450 10986 32042 38440
46496 54136 55006 66960 80185
4th Prize Rs.200/-
1499 1740 2105 3921 4023 4788 5755
5774 6067 8662
5th Prize Rs.100/-
0691 3517 4734 5125 5923 6845 7802
8104 8123 8740
6th Prize Rs.50/-
0385 1903 2960 5188 6151 7353 8759
0454 1949 2967 5235 6234 7385 8936
0668 2116 3031 5327 6239 7590 8986
0685 2149 3249 5333 6289 7714 9221
0844 2206 3325 5388 6334 7725 9635
0879 2267 3442 5463 6447 7835 9642
0891 2296 3521 5514 6456 7930 9673
0892 2330 3858 5563 6478 8002 9875
1144 2410 3916 5629 6498 8039 9965
1174 2485 3925 5718 6604 8324 9999
1231 2704 3951 5806 6731 8392
1256 2719 4092 5936 6824 8415
1314 2724 4577 5991 6834 8585
1411 2793 4910 6079 7052 8591
1797 2917 4969 6127 7132 8651

నిధులు

≫ పెడుతుండగా, లాలూ గ్రూపు రూ.2500కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి మొత్తం విలువ రూ.3500కోట్లు. డా.బి.ఆర్.శెట్టి గ్రూపు హెల్త్ కేర్, హాస్పిటాలిటీ రంగం, ఫుడ్, ఫైనాన్సియల్ సర్వీస్, రిటైల్, ట్రేడింగ్, అడ్వటైజింగ్‌రంగాల్లో రూ.1000కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. వచ్చే 3-5 సంవత్సరాలలో ఈ పెట్టుబడులు పెట్టనుంది. 20 ఎకరాల స్థలంలో ఫార్మా ఆర్ అండ్ డి ఏర్పాటు చేయనున్నారు. మెడియల్‌డివైజ్ ఏర్పాటు చేయనున్నారు. సుల్తాన్‌పూర్‌లో 20ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయనున్నారు. గ్రీన్‌ఫీల్డ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పేరుతో సుమారు 500బెడ్ ఆసుపత్రితోపాటు 20ఎకరాల్లో హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్, 50 ఎకరాల్లో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు లాలు గ్రూపుతో మూడు ఒప్పందాలు చేసుకున్నారు. సుమారు 2500కోట్లు ఒప్పందాలు చేసుకున్నారు. సుమారు 1.45ఎఇడి బిలియన్ల పెట్టుబడులు పెట్టనున్నారు.

1.8 మిలియన్ స్కైర్ ఫీట్‌ల స్థలంలో మెగా మాల్‌ను, లాజిస్టిక్ పార్కును ఏర్పాటు చేయనున్నారు. పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ సమక్షంలో అబుదుబాయ్‌లో ఈ ఒప్పం దాలు కుదుర్చుకున్నారు. లాలూ గ్రూపు చైర్మన్ యూసుఫ్‌అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నామని, దీనికి సంబంధించి ఇప్పటికే పనులు మొదలయ్యాయన్నారు. ఈ ఒప్పందం చాలా సంతోషంగా ఉందన్నారు. దీనికి సంబంధించిన పనులు మూడు నెలల్లో పనులు ప్రారంభంకానున్నాయన్నారు. ప్రభుత్వం మంచి సహకారం అందిస్తుందన్నారు.



ఏకకాలంలో తెల్లగా, ఎర్రగా, మెరుగ్గా..

గ్రహణం రోజున చందమామ కొత్తరూపం

సూపర్ బ్లడ్ బ్లూ మూన్‌గా విన్యాసం

వార్త సైన్స్‌డెస్క్ : ఈనెల 31న ఆకాశంలో నిండు జాబిలి మేజిక్ చేయబోతున్నాడు. సాధారణంగా నెలకి రెండు పక్షాలు. అవి శుక్లపక్షం, కృష్ణపక్షం. ఈ రెండు పక్షాలలో చం ద్రుడు కాంతి, రంగు, పరిమాణంలో తేడాలు ఉంటాయి. అందుకే చంద్రుడుకి పదహారు కళలు అని అంటారు కూడా. ఇది మనకు తెలిసిన విషయమే. చాలా చాలా అరుదుగా చంద్రుడు ఎరుపు రంగులో కనపడతాడట. 1866లో అలా కనిపించాడు. ఇప్పుడు జనవరి31న కూడా నిండు ఎర్ర చందమామగా మారతాడట. భారత్‌లో ఆరోజు సాయంత్రం 6.21 నుండి 7.37నిమిషాల వరకు ఆకాశంలో చంద్రుడు ఎర్రగా కనిపిస్తున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్ అంటారు. చంద్రుడు భూమికి దగ్గరగా రావటం దీన్ని సూపర్ మూన్ అంటారు, నెలలో ఎక్కువ ప్రకాశవంతంగా కనబడటాన్ని బ్లూమూన్ అంటారు. ఇవన్నీ ఏకకాలంలో జరిగే రోజు జనవరి 31. అంటే ఆకాశంలో చంద్రుడు రంగుల హరివిల్లులా కనిపిస్తాడన్న మాట. సూపర్ బ్లడ్ బ్లూ మూన్ అనచ్చేమో. ఆసియా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, రష్యాలలో చంద్రుడి రంగుల ప్రదర్శనను చక్కగా తిలకించవచ్చని నాసా ఒక ప్రకటనలో తెలిపింది. మామూలు కంటితోనే పసిగట్టగలిగే ఈ వింతను చూడటంకోసం శాస్త్రవేత్తలతో పాటు మనం తయారవుదాం.

నిషేధించాలి!

≫ పిండెలంటూ విమర్శలు చేసే వారు. మరో సినీ నటుడు రాస్కెల్స్ అంటూ రాజకీయ నేతలపై ఆరోపణలు చేశారు.

పార్లమెంటరీ సంప్రదాయాలుచాలా నిజాయితీగా ఉన్నాయి. ఉదాహరణకు చట్టసభల్లో పలానా సభ్యుడు లేదా మంత్రి అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించడం కూడా అన్‌పార్లమెంటరీ మాటగా చెబుతారు. అబద్దాలనే పదం సాధారణంగా వాడుకలో ఉన్న మాట అనడంలో వివాదానికి తావులేదు. అబద్ధం అనే మాటకు మారుగా మంత్రిచెబుతున్న విషయం నిజం కాదని చెప్పాలి. ఈ మేరకు చట్టసభలో సభ్యులు ఎంతో హుందాగా వ్యవహరించాలనే దృక్పథంతో ఇలాంటి సంప్రదాయాలు పాటించాలనే విషయాలు చర్చకు వస్తున్నాయి. కానీ ఈ గీతలు-సరిహద్దులు దాటి ఎప్పుడో ఆయా రాష్ట్రాల చట్టసభలకు తోడు పార్లమెంట్‌లోనూ ధూషణ-భాషణలు వినిపించాయి. దీనికితోడు కొన్ని శాసనసభల్లో దాడులు చేసుకోవడం వరకు పరిస్థితి దిగజారడడం అందరికీ తెలిసిందే. సభల్లోనే ఈ దుస్థితి వెల్లడవుతున్న నేటి రాజకీయ వాతావరణంలో బహిరంగ సభల్లో పత్రికా విలేకర్ల సమావేశాల్లో ఇంకా వ్యక్తిగత సంభాషణల్లో పార్లమెంటరీ భాషనే వినియోగించాలని గట్టిగా డిమాండ్ చేయడం అత్యాశే అవుతుంది. కాని ఎక్కడో ఒక చోట నియంత్రణ ప్రారంభం కావాలని తెలంగాణ ప్రభుత్వం తన ప్రయత్నంగా దూషణ భాషణ పర్వానికి చెక్‌పెట్ట ప్రయత్నం ప్రారంభించింది. సిఆర్‌పిసికి సవరణ తేవడానికి ఈ ప్రయత్నాలుగా చెబుతున్నారు. వ్యక్తిగత దూషణలు పరువు నష్టం దావాలు కాలయాపనతో కూడుకున్నవి. అందుకే కాబోలు త్వరితగతిన పోలీసు కేసుపెట్టి ఇలాంటి వ్యవహారాల్లో త్వరంగా అరెస్టులు జరిగితే విమర్శల వేడి తగ్గుతుందనే అభిప్రాయంతో ప్రభుత్వం ఈ చర్యకు పూనుకుంటున్నదని భావిస్తున్నారు.

వ్యక్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు నిర్వచనాలున్నాయి

ఒక వ్యక్తి రాజకీయ నేతలైనా.. పదవులో ఉన్న వారైనా...సాధారణ వ్యక్తి అయినా చట్ట ప్రకారం స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు సమానంగానే ఉంటాయి. చట్టం ఎవరికీ చుట్టం కాదు. తనకు స్వేచ్ఛ ఉందని చేతులూపుకుంటే వెలితే అది మరొకరికి తాకితే అది శిక్షగా పరిణమిస్తుంది. నీ చేతులు ఊపడం నీ యిష్టమే కాని, దాని వల్ల ఇతరులకు ఇబ్బంది కలుగరాదనేది అందరికీ తెలియాల్సి ఉంటుంది. ఇక మాటుల కూడా అంతే. మరొకరి మనస్సుకు కష్టపెడితే అది కూడా పరువు నష్టం అవుతుంది. అందుకే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇతరులకు ఇబ్బంది కలుగకుండా వినియోగించుకోవాలేకానీ అంతా నాఇష్టం అంటే చట్టం ఒప్పుకోదు. ఉడ్రోవిల్సన్ అనే రాజకీయ పండితుడు స్వేచ్ఛకు ఇచ్చిన నిర్వచనం గమనిస్తే ఎవరైనా తన ఇష్టానుసారం వ్యవహరించే అవకాశాలుండవు. మనోవాక్కాయ కర్మల చేత ఇతరులకు కీడు కలుగని విధంగా తన స్వేచ్ఛను ఎవరైనా వినియోగించుకోవాలని ఆ రాజకీయ పండితుడు వ్యాఖ్యానించారు. అంటే ఎవరైనతా తన చర్యల ద్వారా ఇతరులకు ఇబ్బంది కలిగించరాదని సులువుగా ఈ నిర్వచనాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ నిర్వచనం రాజకీయాలకు వర్తించడం దాదాపు అసాధ్యమని ఇప్పటి వరకు, జరిగిన, జరుగుతున్న పరిణామాలతో సులువుగా అర్థంఅవుతుంది. ఇది కేవలం తెలంగాణకు మాత్రమేపరిమితంకాదు. దేశ వ్యాప్తంగా కాదూ.. ప్రపంచ వ్యాప్తంగా ఒకే తీరు. విమర్శల స్థాయి వ్యక్తిగత దూషణలకు దిగజారిన విషయం పరిశీలించిన ప్రతిఒక్కరికీ అనుభవమే. ఒక ప్రభుత్వ ఉత్తర్వుతో ఇలాంటి దూషణ భాషణలకు ఫుల్ స్టాప్ పెట్టడం సాధ్యమని ఎవరూ భావించకపోయినా జిఒల ద్వారా అవి ఎంతవరకు నియంత్రించగలరో చూడాలి.

పద్దులు షురూ

≫ సంవత్సరంలో 2016 డిసెంబర్ వరకు ఈ మొత్తం రూ.24వేల 977 కోట్ల 70లక్షలుగా ఉంది. అంటే రెండు సంవత్సరాల గణాంకాలను డిసెంబర్ నెల వరకు పోల్చి చూస్తే పన్నుల ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది కన్నా 19శాతం అధికంగా ఉంది. ఇక ఎక్సైజ్ పన్నును మినహాయిస్తే ఆదాయం వృద్ధి 8 శాతంగా నమోదైంది. ఈ ఆదాయ ంలో వ్యాట్ ద్వారా రూ.19వేల 404 కోట్లు, ఎక్సైజ్ డ్యూటీ సర్దుబాటు రూ.2828 కోట్లు, ఎస్జీఎస్టీ(స్టేట్ జనరల్ సర్వీస్ టాక్స్) నుంచి రూ.735 కోట్లు. ఐజీఎస్టీ (ఇంటిగ్రేటెడ్ గూడ్స్ సర్వీస్ టాక్స్)నుంచి రూ.768 కోట్లతో పాటు పరిహారంగా రూ.169 కోట్లు వచ్చాయి. ఎక్సైజ్ ఆదాయాన్ని మినహాయిస్తే వచ్చినమొత్తం రూ.26వేల 982 కోట్లు కాగా, ఎక్సైజ్‌తో కలిపి ఈ మొత్తం రూ.29వేల 811 కోట్లుగా ఉంది. మొత్తం మీద ఆదాయ వృద్ధి బాగానే ఉందని, ఈ మేరకు బడ్జెట్‌లో పెరుగుదలకు అవకాశం ఉంటుందని ఆర్థిక శాఖ వర్గాలు విశ్లేసున్నాయి. బడ్జెట్ మొత్తంలో 15 నుంచి 18శాతం వరకు వృద్ధి ఉండవచ్చనేది ప్రభుత్వ అంచనా. అన్ని శాఖల నుంచి తుది ప్రతిపాదనలు అందాక వాటిని పరిశీలించి. ఈ నెలాఖరు వరకు కసరత్తు పూర్తి చేస్తామని అర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.

ఈసారి బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌తోపాటు మహిళల సంక్షేమానికి చేపడుతున్న పథకాలకు వెచ్చిస్తున్న నిధులన్నింటినీ ఒకే ఖాతా కిందకు చేర్చే విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థ పరిపుష్టం కోసం ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమిస్తున్న క్రమంలో ప్రత్యేక బడ్జెట్ ప్రణాళిక రూపకల్పనలో ఉన్నతాధికారులు నిమగ ్నమయ్యారు. 20181-19 ఆర్థిక సంవత్సరం నుంచి రైతులకు పంట పెట్టుబడి పథకం ప్రారంభం కానుంది. అటు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి రోజు 24గంటల నిరంత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయం రంగానికి బడ్జెట్ కేటాయిం పులు పెరిగే అవకాశం ఉన్నది. ఈ ఏడాదితో ముగిసిన రైతుల రుణమాఫీకి యేటా రూ.4000 కోట్ల పైచిలుకు నిధులను కేటాయిం చారు. త్వరలో ప్రారంభమయ్యే పంట పెట్టుబడి పథకానికి అవసరమయ్యే ఖర్చు పద్దు బడ్జెట్‌లో మూడు రెట్ల ్కు పైగా పెరుగు తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా కోటీ 42లక్షల ఎకరాలలో వ్యవసాయం సాగవు తుండగా 71 లక్షల 70వేల రైతులకు ఖాతాలున్నాయి. అటు వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరా కోసం అదనంగా మరో రూ.6వేల కోట్ల వరకు భారం భరంచాల్సి ఉంటుంది. వాటిని కూడా వ్యవసాయ బడ్జెట్‌లో చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.5942.97 కోట్లను కేటాయించారు. ఇక వ్యవసాయ అనుబంధ రంగాలను పరిపుష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తోటల పెంపకం, మార్కెటింగ్‌తో పాటు నీటిపారుదల రంగానికి భారీగా నిధులు కేటాయించనుంది.

రాష్ట్రంలో శరవేగంగా కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులకు అనుగుణంగా నీటిపారుదల శాఖ బడ్జెట్ కేటా యింపుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఏటా రూ.25వేల కోట్లను కేవలం నీటిపారుదల శాఖకు కేటాయిస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట మేరకు కేటాయింపులను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2018-19 సంవత్సరానికి బడ్జెట్‌లో భారీ ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ప్రస్తుతం ప్రాజెక్టు పనుల వేగాన్ని అనుసరించి రానున్నబడ్జెట్‌లో రూ.30వేలకోట్లను కేటాయించాల్సిందిగా నీటిపారుదల శాఖ ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపింది. రాష్ట్రంలో 13జిల్లాల పరిధిలో సుమారు 38లక్షల ఎకరాలకు పైగా ఆయ కట్టుకు ప్రాణం పోసే కీలకమైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూ.9వేల కోట్ల కేటాయించాల్సిందిగా నీటి పారుదల శాఖ ప్రతిపాదనల్లో కోరింది. పాత పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.4వేల కోట్లు కావాలని ప్రతిపాదించింది. మరోవైపు మిషన్ కాకతీయకు రూ.2500 కోట్ల ప్రతిపాదనలు పంపిన నీటిపారుదల శాఖ అధికారులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని కేటాయింపులు, వ్యయంవివరాలను కూడా నివేదికలో పొందుపరిచారు. ఆయా ప్రాజెక్టు అధికారుల నుంచి సేకరించిన ప్రతి పాదనలను క్రోడీకరించిన తర్వాత ఈఎన్సీ తుది నివేదికను ఆర్థిక శాఖకు సమర్పించారు. 2018-19 ఆర్థిక సంవత్సరంగాను ప్రగతి పద్దు కింద రూ.27వేల 747.25 కోట్లు, నిర్వహణ పద్దు వెయ్యి రూ.344.45 కోట్లు, మొత్తంగా రూ.29వేల 91.70 కోట్లు కేటాయించాల్సిందిగా నివేదికలో కోరారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.25వేల కోట్లు కేటాయించింది. ఇందులో ప్రగతి పద్దు కింద రూ.23వేల 594.40 కోట్లు కేటాయించారు. గతేడాది డిసెంబర్ 31 నాటికి రూ.8451.75 కోట్లు ఖర్చు చేసినట్లుగా నీటిపారుదల శాఖ తన నివేదికలో పేర్కొంది. ప్రాజెక్టుల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగు తున్న తరుణంలో రానున్న మూడు నెలల్లోనే రూ.11వేల 124.11 కోట్ల ్ల మేర బిల్లుల చెల్లింపు ఉంటుందని నివేదికలో అంచానా వేశారు. ఈ నేపథ్యంలో 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్‌లో అంచనాను రూ.19వేల 933.99 కోట్లుగా పొందుపరిచారు. ఇందులో ప్రగతి పద్దు రూ.18వేల 977.39 కోట్లుగా ఉంది.



రిపబ్లిక్‌డే వేడుకల్లో పాల్గొన్న వివిధ శకటాల కళాకారులు ఆదివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దంపతులను కలుసుకున్న దృశ్యం

వార్తాఫలం

మేషం: వ్యాపారంలో తగ్గుదలకు అవకాశం. అధికార సందర్శన చేస్తారు. కొన్ని కుటుంబ సమస్యలకు అవకాశం.

వృషభం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. మనోవ్యథలకు అవకాశం.

మిథునం: వృత్తియందు సామాన్య విజయాలను పొందుతారు. పాతరుణాలను తీరుస్తారు. సామాన్య ధనలాభాలను పొందుతారు.

కర్కాటకం: శుభకార్యప్రాప్తి, ధనప్రాప్తి, గృహయోగం. కోర్టు వ్యవహారాలు ఇబ్బంది పెట్టే అవకాశం.

సింహం: ఆరోగ్యం బాగుంటుంది. వాహనయోగం, గృహసౌఖ్యాన్ని పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్స్‌కు అవకాశం.

కన్య: గృహసౌఖ్యం, వాహనయోగం ఉంటుంది. ఆరోగ్యసమస్యలు ఉండవు. వృత్తవ్యాపారంలో ధన లాభాలను పొందుతారు.

తుల: బంధువులను దర్శిస్తారు. సౌఖ్యాన్ని పొందుతారు. ఉద్యోగ ప్రాప్తి. సుఖసౌఖ్యాలను పొందుతారు. ప్రమోషన్స్ పొందగలరు.

వృశ్చికం: రుణాలు తీరుస్తారు. ప్రమోషన్స్ పొందుతారు. వాహన యోగం. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఉద్యోగప్రాప్తి.

ధనుస్సు: వృధాసంచారం చేస్తారు. ధనం కోసం అన్వేషణ చేస్తారు. సామాన్య ఫలాలను పొందుతారు.

మకరం: సంఘగౌరవాన్ని పొందుతారు. వృత్తియందు ధనలాభాలను పొందుతాఉ. వస్తు వస్త్రభూషణలు కొనుగోలు చేస్తారు.

కుంభం: దారిద్ర్య బాధలకు అవకాశం. రుణాలు చేస్తారు. చర్చలు చేస్తారు. ధనవ్యం చేస్తారు. శత్రువులపై విజయాన్ని పొందుతారు.

మీనం: వృత్తియందు సంతోష లాభాలను పొందుతారు. శుభ కార్య వ్యయాలు చేస్తారు. భార్యపుత్ర విరోధాలకు అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

తెలంగాణలో పెరుగుతున్న నక్సలైట్ల కదలికలు

- ఎబిబి తరహాలో హత్యలు, ఆస్తుల ధ్వంసానికి దిగిన మావోయిస్టులు
- ప్రజా సమస్యలే అజెండాగా పోరుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటనలు
- నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలలో తనిఖీలు చేయాలని పోలీసులకు ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: తెలంగాణలో మావోయిస్టుల కదలికలు, వరుస హింసాత్మక ఘటనలు మళ్లీ కలకలం రేపుతున్నాయి. కొంత కాలంగా ప్రజా సమస్యలపై మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ, లేఖలు రాస్తూ ప్రజా సమస్యలను ఎజెండా చేసుకుని పోరాటం చేస్తూనే వుంటామని ప్రకటించిన మావోయిస్టులు గత నవంబర్ నెలలో పోలీసులను టార్గెట్ చేస్తూ మందు పాతరలు అమర్చగా తాజాగా కొత్తగూడెం జిల్లాలో శుక్రవారం రాత్రి ఇన్‌ఫార్మర్ పేరిట ఓ యువకుడిని హత్య చేయడంతోపాటు మరో వ్యక్తిపై కాల్పులు జరిపి, పలు వాహనాలను దగ్ధం చేయడం సంచలనం రేపింది. ఏటూరునాగారం ఘటన తరువాత నక్సలైట్ల కదలికలపై నిఘా పెరిగినా 40 మంది మావోయిస్టులు కొత్తగూడెం ప్రాంతంలో దాడికి దిగి, విధ్వంసం సృష్టించడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఏటూరు నాగారం అటవీ ప్రాంతంలో పోలీసులను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అమర్చిన మందు పాతరను గ్రామస్థులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సకాలంలో నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పింది. కొత్తగూడెం జిల్లాలోని పలు గ్రామాలు ఛత్తీస్‌ఘడ్‌కు సరిహద్దుల్లో వుండడంతో అక్కడి నుంచి నక్సలైట్లు సులభంగా రాకపోకలు సాగిస్తూ ఈ ప్రాంతంలో విధ్వంసాలు సాగిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఎపిలోని ఎఒబి సరిహద్దుల్లో వున్న ఏజెన్సీ ప్రాంతాలలో కొంత కాలంగా కొనసా గిస్తున్న హిం సాత్మక ఘటనలను తెలంగాణలోని అటవీ ప్రాంతాలలో సాగించాలని నక్సలైట్లు భావిస్తున్నట్లు అనుమానిస్తున్న పోలీసు శాఖ రాష్ట్ర వ్యాప్తంగా నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలలో తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నక్సలైట్ల ప్రబాల్యం కలిగిన అన్ని ప్రాంతాలలో కూంబింగ్ చేబట్టాలని అన్ని జిల్లాల పోలీసులను ఆదేశించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక కొంత కాలం మౌనంగా వున్న మావోయిస్టులు మళ్లీ పూర్వ వైభవం సాధించేందుకు వ్యూహాలు సిద్ధం చేయసాగారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో ఓ మహిళా నక్సలైట్ సహా ఇద్దరు చని పోవడం సంచలనం రేపగా ఈ ఘటనపై మావోయిస్టులు, ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు భగ్గుమన్నాయి. దీని తరువాత ఛత్తీస్‌గడ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో తెలంగాణకు చెందిన పలువురు నక్సలైట్లు మరణించారు. రెండేళ్ల క్రితం పూర్వపు వరంగల్ జిల్లా ప్రస్తుత భూపాలపల్లి జిల్లాలో జరిగిన మేడారం జాతర సమయంలో నక్సలైట్ల కదలికలు వున్నాయని పోలీసులకు సమాచారం అందింది. దీని తరువాత పొరుగునే వున్న ఛత్తీస్‌గడ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగి పది మంది నక్సలైట్లు చనిపోయారు. ఇందులో తెలంగాణకు చెందిన పవురు వుండడంతో దీని వెనుక రాష్ట్ర పోలీసుల హస్తం వుందని మావోయిస్టులు ఆరోపించారు. ఈ ఘటన తరువాత మావోయిస్టులు పలుచోట్ల వాల్ పోస్టర్లు అంటించారు. ఇందులో ప్రభుత్వ విధానాలను వారు ఎండగట్టారు. భూపాలపల్లి జిల్లాకు చెందిన శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి విధానాలను వ్యతిరేకిస్తూ నక్సలైట్లు వాల్ పోస్టర్లను అంటించారు. ఈ ఘటన కలకలం రేపింది. ఇదే సమయంలో పూర్వపు మెదక్ జిల్లాలో కూడా నక్సలైట్ల వాల్ పోస్టర్లు కలకలం రేపాయి. ఓవైపు రాష్ట్రంలో నక్సలైట్ల ప్రభావం పెద్దగా లేదని, వారి ఉనికి నామమాత్రంగా కూడా లేదని పోలీసులు చెబుతున్న సమయంలోనే మావోయిస్టులు వాల్ పోస్టర్లను అంటించడం కలకల రేపింది. ఇదే సమయంలో రాష్ట్రంలో పలుచోట్ల పోలీసు ఇన్‌ఫార్మర్ల పేరిట నక్సలైట్లు గడచిన మూడేళ్ల కాలంలో పలువురిని దారుణంగా చంపారు. ఇందులో అధి కార పార్టీకి చెందిన వారు కూడా వున్నారు. అయితే రాష్ట్రం ఏర్పడి మూడేళ్లు గడిచిన తరువాత నక్సలైట్లు ఇటీవల కాలంలో తరచూ మీడియా ప్రతినిధులకు ఇంటర్వ్యూలు ఇవ్వడం, లేఖలు పంపడం పోలీసు వర్గాలను కలవరానికి గురిచేయసాగింది. ఈ ఇంటర్వ్యూలు, లేఖలలో నక్సలైట్లు ప్రభుత్వ విధానాలను ఎండగట్టడంతో పాటు పోలీసుల తీరుపైనా విమర్శలు చేయసాగారు. మరోవైపు నక్సలైట్లు తెలంగాణలో మళ్లీ పట్టు సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులకు కచ్చితమైన సమాచారం అందింది. ఒకప్పుడు తమకు పట్టుగా వున్న ఉత్తర తెలంగాణతో పాటు నల్లమల అటవీ ప్రాంతంలో పాగా వేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారని పోలీసులకు అందిన సమాచారంలో వుంది. ఇదే సమయంలో ఈ ప్రాంతాలలో కొత్త భర్తీలు చేస్తున్నారని కూడా వార్తలు అందాయి. దీనిపై పోలీసులు ఆరా తీస్తున్న సమయంలోనే భూపాలపల్లి జిల్లాలోని ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో పోలీసులను టార్గెట్ చేస్తూ మావోయిస్టులు మందు పాతర అమర్చడం పోలీసు శాఖలో కలకలం రేపింది. ఉత్తర తెలంగాణలోని ఏటూరునాగారం అటవీ ప్రాంతం ఒకప్పుడు నక్సలైట్లకు ఖిల్లాగా వుండడం తెలిసిందే. ఈ ప్రాంతంలో గతంలో పలుమార్లు నక్సలైట్లు మందు పాతరలను పేల్చి అనేక మంది పోలీసులను హత్య చేశారు. ఇదే సమయంలో అనేక పోలీసు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో నక్సలైట్లు కూడా చాలా మంది హతమయ్యారు. అయితే ఈ ప్రాంతంలో దాదాపు పదేళ్ల నుంచి నక్సలైట్ల ఉనికి పెద్దగా లేవని చెప్పాలి. అయితే ఇటీవల నెలకొన్న ఇసుక తవ్వకాల వంటి కొన్ని పరి స్థితులు నక్సలైట్లకు అనుకూలంగా మారయని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఏటూరునాగారం అటవీ ప్రాంతంలోని వెంకటాపురం మండలంలోని అలు బాక-మొరవానిగూడెం గ్రామల మధ్య వున్న ప్రధాన రహదారిలో భూ కల్వర్టు కింద నక్సలైట్లు పక్కా వ్యూహంతో మందు పాతరను అమర్చారు. మందు పాతరను కల్వర్టు కింద అమర్చిన నక్సలైట్లు దానిని అనువు చూసి పేల్చేందుకు చిన్నపాటి తీగలను కూడా ఏర్పాటు చేయగా వాటిని స్థానికులు గమనించారు. కల్వర్టు కింద వున్న మందు పాతరను గమనించిన స్థానికులు దీనిని బాంబులు అనుమానించి పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ విషయం తెలియగానే పోలీసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మందు పాతరను నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మందు పాతర అమర్చిన ప్రాంతంలో ఎక్కువగా వెంకటాపురం పోలీసులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇదే సమయంలో సాయుధ బలగం, గ్రే హౌండ్స్ సిబ్బంది కూడా నిత్యం ఈ మార్గంలో వస్తూ పోతూ వుంటారు. అటవీ శాఖ సిబ్బంది సైతం ఈ మార్గం గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. నక్సలైట్లు అమర్చిన మందు పాతరను నిర్వీర్యం చేయడంతో పెద్ద ప్రమాదం తప్పిందని చెప్పాలి. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో గుడిశెలు వేసుకుని పోడు వ్యవసాయం చేసుకుంటున్న గుత్తికోయలను ఏడాది క్రితం అటవీ శాఖ అధికారులు, పోలీసులు బలవంతంగా అక్కడి నుంచి తొలగించడానికి ప్రతీకారంగానే నక్సలైట్లు మందు పాతరను అమర్చి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. అప్పట్లో గుత్తికోయలను ఏటూరునాగారం నుంచి తొలగించడంపై నక్సలైట్లు తీవ్రంగా ఖండించడంతో పాటు దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటన తరువాత కొత్తగూడెం జిల్లాలో చంద్రపుల్లారెడ్డి వర్గానికి చెందిన పది మంది నక్సలైట్లు పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంత మంది నక్సలైట్లు హతమవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.



కొత్తగూడెంలో ఒకరి హత్య, మరొకరిపై కాల్పులు, పలు వాహనాల దగ్ధం

కలకలం రేపుతున్న నక్సలైట్ల హెచ్చరిక లేఖ

ఏటూరునాగారం ఘటనపై ఓవైపు పోలీసుల విచారణ ఇంకా ఓ కొలిక్కి రాకముందే కొత్తగూడెం జిల్లా పినపాక మండలం భూపతిరావుపేటలో శుక్రవారం అర్ధరాత్రి ప్రాంతంలో 40 మంది మావోయిస్టులు వచ్చి పోడెం జోగయ్య అనే వ్యక్తిని గొడ్డలితో నరికి చంపడంతో పాటు తెల్లం రమేష్ అనే వ్యక్తిపై కాల్పులు జరిపారు. కాల్పు ల్లో గాయపడ్డ రమేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇదే సమయంలో స్థానికంగా ఇసుక క్వారీల వద్ద వున్న నాలుగు లారీలు, మూడు ఎక్స్‌వేటర్లు, ఒక ట్రాక్ట ర్లను దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నక్సలైట్లు ఈ తరహాలో విధ్వంసానికి దిగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇసుక క్వారీ అక్రమంగా న డుస్తుందని, ఇదే సమయంలో చాలా మంది అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారని, పోలీసు ఇన్‌ఫార్మర్లుగా పనిచేస్తున్నారని, దీనివల్ల స్థానికులకు తీవ్రంగా నష్టం కలుగుతుందని నక్సలైట్లు పేర్కొన్నారు. ఇన్‌ఫార్మర్లను వదిలేది లేదని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఖరులకు నిరసనగా ఫిబ్రవరి ఐదవ తేదీన బంద్‌కు వారు పి లుపునిచ్చారు. స్థానికంగా వున్న పలువురిని హెచ్చరించారు. నక్సలైట్లు వచ్చిన సమయంలో అక్కడ వుండే పలువురు కాంట్రాక్టర్ల వివరాలు అడిగినట్లుగా తెలుస్తోంది. వారంతా ఆ సమయంలో అక్కడ లేక పోవడంతో ప్రాణాలు దక్కించుకున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇదే సమయంలో నక్సలైట్లు వదిలి వెళ్లిన లేఖ స్థానికంగా కల కలం రేపడంతో పాటు స్థానికంగా భయానక వాతావరణం సృష్టించింది. ఈ ఘటన తరువాత ఇక్కడ పోలీసుల మొహరింపు ఎక్కువైనా స్థానికులు మాత్రం భయం గుప్పిట్లోనే వున్నారు. గత నవంబరులో ఇదే జిల్లాలో చంద్రపుల్లారెడ్డి వర్గానికి చెందిన పది మంది నక్సలైట్లు పోలీసు కాల్పుల్లో చనిపోగా ఇప్పుడు అదే జిల్లాలోని మరో చోట మావోయిస్టులు విధ్వంసం సృష్టించి పోలీసులకు సవాల్ విసిరారు.

ఛత్తీస్‌ఘడ్ నుంచి రాకపోకలు

ఇదిలావుండగా కొత్తగూడెం జిల్లాలో విధ్వంసానికి పాల్పడ్డ నక్సలైట్లు పొరుగునే వున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుంచి వచ్చినట్లు పోలీసులకు సమాచారం అందింది. వీరం తా అక్కడి అటవీ ప్రాంతంలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని తెలంగాణ రాష్ట్రంతో పాటు ఛత్తీస్‌ఘడ్‌లో కూడా విధ్వంసాలు సాగిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా తాజా ఘటన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా నక్సలైట్ల ప్రభావిత ప్రాంతాలలో తనిఖీలు చేయాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. నక్సలైట్ల ప్రబాల్యం కలిగిన అన్ని ప్రాంతాలలో కూంబింగ్ చేబట్టాలని అన్ని జిల్లాల పోలీసులను ఆదేశించారు..

ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

- మరొకరికి గాయాలు - మర్రి చెట్టును ఢీకొట్టిన కారు



ఆదివారం మీర్జాగూడ స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

చేవెళ్లటౌన్, జనవరి 28, ప్రభాతవార్త: హైదరాబాద్-బీజాపూరర్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రైవేట్ ఉద్యోగులు మృతి చెందగా.. మరొకరికి తీవ్రగాయలయ్యాయి. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ స్టేజీ సమీపంలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రవీణ్(28), బరిజెల డేవిడ్ (29), నగరంలోని సుచిత్ర పేట్‌బషీర్‌బాద్‌కు చెందిన అరనుగొండ అర్జున్‌కుమార్ (26), కరీంనగర్ గుర్రంగూడకు చెందిన గుండ్ర శ్రావణ్ (27) ఆదివారం సెలవు ఉండటంతో తెల్లవారు జామున లాంగ్ డ్రైవ్‌కోసం హైదరాబాద్ నుంచి వికారాబాద్‌కు ఆల్టో కారులో బయలుదేరారు. ఉదయం 6.30 గంటల సమయంలో చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ స్టేజీ సమీపంలోకి రాగానే వేగంగా వచ్చి మర్రిచెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో ప్రవీణ్, డేవిడ్, అర్జున్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. శ్రావణ్‌కు రెండు కాళ్లు విరిగాయి. మృతులు ప్రవీణ్, అర్జున్‌కుమార్, గాయపడిన శ్రావణ్ ఉప్పల్‌లోని జంపక్ట్ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారు. డేవిడ్ మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాడు. కారు ముందుభాగం పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో మృతులు కారులో ఇరుక్కుపోయారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ గురువయ్య, ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, సిబ్బంది హుటహుటిన ఘటనా స్థలానికి వెళ్లి ప్రమాదానికిగల వివరాలను పరిశీలించారు. కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకుతీసి పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన శ్రావణ్‌ను చికిత్స నిమిత్తం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఆసుపత్రికి చేరుకున్న బంధువులు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందడంతో ఆసుపత్రి పరిసర ప్రాంతం బంధువులతో కిక్కిరిసిపోయింది. మృతదేహాలను చూసిన బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. బంధువుల రోధనలు పలువురిని కంటతడిపెట్టించాయి. మృతులు ప్రవీణ్, డేవిడ్‌కు వివాహాలు జరిగాయని బంధువులు తెలిపారు.

సేంద్రియ ఎరువులతోనే పంటలు పండించాలి

ప్రతి రైతు భూపరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

ఇ పాస్‌మిషన్లద్వారానే ఎరువుల లావాదేవీలు

భూపరీక్షల కార్డుల ఆధారంగా ఎరువులు,

పంటలు వేయటంపై వందన ద్వివేది ఆరా



ఆదివారం వికారాబాద్‌లో గ్రోమోర్ దుకాణంలో వివరాలు తెలుసుకుంటున్న వందన ద్వివేది

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రైతులకోసం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న పథకాల పనితీరు రాష్ట్ర ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలుపరుస్తున్నాయనే విషయంపై కేంద్ర వ్యవసాయశాఖ అడిషనల్ కమిషనర్ వందన ద్వివేది వికాబాద్ జిల్లా పరిధిలోని పలు మండలాల్లో ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇపాస్ మిషన్లద్వారా ఎరువుల విక్రయం, భూపరీక్షల ధృవీకరణల ఆధారంగా పంటలకు వాడే ఎరువులు, విత్తనాలు అందిస్తున్నారా లేదా అనే అంశంపై ఆమె రైతులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత కాలం పద్ధతుల ఆధారంగా పండించిన పంటలే మానవాలికి ఆరోగ్యాన్ని ఇస్తాయని ఉత్పత్తి ఎంత వచ్చిందనేది ముఖ్యంకాదు ఆరోగ్యకరమైన పంట దిగుబడులు సాధించేందుకే కేంద్ర ప్రభుత్వం రైతులకు వెసులుబాటు కలిగించే పథకాలను రూపొందించిందన్నారు. సేంద్రీయ ఎరువులను ఉపయోగించి పండించిన పంటలు మనిషితోపాటు జీవరాసులన్నింటికీ ఆరోగ్యకరమైన ఆహారమని తెలిపారు. రసాయన ఎరువులతో పండించిన పంటలు మానవ శరీరాలపై దుష్ప్రభావం చూపి ఆర్థికంగా, మానసికంగా రైతు కుటుంబాలే కాకుండా యావత్ దేశ ప్రజల ఆరోగ్యంపై చెడుప్రభావం చూపుతాయని రైతులకు అవగాహన కల్పించారు. గతంలో రైతు పొలం వరకూ ప్రభుత్వ అధికారులు వచ్చేవారు కాదని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు ఉత్పత్తులను, రైతులను కాపాడేందుకు ఫసల్ బీమా యోజన, హెల్ప్‌లైన్‌ద్వారా సమాచారం ఇచ్చిపుచ్చుకోవడంతోపాటు వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో రైతులు పండించే పంటలకు దగ్గరుండి సూచనలు, సలహాలు ఇస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. రైతే దేశానికి వెన్నుముక అని తెలిపారు. రైతు లేని రాజ్యం ఎడారి అవుతుందని, రైతు క్షేమంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని కొత్తగడి, జైదుపల్లి, ధారూర్, ఆవుసుపల్లి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పంటలను, భూములను పరిశీలించిన అనంతరం గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇ పాస్ మిషన్లు ఉపయోగిస్తున్నారా, లేదా? అనే విషయాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు పండించిన పంట ఉత్పత్తులను దేశంలో ఆన్‌లైన్ మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశముందని మద్దతు ధరలుకూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించిందని రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అమలుచేయాలని ఆమె సూచించారు. దళారుల వద్దకు వెళ్లి మోసపోకుండా అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తున్నారా ? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు

యాసంగిలో అరకొర రుణాలే

- అక్కరకు రాని రుణ పరిమితి
- పెట్టుబడులకోసం రైతుల పాట్లు

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: తెలంగాణలో యాసంగి సీజనులో రైతాంగానికి అరకొర రుణాలే గతవుతున్నాయి. వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం బ్యాంకులు అమలు చేస్తున్న స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రైతులకు అక్కరకు రావడం లేదు. సాగు నిమిత్తం క్షేత్రస్థాయిలో పెట్టుబడులను పరిగణలోకి తీసుకోకుండా రుణ పరిమితిని నిర్ణయించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ పంట రుణాలకు సంబంధించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెట్టుబడులు పెరుగుతున్నా అందుకు అనుగుణంగా రుణ పరిమితి మాత్రం పెరగడం లేదు. ఈమేరకు ప్రస్తుత సంవత్సరంలో వ్యవసాయ పెట్టుబడులకు సంబంధించి పంటల వారీగా బ్యాంకులు ఇవ్వాల్సిన ఏకీకృత రుణ పరిమితిని రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ గతంలోనే నిర్ణయించింది. ఇందులో భాగంగా యాసంగి సీజనులో సాగునీటి వనరులున్న ప్రాంతాల్లో ఎకరానికి 28 వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకూ రుణం ఇవ్వాలని నిర్ణయించింది. అదేవిధంగా ఆహార ధాన్యాలు, ఉద్యాన, నూనెగింజల పంటలకు సంబంధించి మొత్తం 70 పంటలకు గాను రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను ఖరారు చేసింది. అత్యధికంగా చెరకు, పసుపు పంటలకు 50 వేల రూపాయల నుండి 55 వేల రూపాయలకు, ద్రాక్ష పంటకు 80 వేల రూపాయల నుండి 85 వేల రూపాయల వరకూ రుణ పరిమితిని నిర్ణయించింది. అత్యంత తక్కువగా సజ్జ, రాగి పంటలకు 8 వేల రూపాయల నుండి 9 వేల రూపాయలు చేశారు. ఉల్లికి ఎకరానికి 18 వేల రూపాయల నుండి 22 వేల రూపాయలుగా నిర్ధారించారు. టిష్యూ కల్చర్‌లో పండించే అరటికి 75 వేల రూపాయల నుండి 80 వేల రూపాయలుగా నిర్ణయించారు. జామ తోటలు వేసే రైతులకు 18 వేల రూపాయల నుండి 22 వేల రూపాయలకు, సపోటాకు 18 వేల రూపాయల నుండి 20 వేల రూపాయలుగా నిర్ణయించింది. కాగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను నిర్ణయించడంలో సాంకేతిక కమిటీ వ్యవహరిస్తున్న తీరును పలువురు రైతులు తప్పుపడుతున్నారు. వాస్తవ పరిస్థితులకు భిన్నంగా నిర్ణయాలు తీసుకోవడం సమంజసంగా లేదని విమర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేల హెక్టార్లలో ఉల్లి సాగు చేస్తున్నట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఈ సాగును ప్రస్తుత ఖరీఫ్ సీజనులో మరో 10 హెక్టార్లకు అయినా పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. దీని నిమిత్తం ప్రత్యేకంగా రాష్ట్రంలో ఉల్లి క్లష్టర్లను ఏరా ్పటు చేసి సాగు చేస్తున్న రైతులను గుర్తించింది. ఉల్లి సాగుకు ఎకరానికి 60 వేల రూపాయల వరకూ రైతులు ఖర్చు చేస్తే కేవలం 6 టన్నులు మాత్రమే దిగుబడి అవుతోంది. కొత్త విత్తనాన్ని వినియోగిస్తే ఎకరానికి 12 టన్నుల దిగుబడి సాధించవచ్చని సంబంధిత అధికారులు తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లిని ఉత్పత్తి చేసేందుకు రైతులకు సుమారు 10 రూపాయలు ఖర్చవుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులే చెబుతున్నారు. అయితే రాష్ట్ర సాంకేతిక కమిటీ మాత్రం బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణ పరిమితిని ఎకరానికి 22 వేల రూపాయలుగా నిర్ణయించింది. దీంతో బ్యాంకులు ఇచ్చిన 22 వేల రూపాయలు కాకుండా, మిగిలిన పెట్టుబడి నిమిత్తం దాదాపు 38 వేల రూపాయలను సంబంధిత రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. అదేవిధంగా మద్దతు ధరలను నిర్ణయించడంలో కేంద్రంలోని ధరల నిర్ణయాక కమిటీ ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రైతాంగాన్ని అన్యాయం చేస్తుండగా, దీంతోపాటు, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను కూడా నిర్ధారించడంలో తమకు తీరని ద్రోహం జరుగుతోందని రెండు రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను నిర్ధారించడంలో సాంకేతిక కమిటీ తీరు వల్లే బ్యాంకులు పూర్తిస్థాయిలో పెట్టుబడులకు అవసరమైన రుణాలను ఇవ్వడం లేదని పలువురు అంటున్నారు. ఇందువల్ల వ్యవసాయ పెట్టుబడుల కోసం ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానిస్తున్నారు. వ్యవసాయ పెట్టు బడుటల నిమిత్తం పంట రుణాలను సకాలంలో, సరిపడా బ్యాంకులు ఇవ్వకపోవడంతో అత్యధిక మంది రైతులు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ప్రైవేటు సంస్థలు, ఫైనాన్స్ కంపెనీలు, వడ్డీ వ్యాపారుల వద్ద 10 నుండి 25 రూపాయల వరకూ అధిక వడ్డీ చెల్లించేలా అప్పులు తెస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. ఈవిధంగా తెలంగాణలో రైతులు వ్యవసాయం నిమిత్తం వానాకాలం, యాసంగి సీజన్లలో ఏటా దాదాపు 22 వేల కోట్ల రూపాయల వరకూ ప్రైవేటు అప్పులు చేస్తున్నట్లు అధికారిక అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఈనేపథ్యంలోనే రైతులకు అవసరమైన పెట్టుబడులను బ్యాంకులు తీర్చడంలో ఘోరంగా విఫలమవుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

లైసెన్స్ లేకుండానే ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త : ప్రభుత్వ సంస్థలలో ఖాళీలను భర్తీ చేసేందుకు ఔట్ సోర్సింగ్ పద్ధతిని ఎంచుకోవడం అక్రమార్కుల పాలిట వరంగా మారింది. కొన్ని ఏజెన్సీలు ఎలాంటి సర్టిఫికెట్లు లేకుండానే ఉద్యోగులను నియమిస్తూ ప్రభుత్వానికి టోకరా ఇస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో వందల సంఖ్యలో ఏజెన్సీలు చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్ లేకుండానే ఉద్యోగులను నియమిస్తూ మోసాలకు పాల్పడుతున్నాయి. గత ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని టీఆర్ఎస్ హామీ ఇచ్చింది. ఇందుకు అనుగుణంగానే రాష్ట్రంలో ఆ పార్టీ అధికారంలోకి రావడంతో ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలను సేకరించాలని ఆయా విభాగాల అధిపతులను ఆదేశించింది. అయితే, దాదాపు ప్రభుత్వంలోని అన్ని శాఖలు కిందిస్థాయి సిబ్బందిని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతుల ద్వారానే నియమించుకుంటున్నాయి. వీరికి థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా వేతనాలు చెల్లిస్తారు. ఇలా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించిన ఉద్యోగులకు ఆయా ఏజెన్సీలు సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా ఉద్యోగికి నియామకం సమయంలో ఒక వేతనం చెప్పి తీరా ఇచ్చే సమయంలో అంతకు తక్కువ ఇస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేమని అడిగితే కాంట్రాక్టు ఉద్యోగం అయినందున ఎక్కువ వేతనం రాదని బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఒకవేళ తమ నియామకం సమయంలో చెప్పిన వేతనమే ఇవ్వాలని డిమాండ్ చేసిన ఉద్యోగులను తప్పించి వారి స్థానంలో ఇతరులను నియమించుకుంటున్నారు. దీంతో గట్టిగా అడిగితే తమ ఉద్యోగం ఎక్కడ పోతుందోననే భయంతో మిగతా ఉద్యోగులు వేతనంపై కాంట్రాక్టు ఏజెన్సీను ప్రశ్నించడానికి ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో అప్పటికప్పుడే కొన్ని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. ఎలాంటి అనుభవం లేకుండానే, వందల సంఖ్యలో ఉద్యోగులను తమ ఏజెన్సీ ద్వారా వివిధ విభాగాలలో నియమిస్తున్నాయి. ఇందుకు గాను ఉద్యోగుల నుంచి ముందుగానే లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం తమను రెగ్యులర్ చేస్తే ప్రతీ నెలా వేలాది రూపాయల వేతనం అందుకోవచ్చన్న ఆశతో సదరు ఉద్యోగులు ఏజెన్సీలకు అడిగినంత సమర్పించుకుంటున్నారు. ఏదో ఒక విభాగంలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగిగా నియమించబడిన తరువాత సదరు ఏజెన్సీకి రిజిస్ట్రేషన్ లేదనీ, చివరకు లేబర్ కాంట్రాక్టు కూడా లేదని తెలియడంతో లబోదిబోమంటున్నారు.

బొబ్బిలిలో న్యాయవాదులకు లీగల్ వర్క్‌షాపు

బొబ్బిలి, జనవరి 28, ప్రభాతవార్త: బొబ్బిలిలో మొదటిసారిగా న్యాయవాదులకు లీగల్ వర్క్‌షాపు నిర్వహించడం సంతోషకరమని ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు జడ్జి యు.దుర్గాప్రసాద్ అన్నారు. బొబ్బిలి బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు చెల్లారపు సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం స్థానిక శ్రీసూర్య రెసిడెన్సీలో న్యాయవాదులకు లీగల్ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ న్యాయవాదులు పటుత్వమైన వాదనలను వినిపించాలని, జూనియర్లు ప్రయోజనాత్మకంగా ఇష్టపడి చదవాలని అన్నారు. బొబ్బిలి ప్రాంతం బాగా వెనుకబడినదైనప్పటికీ విజ్ఞానాని ్న, మంచి అనుభవజ ్ఞనాన్ని అందించే ప్రాంతమని గతంలో ఇక్కడ పనిచేసిన న్యాయాధికారుల ఉవాచ అని అన్నారు. వారంతా ఇక్కడ నుంచి వెళ్లిన తరువాత కీలకమైన పదవులను అలంకరించిన సంగతిని ఆయన తెలియజేశారు. అప్రిషియేషన్ ఆఫ్ ఎవిడెన్స్ అండ్ ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ స్టాటిట్యూస్ అనే అంశంపై ఆయన న్యాయాధికారులకు, న్యాయవాదులకు అవగాహన కల్పిస్తూ పలు ఉదాహరణలను ఉటంకించారు. దత ్త త లిటిగేషన్ల పరిష్కారాన్ని వివరించారు. చిన్నపిల్లల సాక్ష్యాన్ని కూడా కోర్టు పరిగణించేందుకు గల అవకాశాలను తెలుపుతూ ప్రకాశం జిల్లాలో భార్యను భర్త హతమార్చిన కేసులో చిన్నారి సాక్ష్యాన్ని పరిగణనలోనికి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. లా కమీషన్ నివేదికలను అధ్యయనం చేయాలన్నారు. లా కమీషన్ అనేక సవరణలను ప్రతిపాదిస్తుందన్నారు. న్యాయచట్టంలోని పదజాలాలను అర్థం చేసుకోవాలని, వాటిని సక్రమంగా పొందుపరచాలే తప్ప ప్రత్యామ్నాయ భాష్యం పనికిరాదన్నారు. భార్య అయినప్పటికీ కూడా మైనర్‌తో లైంగిక కార్యకలాపాలు చేయడం నేరమని, ఇందుకు సంబంధించి కొన్ని చట్టాలలో క్లాజులు పరస్పర భిన్నమైన అంశాలుండడంతో సుప్రీమ్‌కోర్టు కచ్చితమైన ఆదేశాలు జారీచేసిందని, పోక్సో చట్టంతో ఇదే ఫైనల్ అని ఆయన అన్నారు. న్యాయమూర్తి దుర్గాప్రసాద్ తన ప్రసంగంలో వ్యభిచార వృత్తి, తల్లికి చెందిన ఆస్తుల లిటిగేషన్లను విచారించినప్పుడు మానవీయకోణంలో తనకు ఎదురైన అనుభవాలను వివరించిన సందర్భంలో ఉద్విగ్నభరిత వాతావరణం నెలకొంది. బొబ్బిలి బార్ తనకు అనేక అనుభవాలనిచ్చిందని ఆయన కితాబు ఇచ్చారు..

హైకోర్టు జడ్జి దుర్గాప్రసాద్ జ్యూడిషియల్ స్టేట్స్‌మన్: ఉంగట్ల

బొబ్బిలి బార్ అసోసియేషన్ నుంచి ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు స్థాయికి ఎదిగిన గౌరవ జడ్జి యు.దుర్గాప్రసాద్ జ్యూడిషియల్ స్టేట్స్‌మన్ అని విశాఖ రెండో అదనపు జిల్లా జడ్జి ఉంగట్ల సత్యారావు కొనియాడారు. ఇలాంటి మేధావులు న్యాయవ్యవస్థకు చాలా అవసరమని అన్నారు. నిరంతర అధ్యయనం అందరిలో ఉండాలన్నారు. జడ్జిలు, న్యాయవాదులు ఓ స్పష్టమైన నిర్దేశత్వాన్ని కలిగి ఉండాలన్నారు. జూనియర్లను సీనియర్లు బాగా ప్రోత్సహించాలన్నారు. ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మకమైన చర్చలు జరుగుతుండాలన్నారు. బొబ్బిలి బార్ గత తరం వారికి ఇప్పుడు వారికి గాని కర్మభూమి లాంటిదని అన్నారు. ఇక్కడ పనిచేసిన న్యాయవాదులు ఓలేటి , సాలా కొండలరావు, మత్స సత్యనారాయణ, బొత్స వెంకటరావు, జవహర్, వడ్డాది, వరాహగిరి ప్రసాదరావు ప్రభృతులు జూనియర్లకు ఎంతో మార్గదర్శకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. జూనియర్లకు ఆదర్శప్రాయంగా మెలిగేందుకు సీనియర్లంతా బార్‌లో మంచి చర్చోపచర్చలుచేయాలని ఉంగట్ల హితవు పలికారు. ఈ వర్క్‌షాపులో జిల్లా ఒకటవ అదనపు జడ్జి వెంకటేశ్వరరావు, పార్వతీపురం రెండో అదనపు జిల్లా జడ్జి హెచ్ చంద్రశేఖర్, స్థానిక సీనియర్ సివిల్ జడ్జి ఎన్.రాజ్యలక్ష్మి, బార్‌కౌన్సిల్ సభ్యులు ఎస్.కృష్ణమోహన్, బీవీ రమణమూర్తి, స్థానిక సీనియర్ న్యాయవాదులు, బార్ ప్రతినిధులు బొత్స రవి, పెదపెంకి శివప్రసాద్, మత ్స బెనర్జీ, తాన్న రామకృష్ణ, అమరాపు రామకృష్ణ, గంటి గోపాలకృష్ణశర్మ, జగదీశ్వరరావు, మత్స ఆనంద్‌కుమార్, లక్ష్మీదీపవల్లి, మురళీమోహన్‌కుమార్ పాల్గొన్నారు.

వార్త

పుస్తకం అనేది నోరు తెరువని ఉపన్యాసకుడు. మౌనం వహించిన మహాకవి. ఒంటరి తనాన్ని పోగొట్టే స్నేహితుడు.

-సౌమిత్రి

ప్రమాదం అంచున ప్రజారోగ్యం

ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూ వీరూ అనే తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పటికీ తలవంచుకోవాలని వాస్తవాన్ని చాటుతూ ప్రజారోగ్యంపై రకరకాల వ్యాధులు దాడులు చేస్తున్నాయి. వాస్తవంగా నేడు ప్రపంచం ఎంతో అభివృద్ధిచెందింది. రకరకాల మందులు కనుగొన్నారు. సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. అయితే అంతకు రెట్టింపుస్థాయిలో వ్యాధులు కూడా పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ రంగంలోని వైద్యం అంతంత మాత్రంగానే ఉంటున్నది. పాలకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిధులు కేటాయిస్తున్నా దక్షతతో నియమిస్తున్నా, సామాన్య ప్రజలకు వైద్యం అందించడంలో సఫలీకృతం కాలేకపోతున్నారు. అటు ప్రైవేట్‌రంగం పూర్తిగా వ్యాపార ధోరణిలోనే వ్యవహరిస్తున్నది. సామాన్యులు అందుకోలేని విధంగా చికిత్స ఖర్చులు పెంచేశారు. అసలు రోగనిర్ధారణకై రకరకాల పరీక్షలతో ఆర్థికంగా మోయలేని భారం మోపుతున్నారు. ఫలితంగా సామాన్యులకు వైద్యం అందని పండుగా తయారవుతున్నది. ముఖ్యంగా పసిపిల్లల మరణాలు అంతకంతకు పెరగడం ఆందోళనకరంగా మారుతున్నది. శిశువులకు ప్రాణగండం, గర్భస్తదశనుంచే ప్రారంభంఅవుతుంది. ఈ శిశుమరణాలు నియంత్రించేందుకు పాలకులుచేసిన, చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఈ మరణాల సంఖ్య పెరుగుతున్నా భారతదేశం ముందు వరసలో ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. మరణాల్లో దాదాపుయాభై శాతం పుట్టినబిడ్డ ఒక్కరోజులోనే మరణిస్తున్నది. తొలిమరణాలసంఖ్య విషయంలో పొరుగునున్న పాకిస్థాన్, చైనాలాంటి దేశాలతో పోలిస్తే భారత్‌పై స్థానం లోనేఉంది. వాస్తవంగా భారత ప్రభుత్వం ఈ శిశుమర ణాలు తగ్గించేందుకు దశాబ్దాలుగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నది. కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నది. తల్లిబిడ్డల ఆరోగ్యసాధన కోసం దాదాపునాలుగు దశాబ్దాల క్రితం సమీకృత శిశుఅభివృద్ధి పథకం ఆరంభించారు. లక్షలాది కేంద్రాలు ప్రారంభించారు. ఈ నాలుగు దశాబ్దాల్లో లక్షలాది కోట్లరూపాయలు వెచ్చించారు. కానీ ఈ శిశుమరణాల సంఖ్య అంతకంతకు పెరుగుతున్నది. ఇందులో వ్యవస్థీకరణ లోపాలతో జరుగుతున్న మరణాలు కూడా తక్కువేమీ కాదు. పిల్లల ప్రభుత్వ ఆస్పత్రిలోనే మరణాలు సంభవిస్తున్నాయి. సకాలంలో వైద్యసహాయం అందక మందులు లేక మారుమూల ప్రాంతాల్లో ఎంత మంది అన్నెం పున్నెం ఎరుగని చిన్నారులు బలైపోతున్నారో లెక్కకు అందవు. అవి వెలుగు చూసే అవకాశం కూడా తక్కువే. ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చి అక్కడ సరైన సకాలంలో వైద్యం అందక కన్నుమూస్తున్న చిన్నారుల గూర్చి బయటకు వస్తున్నాయి. గత ఏడాది ఉత్తరప్రదేశ్‌లోని బాబారాఘవదాస్ గోరఖ్‌పూర్ వైద్య కళాశాల ఆస్పత్రిలో డెబ్బైమంది చిన్నారులు మృత్యువాత పడిన సంఘటన దేశప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆ తర్వాత యూపిలోని ఫరుఖాబాద్ ప్రభుత్వఆస్పత్రిలో మరో నలభైఎనిమిది మంది బాలలు కన్ను మూసిన సంఘటన ఉలిక్కి పడేలా చేసింది. ఇలాంటి నిర్లక్ష్యాలు కూడా బాలల మరణాలకు కారణమవుతున్నాయి. బకాయిలు చెల్లించని కారణంగా ఆక్సిజన్ సరఫరాలో కొరత ఏర్పడి చోటు చేసుకున్న ఇలాంటి సంఘటనలు దేశంలో జరుగుతూనే ఉన్నాయి. 1980నుంచి గోరఖ్‌పూర్ ఆస్పత్రిలోదాదాపు పది వేల మందికిపైగా చిన్నారులు మృత్యువాతపడినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇక డెంగ్యూ, అతిసార, స్వైన్‌ఫ్లూ తదితర వ్యాధులు సోకినప్పుడు చిన్నారులను ఆస్పత్రిలో చేరిస్తేవైద్యం అంతంత మాత్రంగానే అందడంతో పరలోకానికి పయనం కడుతున్నారు. కేరళలో ఇలాంటి సంఘటనలే జరిగాయి. పెరుగుతున్న వ్యాధులు, రోగులు చాలీచాలని సిబ్బంది, మందుల కొరత ప్రజారోగ్యాన్నిపతనం అంచుకు తీసుకుపోతున్నదని చెప్పవచ్చు. దీనికి పాలకవర్గ పర్యవేక్షణలోపం పరిస్థితిని మరింత దిగజారుస్తున్నది. అమెరికా లాంటి దేశాల్లో ఆరోగ్యవ్యయంలో ఎనభైశాతంపైగా ప్రభుత్వాలే వెచ్చిస్తుండగా మనదేశంలో ముప్పైకి మించడం లేదు. థాయిలాండ్, క్యూబా లాంటిదేశాలు తమ దేశంలోని పౌరులందరికి ఆరోగ్యసేవలు అందించేస్థాయికి చేరుకున్నాయి. నాణ్యమైన ఆరోగ్యసేవలు పొందడానికి పౌరులకు రాజ్యాంగబద్ధమైన హక్కుగా తీర్మానం చేస్తూ థాయిలాండ్ ఏకంగా ఒక చట్టాన్ని రూపొందించింది. అన్నిటికంటే ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్పత్రుల విస్తరణకు థాయ్‌ప్రభుత్వం భారీగా వెచ్చిస్తున్నది. అభివృద్ధిచెందుతున్న అన్నిదేశాలు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టిపెడుతున్నాయి. అవసరం మేరకు నిధులు కేటాయిస్తున్నాయి. కానీ భారత్‌లో ఆ పరిస్థితి కన్పించడంలేదు. ప్రజారోగ్యరంగంపై వ్యయాన్ని కనీసం రెండుశాతం కన్నా పెంచుతామని ఎప్పటి నుంచో చెప్తున్నా అవి కార్యరూపం దాల్చలేదు. ప్రతిజిల్లా కేంద్రంలోనూ ప్రభుత్వ ఆస్పత్రిని నాణ్యమైన సదుపాయాలతో ఆధునీకరిస్తామని చేసిన వాగ్దానాలు కూడా మాటలుగానే మిగిలిపోయాయి. దీనికితోడు నకిలీ మందులు మార్కెట్లోకి విచ్చలవిడిగా వస్తున్నాయి. రకరకాల పద్ధతులలతో తయారు చేస్తున్నారు. అధికారికంగా మనదేశంలోని ఇరవైవేల పైగా మందులు నమోదై ఉంటే అందుకు రెట్టింపు స్థాయిలో రకరకాల మందులు చెలామణి అవుతున్నాయి. ఔషధ ధరల నియంత్రణ విధానం రూపొందించడంలోనూ అమలుచేయడంలోనూ పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు శాపంగా మారుతున్నది. ప్రజారోగ్యాన్ని గుల్లచేస్తున్న ఈ నకిలీ మందులు మార్కెట్లోకి ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. ఏదిఏమైనా ప్రజారోగ్యాన్ని అందరూ కలిసి పతనం అంచుకు తీసుకుపోతున్నారేమోననిపిస్తున్నది. ఇప్పటి కైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రజారోగ్యసంరక్షణ బాధ్యత తమపై రాజ్యాంగం పెట్టిందనే విషయాన్ని పాలకులు ఎప్పుడూ విస్మరించరాదు.



తెలుగు ప్రాచీన భాషగానే కాకుండా నిరంతర గంగాప్రవాహంలా మార్పువైపు ప్రవహిస్తున్నది. తెలుగు ప్రజలపై ఆంగ్లభాష, పాశ్చాత్యసంస్కృతుల ప్రభావం ఎక్కువగా ఉంది.

- జస్టిస్ ఎన్వీ రమణ
సుప్రీంకోర్టు న్యాయమూర్తి



దుర్మార్గపు పాలన, ఉగ్రవాదం నుంచి ప్రపంచాన్ని కాపాడేందుకు మిత్రదేశాలు తమ భద్రతను పటిష్టం చేసుకోవాలి.

- డొనాల్డ్ ట్రంప్
అమెరికా అధ్యక్షుడు

ప్రజావాక్కు

బస్సుఛార్జీల పెంపు

జాతరలు, పుణ్యక్షేత్రాల దర్శనాలకు వెళ్లే సామాన్య ప్రజల నుంచి ప్రభుత్వం ఆదాయం రాబట్టాలనుకోవడం సరికాదు. ఆయా సందర్భాల్లో సాధ్యమైన మేర వారికి రాయితీలు అందచేయడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ముస్లింల హజ్ యాత్ర కోసం కేంద్ర ప్రభుత్వం ఏటా కొన్ని వందల కోట్ల రూపాయలు కేటాయిస్తోంది. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా జెరూసలెం వెళ్లే క్రైస్తవులు ఒక్కొక్కరికి గతంలో రూ. 25 వేలు అందచేసింది. అదే ప్రభుత్వం ఇప్పుడు మేడారం జాతరకు వెళ్లాలనుకుంటున్న హిందువులపై ఛార్జీల భారాన్ని మోపుతోంది. మేడారం జాతరకు వెళ్లేవారిలో అత్యధికంగా పేద, గిరిజనులు ఉంటారు.

-జి.అశోక్,గోదూర్, జగిత్యాలజిల్లా

పాగా వేస్తున్న బిజెపి

2019 ఎన్నికలే లక్ష్యంగా బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా తన వ్యూహాలను చాపకిందనీరులా అమలు పరుస్తుంది. ఇటీవల పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల్లో అప్రతిహత విజయాలు సాధించి ఇక దక్షిణాన తెలంగాణ రాష్ట్రంపైన దృష్టి సారించింది. తదనుగుణంగా గట్టిపునాదులే వేసేలా కార్యాచరణ రూపొందించుకుంది. తెలంగాణాలో పాగా వేసి దక్షిణాదిన కూడా సత్తా చాటాలన్న కృతనిశ్చయంతో బిజెపి ఉంది. తెలంగాణ ప్రభుత్వ పాలన సంక్షేమ పథకాలతోనే సాగుతోంది. అయితే అమలు చేసే యంత్రాంగం లేదు. పనిచేసే వారులేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పాలన పట్ల విసిగిపోయారు. మంచి పాలనకైఎదురుచూస్తున్నారు.

-కె.శివప్రసాద్, నల్గొండ

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

రహదారులపై రోడ్డుప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్నాయే కానీ అదుపులోకి రావడం లేదు. స్వీయ తప్పిదాలవల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అమాయకుల ప్రాణాలు తీస్తున్నారు. అతివేగం ప్రమాదాలకు ముఖ్యకారణం. సెల్‌మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపడం, అనవసరమైన ఓవర్ టేకింగ్‌లూ నిర్లక్ష్యంగా రోడ్డు క్రాసింగ్ చేయడం, చిన్నవయసులో డ్రైవింగ్, యువత అతి దూకుడుగా వాహనాలను నడపడం తదితర కారణాలు ప్రమాద హేతువులవుతున్నాయి.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

మద్యం షాపులపై ఉక్కుపాదం

రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాలకునిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వకూడదు. నేటి యువత, దేశానికి రాష్ట్రానికి వన్నె తెచ్చినమహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకొని దేశానికి, రాష్ట్రానికి మంచి పేరును తీసుకొచ్చేవిధంగా యువతరం అడుగులు వేయాలి. అలాంటప్పుడు మహనీయుల విగ్రహాల పక్కనవైన్‌షాపులు ఏర్పాటుచేస్తేఎలా?

-గుండమల్ల సతీష్‌కుమార్, సంస్థాన్‌నారాయణపురం

ఉనికిని కోల్పోతున్న కమిటీలు

పాఠశాలల పనితీరు మెరుగుపరిచే సదుద్దేశ్యంతో ప్రభుత్వం గుంటూరుజిల్లాలో నియమించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు తమ ఉనికిని కోల్పోయాయి. అందువలన విద్యావ్యవస్థలో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం కనుమరుగు అవుతోంది. పాఠశాలలోని సమస్యలపై సమగ్రంగాచర్చించి జిల్లా విద్యాశాఖకు సిఫార్సులుపంపడం ఈ కమిటీలముఖ్యోద్దేశం. అయితే ఈకమిటీలలో రాజకీయజోక్యం, నిరక్షరాస్యుల సంఖ్య పెరగడం వంటి కారణాల వలన వాటి పనితీరు అధ్వాన్నంగా మారింది.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

ధ్వనికాలుష్యాన్ని అరికట్టాలి

టెలివిజన్‌లో సీరియల్స్ ఇతరకార్యక్రమాల మధ్యలో ప్రకటనలువచ్చేసరికి ఒక్కసారిగా శబ్దంపెంచేస్తున్నారు. ఇదిసరైన పద్ధతి కాదు. ధ్వని కాలుష్యం వల్ల తమ పనులకు ఆటంకం కలగడమే కాకుండా అనారోగ్య సమస్యలున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. టి.వీ రేడియోలలో కార్యక్రమాలను వినదగిన స్థాయిలో ఎవరి ఇష్టానుసారం వారు ట్యూన్ చేసుకుంటారు. యాడ్స్ వచ్చేసరికి శబ్దం పెంచేయాల్సిన అవసరమేమిటి?

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

మర్యాదను పాటించాలి

ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పరస్పర సమన్వయంతో ఆరోగ్యకర వాతావరణంలో పనిచేయడం అవశ్యం. అయితే ఈ మధ్యకాలంలో తెలుగు రాష్ట్రాలలో ఇరువురు లక్ష్మణరేఖ దాటి ప్రవర్తించడం పరస్పర విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం సర్వసాధారణమైపోయింది. ప్రజాప్రతినిధులు పరస్పరం ఆరోపణలకు దిగితే ప్రజల దృష్టిలో చులకనకావడం ఖాయం.

-కె.రమణాచారి, హైదరాబాద్


న్యాయవ్యవస్థను చిన్నబుచ్చినట్లే!



డా॥అవుటపల్లి సృజన
ప్రిన్సిపాల్,అల్సా

భారత న్యాయవ్యవస్థ చరిత్రలో ఎప్పుడు జరగని, ఎరుగని విధంగా అసాధరణ పరిణామం ఇప్పుడు చూస్తున్నాం. నలుగురు సర్వోన్నత న్యాయస్థానం జడ్జీలు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గగోరు, జస్టిస్ మదన్ బి లోకూర్, జస్టిస్ కురియన్ జోసెఫ్ మీడియా సమావేశం నిర్వహించడం వింత. వారు ప్రధాన న్యాయమూర్తి మీద వేలు ఎత్తి చూపడం మరో విడ్డూరం. ఈ వింతను, విడ్డూరాన్ని దేశంలో వందలసంఖ్యలో ఉన్న పెద్ద, చిన్నస్థాయి జడ్జీలు, వేల సంఖ్యలో ఉన్న నాయ్యవాదులు, న్యాయకోవిదులు, లక్షల సంఖ్యలో ఉన్న లా డిగ్రీ విద్యార్థులు అంతకు మించి ప్రజలు అయ్యో ఇదేంటీ అని విస్తుపోయారు. ఇక లెఫ్ట్, రైట్, డెమోక్రసీ వింగుల మేధావి వర్గం సంగతి చెప్పక్కరలేదు. వారు తమ ఆలోచనా విధానం మేరకు వాడిగా, వేడిగా స్పందించారు. వారం రోజులపాటు మీడియా హోరు సృష్టించింది. సోషల్ మీడియా క్రియేటెడ్ వీడియోలు, దొరికిన క్లిప్పింగులుజనంలోకి వదిలేసి చేతులు దులుపుకున్నాయి. ఇప్పుడు న్యాయవ్యవస్థ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. న్యాయమూర్తులు, న్యాయకోవిదులు తర్జనభర్జన చేయాలి. ఆదిపత్యాల పోరు వదిలేసి ఆరోపణలు చేయడం మానేసి అంతర్గత సంప్రదింపుల ద్వారానే దేశ ఉన్నత న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. ప్రస్తుతం బార్ కౌన్సిళ్లు మధ్యవర్తిత్వంవహించే పనిలో ఉన్నప్పటికీ, న్యాయమూర్తులు, న్యాయకోవిదులకే అధిక బాధ్యత ఉంది. ప్రజలకు విశ్వాసాన్ని, మనోనిబ్బరాన్ని ఇచ్చే న్యాయవ్యవస్థలో ఏలోపం ఉండొద్దనే వాదనే నిజం. ప్రజాస్వామ్యం పేరు ఎంత చెప్పుకున్నా, అంతర్గత ప్రజాస్వామ్యం ద్వారా ఎన్నోసమస్యలు పరిష్కరించుకోవచ్చు. ప్రజల హక్కులు కాపాడే వ్యవస్థలు ఇంటిగుట్టు బయట పెట్టుకోవడం సరికాదు ,పెద్దదిక్కుగా ఉన్నసంస్థలు ఎంతోకొంత గంభీరత ప్రదర్శించాల్సి ఉంటుంది. ప్రభుత్వాలు కూడా దానికి సహకరించాల్సి ఉంటుంది. అన్నీ తెలిసి న్యాయమూర్తులు న్యాయవ్యవస్థ ప్రతిష్ట కు భంగం కలగకుండానే వ్యవహరించాల్సి ఉంటుంది.

ఆ నలుగురు జడ్జీలు ఇలా చేయొచ్చా అనే చర్చించే ముందు, ఇలా చెయ్యరాదు అని ఏ చట్టమూ గట్టిగా చెప్పలేదు. కోడ్ ఆఫ్ జ్యూడిషియల్ ఎథిక్స్ పేరుతో 1999లో రీస్టేట్‌మెంట్ ఆఫ్ వ్యాల్యూస్ ఆఫ్ జ్యూడి షియల్ లైఫ్ (కోడ్ ఆఫ్ కండక్ట్)లో జడ్జీల ప్రవర్తనా నియామళి పొందుపరిచి ఉంది. ఇందులో 13 అంశాలకు సంబంధించి ప్రవర్తనా అంశాలు ఉన్నాయి. నిర్దోషిని రక్షించేవారు, న్యాయం చెప్పే స్థానంలో ఉన్న వారు సాధారణంగా స్వయం క్రమశిక్షణను పాటిస్తారు. న్యాయమూర్తులకు అది అవసరం కూడా. ఆ నలుగురు జడ్జీలు నిబంధనలు ఉల్లంఘించే మీడియా ముందుకు వచ్చారు. అయితే ఏ పరిస్థితుల్లో తాము బయటకు రావాల్సి వచ్చిందో వారు మీడియా ముందుకు వచ్చే చెప్పారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా అడ్మినిస్ట్రేషన్ చాలా అధర్మంగా ఉందని, ఆయన పనులు తప్పుగా ఉన్నాయని తేల్చి చెప్పారు. దేశ పౌరులందరికీ న్యాయం ప్రసాదించాల్సి న్యాయాదీశులే న్యాయాన్ని అర్థిస్తూ ప్రజల ముందుకు రావడం ఆశ్చర్యం, ఆందోళనకరం. సుప్రీం కోర్టులో చోటు చేసుకుంటున్న విపరీత పోకడల పట్ల ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి వ్యవహరిస్తున్న తీరు నలుగురు న్యాయమూర్తులు బహిరంగంగానే ప్రశ్నించడం గమనార్హం. న్యాయవ్యవస్థలో ప్రతికూల ప్రభావాలపై ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసినా గోడు పట్టించుకోన ందునే మరో దారిలేక మీడియా ముందుకొచ్చామని న్యాయమూర్తులే ఘోషించారు. అయితే ఘోషించే విధానంపైనే చర్చ. సమస్యలు ఎన్ని వున్నా, వాటిని అంతర్గతంగానే లేవనెత్తాలి. అంతర్గతంగానే పరిష్కరించాలి. సామాన్య పౌరులకు భరోసా ఇచ్చే న్యాయవ్యవస్థలు రోడ్డు మీదకు రావద్దనేది వాదన. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సహచర న్యాయమూర్తుల్లో ప్రథముడే కానీ అయన కంటూ ప్రత్యేకంగా అపరిమిత అధికారాలు లేవు. అయితే, న్యాయపరిపాలనలో కేసుల బదలాయింపులో సీనియారిటీని పక్కన పెట్టి వ్యవహరించారంటూ భారత చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రాను ఆ నలుగురు న్యాయమూర్తులు



ప్రశ్నించడం, విమర్శించడం చేశారు. ఒకటి, రెండు కేసులు కూడా వారు బహిరంగంగానే ఉదహరించారు. బహిరంగంగా దేశ ప్రధాన న్యాయమూర్తిని తప్పుపట్టడం ఎంత మాత్రం సరైనది కాదు, వారు అంతర్గత చర్చలకే అత్యధిక ప్రయత్నాలు చేయాల్సి ఉండింది. అయితే, ఆ నలుగురు మీడియా ముందుకు రావడం వల్ల భారత దేశ న్యాయవ్యవస్థ ఎంత గాడి తప్పిందన్న విషయం అందరికీ తెలియవచ్చు. ఈ నలుగురు చెప్పిన విషయాల్లో వాస్తవాలు ఉండవచ్చు. వారు స్వయం క్రమశిక్షణను ఉల్లంఘించి బయటకు రావడం కూడా న్యాయవ్యవస్థ విధానలోపమే. ఇలాంటి అంతర్గత సమస్యలు వస్తే వాటిని ఎలా పరిష్కరించుకోవాలనే విధి విధానాలపై స్పష్టత ముందు నుంచే లేకపోవడం. ఆ విధానం ఉంటే ఆ నలుగురు బయటకు వచ్చేవారు కాదు. వారి ఆవేదన అంతర్గతంగానే పరిష్కారం అయ్యేది. రాజ్యాంగం ప్రకారం శాసన, కార్య, న్యాయ నిర్వాహక వ్యవస్థలు సమతుల్యంగా పనిచేయాల్సి ఉంటుంది. మొదటి రెండు వ్యవస్థలు చట్ట వ్యతిరేక నిర్ణయాలు తీసుకొంటే, ఆ నిర్ణయాల వల్ల ప్రజలు నష్టపోయే పరిస్థితి ఉంటే దానిపై న్యాయవ్యవస్థ జోక్యం చేసుకుని రాజ్యాంగ రక్షణకు పూనుకోవాల్సి ఉంటుంది. దీనికి న్యాయ వ్యవస్థ రాజకీయ ప్రభావాలకు లోనుకాకుండా స్వతంత్రంగా వ్యవహరించడమే ముఖ్యమైంది.

సాధారణంగా స్వతంత్ర, నాణ్యమైన న్యాయవ్యవస్థగా అభివృద్ధి చెందాలంటే నిష్పక్షపాతంగా ఉండే న్యాయవాదులనే న్యాయమూర్తులుగా నియమించాల్సి ఉంటుంది. ఈమేరకు కొలిజియంలో గానీ ఇతరత్రా ఎంపిక విధానాల్లోగానీ మరింత పకడ్బందీ షరతులను పొందుపర్చుకోవచ్చు. ఒకవేళ ఇతరత్రా వచ్చిన అవకాశం మేరకు న్యాయమూర్తులైన వారు పాత ప్రభావంతో వ్యవహరించాల్సిన అవసరమే లేదు. వ్యక్తులకన్నా సంస్థ ప్రతిష్ట ముఖ్యమనే ధోరణిలోనే వారు నడుచుకోవాల్సి ఉంటుంది. దేశం అన్నింటా అభివృద్ధి చెందాలంటే న్యాయవ్యవస్థ పాత్ర ఎంతో ఉంటుంది. జడ్జీలు వాళ్ల ఉన్నతిని కాపాడుకోవాలి. అదే సమయంలో వ్యవస్థ ప్రతిష్ఠను కాపాడాలంటే కొన్నింటిని భరించాలి. కొన్నింటినీ త్యాగం చేయాలి. ఆ నలుగురు జడ్జీలు పదవుల కన్నా వ్యవస్థే గొప్పదని భావించాలి. పదవుల్లో, బాధ్యతల్లో ఉన్నవారు తాము మనుగడ సాగిస్తున్న వ్యవస్థ ప్రతిష్ఠను పెంచేవిధంగా యత్నించాలి. అంతర్గతంగా చర్చించుకునే అవకాశాలను మరింత పటిష్టం చేసుకుని దాని పరిధిలోనే అసంతృప్తిని పరిష్కరించుకోవాలి. ఏ వ్యవస్థ కూడా వంద శాతం నిర్దేశిత స్థాయిలో ఉండదు. లొసుగులు, లోటుపాట్లు ఎక్కడైనా ఉంటాయి. వాటిని అంతర్గతంగా సరిచేయడం ముఖ్యం. ఎత్తిచూపడం కాదు. ప్రధాన న్యాయమూర్తిపై ఉన్న అసంతృప్తిని, ఇతరత్రా అభిప్రాయాలను పరిష్కరించుకునేందుకు ఆ నలుగురు జడ్జీలు అంతర్గత ప్రయత్నాలు చేస్తే బాగుండేది. ఒకసారి ఉన్నత వ్యవస్థ ప్రతిష్ట దెబ్బ తింటే, ఆ ప్రతిష్ట తిరిగి నెలకొల్పడం చాలా కష్టం. ప్రపంచం గర్వించదగ్గ చరిత్రకలది మన భారతదేశ న్యాయ వ్యవస్థ. ఇలా నలుగురు ఉన్నత న్యాయస్థాన జడ్జీలు బయటకు వచ్చి చేసిన చర్యలు మన భారత న్యాయవ్యవస్థను కొంత చిన్నబుచ్చినట్లే అనిపిస్తోంది.

ఈ పరిణామం తర్వాత పలువురు న్యాయకోవిదులు ఉన్నత న్యాయవ్యవస్థలోని జడ్జీలు తమ అసంతృప్తులను బహిర్గతం చేయడంపై బహిరంగంగానే తప్పు పట్టారు. ఇప్పుడు చోటు చేసుకున్న పరిణామాలు భారత న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీశాయని చెప్పవచ్చు. ఉన్నత స్థానంలో ఉన్నవారు తమ సంస్థల పట్ల ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే విధంగా, ప్రభావం చూపుతాయి. ప్రజలు నమ్మకం పెట్టుకున్న ప్రతిష్ఠాతక సంస్థలు విధులతో పాటు బాధ్యతలను కూడా ఎరగాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు తమ అంతర్గత వైరుధ్యాలు ప్రజల మధ్యలోకి తీసుకు రావడం ప్రశ్నించదగిన అంశమే, వైరుధ్యాలు పరిష్కరించుకోవడానికి ఇదొ క్కటే మార్గం కాదు, ఇంకేమైనా మార్గాలు వెతకడం న్యాయమూర్తులకు పెద్ద విషయం కాదు. ఇప్పటికైనా ఆ నలుగురి జడ్జీల చర్య రాజకీయం కాక ముందే వెంటనే ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులు సంప్రదింపుల ప్రక్రియను పూర్తి చేయాలి. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థల ముందు భారత న్యాయ వ్యవస్థ గౌరవంతగ్గకుండా చూడాల్సిన బాధ్యత న్యాయమూర్తులదీ, న్యాయకోవిదులదీ, ప్రభుత్వానిది కూడా. భవిష్యత్తులో న్యాయవ్యవస్థ ప్రతిష్ట దిగజారిపోయే, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితులు తలెత్తకుండా ఉమ్మడిగానే ఒక స్పష్టతకు రావాలి. మరోసారి కోడ్ ఆఫ్ కండక్ట్ సవరించుకోవాలి. కోడ్ ఆఫ్ జ్యూడిషియల్ ఎథిక్స్‌ను మరింత పటిష్టం చేసుకోవాలి. న్యాయవ్యవస్థలో జడ్జీలకు అన్యాయం నెలకొందనే దుస్థితి భారత న్యాయ వ్యవస్థకు మంచిది కాదు. భారత న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను కాపాడే యత్నాలు అన్ని స్థాయిల్లోనూ జరగాలి. పార్లమెంటరీ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ తప్పిదాల నుంచి ప్రజలకు ఊరట కలిగించే న్యాయవ్యవస్థ బలహీ పడితే ఎంత నష్టం. ఎంత కష్టం.

రేపటి డిజిటల్ పౌర భారతం



ఈదర శ్రీనివాసరెడ్డి
ప్రిన్సిపాల్

ప్రపంచీకరణ, పట్టణీకరణలతో గత దశాబ్దకాలంగా ప్రజల జీవన సరళిలో గణనీయమైన మార్పులు సంభవించాయి. వీటికి తోడు నేడు డిజిటలీకరణతో ప్రపంచ ప్రజల మనుగడలోనే సమూల మార్పులు సంభవించాయి. సమాచార, సాంకేతిక రంగాల్లో అత్యంతవేగంగా సంభవిస్తున్న మార్పుల వల్ల నేటి ఆధునిక జీవనంలో వీటి ప్రాధాన్యత కూడా పెరుగుతూ వస్తోంది. ప్రజా జీవితంతో ముడివేసుకున్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర అంశాలన్నింటి మీద డిజిటలీకరణ తనదైన ముద్రను ప్రతిబింబిస్తోంది. సమాచార సాంకేతిక రంగాల్లో నేడు అందుతున్న సదుపాయాలను, తనను తాను కోల్పోయేటంతగా వీటిని మనిషినేడు వినియోగిస్తున్నాడు. ఎంతో విలువైన బాల్యం, యవ్వనం కూడా ఇందుకు మినహాయింపేమీ కాదు. మనిషి పుట్టిన దగ్గర నుంచి తను ఎదిగే ప్రతిదశలో ఈ సమాజంలో తనదైన ముద్రను వేయడానికి తన అనుభవాలకు ఒక రూపం ఇవ్వడానికి ప్రతి అంశంలోను డిజిటలీకరణ తన ప్రాముఖ్యత చాటుకుంటోంది. బాల్యం నుంచి యవ్వనం వరకు ఎదిగే ప్రతి దశలో తనను తాము మలుచుకోవడానికి అవధులు లేని అవకాశాలను కల్పిస్తోంది నేడు డిజిటలీకరణ. ముఖ్యంగా నాగరిక ప్రపంచానికి దూరంగా నివసించే ప్రాంతాలలోని పిల్లలకు దారిద్ర్యరేఖకు దిగువన నివసించే కుటుంబాలలోని విద్యార్థులకు, అత్యవసర పరిస్థితులలో ఉన్న అభాగ్యులకు విద్య, వైద్యం వంటి సదుపాయాలను దరి చేర్చి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి డిజిటల్ టెక్నాలజీలోని నూతన, ఆవిష్కరణలు దోహదపడుతున్నాయి. కాని దురదృష్టవశాత్తు కొన్ని లక్షల మంది చిన్నారులకు డిజిటలీకరణ ఫలితాలు అందుబాటులోకి రాకపోవడం విచారకరం. భవిష్యత్తు కోల్పోయినఇటువంటి ఎంతో మంది బాలబాలికల నైపుణ్యాలు, సామర్థ్యాలువుండికూడా వాటిని సంపూర్ణంగా వినియోగించుకోలేక, దారిద్ర్యంవల్ల ఏర్పడ్డ ప్రతికూల, ప్రతిబంధకాల్లో చిక్కుకునిపోతున్నారు. ఇటువంటి వారికిష్టమైన రంగాల్లో తమకిష్టమైన పాఠ్యాంశాలు నేర్చుకుని తద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవడానికి డిజిటల్ టెక్నాలజీ ఉపయోగపడుతోంది. బ్రెజిల్, కామరూన్ వంటి దేశాల్లోని సుదూర కొండ ప్రాంతాల్లోని పిల్లలకు, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్, ఇరాక్, దేశాల్లోని ఆడపిల్లలకు ఐసిటి ద్వారా విద్యావిధానం జరుగుతోంది. కాంగో వంటి దేశాల్లో బాలల హక్కుల కోసం పోరాడే సంఘసేవకులకు, పత్రికా విలేకరులకు వారి హక్కులను సంపూర్ణంగా వినియోగించుకోవడానికి ఐసిటి మద్దతుగా నిలుస్తోంది. అత్యవసర పరిస్థితులో బాలబాలికలు, వారి కుటుంబాలకు అండగా నిలబడడానికి ఐసిటి ఎంతో దోహదపడుతోంది. అంతేకాక అంగవికలురు, బుద్ధిమాంద్యకల బాలబాలికలు తమ తెలివితేటలను ప్రదర్శించడానికి ఐసిటి ఎంతో సహాయపడుతోంది.

దురదృష్టవశాత్తు ప్రపంచంలో పేద, ధనిక దేశాల్లో అంతర్జాల సైతం, అంతర్జాల రహిత దేశాలని రెండు వర్గాలుగా విభజింపబడే స్థితిఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా 15–24 సంవత్సరాల మధ్యనున్న 346 మిలియన్ బాల బాలికలు ఈ నాటికి అంతర్జాలం అందుబాటులో లేదు. ఆఫ్రికా దేశాలలో ప్రతి ఐదుగురిలో ముగ్గురికి ఈ సదుపాయం అందుబాటులో లేదు. అదే ఐరోపా దేశాలలో ప్రతి 25మందిలో ఒక్కరికే ఈ సదుపాయం అందుబాటులో లేదు. కేవలం అంతర్జాలం అందుబాటులోనే కాకుండా ఇతర అంశాల్లో కూడా వత్యాసాల వల్ల విభజన గీత పెద్దదవు



తోంది. ప్రపంచవ్యాప్తంగా అంతర్జాలంలో దర్శనమిస్తున్న వెబ్‌సైట్లలో 56 శాతం ఇంగ్లీషు మాధ్యమంలో వెలువడుతున్నాయి. ఆఫ్రికా, ముస్లిమ్‌దేశాలు, చైనాతదితర దేశాల్లోని పిల్లలకు ఆంగ్లంలో ప్రవేశం లేకపోవడం వల్ల వీరికి ఇవి అందుబాటులో లేకుండాపోతున్నాయి. ఇటువంటి వ్యత్యాసాలు క్రమేణా ఆర్థిక- సామాజిక అంతరాలను మరింత పెరగడానికి ఆజ్యంపోస్తాయనటంలో సందేహంలేదు. డిజిటల్ సాంకేతిక సదుపాయాల వల్ల విషయ పరిజ్ఞానాన్ని ఒకరికొకరు పంచుకోవడమేకాక త్వరితంగా వీటిని రూపొందించగలగటం, సుదూర ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకురాగలుగుతున్నారు. అదే సమయంలో నాణానికి మరోవైపు, నిషిద్ధ పరిజ్ఞానం, అశ్లీలసాహిత్యం, దృశ్యాలు బాలబాలికలకు అందుబాటులోకి రావడం వల్ల వయసుకు మించిన ఆలోచనలతో బాల్యం కాలిపోతోంది. ఐసిటి టెక్నాలజీద్వారా ఖండాతరాలలో నున్న వారితోకూడా పరిచయాలు ఏర్పరుచుకుని ఒకరికొకరు తమ భావాలను, ఆలోచనలను పంచుకునే అవకాశాల్ని సద్వినియోగం చేసుకోకుండా, ఒకరినొకరు బెదిరించటం, వేధించడం, లైంగికంగా అసభ్య, అశ్లీల చర్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి చర్యలు రానురాను ఎక్కువ కావడంతో ఐసిటి వల్ల చిన్నారుల గోప్యత, భద్రత, స్వేచ్ఛ తదితర హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఏర్పడింది.

అంతర్జాల సహిత డిజిటల్ వినోదాంశాలు బాలబాలి కల్లో సృజనాత్మకతకు పునాది ఏర్పరచటమే కాక ఎన్నో విలువైన, విజ్ఞానదాయకమైన విషయాల పట్ల అవగాహన ఏర్పరుచుకోవడానికి అవకాశాలు వెల్లువలా అందుబాటులోకొస్తున్నాయి. కాని దురదృష్టవశాత్తు ఈతరహా అభ్యాసం ఓవ్యసనంలా మారిపోయి తమ బాల్యాన్ని బలిపెట్టుకుంటున్నారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణే ఇటీవల 'బ్లూవెల్' అనే డిజిటల్ ఆట మత్తులో పడి ఎంతో మంది తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆ ఆటకు బలైపోవడం ప్రతి విషయానికి డిజిటల్ టెక్నాలజీపై ఆధారపడడంతో బుద్ధిమాంద్య పెరిగి, ఏకాగ్రత కోల్పోతున్నారు నేటి బాలబాలికలు. తమకి ఓ మెదడుంది. దానిలో నుంచి ఎన్నో నూతన ఆవిష్కరణలు ఉద్భవిస్తాయి. వాటిని ఆచరణలోకి తీసుకురాగల సామర్థ్యం తమకే సాధ్యం అనే విషయాలను పూర్తిగా మరిచిపోయారు. కొత్త డిజిటల్ పరికరాలు అభివృద్ధి చెందడం, అంతర్జాలంలో ఆన్‌లైన్ వేదికలు అందుబాటులోకి రావడం, ఐఓటి, కృత్రిమ మేధ, యంత్రాభ్యాసం వంటి నూతన పరిజ్ఞానాలు వృద్ధి చెందటం వల్ల ఎన్నో నూతన అవకాశాలు బాలబాలి కల ముందు నిలుస్తున్నాయి. ఏది మంచో, ఏది చెడో తెలియక తమకేది తోస్తే వాటిని ఈ వేదికలపైకి తెస్తున్నారు. దీనివల్ల నేడు సామాజిక మాధ్యమాలన్నీ విషయ పరిజ్ఞానంతో కాక విషపు పరిజ్ఞానంతో నిండిపోతున్నాయి. ఇటువంటి తరుణంలో ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు కుటుంబంలోని పెద్దలు, సమాజంలోని ప్రతిఒక్కరూ వీటి ప్రభావానికి పిల్లలు లోనుకుండా చూడాల్సిన బాధ్యతను నెత్తినెత్తుకోవాలి. యూనిసెఫ్ 2017 నివేదికలో డిజిటలీకరణ సేవలు అత్యంత ప్రతికూల పరిస్థితులలో నివసిస్తున్న బాలబాలికలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకతను తెలియచేస్తూ దానికికావాల్సిన ముఖ్యమైన చర్యలను కూడా వెనువెంటనే ఆచరణలోకి తెచ్చే ఏర్పాట్లకు సమాయత్తమవుతోంది. బహిరంగ ప్రదేశాల్లో అంతర్జాల వైఫై సేవలు, ప్రాంతీయభాషల్లో వెబ్‌సైట్లు, వాటికి సంబంధించిన అంశాలను రూపొందిస్తే ఎక్కువ మంది బాలబాలికలు ముఖ్యంగా ఆడపిల్లలకు ఈ సేవలు అందుబాటులోకి వస్తాయి. జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లోసాంకేతిక పరిశ్రమల్లోసైబర్ చట్టాలను అమలుపరచడానికి తక్షణచర్యలు తీసుకున్నట్లయితే లైంగిక పరమైన వేధింపులు, నేరాలకు స్వస్తి చెప్పవచ్చు. బాలబాలికలకు సంబంధించిన సమాచారాన్ని దుర్వినియోగపరచకుండా ఉండడానికి చర్యలు తీసుకోవాలి. బాల బాలికలకు వారంతట వారే ఇటువంటి సమాచార చౌర్యాల నుంచి కాపాడుకోవడానికి తగిన శిక్షణఇవ్వాలి. ప్రాథమిక పాఠశాల నుండి ఉన్నత పాఠశాల వరకు ఐసిటి వినియోగం గురించి పాఠ్యాంశం గా పొందుపరచి, ఆన్‌లైన్ లైబ్రరీల ద్వారా డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవసరం ఉంది.



వార్తల్లోని వ్యక్తి

వెయ్యి సినిమాలు, ఆరువేల పాటలు!

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

వెయ్యి సినిమాలు, ఆరువేల పాటలు! ఆరువేల పాటలు పాడ్డం లతామంగేష్కర్, ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం వంటి గాయనీగాయకులకు సాధ్యంకాని, వెయ్యిసినిమాలకు సంగీత సారథ్యం వహించిన చరిత్ర ఒక్క ఇళయరాజకే దక్కింది! అందుకే మొన్న రాష్ట్రపతి రిపబ్లిక్ దినోత్సవం నాడు ఈ సంగీత విభూషణుడిని 'పద్మ విభూషణుని' చేశారు.

సంగీత దర్శకులు చాలా మంది పాడలేరు. ఎలా పాడాలో గాయకులకు నిర్దేశిస్తారు. అంతే! ఇళయారాజా కేరళ – తమిళనాడు సరిహద్దు గ్రామం పన్నపురంలో జన్మించాడు. తండ్రి రామస్వామి తేయాకు తోటలో చిన్న ఉద్యోగి. ఆ మహానుభావుడికి నలుగురు భార్యలు. చిన్న భార్య కుమారుడే ఈ ప్రపంచ ప్రఖ్యాత సంగీతకారుడు. ఇళయరాజా పేరు ఎన్నిసార్లు మారిందో! చిన్నప్పుడు తండ్రి పెట్టిన పేరు జ్ఞానదేశికన్. తరువాత ఆ కుటుంబం క్రైస్తవ మతం స్వీకరించడం వల్ల ఈ పిల్లవాడి పేరు ' డేవిడ్ రాజు' అయింది! సినీరంగంలోకి వచ్చాక అదికాస్తా 'రాజు' అయింది. కొంత కాలం తరువాత చిత్రనిర్మాత పంజు ఆ పేరును 'ఇళయరాజా'గా మార్చారు. 'ఇళయ' అంటే ' కొత్త' అని అర్థం.

వ్యవసాయ కూలీ

ఇళయరాజా తండ్రి కూడా గాయకుడు. రంగస్థలనటుడు. అన్న గారేమో హార్మోనిస్టు. ఇంక చెప్పేదేమున్నది? రాజా సంగీత జ్ఞాని కావడంలో ఆశ్చర్యమేమున్నది? అయితే, తండ్రి చిన్నప్పుడే పోవడం వల్ల ఆయన ఎనిమిదవ తరగతికి మించి చదువుకోలేక పోయారు. కొంతకాలం వ్యవసాయ కూలీగా పనిచేశాడు. హార్మో నిస్టు అయిన అన్న వరదరాజన్ వద్ద సంగీతం నేర్చుకోవడం వల్ల రాజాకు వ్యవసాయ కూలీ తనం తప్పిపోయింది. సినీ సంగీత జీవితం ఆయన జీవితగతినే మార్చివేసింది. తెలుగులో 'సీతాకోక చిలక' సినిమా ఆయన సంగీత వైవిధ్యానికి, మాధుర్యానికి ప్రతీ కం. ఆ బాణీయే వేరు. 'మాటే మంత్రమూ, మనసే బంధము' అన్న గీతానికి ఆయన కూర్చిన బాణీ ప్రేక్షకుల గుండె తలుపు లను తెరిచింది. అలాగే 'వేదం అణువుణువున నాదం' అన్న గీతం బాణి, వాణి– రెండూ ప్రేక్షకులకు గిలిగింతలు పెట్టాయి. ముఖ్యంగా మణిరత్నం దర్శకత్వంలోని చిత్రాలకు రాజా సంగీతం ఒక ప్రత్యేకత. అలాగే దర్శకులు వంశీ, విశ్వనాథ్, భారతీరాజా మొదలైనవారి చిత్రాలకు రాజా సంగీతం వినూత్న బాణీలు పొదిగింది. ఆయన గాత్ర సంగీతం ఎంత వినూత్నమో, ఆయన చిత్రాల నేపథ్య సంగీతం కూడా అంతమధురమైనది. ఇంత అద్భుత సంగీత దర్శకునికి అవార్డులకు కొదవ ఏమున్నది? ఆయనను అయిదు సార్లు జాతీయ అవార్డులు వరించాయి. లండన్ రామన్ హార్మోనిక్ ఆర్కెస్ట్రాలో సింఫనీస్వరాలందించిన తొలి ఆసియా సంగీత దర్శకుడు ఇళయరాజాయే! ఏ. ఆర్. రహమాన్‌వలె ఆయన కూడా ఆస్కార్ అవార్డుకు అర్హుడే. ఇళయరాజా వయస్సు 75 సంవత్సరాలు.

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

ఎపికి బ్రాండ్ అంబాసిడర్ సూర్యుడు

- మతాలకు అతీతంగా సూర్యారాధన అలవర్చుకోవాలి

- రాష్ట్రస్థాయి ఉత్సవంగా ప్రతి ఏటా నిర్వహించుకుందాం

- కాలుష్య నియంత్రణకు సౌరశక్తిని ప్రోత్సహిద్దాం: సిఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 28, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతిపెద్ద అంబాసిడర్ సూర్యుడు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆదివారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటుచేసిన సూర్యా ఆరాధన కార్యక్రమంలో చంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యా ఆరాధన మతాలకు, కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అలవాటు చేసుకోవటం వల్ల ఆరోగ్యంగా ఉండటంతోపాటు ఫిట్‌గా ఉంటారని, ఆసుపత్రులకు వెళ్లే అవకాశం తగ్గుతుందన్నారు. హిందూమతాన్ని అనుసరించి, బైబిల్, ఖురాన్‌ల ప్రకారం సూర్యారాధనను వివిధ పద్ధతులలో ఎలా ఆరాదిస్తారో మత పెద్దలు తెలియజేశారన్నారు. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ కాలుష్య నియంత్రణకు తోడ్పడేలా ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి మతంలో వివిధపద్ధతులలో వివిధరకాలుగా సూర్యారాధన జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాలను జరుపుకున్న విధంగానే సూర్యా ఆరాధనను రాష్ట్రస్థాయి ఉత్సవంగా జరుపుకునే విధంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. భారతదేశంలో ఏపీ ఈస్ట్‌కోస్ట్ మధ్యలో ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో మొదటిగా సూర్యుడు ఉదయిస్తాడని తర్వాతనే ఇతర రాష్ట్రాలకు సూర్యోదయం జరుగుతుందన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సన్‌రైజ్ ఏపీగా నామకరణం చేయడం జరిగిందన్నారు. కొన్ని దేశాలలో ఇప్పటికి ప్రకృతిని ఆరాధిస్తూ దాంతో మమేకం అవుతున్నారన్నారు. రాష్ట్రంలో నీరు-ప్రగతి, జలసిరికి హారతి, ఏరువాక లాంటి కార్యక్రమాలు చేపడుతునా న్నమన్నారు. ప్రజలకు నీటి ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడేలా తీర్చిదిద్దామన్నారు. 60సంవత్సరాలు కష్టపడి హైదరాబాదును అభివృద్ధి చేసుకున్నామని, మరల ఇప్పుడు కొత్త రాష్ట్రంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని ఇబ్బందులను ఎదుర్కొనేందుకు అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, అందులో భాగంగా రాష్ట్రంలో నీరు ఎక్కువగా లభ్యమౌతుందని దానిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి నీరు-మీరు కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. గోదావరి-కృష్ణా పుష్కరాల ఆసరాగా నదులతో ప్రజలను అనుసంధానం చేయడానికి వారిలో బాధ్యత పెంచాలని, నీటిని సక్రమంగా వాడుకునేవిధంగా ఈ కార్యక్రమాలు ఉపయోగపడే విధంగా మలచామన్నారు. వనం-మనం ద్వారా చెట్లను పరిరక్షించుకునే విధంగా ప్రజలతో అవగాహన కల్పించామని, ప్రజలు ఇప్పటికీ చెట్లను కులదేవతలుగా పూజిస్తారన్నారు. రైతులకు వ్యవసాయ ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ఏరువాక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సూర్యుడని నమ్ముకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు రావనే ఉద్దేశ్యంతో సూర్యా ఆరాధన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. సూర్యరశ్మితో బ్రెస్ట్ క్యాన్సర్, బ్యాక్టీరియాలు నశించి పోతాయని కొంతమది శాస్త్రజ్ఞులు ప్రయోగాలు ద్వారా నిరూపించారన్నారు. అదే విధంగా సన్‌లైటు వల్ల కొలస్ట్రాల్ తగ్గడం, బిపి కంట్రోల్, డి విటమిన్ లభించడం జరుగుతుందన్నారు. రోజు ఉదయం పూట అర్ధగంటపాటు సూర్యరశ్మి పడే విధంగా ఉంటే రోగాల భారిన పడమని, పిల్లలలో గ్రోత్ కనిపిస్తుందన్నారు. సూర్యుడి నుండి వచ్చే ఎండ వల్ల సోలార్ విద్యుత్ లభించడంతో పాటు పర్యావరణానికి హాని కలిగించని విధంగా ఉంటుందన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఈ మూడున్నర సంవత్సరాల్లో 5వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు చెప్పారు. ప్రపంచంలోని మొదటిసారిగా కర్నూలులో 1000మెగావాట్లతో అతిపెద్ద సోలార్‌పార్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. గాలి మరల ద్వారా విద్యుత్ ఉత్పత్తికి రాష్ట్రంలో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. భవిష్యత్తులో కరెంటు ఛార్జీలు తగ్గించాలనే ముందస్తు ఆలోచనలతో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సమర్ధవంతంగా పనిచేస్తే ఏపీని ప్రపంచానికే ఆదర్శవంతంగా నిలుస్తుందన్నారు. తొలుత అన్ని మతాల పెద్దలతో సూర్యా ఆరాధనపై ప్రవచానాలు, బైబిల్, ఖురాన్‌లలో చెప్పిన శాంతి సూక్తులను అందించడం జరిగింది. అనంతరం సూర్యారాధన కార్యక్రమానికి హాజరైన విద్యార్ధులతో సూర్య నమస్కారాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బొండా ఉమామహేశ్వరరావు, బోడే ప్రసాద్, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, కలెక్టర్ బి. లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.



సూర్య ఆరాధన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

ఒంటరి పోరా.. పొత్తా అన్నది ఇప్పుడే చెప్పలేను

- ప్రజాభీష్టం మేరకే నిర్ణయం: పవన్‌కల్యాణ్

- మంత్రి సునీత, ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, చాంద్‌బాషాతో భేటీ



మంత్రి పరిటాల సునీత ఇంటికెళ్లి మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

అనంతపురం, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి: వచ్చే ఎన్నికల్లో ప్రజాభీష్టం మేరకే పోటీ చేస్తాను.. పొత్తులపై ఇపుడే చెప్పలేను.. ఒంటరి పోరా..పొత్తా అన్నది ఎన్నికల సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటానని జనసేన అధినేత, సినీనటుడు పవన్‌కళ్యాణ్ తెలిపారు. గత ఎన్నికల్లో టిడిపి, బిజెపి మద్ధతుగా ప్రచారం చేశారు, రాబోయే ఎన్నికల్లో మీరు ఎలా వ్యవహరిస్తారని విలేకరులు ప్రశ్నించగా పైవిధంగా పవన్ కళ్యాణ్ స్పందించారు. రెండవ రోజు జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం నగరంలోని మంత్రి పరిటాల సునీత నివాసానికి వెళ్లి మంత్రితో పాటు తనయుడు పరిటాల శ్రీరామ్‌తో కలిసి అల్పాహారం స్వీకరించారు. అక్కడే హంద్రీనీవా సృజల స్రవంతి పథకం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ నాయక్ తదితరుల అధికారులతో కలిసి మంత్రి సమక్షంలోనే హంద్రీనీవా పురోగతి, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నివాసంలోనే పవన్‌కళ్యాణ్ విలేకరులతో మాట్లాడారు. అనంతపురం జిల్లాలో కరువు అధ్యయనం చేసేందుకే పర్యటిస్తున్నాను. అందులో భాగంగా మంత్రి పరిటాల సునీతను కలిసి జిల్లా పరిస్థితులు, జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించేందుకు కలిశానన్నారు. హంద్రీనీవా అధికారులతో కలిసి పురోగతిపై చర్చించానన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లోవున్న బిటిపి, పేరూరు ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రభుత్వం జిఒలు ఇవ్వడం అభినందనీయమన్నారు. రాజకీయ పార్టీలు తమ మెనిఫెస్టోలో పేర్కొన్న వాటిని అమలుచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వలేకపోయిందో వివరించాల్సిన బాధ్యత కేంద్రంపై వుందన్నారు. పూర్తిస్థాయిలో కరువు అధ్యయనం చేసిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళతానని ఆయన అభిప్రాయపడ్డారు.

నేతల కలయికలో ఆంతర్యమేమిటో?

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ జిల్లా పర్యటనలో భాగంగా అధికార టిడిపి ప్రజాప్రతినిధులను మాత్రమే కలువడం చర్చనీయాంశంగా మారింది. శనివారం రాత్రి దాదాపు గంటసేపు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, పవన్ కల్యాణ్ కలిశారు. ఏ సమస్యలు చర్చించారన్నది తెలియరావడంలేదు. ఆదివారం నగరంలో మంత్రి సునీతతో సమావేశమయ్యారు. మధ్యాహ్నం కదిరి పర్యటనలో భాగంగా అక్కడ స్థానిక ఎమ్మెల్యే అత్తర్‌చాంద్‌బాషాను కలిశారు. ఈవిధంగా అధికార టిడిపి నేతలను కలువడంవల్ల వైఎస్సార్సీ, టిడిపిలో చర్చనీయాంశంగా మారింది. మళ్లీ రాబోయే ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్ టిడిపి మద్ధతుగా ప్రచారం చేసే అవకాశంవుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఐతే జనసేన అభిమానులుమాత్రం కేవలం అభివృద్ధి కార్యక్రమాలు చర్చించేందుకే తమనేత ప్రజాప్రతినిధులతో సమావేశం అవుతున్నారని వివరిస్తున్నారు.

చిత్తూరు జిల్లాలో బలోపేతానికి బిజెపి యత్నాలు

పురందేశ్వరికి చిత్తూరు జిల్లా పార్టీ బాధ్యతలు

త్వరలోనే రంగంలోకి దిగనున్న సి.కె.బాబు

జిల్లాలో ఒక ఎంపి, రెండు శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ?



తిరుపతి, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి: చిత్తూరు జిల్లాలో పార్టీని బలోపేతం చేసుకోవడానికి రాష్ట్ర బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. కొంత మంది జిల్లాకు చెందిన నేతలను బిజెపిలోకి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇటీవల మాజీ ఎమ్మెల్యే సికె.బాబు బిజెపికిలో చేరిన విషయం తెలిసిందే. అదే పంథాలో జిల్లా నేతల్లో కొంతమందిని బీజేపీ లోకి చేర్పించుకుని, పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ వ్యవహా రాలను పార్టీ నాయకురాలు పురందేశ్వరికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. పురందేశ్వరి నవంబరు మొదటి వారంలో మాజీ ఎమ్మెల్యే సికె. బాబును బిజెపిలోకి చేర్చుకోవడంలో కీలక పాత్ర వహించారు. స్థానిక నాయకురాలు శాంతారెడ్డితో కలిసి వ్యూహాత్మకంగా సి.కె.బాబును పార్టీలోకి తీసుకునిరాగలిగారు. అదే విధంగా జిల్లాలోని మరికొంత మంది నాయకులను బిజెపిలోకి తీసుకుని రానున్నారు. జిల్లాలో ఒక ఎంపి, రెండు నుంచి మూడు శాసనసభా నియోజకవర్గాల్లో పోటీ చేయాలని బిజెపి భావిస్తోంది. ఈ నియోజకవర్గాలను కూడా గుర్తించి, తగిన సమయంలో పోటీ చేయించాలని భావిస్తున్నారు. గతంలో బీజేపీ తిరుపతి నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందింది. 1999 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్ధి ఎన్.వెంకటస్వామి గెలుపొందారు. 1998 ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్ధిగా ఎన్.వెంకటస్వామి పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో టిడిపి కూడా పోటీ చేసినా, 23.84 శాతం ఓట్లను బీజేపి సంపాదించుకుంది. పొత్తు పార్టీ తెలుగుదేశం లేక పోయినా, 23.84 శాతం ఓటు బ్యాంకు బీజేపీ కలిగి ఉంది. గత ఎన్నికల నుంచి ఈ నియోజకవర్గం నెల్లూరు జిల్లాలో కూడా విస్తరించి ఉంది. నెల్లూరు జిల్లాలో కూడా బిజెపికి ఓటు బ్యాంకు ఉండటంతో, ఈసారి తిరుపతి నుంచి పోటీచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పొత్తుపార్టీ ఎవరయినా, తిరుపతి సీటు తమకు కేటాయించాలని కోరే అవకాశం ఉంది. అదేవిధంగా చిత్తూరుతోపాటు మరో శాసనసభా నియోజకవర్గం నుంచి బిజెపి పోటీ చేస్తుందని ఆ పార్టీకి చెందిన నాయకుడు తెలిపారు. పురందేశ్వరి గతంలో రాజంపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. రాజంపేట నియోజకవర్గంలో చిత్తూరు జిల్లాకు చెందిన శాసనసభా నియోజకవర్గాలు కూడా ఉన్నాయి. అయితే ఆమె పోటీచేసినా, చేయక పోయినా శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపొందేలా ఆమె కృషిచేయనున్నారు. ఇప్పటికే బిజెపిలోకి చేరిన సి.కె.బాబు త్వరలోనే రంగంలోకి దిగనున్నారు. రాజకీయంగా చురుకుగా పాల్గొననున్నారు. దీంతో చిత్తూరు జిల్లాలో బిజెపి రాజకీయంగా ఎదిగేందుకు అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని సీట్లు గెలుచుకోవాలనే కృతనిశ్చయంతో బిజెపి ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై తెలుగుదేశం నుంచి కూడా స్పష్టత తీసుకునేందుకు ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైనట్లు తెలుస్తోంది. శాసనసభా నియోజకవర్గాల సంఖ్య పెంచితే, బిజెపికి తగినన్ని స్థానాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి తెలియజేసినట్లు సమాచారం.

వైఎస్సార్సీ కార్యాలయంలో ఉండడం కాకతాళీయం

- పొత్తులపై అధిష్టానం నిర్ణయం - ఆ స్థాయి నాకు లేదు: విష్ణుకుమార్‌రాజు



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి శాసనసభా పక్షనేత, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

ఉత్తరాంధ్ర ప్రతినిధి, జనవరి 28, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేయాలన్న విషయం అధిష్టానం నిర్ణయమని బిజెపి శాసనసభా పక్షనేత విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు. పొత్తులపై మాట్లాడే స్థాయి తనకు లేదని ఆయన స్పష్టం చేశారు. పొత్తులపై బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. రాష్ట్రంలో బిజెపి మిత్ర ధర్మాన్ని గౌరవిస్తూనే ఉందన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బిజెపి బలోపేతం చేయడంతో భాగంగా కార్యక్రమానికి షురూ చేశామన్నారు. అంతేగాని పార్టీ మారే ఉద్ధేశ్యం తనకు లేదని ఆ అవసరం కూడా తనకు రాదని ఆయన స్పష్టం చేశారు. మిత్ర ధార్మాన్ని టిడిపి కూడా గౌరవించాలని తాను కోరుకుంటున్నానని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర పథకాలను తమపథకాలుగా మార్చి రాష్ట్రం అమలు చేస్తున్న తీరును తిరిగి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లానని చంద్రన్న బీమా పథకం పేరును పిఎంజెజెబిజే - మార్చి అమలు చేస్తున్నారని ఆయన వివరించారు. అదేవిధంగా రహదారులకు పేర్లు పెట్టే అంశంపై కూడా ప్రభుత్వంతో మాట్లాడానని విష్ణుకుమార్ రాజు తెలిపారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరిగితే వాటివల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడానని విష్ణుకుమార్ రాజు తెలిపారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు జరిగితేవాటివల్ల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన పట్టిసీమ పథకం దీనికి నిదర్శనమన్నారు. మూడు సంవత్సరాల కాలంలో పట్టిసీమ ద్వారా సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని వ్యవసాయానికి మళ్ళించి ప్రభుత్వం 11.20 లక్షల ఎకరాల భూములకు అదనంగా సాగునీటి వసతి కల్పించిందన్నారు. ఇటీవల అమరావతిలో వైఎస్సార్సీ కార్యాలయంలో తాను నిర్వహించిన విలేకరుల సమావేశంపై విష్ణుకుమార్‌రాజు వివరణ ఇచ్చారు. వైఎస్సార్సీ కార్యాలయంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడు బుగ్గన రాజేంద్రనాధ్‌రెడ్డితో కలిసి విష్ణుకుమార్‌రాజు విలేకర్లతో మాట్లాడడం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ నేధ్యంలో విష్ణుకుమార్ రాజు ఆదివారం విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్సీ కార్యాలయంలో తాను విలేకర్లతో మాట్లాడడం కేవలం కాకతాళీయమేనని ఆయన స్పష్టం చేశారు. ఎవరి ప్రోత్సాహంతోనూ తాను అక్కడకు వెళ్ళలేదన్నారు. రాజకీయాలకు అతీతంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఏర్పాటయ్యిందన్నారు. బుగ్గన చైర్మన్‌గావున్న కమిటీలో తాను సభ్యునిగా వున్నానని అన్నారు. కమిటీ సమావేశం జరిగిన రోజుల పోలవరం,ఆర్ధిక అంశాలపై సమీక్ష నిర్వహించామన్నారు. సమీక్ష తరువాత పత్రికా ప్రతినిధులతో శాసనసభ లాబీలో మాట్లాడుతుంటే భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేయడంతో పక్కనేఉన్న వైఎస్సార్సీ కార్యాలయానికి వెళ్లామని వివరించారు. అక్కడ తాను మాట్లాడిన అంశాలు వివాదస్పదం కావడానికి అది వైఎస్సార్సీ కార్యాలయం కావడమేనని విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యానించారు. తాను వైఎస్సార్సీ కార్యాలయానికి వెళ్లినంతమాత్రాన రెండు పార్టీలు దగ్గరయ్యాయని అనుకోవడం పొరపాటని ఆయన అన్నారు. పార్టీలు మారినవారికి మంత్రి పదవులు ఇవ్వకూడదన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని దీనికి తాను ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. దీనికోసం ప్రత్యేకంగా చట్టాన్ని తీసుకురావడం లేదా ఫిరాయింపుల చట్టంలో మార్పులు చేయడం జరగాలన్నారు.

ఎన్‌ఆర్‌ఐలు ఎపికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి: మంత్రి లోకేష్



అమెరికాలో ఎన్నారైలతో సమావేశమైన మంత్రి లోకేష్

అమరావతి (విజయవాడ సిటీ), జనవరి 28, ప్రభాతవార్త: ఎన్నారైలందరూ ఎపినికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని రాష్ట్ర ఐటి, పంచాయితీరాజ్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆదివారం అమెరికాకు చేరుకున్న మంత్రికి స్వాగతం పలకటానికి వచ్చిన ఎన్నారైలతో మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతన్న అభివృద్ధిని వారికి వివరించారు. కేవలం మూడున్నరేళ్ళలో ఎన్నో సమస్యలు అధిగమించి అభివృద్ధి సాధించామన్నారు. గ్రామాల అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామన్నారు. సిసి రోడ్లు, ఎల్ఇడి లైట్లు, రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అంగన్‌వాడీ కేంద్రాలు, పంచాయితీ భవనాలు వంటి మౌలిక వసతులతో గ్రామాల రూపురేఖలు మార్చేశామన్నారు. పారిశ్రామికాభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు, పాలసీలతో కియా, అపోలోటైర్స్, ఇసుజు లాంటి పెద్ద పెద్ద కంపెనీలన్నీ రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఐటి రంగం కూడా బాగా అభివృద్ధి చెందిందనానరు. హెచ్‌సిఎల్, జోహో, కాన్డ్యూయెంట్, ఏఎన్ఎస్ఆర్ లాంటి పెద్ద కంపెనీలు తరలివచ్చాయని, మరిన్ని కంపెనీలు ఎపికి రానున్నాయని వివరించారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం ఎలక్ట్రానిక్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. ఫ్యాక్స్‌కాన్, కార్బన్, సెల్‌కాన్, డిక్సన్ ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని, మరిన్ని పెద్ద కంపెనీలో త్వరలో రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి అనువైన పరిస్థితులున్నాయని మంత్రి వివరించారు. అమెరికాలో నారా లోకేష్ ఇన్వెస్ట్‌మెంట్ రోడ్‌షో చేయనున్నారు. 9 రోజులపాటు అమెరికాలో లాస్ ఏంజల్స్, సాన్‌ప్రాన్సిస్కో, సియాటెల్, అట్లాంటా, న్యూయార్క్, బోస్టన్ రాష్ట్రాల్లో పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలు, పలు కంపెనీల అధిపతులతో సమావేశమవుతారు.

కేంద్రం వాతలు, రాష్ట్రం మోతలు

రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న తులసిరెడ్డి

పలమనేరు, జనవరి 28, ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాతలు పెడుతుంటే రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం మోతలు మోగిస్తూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, 20 సూత్రాల కమిటీ మాజీ చైర్మన్ డా.తులసిరెడ్డి ఆరోపించారు. ఆదివారం ఉదయం చిత్తూరు జిల్లా పలమనేరుకు విచ్చేసిన ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చెందకుండా ప్రధానమంత్రి నరేంద్రమోడి జలగవలె, ముఖ్యమంత్రి చంద్రబాబు నల్లివలే ప్రజల రక్తాన్ని పీల్చి వేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మూడున్నర ఏళ్ళ తెలుగుదేశం పాలనతో రాష్ట్రం అధోగతిపాలైందన్నారు. ప్రతిపక్ష పాత్ర సమర్ధవంతంగా పోషించడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ విఫలమయ్యారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో లీటరు పెట్రోలు, డీజల్ ధరలు రూ.7 అదనంగా వుందని తెలిపారు. కేంద్ర ం 9 శాతం సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, రాష్ట్రం అదనంగా 4శాతం వ్యాట్ వసూలు చేయడమే ఇందుకు కారణమన్నారు. కేంద్రం వెంటనే పెట్రోల్, డీజల్‌ను జిఎస్టీ పరిధిలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సయమంలో పార్లమెంటు సాక్షిగా అప్పటి ప్రధానమంత్రి ప్రకటించిన రాష్ట్రానికి ప్రత్యేక హోదాకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచించదని, కమీషన్ల కోసం కకుర్తి పడి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్యాకేజీతో పేరుతో సరిపెట్టుకుంటున్నారని ఆరోపించారు. దీన్ని బట్టి చూస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వమే మేలని ప్రజలు భావిస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్వ వైభవం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, పలమనేరు నియోజకవర్గం కన్వీనర్ పార్థసారధిరెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, బీడీ మస్తాన్, టిఎస్ ఖాదర్‌బాషా, రవీంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గోవిందనాయుడు, రమేష్, కడప కాంగ్రెస్ నాయకులు నరసింహులు, చెన్నకేశవ, మధు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణంతో 31న శ్రీవారి ఆలయం మూసివేత

ఉదయం 11 నుంచి రాత్రి 9.30 వరకు దర్శనం ఉండదు: జెఇవో శ్రీనివాసరాజు



తిరుమల, జనవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి: చంద్రగ్రహణం కారణంగా 31వ తేదీ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయాన్ని మూసివేస్తున్నట్లు తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు తతెలిపారు. దాదాపు 11గంటలపాటు ఆలయం తలుపులు వూసివున్న కారణంగా శ్రీవారి దర్శనం వుండదని తెలిపారు. తిరుమలలో తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు మీడియాతో మాట్లాడుతూ జనవరి 31వతేదీ సాయంత్రం 5.18గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై రాత్రి 8.41గంటలకు పూర్తవుతుందన్నారు. గ్రహణసమయానికి 6గంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ అన్నారు. గ్రహణం వీడినతరువాత రాత్రి 9.30గ ంటలకు ఆలయ తలుపులు తెరచి శుద్ధి,పుణ్యాహవచనం, రాత్రి కైంకార్యలు నిర్వహించిన తరువాత రాత్రి 10.30గంటలనుంచి 12గంటలవరకు భక్తులను సర్వదర్శనం అనుమతి స్తామన్నారు. గ్రహణం కారణంగా అన న్నప్రసాదాల వితరణ వుండదని, వైకుంఠం క్యూకాంప్లెక్స్ లలోని కంపార్టుమెంట్లలోనికి భక్తులను అనుమతివుండదని జెఇవో శ్రీని వాసరాజు తెలిపారు. విఐపి బ్రేక్‌దర్శనాన్ని ప్రోటోకాల్ ప్రముఖుల కుమార్తమే పరిమితం చేస్తామన్నారు. 300రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు, అన్ని ప్రత్యేక దర్శనాల టోకెన్లజారీని అపివేస్తామన్నారు. ఆర్జితసేవలు సహస్రకళశాభిషేకం, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ,వసంతోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం,సహస్రదీపాలంకారసేవలను రద్దుచేశామన్నారు. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని టిటిడికి సహకరించాలని జెఇవో శ్రీనివాసరాజు కోరారు.

జగన్‌కు మలేసియా ప్రవాసాంధ్రుల అభినందనలు

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ప్రవాసాంధ్రుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వైఎస్ జగన్ పాదయాత్ర 1000కిలోమీటర్లు పూర్తికానున్న నేపథ్యంలో వైఎస్సార్సీ మలేషియా విభాగం ఆయనకు అభినందనలు తెలిపింది. ఆయన పాదయాత్రకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని, పేద, మధ్య తరగతి ప్రజలు ఆయనకు భరోసాగా ఉంటారని పేర్కొన్నారు. మలేషియాలో నిర్వహించిన కార్యక్రమంలో తిప్పరాజు, రేవంత్, విజయభాస్కర్, మహేష్ బాబు, విష్ణు, వాసు, కిరణ్, విష్ణు, వాసు, కిరణ్, వైటిఎస్, హర్ష, మురళీధర్, ముకేష్, సాంబ, కోటీ పాల్గొన్నారు.

పార్లమెంటులో కాపు రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి రాజకీయ పక్షాలు సహకరించాలి: ముత్తంశెట్టి



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి ముత్తంశెట్టి

విశాఖపట్నం, జనవరి 28, ప్రభాతవార్త: కాపులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లకై పార్లమెంట్‌లో తాను పెట్టిన ప్రయివేటు బిల్లుపై చర్చకు అనుమతి లభించిందని, ఆ బిల్లు ఆమోదానికి అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని టీడీపీ అనకాపల్లి ఎంపి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై లోకసభలో తాను పెట్టిన ప్రయివేటు బిల్లును, చర్చకు అనుమతిస్తూ లోకసభ లెజిస్ట్రేటీవ్ ఆఫీసర్ రాజేంద్ర సింగ్ నుంచి లేఖ అందిందిందని ఆయన వివరించారు. ఆదివారం మధ్యాహ్నం సీతమ్మధారలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో కాపు రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు చర్చకు వస్తోందని పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదానికి బీజేపీ, వైఎస్సార్‌సీపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు, ఇతర రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన కాపులకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు టీడీపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించిందన్నారు. తీర్మాన అంశాన్ని కేంద్రానికి కూడా పంపించిందని ముత్తంశెట్టి వివరించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు కాపులను బీసీ జాబితాలో చేర్చడంతో పాటు... కాపుల అభ్యున్నతికి ఏడాదికి రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తున్న ఘనత సిఎం చంద్రబాబునాయుడికే దక్కుతోందని ఆయన అన్నారు. బీసీలకు అన్యాయం జరగకుండా అదనంగా కాపులకు రిజర్వేషన్ కల్పించారని ఆయన పేర్కొన్నారు. పార్లమెంటులో కాపు రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించి, మద్దతివ్వాలని ఎంపి ముత్తంశెట్టి కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో



ఆదివారం హైదరాబాద్‌లో ఓ చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న సిఎస్ ఎస్పీ సింగ్

- 22,768 కేంద్రాలలో 37 లక్షల మంది చిన్నారులు
- పోలియో చుక్కలు వేసిన సిఎస్ ఎస్పీ సింగ్
- కొన్ని ప్రాంతాలలో చుక్కల మందు కొరతతో పిల్లలకు ఇబ్బంది

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: పోలియో రహిత సమాజ సుస్థిరత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ప్రతీ తల్లిదండ్రి బాధ్యతగా స్వీకరించాలన్నారు. పోలియో రహిత రాష్ట్రంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందనీ, దీనిని ముందుకు తీసుకు పోవడం అందరి బాధ్యతగా భావించాలన్నారు. హన్మకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉప ముఖ్య మంత్రి కడియం శ్రీహరి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలన్నారు. మేడారం జాతర సందర్భంగా అక్కడ పల్స్ పోలియో కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఆదిలాబాద్ పీహెచ్‌సిలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియోకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలలో పోలియో చుక్కల మందు అయిపోవడండతో సకాలంలో సరఫరా లేక పిల్లలు ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నామే చుక్కల మందు అయిపోగా, సాయంత్రం వరకూ అక్కడికి చరలేదు. దీంతో సాయంత్రం వరకు పిల్లలు, తల్లిదండ్రులు మందు కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.పల్స్ పోలియో నిర్వహణ కోసం వైద్య,ఆరోగ్య శాఖ రాష్ట్రవ్యాప్తంగా 22,768 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రయాణ ప్రాంగణాలు, రైల్వే స్టేషన్లు, ప్రధాన కేంద్రాలలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని దాదాపు 37 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా నిర్ధారించుకున్నారు. ఇందుకు గాను 55 లక్షల వాకిసనేషన్ డోసులు వినియోగించారు. 95,500 మంది సిబ్బందిని ఇందుకోసం వినియోగించారు. ప్రయాణాల్లో ఉన్న వారి కోసం 737 ట్రాన్సిట్ కేంద్రాలను, 787 మొబైల్ టీంలను, 2,280 రూట్ సూపర్‌వైజర్లను, 8,711 మంది ఏఎన్ఎంలు, 27045 ఆశా వర్కర్లు, 32,082 అంగన్వాడీ వర్కర్లను పల్స్ పోలియో విధుల కోసం కేటాయించారు. అయితే, ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఎంతమందికి పోలియో చుక్కలు వేశారనేది పూర్తి వివరాలు అందలేదు. సాయంత్రం నాటికి దాదాపు 60 శాతానికి పైగా పిల్లలకు చుక్కల మందు వేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం పలు కారణాల వల్ల పిల్లలకు పోలియో చుక్కలు వేయించని వారికి మరో వరుసగా రెండు రోజుల పాటు ఇంటికి వచ్చి వేస్తారనీ, తల్లిదండ్రులు ఈ ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలని వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొంటున్నారు. కాగా, మార్చి 11న రెండో విడత పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని అదికారులు తెలిపారు. ఉమెన్, చైల్డ వెల్ఫేర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, స్కూల్ ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్, ఐకేపీ, డిఫెన్స్, నేవీ, ఆర్టీసీ శాఖల సమన్వయంతో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.



పెద్దపల్లి మండలం దేవునిపల్లిలో బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న దృశ్యం, ఇన్‌సెట్- బీటలు వారిన గోడ

ఆగని అక్రమ బ్లాస్టింగ్‌లు

ప్రభాతవార్త ప్రతినిధి / పెద్దపల్లి

పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలోని సర్వేనెం.422లో గల ప్రభుత్వ భూమిని గత మూడు సంవత్సరాలుగా ఎలాంటి అనుమతులు లేకుండా పవర్ బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్, ఆర్డీవో, మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ క్వారీ యజమానుల పై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారీ తీస్తుంది. ఇదేంటని ప్రశ్నించిన ఎస్సీ కాలనీకు చెందిన యువతీ, యువకుల పై దనబలంతో, పలుకుబడితో మా పై అక్రమ కేసులు పెడుతున్నారని దేవునిపల్లి గ్రామస్థులు పేర్కొన్నారు. క్వారీ యజమానులు జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రాన్ డిటోనర్లతో బ్లాస్టింగ్ చేస్తున్న సమయంలో సీలింగ్ ఫ్యానులు, రేకులు, సజ్జలు, సెల్ఫ్‌ల పై ఉన్న వస్తువులు సైతం కింద పడిపోతున్నాయని కాలనీవాసులు పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా మీ కాలనీవాసుల సంగతి చూస్తానంటూ పలు విధాలుగా భయభ్రాంతులకు గురి చేస్తూ, గ్రామాలలో ఏ చిన్న సమస్య జరిగిన వివిధ కోణాల్లో పరిశీలించే పోలీసులు క్వారీ యజమానులు పెద్ద మొత్తంలో పవర్ బ్లాస్టింగ్ చేస్తున్నప్పటికీ సడీ చప్పుడు చేయకపోవడం విడ్డూరంగా ఉందని కాలనీవాసులకు పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అంతే కాకుండా క్వారీ యజమానులకు ఎలాంటి వేబిల్స్, రాయల్టీ, కట్టకుండా లక్షలు, కోట్లు గడిస్తూ ప్రభుత్వ ఖజనాకు గండికొడుతున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు. సంబంధిత మైనింగ్, రెవెన్యూ, పోలీసులు అక్రమార్కులకు కొమ్ముకాయడం లక్షల్లో లంచాలు ముట్టచెప్పడంతో ఫిర్యాదుదారులను పలు శాఖల అధికారులు బెదిరించడంతో ఎవ్వరికి ఫిర్యాదు చేయాలో అంతు చిక్కడం లేదని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నామని ఇప్పటికైన తాము ఉంటున్న నివాసాల్లో ఎలాంటి బ్లాస్టింగ్ చేయడం వలన తమ ఇండ్లు బీటలు బారి, రేకులు పగిలిపోతున్నాయని దీంతో మేము ఇండ్లలో ఉండలేకపోతున్నాము. రాత్రి వేళ సమయంలో బ్లాస్టింగ్‌లు చేయడం వలన ఎప్పుడు మా ఇండ్లు కూలిపోతాయో మాకే అర్థం కావడం లేదని కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నామని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్వారీ యజమానుల పై క్రిమినల్ కేసులు పెట్టి తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

శ్రీనివాస్‌హత్యలో ఎలాంటి రాజకీయ కోణం లేదు

హత్యకేసును ఛేదించిన పోలీసులు,8మంది అరెస్టు

ప్రభాతవార్త / నల్లగొండ

నల్లగొండ మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి భర్త శ్రీనివాస్ హత్యలో ఎలాంటి రాజకీయ కోణం లేదని జిల్లా ఎస్పి శ్రీనివాస్‌రావు వెల్లడించారు. ఆదివారం నల్లగొండ జిల్లా ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ హత్యా సంఘటనలో పాల్గొన్న నిందితులను విలేకర్ల ముందు ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. శ్రీనివాస్ హత్య రాజకీయ హత్య కాదని క్షణికావేశంలో చేశారని తెలిపారు. ఈనెల 24న పట్టణంలోని మిర్చి బండి వ్యక్తికి, కొంత మంది మధ్య జరిగిన సంఘటన శ్రీనివాస్‌హత్యకు దారితీసిందని వెల్లడించారు. కొంత మంది స్నేహితుల మధ్య ఘర్షణ జరగగా ఆప్రాంతానికి చెందిన వార్డు కౌన్సిలర్ కుమారుడు మెరుగు గోపి అక్కడికి వచ్చి ఇద్దరిని సముదాయించాడని తెలిపారు.అనంతరం అక్కడ ఉన్న రాంబాబు గోపిపై దాడి చేయడంతో జరిగిన సంఘటనను మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త శ్రీనివాస్‌కు వివరించాలని పేర్కొన్నారు. దీంతో బొడ్డుపల్లి శ్రీనివాస్ 11గంటల సమయంలో మోహన్ అనే వ్యక్తికి వెంటబెట్టుకొని ఘర్షణ జరిగిన రావడం జరిగిందని తెలిపారు. శ్రీనివాస్ అక్కడి రావడంతో రాంబాబు, మల్లేష్, తదితర వ్యక్తులకు మధ్య ఘర్షణ జరిగి తిట్టుకున్నారని పేర్కొన్నారు. బొడ్డుపల్లి శ్రీనివాస్ రాయి తీసుకొని రాంబాబును కొట్టడానికి వెళ్లగా మధ్యలో చక్రి ఆపడానికి రాగా అతని మెడపై దెబ్బ తగిలిందని పేర్కొన్నారు. రాంబాబు, బొడ్డుపల్లి శ్రీనివాస్‌లు ఒకరినోకరు బూత్‌లు తిట్టుకుంటూ నెట్టుకుంటూ ఉండగా మధ్యలో విడదీయడానికి వచ్చిన చక్రితో సహ ముగ్గురు కుడి వైపున ఉన్న మోరీలో పడ్డారని తెలిపారు. అక్కడ ఉన్న మిగితా వారు మొరిలో నుంచి పైకి లెపినప్పటికీ మళ్లి ఘర్షణ పడడంతో మరో వైపు ఉన్న మొరిలో పడ్డారని పేర్కొన్నారు. సంఘటనలో బొడ్డుపల్లి శ్రీనివాస్ కింద ఉండగా పైన రాంబాబు ఉండడంతో శ్రీనివాస్ అతని గొంతు నులుముతుండగా అరవడంతో మాంద్ర మల్లేష్ వచ్చి సిమెంట్‌రాయి తీసుకొని బొడ్డుపల్లి శ్రీనివాస్ తలపై కొట్టాడని తెలిపారు. దీంతో శ్రీనివాస్ నన్నే కొడతావ నీ అంతు చూస్తానని బెధిరించడంతో ఇంకో లావుపాటి రాయి తీసుకొని శ్రీనివాస్ తలపై వేశాడని అన్నారు. మొరిలో నుంచి బయటకు వచ్చిన రాంబాబుతో పాటు మాంద్ర మల్లేష్‌కూడా శ్రీనివాస్ తలపై రాళ్లు వేయడంతో చనిపోయాడని చెప్పారు. శ్రీనివాస్ చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత రాంబాబు, మాంద్ర మల్లేష్‌లు ద్విచక్రవాహనంపై పారిపోగా అక్కడ ఉన్న ఆవుల శరత్, బాషపాక దుర్గయ్య, కత్తుల కళ్యాణ్‌స్మార్ట్, దాముసూరి సతీష్, మాంద్ర మహేష్, మిట్టపల్లి సాయి, మాతంగి మోహన్‌లు కూడా పారిపోయారని వివరించారు. హత్య కేసుకు సంబంధించి నిందితులను పట్టుకోవడానికి ఆరు టీంలను ఏర్పాటు చేసి అన్ని కోణాలలో విచారణ జరిపించామని తెలిపారు. ఈనెల 27న ముగ్గురుని అదుపులోకి తీసుకున్నామని మిగితా నేరస్తులను ఆదివారం అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 11 మందిపై కేసు నమోదు చేయగా ముగ్గురు పరారీలోఉన్నారని ఎస్పి వివరించారు. నిందితులంతా మృతుడు శ్రీనివాస్‌కు పరిచయం ఉన్న వ్యక్తులే అని పేర్కొన్నారు. గొడవ విషయం తెలిసిన తరువాత పోలీసులు అక్కడికి వెళ్లి ఘటన స్థలానికి వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీనివాస్ హత్యలో ఎలాంటి రాజకీయ కోణం లేదని ఘర్షణ పడ్డవారు శ్రీనివాస్ బతికుంటే కక్ష్య తీర్చుకుంటాడనే భయంతో క్షణికావేశంలో హత్య చేశారని తెలిపారు. మృతునికి గొడవకు మొదట ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఫోన్ చేయడంతోనే సంఘటన స్థలానికి వెళ్లి ఘర్షణ జరగడంతో ఈసంఘటన జరిగిందని వివరించారు. ఈవిలేకర్ల సమావేశంలో ఎఎస్పి పద్మనాభరెడ్డి, మహబూబ్‌నగర్ డిఎస్పి శ్రీధర్, టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం నల్లగొండలో బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్య సంఘటన వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ శ్రీనివాస్‌రావు

సంఘటనలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు

హత్య కేసును పూర్తిగా విచారించి 11 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. చింతకుంట్ల రాంబాబు, మాంద్ర మల్లేష్, అల్వాల శరత్‌రాజ్, బాషిపాక దుర్గయ్య, కత్తుల కళ్యాణ స్మార్ట్ అలియాస్ చక్రి, దామునూరి సతీష్, మాంద్ర మహేష్, మిట్టపల్లి సాయి, మెరుగు గోపి, మాతంగి మోహన్, ప్రసాద్‌లపై కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

వ్యవసాయానికి పెద్దపీట: మంత్రి పోచారం



ఆదివారం మెట్‌పల్లిలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

మెట్‌పల్లి, జనవరి 29, ప్రభాతవార్త: ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సాహించి రైతుల పక్ష పాతిగా ఉంటుందని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మెట్‌పల్లి యూసుఫ్ ఆలీ గార్డెన్స్‌లో జరిగిన వ్యవసాయ యాంత్రీకరణ లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు ఎక్కువ ఎగుబడి పొందే విధంగా ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. పాలీహౌజ్ ద్వారా ఆధిక దిగుబడి, ఆధిక లాభం వస్తుందని పాలీహౌజ్ నిర్మాణానికి ప్రభుత్వం 70శాతం సబ్సిడీ ఇస్తుందని అన్నారు. రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. కోటి ఎకరాలకు సాగునీరు అందించే దిశగా ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 మాసాలలో విద్యుత్ కొరత తీర్చామని ఈనెల 1 నుండి రైతాంగానికి 24గం.ల ఉచిత విద్యుత్‌ను విజయవంతంగా అందిస్తున్నట్లు తెలిపారు. రివర్స్ పంపింగ్ ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని శ్రీరాం సాగర్ ప్రాజెక్టుకు తరలించి 40లక్షల ఎకరాలకు ఏటా రెండు పంటలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. 80కోట్ల వ్యయంలో 7 పంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని మే నెల నుండి రైతు పెట్టుబడి ప్రభుత్వం ఎకరాలకు 4 వేల చొప్పున రెండు పంటలకు 8వేలు అందజేస్తుందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్‌కు 3 సం.ల కాలంలో 2వేల కోట్లు ఇచ్చామని అన్నారు. రాబోయే బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని తెలిపారు. రైతుల సమస్యలు, వారి నైపుణ్యం పెంచుకోనుటకు 15 లక్షలతో రైతు సమావేశ మందిరాలను నిర్మించనున్నట్లు తెలిపారు. కమ్మరిపల్లి వద్ద 42ఎకరాలలో 50 కోట్ల వ్యయంతో పసుపు ప్రాసెసింగ్ యూనిట్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. రూ.15లక్షల 98730ల సబ్సిడితో 2 హార్వేసటర్లు 34 లక్షల 4793ల సబ్సిడితో 9 రోటోవేటర్లు 40 లక్షల 50000ల సబ్సిడితో టర్మారిక బాయిలర్లు మంత్రి లబ్దిదారులకు అందజేశారు. ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోక బాపురెడ్డి, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మార్కెట్ కమిటి చైర్మెన్ ఎఎంసి బాల్క సురేష్, ఎంపిపి భారతి, హార్టికల్చర్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.భాగ్యలక్ష్మి, తహసీల్దార్ సుగుణకర్‌రెడ్డి, జిల్లా సహాకార అధికారి రామానుజాచారి, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణి, ఉద్యానవనశాఖ అధికారి రాణాప్రతాప్, జడ్పిటిసి మురళిధర్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటి సమితి సభ్యులు, రైతులు, వివిధ శాఖల ఆదికారులు, తదితరులు పాల్గొన్నారు.

దత్తత గ్రామాల అభివృద్ధి ఎక్కడ?

- అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు
- అప్పడు హడావుడి...ఇప్పడు ప్రహసనం
- దృష్టిసారించని ప్రజాప్రతినిదులు, నిర్వావాకులు
- నిధుల కొరతతో ఆమడ దూరంలో పరిస్థితులు

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా హడావుడిగా ప్రజాప్రతినిధులు, అధికారులు, సినిమా, పరిశ్రమల నిర్వాహకులు ఇలా చాలా మందిగ్రామాలను అభివృద్ధి చేస్తామంటూ దత్తత తీసుకున్నారు. గ్రామజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామాలను దత్తత తీసుకున్నారు. ప్రారంభంలో ఎంతో హడావుడి చేసిన నిర్వాహకులు, ఆ తరువాత ఈ విషయాన్ని మరిచిపోయారు. అసలు దత్తత తీసుకున్న విషయం కూడా మరిచి పోయారంటే పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో తెలిసిపోతుంది. దత్తత ఉత్తిదేదని, పరిస్థితి తెలిసిపోతుంది. ఒక్కోక్క జిల్లాల్లో వందల సంఖ్యలో దత్తత తీసుకున్నారు. ప్రారంభంలో వారానికి ఒకసారి, పది రోజులకు వెళ్లారు. ఇప్పుడు నెలలు గడిచిన ఒక్కసారి కూడా ఆగ్రామాల వైపు వెళ్లడం లేదు. గ్రామాల అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రం వేగంగా అభివృద్ధితో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందన్న నినాదంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాలను దత్తతీసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే దత్తత తీసుకుంటామని, వేగంగా అభివృద్ధి చేస్తామంటూ ఎంతో మంది ప్రజాప్రతినిధులు అధికారులు ముందుకు వచ్చారు. చాలా గ్రామాలను దత్తత తీసుకున్నారు. గ్రామాలను దత్తత తీసుకునే కానీ ఆ ప్రాంతాలలో కనీసం అభివృద్ధి కార్యక్రమాలు గానీ, అక్కడ పరిస్థితులను గానీ పర్యవేక్షించిన దాఖలాలు కనిపించడం లేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దత్తత గ్రామాలు దత్తగానే మిగిలి పోతున్నాయి. ఒక్క అభివృద్ధి పనికూడా ముందుకు సాగడం లేదు. నిధులు లేకపోవడంతో పంచాయితీల దత్తత తెలంగాణాలో ప్రహసనంగా మారింది. మంత్రులు, ప్రజాప్రతినిధులు దత్తత తీసుకున్న గ్రామాల్లో కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. కొన్ని గ్రామాల్లో చాలా గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. చాలా గ్రామాల్లో మరుగుదొడ్లు, ఇతర మౌళిక సదుపాయాలు పరిస్థితి అంతంతమాత్రంగానే ఉంది. రాష్ట్రంలో పల్లెల ప్రగతి ధ్యేయంగా 2015 ఆగస్టు నెలలో గ్రామజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించింది. పంచాయతీలను అన్ని విధాల అభివృద్ధి పరిస్తే మిగితా గ్రామాలను నిధులను కొంతమేర కేటాయించి అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని భావించారు. కార్యక్రమంలో ప్రారంభంలో హడావుడి చేశారు. కానీ ఇప్పుడు ఎవరూ ముందుకు రాకపోవడం, అభివృద్ధి పరచడం కష్టతరంగా మారిందని చెప్పొచ్చు. ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లా, మండల పరిషత్ సభ్యులు అందరు కలిసి 1010 దత్తత తీసుకున్నారు, వీరిలో కలెక్టర్‌లు, మండల స్థాయి స్థాయి అధికారులు 1030 మంది ఉండగా, పోలీసులు 544 పంచాయతీలను దత్తత తీసుకున్నారు. మొత్తం 2,584 దత్తత తీసుకున్నట్లు ప్రకటించారు. అయితే 2015 నుంచి దత్తత తీసుకుని అభివృద్ధి ప్రారంభించి ఉంటే ఇప్పటి వరకు గ్రామాల రూపు రేఖలు మారిపోయేది. కానీ పరిస్థితి అప్పుడు ఎలా ఉందో ఇప్పుడు కూడా అలా కనిపిస్తుందని చెప్పొచ్చు. ప్రధానంగా గ్రామాలను దత్తత తీసుకుని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, మరుగుదొడ్లు, మురుగునీటి వ్యవస్థ, శ్మశానవాటికలు, అంతర్గత రహదారులు, రోడ్ల గతులను పూర్తిచేయడం, పచ్చదనం పెంచడం తదితర అంశాలపై దృష్టిసారించి అభివృద్ధి చేయాల్సి ఉండగా అలా చేస్తున్న దాఖలాలు లేవు. రాష్ట్ర వ్యాప్తంగా 8695 పంచాయితీలు ఉండగా వాటిలో 2,584 దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్న గ్రామాల మొదలు తీసుకోని గ్రామల వరకు అదే పరిస్థితి కనిపిస్తుంది. దత్తత తీసుకున్న సమయంలో హడావుడి చేసి ఓ నాలుగు రోజు వెళ్లిన ప్రజాప్రతినిదులు, అధికారులు ఇప్పుడు అటువైపు వెళ్లడం మానేసారు. దీంతో దత్తత గ్రామాల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలో ఉన్న గ్రామాలను చూసిన కనీసం రహదారులు పూర్తిస్థాయిలో మెరుగుపడిన దాఖలాలు కనిపించడం లేదు. అంతేకాకుండా దత్తత తీసుకున్న అధికారులు సైతం మరో ప్రాంతాలకు వెళ్లిపోవడంతో వాటిపై దృష్టిసారించలేకపోయారు. అయితే గ్రామాల అభివృద్ధి ప్రధానంగా కావాల్సినవి నిధులు. నిధుల లేకపోవడంతో అభివృద్ధి పడకేసింది. అయితే ప్రతిపాదనలు తయారు అవుతునే ఉన్నాయి, కానీ నిధులు కావడం లేదు. దీంతో చాలా ప్రాంతాలలో అంగన్‌వాడీలకు సంబంధించిన సొంత భవనాలు కూడా కనిపించకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇక హరితహారం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. కానీ ప్రారంభంలో చేసినంత హడావుడి ఇప్పుడు కనిపించడం లేదు. వంద శాతం మరుగుదొడ్ల లక్ష్యాన్ని కూడా ఇంకా చేరుకునే పరిస్తితి కనిపించడం లేదు. వీటన్నింటికి కావాల్సినవి నిధులు, ఆ నిధులే ఉంటే గ్రామాలు వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు దద్తత తీసుకున్న కనిపించడం లేదు. ఏదీఏమైనా ఇప్పటికైనా గ్రామాభివృద్ధి దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ఔషధ మొక్కలపై శిక్షణ

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: అగ్రి-హార్టీ కల్చర్ సొసైటీ ఆధ్వర్యంలో ఔషధ మొక్కలు, వాటి ఉపయోగంపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనుంది. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 3వ తేదీ వరకూ ఉదయం 10 గంటలకు మధ్యాహ్నం 2 గంటల వరకూ హైదరాబాద్‌లోని లలితకళాతోరణం, రైల్వే బ్రిడ్జి వద్దగల పబ్లిక్ గార్డెన్స్‌లో ఔషధ మొక్కలపై శిక్షణ ఇవ్వనున్నట్లు అగ్రి-హార్టీకల్చర్ సొసైటీ కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు 8885641700, 9000400507 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవచ్చని ఆయన వెల్లడించారు.

నేడు యాదాద్రికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష



హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం యాదాద్రి లక్ష్మీ నృసింహా స్వామి ఆలయాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా అక్కడ జరుగు తున్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులను పరిశీలిం చనున్నారు. అనంతరం యాడా, యాదాద్రి ఆలయ సిబ్బందితో కలసి సమీక్షా సమావేశం నిర్వహిం చనున్నారు. గర్భగుడి చుట్టూ ప్రధాన ఆలయ నిర్మాణంతో పాటు దానికి అనుబంధంగా నిర్మిస్తున్న క్యూ కాంప్లెక్సులు, వసతి గృహాల నిర్మాణాలు, మంచి నీటి సరఫరా వ్యవస్థ, సుందరీకరణ పనులపై అధికారులతో సమీక్షిం చనున్నారు. కాగా, యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని ఇటీవల సంద ర్శించిన సీఎం కేసీఆర్ ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పనులలో వేగాన్ని మరింత పెంచి సత్వరమే గర్భాలయ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటి కప్పుడు విస్తరణ పనులను సమీక్షించాలనీ, సాధ్య మైనంత త్వరగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా బ్రహ్మోత్సవాలకు ముందుగానే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేడు యాదాద్రిలో పర్యటించనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.



ఆలూ మటర్

కావలసినవి

ఆలు-200గ్రా, పచ్చిబఠాణీ-150గ్రా, ఉల్లిపాయల పేస్ట్-30గ్రా
టమాట గుజ్జు-50గ్రా., అల్లంవెల్లుల్లి పేస్టు-10గ్రా, మిర్చిపొడి-సరిపడినంత
గరంమసాలా-అర టీస్పూన్, ధనియాలపొడి-అర టీస్పూన్
ఉప్పు-రుచికి సరిపడా, పసుపు-పావు టీస్పూన్
కొత్తిమీర-కట్ట, రిఫైన్డ్ ఆయిల్-సరిపడినంత

తయారుచేసే విధానం

స్టౌమీద కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లిపాయల పేస్ట్ వేసి సన్నని సెగపై దోరగా వేయించాలి. పసుపు, టమాటా గుజ్జు, అల్లం, వెల్లుల్లి పేస్టు, ఆలు ముక్కలు, పచ్చి బఠాణీలు వరుసగా వేసి పావుగంట పాటు ఉడికించాలి. మిర్చిపొడి, ఉప్పు కలిపి కొద్దిసేపు ఉడికించాక అరగ్లాసు నీళ్లు పోసి ఉడకనివ్వాలి. గరంమసాలా, ధనియాలపొడి, కలిపి మరో ఐదు నిమిషాలు ఉడికించాక తరిగిన కొత్తిమీర కలపాలి. ఇది చపాతీలోకి పెడితే పిల్లలు, పెద్దలు చాలా ఇష్టంగా తింటారు. ❐

మెనోపాజ్‌ని తట్టుకోవాలంటే..



మహిళల్లో నెలసరి ఋతుచక్రం శాశ్వతంగా నిలిచిపోవటాన్ని మెనోపాజ్ అని అంటారు. మెనోపాజ్ అనేది ఒక వ్యాధి కాదు. ఒక శారీరక స్థితి. పునరుత్పత్తి సామర్థ్యం నిలిచిపోవటం లేక ఆగిపోవటమే మెనోపాజ్. సహజంగా మెనోపాజ్ అనేది స్త్రీలలో 45వ ఏట ప్రారంభమై 50 సంవత్సరాలు నిండటంతో ముగుస్తుంది. అసలు మెనోపాజ్ అంటే ఏమిటి? దాని లక్షణాలు ఏమిటో తెలుసుకుందాం...

మెనోపాజ్ ప్రారంభంలో ఋతుచక్రం ఆలస్యం అవుతుంది. మూడు, నాలుగు నెలలకొకసారి బహిష్టు కావడం ఆ సమయంలోనూ ఋతుస్రావం కొద్దిగా, ఒకటి లేక రెండు రోజులే ఉండటం జరుగుతుంది. ఆ తర్వాత ఋతుస్రావం పూర్తిగా ఆగిపోతుంది. మెనోపాజ్ అంటే వృద్ధాప్యం వచ్చినట్లే అనే మానసిక భావన చాలామంది మహిళలలో ఉన్నది. నిజానికి అది వాస్తవం కాదు. ఋతుచక్రం ఆగిన తర్వాత కూడా 20-25 సంవత్సరాల వరకు స్త్రీలు ఆరోగ్యంగానే జీవించవచ్చు. అందువలన మెనోపాజ్ గురించి పెద్దగా ఆందోళన పడవలసిన అవసరం లేదు.

అయితే ఋతుచక్రం ఆగిన స్త్రీలలో ఆరోగ్యపరంగా కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నది వాస్తవం. ప్రత్యేకించి లావుపెరగటం, ఎముకలలో పటుత్వం తగ్గటం, మానసిక చికాకులు తదితర సమస్యలు చాలామంది మహిళలలో సర్వసాధారణం. ఇవన్నీ వ్యాధులు కావని, సహజసిద్ధమైన సమస్యలేనని ముందు అర్థం చేసుకోవాలి. అందువలన కొద్దిపాటి జాగ్రత్తలతో, ఆహార చికిత్సతో ఈ చిన్నపాటి సమస్యలను అధిగమించవచ్చు.

ఈ క్రమంలో మెనోపాజ్‌కు, హార్మోన్లకు అవినాభావ సంబంధం ఉన్నదన్న విషయాన్ని ముందుగా అర్థం చేసుకోవాలి. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్, ఆండ్రోజెన్ అనే హార్మోన్లు ఋతుచక్రాన్ని నియంత్రించి క్రమబద్ధీకరిస్తాయి. ఈ హార్మోన్లు ఒక రకంగా ఆరోగ్య రక్షకాలు కూడా. అంటే వ్యాధి నిరోధకాలు (ఆంటీ ఆక్సిడెంట్లు), ఈ హార్మోన్లు, గుండెజబ్బులు రాకుండా, ఎముకలలో దృఢత్వం తగ్గకుండా కాపాడతాయి. మెనోపాజ్ రావటంతో ఈ హార్మోన్ల ఉత్పత్తి తగ్గిపోయి, మహిళలు గుండె సంబంధిత వ్యాధుల బారినపడే అవకాశం ఏర్పడుతుంది. సున్నం లోపం బయటపడి, ఎముకల దృఢత్వం తగ్గుతుంది. గతంలో కృత్రిమ హార్మోన్ల సేవనమే వీటికి పరిష్కారంగా చూపబడేది. దీనినే హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ అంటారు. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్ కృత్రిమ హార్మోన్లను సేవించటమే ఈ థెరపీ. అయితే ఈ విధమైన థెరపీని దీర్ఘకాలం కొనసాగించితే మంచికన్నా కీడే అధికమని, రొమ్ముకేన్సర్, రక్తనాళాలలో అవరోధాలు ఏర్పడటానికి అవకాశం ఉన్నదని అధునాతన వైద్యపరీక్షలు నిరూపించాయి. అందువలన ఆహార చికిత్సే ఉత్తమ మార్గం.

ముతక ధాన్యాలు, సాట్యురేటెడ్ కాని క్రొవ్వుపదార్థాలు, పండ్లు ఫలాలు, కాయగూరలు, ఆకుకూరల ద్వారా కాల్షియం, విటమిన్ 'డి' లోపాన్ని అధిగమించవచ్చు. అందువలన ఎముకలు దీర్ఘకాలం దృఢంగా ఉంటాయి.

కాఫీ, టీని అతిగా సేవించటం మానివేయాలి. చాక్‌లెట్లు, శీతలపానీయాలకు దూరంగా ఉండటం మంచిది. నిజానికి మెనోపాజ్ లక్షణాలు ప్రారంభం అయ్యే దశలోనే ఈ జాగ్రత్తలు తీసుకోవటం ఎంతో మంచిది.

వీటన్నింటినీ మించి మానసిక ప్రశాంతతను, ఆనందాన్ని పెంచుకునే విధంగా జీవనశైలిని మార్చుకోవటం ఎంతో అవసరం. ఆ క్రమంలో వ్యాయామాలు, ఏదో ఒక వ్యాపకంతో మనసుకు పనిపెట్టటం అవసరం. మెనోపాజ్ అంటే, అంతా అయిపోయింది. వృద్ధాప్యం వచ్చేసింది అనే భావనతో బాధపడకూడదు.

మొత్తం మీద మెనోపాజ్ అనేది ఒక వ్యాధి కాదని, ఒక స్థితి అన్నది అర్థం చేసుకుని, జీవన విధానాన్ని మార్చుకోవటంతోపాటు, మంచి మానవ సంబంధాలను ఏర్పరచుకుంటూ, బలవర్ధకమైన, సులభంగా జీర్ణం అయ్యే ఆహారం తీసుకుంటూ, ప్రత్యేకించి, సున్నం, విటమిన్'డి' కొరత రాకుండా చూసుకుంటే, అసలు మెనోపాజ్ ఒక సమస్యే కాదు. అయితే మెనోపాజ్ దశలోకి ప్రవేశించిన స్త్రీలకు, అప్పటికే మధుమేహం, రక్తపోటు, కాలేయ సంబంధ తదితర వ్యాధులు ఉన్నట్లయితే వైద్యుల సలహా మేరకు ఆహారాన్ని ఎంపిక చేసుకోవటం ఉపయుక్తం. మెనోపాజ్ దశలో ప్రవేశించిన స్త్రీలకు, ఆమె జీవిత భాగస్వామి నుంచి పూర్తి సహకారం అవసరం. మెనోపాజ్ ప్రారంభదశలో వారిలో కలిగే చికాకును అర్థం చేసుకుని సహకరించటం చాలా అవసరం.

ఎక్కువ ఒత్తిడితో కూడిన పనులు చేయడం కూడా తగ్గించుకోవాలి. మార్నింగ్‌వాక్, ఈవెనింగ్ వాక్‌కి సమయం కేటాయించుకుంటే ఆరోగ్యం చాలా బాగుంటుంది. మీకు నచ్చిన పనుల్లో నిమగ్నమయితే మీ సమస్యను తేలిగ్గా మరిచిపోగలరు. దీనిని సమస్యగా తీసుకోకుండా ఉండటమే చాలా మంచి పద్ధతి. ❐

మెదడువాపు నివారణ చికిత్స



డా॥కె. ఉమాదేవి,
తిరుపతి

దీన్నే మెనింజియల్ ఎన్‌సెఫలైటిస్ ఎన్‌సెఫలోపతి, లేదా ఎన్‌సెఫలైటిస్ లెథర్జికా అని అంటారు. మెదడు, కేంద్రీయ నాడీమండల వాపునే ఎన్‌సెఫలైటిస్ అంటారు.

కారణలు : ఇది వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఎక్కువగా వస్తుంది.

1. ఆర్ఎన్‌ల వైరస్-మీజిల్స్, గవద బిళ్లలు, రూబెల్లా, ఎంటరోవైరస్.
2. డిఎన్ఎ వైరస్- హెర్పిస్ సింప్లెక్స్, సైటోమెగలో వైరస్, ఎప్ స్టయిన బార్ పాక్స్‌వైరస్
3. కీటకాల వల్ల- జపనీస్ బి, వెస్ట్‌నైల్, ఇహైవాన్‌వైరస్‌వల్ల వస్తుంది.
4. టిక్ బిహ్నా వైరస్ జికావైరస్
5. హెచ్.ఐ.వి రేబిస్, లింఫోసైటిక్ , కొరియో మెంజైటిస్, డెంగ్యూ వైరస్ వల్ల వస్తుంది.
6. రిహెట్సియా క్రిప్టోకావాస్ ఫంగై , ప్రోటోజోవా, ట్యూబరెక్యులస్ మొంజైటిస్, క్షయ, సిఫిలిస్‌లు వంటి బాక్టీరియావల్ల వస్తుంది.
7. ఆటో ఇమ్యూన్ డిసీభిస్- సార్కయిడోసిస్ అమైలాయిడోసిస్ , ఇన్‌ఫ్లుయోంజా, బవల్ డిసీజ్, రూమాటాయిడ్ ఆర్థ్రైటిస్ వల్ల వస్తుంది.
8. పోస్ట్ పోటియో మయలైటిస్ సింద్రోమ్ వల్ల వస్తుంది. అలాగే ఎన్‌సెఫలోపతి అనేది కూడా ఎలర్జిక్, వాక్సికేషన్ తర్వాత టైఫాయిడ్, షైజెల్లా, రెయ్యి సింద్రోమ్ హైపర్ పైరెక్సియా, హైపోక్సిన్ ఎన్‌సెఫలోపతీ, ఎలక్ట్రోలైట్ , ఫ్లూయిడ్ ఇంబాలెన్స్ కేన్సర్స్ మెటబాటిక్ డిస ఆర్డర్స్ (డయాబెటిక్ అసిగోసిస్, యురేమిక్ కోమా, హెపాటిక్ కోమా, లాక్టిన్ అసిడోసిస్, నియోనీటిల్ హైపర్ బిలిరుబినేమియా) టాక్సిక్ ఎఫెక్ట్స్ వల్ల వస్తుంది.

రకాలు: ఇది రెండు రకాలు

ప్రైమరీ ఎన్‌సెఫలైటిస్: ఇది వైరస్ లేదా నీస్ వైరస్ ఏజెంట్స్ మెదడుపై డైరెక్ట్‌గా ఒక ఏరియాలో కాని మెదడు భాగమంతా ఎఫెక్ట్ కావడం. గతంలో వైరస్ వల్ల బాధపడి కోలుకోన్నప్పటికి వైరస్ ఇనాక్టివ్‌గా ఉంది. సడన్‌గా ఆక్టివేట్ అయి మెదడును ఎఫెక్ట్ చేయడాన్ని ప్రైమరీ ఎన్‌సెఫలైటిస్ అంటారు.

సెకండరీ ఎన్‌సెఫలైటిస్: వ్యాధి నిరోధక శక్తి తగ్గడం వల్ల శరీరంలో ఏభాగంలోనైనా ఇన్ఫెక్షన వచ్చిన తర్వాత మెదడుకు ఎఫెక్ట్ కావడాన్ని పోస్ట్ ఇన్‌ఫ్లమేటరీ ఎన్ సెఫలైటిస్ లేదా సెకండరీ ఎన్‌సెఫలైటిస్ అంటారు. ఇది 2-3 వారాల తర్వాత మొదట ఇన్ఫెక్షన్ తర్వాత వస్తుంది. ఇది పిల్లల్లో, పెద్దల్లో వస్తుంది. వ్యాధినిరోధక శక్తి తక్కువగా వున్నా వారిలో వస్తుంది. ఇది అంటువ్యాధి కాదు. కాని కారిటాక్ట్ వల్ల, గాలివల్ల రావచ్చు. ఇంక్యుబేషన్ పీరయడ్ -4 -21 రోజులుంటుంది.



వ్యాధి లక్షణాలు: ఇది ఇన్ఫెక్షన్ తీవ్రత, రోగనిరోధక శక్తి, ఇన్ఫెక్షన్ ఉన్న ప్రాంతం, ఇంట్రాక్రేనియల్ ప్రెషర్ పెరగడం బట్టి వ్యాధి లక్షణాలు ఉంటాయి. ఒకరిలోఉన్నట్లు మరోకరిలో ఉండవు. కోలుకోవడానికి నెలలు పడుతుంది.

వ్యాధి లక్షణాలు కొందరిలో సడన్‌గా కన్పిస్తే మరికొందరిలో నిధానంగా మొదలవుతాయి. తీవ్రమైన జ్వరం , మెంటల్ కన్‌ఫ్యూజన్, తలనొప్పి, వాంతులు, ఇరిటబిలిటి, సృహ కోల్పోవడం, ఫిట్స్, హైపర్ రెంటిలేషన్ ఆటనమిక్ డిస్ ఫంక్షన్ మాట్లాడలేకపోవడం, న్యూరాలాజిరల్ ప్రాబ్లమ్స్, పక్షవాతం, కండరాలు నారాల నొప్పులు, నిద్రలేమి, డెలీరియం, నీరసం, అస్థిలితం కండరాల రిజిడిటీ, అసంకల్ప కదలికలు, మగత, కోమా, మెల్ల, కన్నువాపు, చూపు రెండుగా కన్పించడం, నిష్టాగ్‌మస్, టోసిస్.

పిల్లల్లో: రాష్, నడవలేకపోవడం, కాలు, చేయి కదల్చలేకపోవడం, జ్వరం, తలనొప్పి, స్పర్శ లేకపోవడం, నీరసం, మాట్లాడం కష్టం, భ్రమలు, ఆకలి లేకపోవడం, తూలినట్లు నడవడం, వికారం, వాంతులు, చెవులు వినిపించకపోవడం, రిఫ్లెక్స్ తక్కువగా వుండడం, తలపై నున్న పుణికె భాగం ఉబ్బి వుండడం, వెలుతుర్ని చూడలేకపోవడం వంటి లక్షణాలుంటాయి. మెదడులో ఏ ఏరియాలో ఎన్‌సెఫలైటిస్ ఎఫెక్ట్ అవుతుందో దాన్ని బట్టి వ్యాధి లక్షణాల్లో కొంత తేడా వుంటుంది. ❐

అతిగారాబం అనర్థదాయకమే!



కోరిన వస్తువును నిమిషాల మీద తెచ్చిపెట్టడం, పాకెట్‌మనీ పేరుతో అదేపనిగా డబ్బులివ్వడం లాంటి చర్యలన్నీ పిల్లల పట్ల మీ ప్రేమకు నిదర్శనాలే. అయితే, ఎక్కడైనా సరే అతికూడదు కదా. ఇలా మీరు తరచూ అలవాటు చేస్తే డబ్బుంటే చాలు, ఏమైనా చేయవచ్చనే ఓ ధీమా పిల్లల్లో నాటుకుపోతుంది. అది కాస్తా వయసుతో పాటే పెరిగి ఎన్నో సమస్యలకు దారితీస్తుంది. చెడుస్నేహాల నుంచి, కోపం, అసహనం, ఎవరినీ లెక్కచేయకపోవడం వంటి అవలక్షణాలన్నీ పిల్లలకు చుట్టుకుంటాయి. అందుకే బిడ్డల మీద మీకెంతయినా ప్రేమ ఉండొచ్చుకానీ, డబ్బు దగ్గరకు వచ్చేసరికి తల్లితండ్రుల గుర్తుంచుకోవాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. అవేంటో చూద్దాం.

◆ దంపతులిద్దరూ ఉద్యోగాల్లో పడి పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించలేకపోవడం తదితర కారణాలతో తమకు తెలియకుండానే గిల్టీగా ఫీలవుతుంటారు. పిల్లలను సరిగా చూడలేకపోతున్నామనే భావన వారిని ఇతర ప్రత్యామ్నాయాల వైపు దృష్టి సారించేలా చేస్తుంది. వాటిలో ఒకటి ఈ డబ్బు ఇవ్వడం. అడగంగానే కాదనకుండా వారి గొంతెమ్మ కోరికలు తీర్చే ప్రయత్నం చేస్తారు. ఈ క్రమంలోనే కంప్యూటర్, సెల్‌ఫోన్, ద్విచక్రవాహనం లాంటి సదుపాయాలను సమకూర్చడం మొదలుపెడతారు. దీంతో పిల్లల్లో ఓ ధీమా పెరుగుతుంది. తల్లితండ్రులు తమ అవసరాలు తీర్చడం కోసమే ఉన్నారనుకుంటారు. ఇది చాలా ప్రమాదకరం. అందుకే ఇలాంటి ధోరణి పెరగకుండా చూడాలి.

◆ కుటుంబ అవసరాల కోసం ఏటిఎం నుంచి డబ్బును తీసుకోవడం, చెక్కులు ఇవ్వడం, బ్యాంకు లావాదేవీలు, లాంటివన్నీ ఈ రోజుల్లో పిల్లలు చిన్నవయసు నుంచే చూస్తున్నారు. దాంతో తల్లితండ్రుల వద్ద ఎంతో డబ్బుందని భావిస్తారు. పర్యవసానం చూసిందల్లా కావాలనే మంకుపట్టు. అందుకే చిన్నప్పటి నుంచే పిల్లలకు డబ్బు విలువ తెలియచెప్పాలి. తామెంత కష్టపడితే డబ్బు వస్తుందో అర్థమయ్యేలా చెప్పాలి. క్రెడిట్ లేదా డెబిట్ కార్డు ఉంటే ఏమైనా కొనవచ్చుననే అపోహను వారి మనసులో నుంచి తొలగించాలి. పిల్లలు ఏదైనా మంచి పనిచేస్తే ప్రశంసించండి. ఏదైనా ఓ బహుమతినివ్వండి. అది కూడా ప్రోత్సహించే రీతిలోనే సుమా! అంతేకానీ వారేదో పెద్ద ఘనకార్యం చేసినట్లు అస్తమాను వారిని పొగిడితే వారిలో మితిమీరిన ఆత్మవిశ్వాసానికి మీరే నారుపోసినవారవుతారు. అవసరాలకు తగినట్లుగా పిల్లలకు డబ్బును ఇవ్వండి. అలాగే ఏవిధంగా ఖర్చుపెడుతున్నారో తెలివిగా తెలుసుకోండి. ఖర్చులన్నింటినీ ఓ పుస్తకంలో రాయమని చెప్పండి. అప్పుడే వారిలో మీ పట్ల అచంచల విశ్వాసం, అభద్రతా భావం పెరుగుతుంది. అందినవి పగలకొడతారు. ఇంకొందరు నిరుత్సాహపడి ఈ మధ్య అమ్మానాన్నా ఎందుకో తనను పట్టించుకోవడం లేదనుకుని కుంగిపోతారు. ❐

ఆత్మగౌరవం అంటే ...

మనపై మనకు గల గౌరవం, మనమేమిటో మనం తెలుసుకోవడం, మన గురించి మనకున్న అవగాహన, మన ప్రవర్తన, ఆలోచనా విధానం గురించిన అవగాహన మనలో మనకు నచ్చిన, నచ్చని గుణాల గమనిక, మానవత్వపు విలువలు మనలో ఏమేరకు ఉన్నాయో తెలుసుకోవడాన్ని సెల్ఫ్ ఎస్టీమ్ అంటాం. అది ఏ ఒక్క విషయానికి సంబంధించినది కాదు. సమగ్ర అవగాహన సంపూర్ణ అవగాహన. ఆత్మవిశ్వాసంతో కూడుకున్న ఆత్మపరిశీలన.

సెల్ఫ్ ఎస్టీమ్ మీద మన ఫ్యూచర్ లైఫ్ ఆధారపడి ఉంటుంది. జీవిత సౌధానికే అది పునాది. ప్రపంచం విడిచిపెట్టి ఏ మానవుడు దూరంగా జీవించలేడు. ప్రతీ విషయంలో మన జీవితానికి ప్రపంచానికి లింకు ఉంటుంది.

సెల్ఫ్ ఎస్టీమ్ అన్నది మూడు విభాగములతో కూడుకున్నది. చాలా మందిలో మీడియం సెల్ఫ్ ఎస్టీమ్ ఉంటుంది. కొంతమందిలో హై సెల్ఫ్ ఎస్టీమ్ ఉంటుంది. మరికొంతమందిలో లో సెల్ఫ్ ఎస్టీమ్ ఉంటుంది. వీటిలో మళ్లీ రెండు రకాలు. సదవగాహన, దురవగాహనా పాజిటివ్ అవగాహనా, నెగెటివ్ అవగాహన.

హై సెల్ఫ్ ఎస్టీమ్

మనను గురించి మనకున్న అత్యధిక అవగాహన హైసెల్ఫ్ ఎస్టీమ్. మనలను గురించిన మనకున్న అవగాహన మానవతా దృష్టి. మనలో మనమే ఎంతో గొప్పగా ఊహించుకోవడం. ఆత్మాభిమానంతో కూడిన ఆత్మపరిశీలన. సంపూర్ణ జీవులుగా భావన. ఆత్మానందభరిత భావన. సుహృద్భావం. ఆత్మసంతృప్తి, పరమానంద స్థితి. మనలో గల స్కిల్సు విషయంలో లేని స్కిల్సు విషయంలో మనకు గల సంపూర్ణ విశ్వాసం మనపై మనకు గల నమ్మకం.

ఆత్మగౌరవం

మనమీద మనకు గల గౌరవం. మన ప్రత్యేకపు గుర్తింపు స్వాధిక్యతా భావం. మనలోని లోపాలను సహితం విస్మరించే ఓ విధమైన ఆత్మగౌరవం. మనమీద మనకు గల వ్యక్తిగత అత్యంత ఆత్మాభిమానం. ఇతరులను కూడా లెక్కచేయనంత వ్యక్తిగత అభిమానం. ఎవరి విమర్శలను పట్టించుకోనంత ఆత్మాభిమానం.

మన ఎమోషన్సును కంట్రోల్ చేసుకోగల శక్తి, సామర్థ్యాలను కలిగి ఉండడం, మనలో గల కోపాన్ని, భయాన్ని, గిల్టును, విచారాలను విస్మరించినంత భావం. ఆవేశం ఎమోషన్స్.


అందులో మనం పొందే ఆనందం మన జీవితాన్ని గురించి మనకున్న అభిమాన సహిత ఆనందం.

లో సెల్ఫ్ ఎస్టీమ్ ఉన్నవారు, యదార్థాన్ని గౌరవించలేరు. తరచు అపార్థం చేసుకుని మిస్‌రెప్రెసింట్ చేస్తారు.

తమ భావాలను బహిర్గతం చేయరు. తమకు అనుకూలంగా ట్విస్టు చేస్తారు. దానిని ఇగోటెస్టికల్లీ టర్నింగ్ అంటారు.

మనం శక్తి హీనంగా నిస్సత్తువుగా, చైతన్యరహితంగా కనిపిస్తాం. మనలను గురించి మనం కించపరచుకోవడం మూలంగా మన ఫీలింగ్సును కవర్ ఆప్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. అలా చేయడంలో మనం ఇతరుల దృష్టిలో గర్వంగా ఉన్నట్లు. వదరుపోతుగా ఉన్నట్లు అవుపిస్తూ ఉంటాం.

మనం యోచించే కంట్రోల్ ఇతరుల మీద చూపే కంట్రోల్‌ను గురించి అది వారిలో నెగిటివ్ ఎమోషన్స్‌కి దారితీస్తుంది. ❐



అర్థమైతే శాంతి-లేకుంటే అశాంతి

ఆధ్యాత్మికం

సత్పురుషులు శాంతిని కోరుతారు. విషయలోలురు తాము కోరుకున్నది జరిగితేనే శాంతిస్తారు. మొదటి వారికి అశాంతి అర్థం కాదు. రెండవవారికి శాంతి అంతుపట్టదు. ఆమెకున్నది ఉండాలి అని కాకుండా ఉన్నదానిని అనుకోవాలి అనే మనసుండే వారికి శాంతి దూరంగాదు, అశాంతి సమీపించదు.

'ఎంతో శ్రమించాను. ఎంతెంతో చేశాను. నన్నెవ్వరూ అర్థం చేసుకోరు'-ఈ వాక్యాలు చాలా మంది నుండి వినిపిస్తూ ఉంటాయి. ఇలాంటి వారందరూ అశాంతిని ఆహ్వానించేవారే. ఈ విషయాన్ని సునిశితంగా విశ్లేషిద్దాం.

మనల్ని ఇతరులు అర్థం చేసుకోలేదని మనం చెప్పే మాట నిజమే. కాని వాళ్లు 1. అసలు మనల్ని ఎందుకు అర్థం చేసుకోవాలి? మనం బ్రహ్మపదార్థమా? మనల్ని అర్థం చేసుకుని వాళ్లేమీ బావుంటారు? శోభనాధ్యాసలో గోచరించే వాటిలో మనమూ బొమ్మలమే. పగిలిపోయే మట్టిబొమ్మలం. మనల్ని వాళ్లెందుకు అర్థం చేసుకోవాలి? వాళ్లకు ఉపయోగం లేదు కనుకనే మనల్ని వాళ్లు అర్థం చేసుకోరు. ఒకవేళ 'నాకు ఉపయుక్తం కనుక వారు నన్ను అర్థంచేసుకోవాలి' అంటావా? ముందు అది వాస్తవమో కాదో యోచించుకోవాలి.

2. మనల్ని ఇతరులు అర్థం చేసుకోవడం వల్ల మనకేమీ ఒరగదు. ఎదుటివారు నిన్ను అర్థం చేసుకున్నారా? లేదా? అని తెలుసుకోవడానికి నీ దగ్గర కొలతబద్ద ఏమిటి? నీకు, వారికి ఎలాంటి మానసిక చుట్టరికమూ లేదు. నిన్ను ఆంతర్యంలో నచ్చకనే, బయటికి నచ్చినట్లు నటిస్తే నీకు అర్థమయ్యేదేముంటుంది?

3. ఒకవేళ బాహ్యాభ్యంతరాలలో ఒకేవిధంగా ఉన్నారు అనుకున్నా, నీవు వారిని అర్థం చేసుకొనేలోగా ఎదుటివాడు మారడని నమ్మకమేమిటి? మార్పు అతనిలో జరిగినపుడు, నీ తీర్పుకు ఒరిగేదేమిటి? నేడు ఒక వ్యక్తి నిన్ను అర్థం చేసుకోవడం వల్ల నీకు సుఖం కలిగేటట్లయితే, ఆ సుఖం నీకు సుఖంగా నిలుస్తుందా? ఆలోచించు. అతను మారినా, దూరమేగినా, మరణించినా నీ సుఖం కూడా గతిస్తుంది. ఇప్పుడు చెప్పు, ఇతరులు అర్థం చేసుకోలేదని వ్యథ చెందడం ఎంత సమంజసం?

4. అదలా ఉంచు. నిన్ను ఇతరులు అర్థం చేసుకోలేదని నీవు ఏదో అవుతున్నావు. ఎదను పగులగొట్టుకొంటున్నావు. ఇంతకీ, నీ మనస్సు నిన్ను అర్థం చేసుకుంటున్నదా? నీవు చెప్పినట్లు వింటూ ఉందా? అదే కనుక వినేటట్లయితే "ఇతరులు నిన్ను అర్థం చేసుకోకపోతే, ఒకవేళ అది సమస్యగా పరిణమిస్తే, ఎదుటివాడికి కావాలే గాని నీకు మాత్రము కాదు. ఎందుకో తెలుసా! నీ మనస్సు నిశ్చింతగా ఉంది కనుక.

5. నా మనసు నా మాట వినడం లేదు కనుకనే ఎదుటివాడు నన్ను అర్థం చేసుకోవాలని కోరుతున్నాను అంటావా? సరే. మంచిది. కాని ఒక్క విషయం. నీ మాట నీ మనసు వినదు. ఇతరుల మనస్సులు వాళ్ల మాటల్ని విని విధేయతతో ఆచరణలో పెడుతున్నాయని తమ అభిప్రాయమా? నీ మాట నీ మనసు ఎలా వినదో, వాళ్ల మనసులు కూడా వాళ్ల మాటల్ని వినవు. పాపం! ఇప్పుడు వాళ్లేం చేయాలి? నీ మాట వినాలని వారికున్నా వాళ్ల మనసులు సహకరించనపుడు వాళ్లేం చేస్తారు? నీలాగే వాళ్లు కూడా నిస్సహాయంగానే ఉన్నారు.

6. స్వామీజీ! మీరు కూడా కాస్త ఆలోచించి అర్థం చేసుకోండి. మీరు ఇప్పటివరకు చేసిన వాదమంతా బాగానే ఉంది. కాని, ఒక్క విషయాన్ని మీరు మరచిపోతున్నారు. నన్ను అర్థం చేసుకోవాలని నేను ఎవరినో ప్రాధేయపడడం లేదు. నేను అడిగేది నా వారిని, నన్ను కట్టుకున్న వారిని, నన్ను చుట్టుకున్నవారిని. నావాళ్లు నన్ను అర్థం చేసుకోకపోవడమేమిటి? నా మాట వినకపోవడమేమిటి? ఇదెక్కడి న్యాయం?" ఇదే కదూ మీ పూర్వపక్షం? నాయనా! దీనికి న్యాయాలు, చట్టాలు అనే పెద్దపెద్ద పదాలు ఎందుకులే! చూడు! కట్టుకోవడం, చుట్టుకోవడం ఏం మాటలయ్యా ఇవన్నీ? కట్టుకున్న పంచె, చుట్టుకున్న ఈగలు కూడా అర్థం చేసుకోవాలటయ్యా? కట్లు ఊడిపోతాయని, చుట్లు విడిపోతాయని కూడా నీకు తెలియకపోతే నేను ఏమి చేసేది? నా భావాల్లో వాళ్లెందుకు కలిసిపోకూడదు పాలలో పంచదారలా, అంటావా? వాళ్లూ అదే అంటున్నారు. మేము అతనికి సంబంధించిన వాళ్లమే కదా. పెట్రోలులో కిరసనాయిలులా అతనెందుకు కలిసోకూడదు? అంటున్నారు. ఇప్పుడేం చేస్తావు? ఇంకేమీ చెప్పనవసరం లేదు. చెప్పేందుకు కూడా ఏమీ లేదు. ఎవరో అర్థం చేసుకోలేదని వేడుకతో గడుపవలసిన బ్రతుకును ఏడుపులో ఈడ్చుకుంటున్నాం. ఈ విషయాలను పదేపదే మననం చేయండి. ఈ సత్యాలు జీర్ణమై వంటబడితే బ్రతుకులో పెద్ద ప్రతిబంధకాన్ని ఛేదించినట్లే.

- స్వామి సుందర చైతన్యానంద



సినిమాలోనూ అదే పవర్

మాస్‌మహారాజా రవితేజ హీరోగా నటించిన చిత్రం 'టచ్‌చేసి చూడు'. బేబీ భవ్య సమర్పణలో నరసింహా ప్రొడక్షన్స్ పతాకంపై నల్లమలుపు శ్రీనివాస్ (బుజ్జి) , వల్లభనేని వంశీ సంయుక్తంగా నిర్మించిన చిత్రమిది.. విక్రమ్ సిరికొండ ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. .రాశీఖన్నా, సీరత్‌కపూర్ నాయికలు.. ఈసినిమా సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రీరిలీజ్ వేడుకలో వివి వినాయక్ ఆడియో సిడిలను ఆవిష్కరించారు.. అనంతరం రవితేజ మాట్లాడారు.. జామ్ 8 వండర్‌ఫుల్ మ్యూజిక్‌ను అందించారన్నారు. రామ్‌లక్ష్మణ్, వెంకట్, రవివర్మ, అన్బు ఆరివు , పీటర్ హెయిన్స్ అందరూ మంచి యాక్షన్ సీన్స్ క ంపోజ్ చేశారన్నారు.. దర ్శకులు మంచి క్లారిటీ ఉన్నవ్యక్తి అని, ఈసినిమాను అద్భుతంగా తీశారన్నారు.. వక్కంతం చాలా మంచి కథ అందించారన్నారు. ఈసినిమాతో మనకు మంచి డైరెక్ట ్ర్ రాబోతున్నారన్నారు.. ఈసినిమా హిట్ అయితే ఆ క్రెడిట్ అంతా విక్రమ్‌దే అని అన్నారు.. దర్శకుడు విక్రమ్ మాట్లాడుతూ, నా స్నేహితులు నా సినిమా కోసం ఎంతో సపోర్ట్‌చేశారన్నారు. నల్లమలుపు బుజ్జి, వల్లభనేని వంశీగార్లకు కృతజ్ఞతలు అన్నారు.. రవితేజ సినిమాతో నేను డైరెక్టర్‌గా పరిచయం కావటం నా అదృష్టం అన్నారు.. ఈ టైటిల్‌లో ఎలాంటి పవర్ ఉంటుందో సినిమాలో అంతే పవర్ ఉంటుందన్నారు.. మంచి మెసేజ్‌కూడ ఉందన్నారు.. కార్యక్రమంలో వివి వినాయక్, ఆకాష్‌సేన్ గుప్తా, కౌశల్, గుడ్డు, రెహమాన్, కొడాలి వెంకటేశ్వరరావు, కాసర్ల శ్యామ్, మార్క్ కేడీ మ్యూజ్, జెమిని కిరణ్, హరీశ్ శంకర్ తదితరులు మాట్లాడారు.



నారా రోహిత్ కొత్త చిత్రం

రొటీన్‌కు భిన్నంగా వైవిధ్యమైన కథ, కథనాలను ఎంచుకుంటూ కథానాయకుడిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న నారా రోహిత్ తాజాగా ఇఎంవిఇ స్టూడియోస్ సంస్థలో సినిమా సైన్ చేశారు. ప్రొడక్షన్ నెం: 3గా ఇఎంవిఇ స్టూడియోస్‌సంస్థ నిర్మిచంనున్న ఈచిత్రం ద్వారా ఎస్‌డి చక్రవర్తి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. వైవిధ్యమైన కథతో విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈచిత్రం రెగ్యులర్ షేటింగ్ మార్చి నుంచి మొదలు కానుంది.. వడ్డేపల్లి సత్యనారాయణ సమర్పణలో రూపొందనున్న ఈచిత్రంలో నారా రోహిత్ క్యారెక్టరైజేషన్, గెటప్ చాలా టిపికల్‌గా ఉండబోతున్నాయి..ప్రస్తుతం తమ ప్రొడక్షన్‌లో రూపొందిన హౌరా బ్రిడ్జి విడుదలలో బిజీగా ఉన్న నిర్మాణ బృందం.. సినిమా రిలీజ్ కాగానే నారా రోహిత్ సినిమాకు సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడించనున్నారు.. ఈచిత్రానికి సంగీతం: సాయికార్తీక్ అందిస్తున్నారు.



శృతి..రాగాలు పలికించే హృదయాలు

నాలుగేళ్ల క్రితం గబ్బర్‌సింగ్ దెబ్బకు ఒక్క సినిమాతోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది శృతిహాసన్.. ఆ తర్వాత కాటమరాయుడు చేసింది.. దాని తర్వాత మాత్రం ఏ సినిమాకు ఓకే చెప్పలేదు.. తాజాగా ఒక మీడియా ఇంటర్వ్యూలో అసలు తాను ఎందుకు సినిమాలు చేయటం లేదో చెప్పే ప్రయత్నం చేసింది.. గతంలో తాను ఒప్పుకుని చేసిన కొన్ని సినిమాలు ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్నపుడే ఇవి ఎందుకు ఒప్పుకున్నానా అని ఫీలయ్యానని తర్వాత చేయకపోయి ఉంటే బాగుండేది అని అన్పించిందని అందుకే తొందరపడి ఏ సినిమాలు సైన్ చేయటం లేదని చెపింది.. చేతిలో సినిమాలు లేకపోయినా.. శృతిహాసన్ నటించిన ఒక్క సినిమా మాత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. అదే శభాష్‌రాయుడు. నాన్న కమల్‌హాసన్‌తో ఆయన కూతురుగా రియల్‌లైఫ్ పాత్ర పోషించింది.



'చెన్నై చిన్నోడు' టీజర్ ఫస్ట్‌లుక్

జివి ప్రకాష్ కుమార్, నిక్కీ గల్రానీ జంటగా నటించిన ఓ తమిళ చిత్రాన్ని



తెలుగులో చెన్నై చిన్నోడు , అనే టైటిల్‌తో శూలిని దుర్గ ప్రొడక్షన్స్ పతాకంపై వి.జయంత్‌కుమార్ తెలుగులో అనువదిస్తున్నారు.. యశ్వంత్ సాయికుమార్ సమర్పకుడు.. ఎం.రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా టీజర్, ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది.. ముఖ్యఅతిథిగా నిర్మాత కెవి సత్యనారాయణ, టీజర్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు..నిర్మాత వి., జయంత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎన్.కృష్ణ, పాటల రచయిత సిహెచ్ పూర్ణాచారి మాట్లాడారు.

రాశి మారేనా

బబ్లీ బ్యూటీ రాశీఖన్నా.. ప్రస్తుతం రవితేజతో టచ్‌చేసి చూడు , వరుణ్‌తేజ్‌తో 'తొలిప్రేమ' చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాల్లో రెండు డిఫరెంట్ పాత్రలు చేస్తోంది.. వారం రోజుల తేడాతో ఈ రెండు సినిమాలు విడుదల కానున్నాయి.. టచ్‌చేసి చూడు.. ట్రైలర్ బట్టి చూస్తే రాశి అందాలు ఆరబోసినట్టు అర్ధమవుతోంది.. టూ పీస్ డ్రెస్సుతో లిప్‌లాక్‌లో రెచ్చిపోయింది.. అదే తొలిప్రేమ విషయానికొస్తే మాత్రం.. ఆమె చాలా పద్ధతిగా ఎలాంటి ఎక్స్‌పోజింగ్ లేకుండా నటించినట్టు టాక్.. ఈచిత్రంలో ఆమె బాగా నటించినట్టు ఇండస్ట్రీలో టాక్.. ఈ రెండు సినిమాల్లో ఏ ఒక్కటి హిట్ అయినా భామ రాశి దశ తిరిగిపోవటం ఖాయం అంటున్నారు..

యు కథే హీరో

కొవెరా క్రియేషన్ బ్యానర్‌పై నూతన దర్శకుడు కొవెర దర్శకత్వం వహిస్తున్న యు కథే హీరో.. చిత్రం మోషన్ పోస్టర్‌ను క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార లాంచ్ చేశారు.. ఈసందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ, ఈసినిమా లైన్ వినగానే చాలా ఎగ్జైటింగ్‌గా అన్పించింది.. మోషన్ పోస్టర్‌ను కూడ కథానుగుణంగా చాలా వినూత్నంగా డిజైన్ చేశారు.. ఈసినిమా మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా



కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు కొవెరా మాట్లాడుతూ, యు మోషన్ పోస్టర్‌సుకుమార్ గారి చేతులమీదుగా లాంచ్ చేయటం చాలా ఆనందంగా ఉంది అన్నారు.. నేను విజయేంద్రప్రసాద్ గారి వద్ద వర్క్ చేశాను... కొన్ని సినిమాలకు రైటర్‌గా కూడ చేసి మొదటిప్రయత్నంగా యు మూవీని డైరెక్షన్ చేస్తున్నాను అన్నారు..కార్యక్రమలో స్క్రిప్ట్ రచయిత మధు తదితరులు మాట్లాడారు. త్వరలో విడుదల కానున్న ఈసినిమాలో కొత్తహీరో, హీరోయిన్‌లతోపాటు తనికెళ్ల భరణి, శుభలేఖ సుధాకర్, కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుని ,పోస్ట్‌ప్రొడక్షన్ జరుగుతోంది..

దీర్ఘ ఆయుష్మాన్ భవ

వింగ్స్ మూవీ మేకర్స్ బేనర్‌పై కార్తీక్‌రాజు, మిస్తి చక్రవర్తి జంటగా జి.ప్రతిమ దీర్ఘ ఆయుష్మాన్ భవ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోషియో



ఫాంటరసీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి పూర్ణానంద్‌ఎం దర్శకుడు.. మోషన్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ ఆవిష్కరించారు.. కార్యక్రమంలో హీరో కార్తీక్‌రాజు, దర్శకుడు ఎం పూర్ణానంద్ మాట్లాడుతూ చాలా కాలం తర్వాత కైకల సత్యనారాయణ యుముడిపాత్రలో నటిస్తున్నారన్నారు. మార్చిలో ఈసినిమాను విడుదల చేయనున్నామన్నారు..

ఎందుకో ఏమో!



మహేశ్వర క్రియేషన్స్ పతాకంపై నందు, నోయల్, పునర్నవి హీరో హీరోయిన్లుగా కోటి వద్దినేని దర్శకత్వంలో మాలతి వద్దినేని నిర్మిస్తున్న చిత్రం ఎందుకో ఏమో.. ఈచిత్రం టీజర్‌ను ఆదివారం స్టార డైరెక్టర్ వివి వినాయక్ విడుదల చేశారు. దర్శకుడు కోటి వద్దినేని, నిర్మాత మాలతి వద్దినేని మాట్లాడుతూ, ఫిబ్రవరి మొదటివారంలో ఆడియోను విడుదల చేసి, సినిమాను అదే నెలలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నా

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, లావణ్యత్రిపాఠి హీరో హీరోయిన్లుగా సికె ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలో



సి.కల్యాణ్ నిర్మిస్తున్న చిత్రం ఇంటిలిజెట్.. టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. భారీగా వ్యూస్ సాధిస్తూ ట్రెండింగ్ అవుతోంది.. ఇక మీదట పేదోడికి ప్లాట్‌ఫామ్.. ధర్మాభాయ్ డాట్‌కామ్.. అంటూ సాయిధరమ్‌తేజ్ చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తోనే సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందో అర్ధం అవుతోంది.. సంచలన సంగీత దర్శఖుడు ఎస్‌ఎస్ థమన్ సారథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో ఫస్ట్‌సాంగ్‌ను యంగ్ రెబల్‌స్టార ప్రభాస్ ఆదివారం సాయంత్రం రిలీజ్ చేశారు.. లెట్స్‌డు. అంటూ వచ్చే ఈ పాటని చంద్రబోస్ రాశారు. .అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఫిబ్రవరి 9న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. ప్రభాస్ మాట్లాడుతూ,, సాంగ్ లాంచ్ చేయాలని వినాయక్‌గారు మొహమాటపడుతూ పిలిచారని, ఆయన ఒక మెసేజ్ చేస్తే చాలు ఏ ఫంక్షన్‌కైనా, ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానను .. నా లైఫ్‌లో యోగి సినిమాకు చేసినంత ఎంజాయ్ ఏ సినిమాకు చేయలేదని అన్నారు. రాజమౌళిగిరతో చెప్పాను.. వినాయక్‌గారు బాగా సుఖపెట్టేస్తారు. అని ఆయన సుఖపెట్టకూడదు.. మేం ఇంకా చాలా కష్టపడాలి తేజ్ సాహో షూటింగ్‌కి వచ్చాడు.. వినాయక్‌గారితో చేయటం చాలా లక్కీ అని చెప్పానన్నారు. ఈసినిమాలో నా మోస్ట్ ఫేవరేట్ చమకు చమకు ఛాంసాంగ్.. చిరంజీవిగారి పాటల్లో ది బెస్ట్ సాంగ్ అది.. ఆ సాంగ్ చిరంజీవిగారు సూపర్బ్‌గా చేశారు. తేజు ఎలా చేశాడో అని ఆతృతగా ఎదురుచూస్తున్నానని అన్నారు.. ఈచిత్రం బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు.దర్శకుడు వివి వినాయక్ మాట్లాడుతూ, ప్రభాస్ అంటే స్నేహానికి నిలువెత్తురూపం అన్నారు. మా టీం తరపున ఆయనకు కృతజ్ఞతలు అని చెప్పారు. టీజర్‌లో తేజు చిరంజీవిగారిలా ఉన్నాడని అంటుంటే చాలాసంతోషంగా ఉందన్నారు.. సుప్రీమ్ హీరోసాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, మా చిత్రంలోని ఫస్ట్‌సాంగ్‌ను లాంచ్ చేసినందుకు ప్రభాస్‌అన్నకు చాలా థ్యాంక్స్ అన్నారు.. నిర్మాత సి.కల్యాణ్, రచయిత ఆకుల శివ, హీరోయిన్ లావణ్య త్రిపాఠి మాట్లాడారు.

లోటు కట్టడికి రూ.లక్షకోట్ల నిధుల సమీకరణ లక్ష్యం

ముంబయి,జనవరి 28: కేంద్రప్రభుత్వం ఆర్థిక లోటు కట్టడిచేసి,ఆర్థికవృద్ధిని మరింతపెంచేందుకు వీలుగాప్రభుత్వ సంస్థల్లోని స్థిరాస్తుల వాటాలను విక్రయించి లక్షకోట్ల రూపాయల నిధులను సమీకరించాలని చూస్తోంది. పెట్టుబడుల ఉపసంహారణ, లేదా వాటా విక్రయం, లేదా ఐపిఒ వీటిలో ఏమార్గంలో అయినా సరే నిధులను సమీకరించి లక్షకోట్ల లక్ష్యంచేరుకోవాలని నిర్ణయించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఓటర్లనుమరింత ఆకర్షించేందుకువీలుగా ప్రభుత్వ వ్యయం పెంచేయోచనలో ఉంది. అంటే వివిధ అభివృద్ధి సంక్షేమపథకాలకు ఇప్పటినుంచే నిధులు సమీకరించేపనిలో పడింది. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు, ఆర్థికవేత్తలు అంచనాలక్రరారంచూస్తే ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ వచ్చే ఆర్థికసంవత్సరం ఏప్రిల్ఒకటవ తేదీనుంచి ఈ వాటా విక్రయాలను ప్రారంభిస్తారని అంచనా. ప్రభుత్వం కొత్త ఆర్థికసంవత్సరంలో 92,500 కోట్ల రూపాయలు సమీకరించాలని నిర్ణ యించింది. చమురు విభాగంలో ఒఎన్‌జిసి హెచ్‌పిసిఎల్ప్రభుత్వ వాటాలకు 36,900 కోట్లు చెల్లించేందుకు నిర్ణయించినసంగతి తెలిసిందే. ఈనెలాఖరుకే ఈ డీల్ ముగుస్తుంది. బడ్జెట్ లక్ష్యం 72,500 కోట్ల రూపాయలునిధులు సమీకరణ కాగా గడచిన ఎనిమిదేళ్లలో మొదటిసారి ప్రభుత్వం లక్ష్యాలను అధిగమిస్తోంది. కొత్తగా ప్రవేశపెట్టిన జిఎస్‌టి అమలు తర్వాత కూడా నిధుల సమీకరణ ఎక్కువ అవసరం అవుతుందని, పన్నువసూళ్ల రాబడి కొంతమేర తగ్గే అవకాశం ఉందని ముందుగానే అంచనావేసిన ప్రభుత్వం అసెట్‌సేల్‌పై దృష్టిపెట్టింది. కొత్తబడ్జెట్‌లో ఆర్థికలోటు స్థూల దేశీయోత్పత్తిలో 3.2శాతంగా ఉంటుందని, వచ్చే సంవత్సరానికిగాను లోటు మూడుశాతానికి తెస్తామని ప్రభుత్వంచెపుతోంది. ప్రభుత్వం లోటు లక్ష్యంచేరుకోలేదని, వచ్చేఏడాదికిసైతం కొంత సవరణలు తప్పవని నిపుణుల అంచనా. స్టాక్ మార్కెట్లు ఈ ఏడాది బంపర్ ఆఫర్లతో ముందుకు నడిచాయి. మార్కెట్ ఇన్వెస్టర్లు జైట్లీ అసెట్‌సేల్ లక్ష్యం 60వేల కోట్ల రూపాయలనుంచి 1.2 లక్షల కోట్ల రూపాయలుగా ఉంటుందని అంచనావేస్తున్నారు. కొత్తబడ్జెట్ప్రసంగంలోనే ఈ అంశం ప్రస్తావిస్తారని అంచనా. ఈఏడాదితోపాటు వచ్చేఏడాది కూడా రెండులక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఉపసంహారణ జరుగుతుందని సీనియర్ బ్యాంకర్ ఒకరు చెప్పారు. దీపమ్ విభాగం ఈ విక్రయాలను పర్యవేక్షిస్తోంది.




ఈఏడాది ఇంకా రెండునెలలు మిగిలి ఉన్నప్పటికీ పెద్ద పెద్ద డీల్స్ఏమీ ముందుకువచ్చే అవకాశం లేదు. అయితే ప్రకటించినా డీల్స్ వచ్చేఏడాదికి మరలుతాయి. అందువల్లనే వచ్చేఏడాది లక్షకోట్ల లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని అంచనా. 2018/19 ఆర్థికసంవత్సరానికి 70వేలకోట్ల రూపాయలుగా ఉండవచ్చని ఒక అధికారి వెల్లడించారు.

సిటీగ్రూప్ డచ్‌బ్యాంకుల విశ్లేషణచూస్తే లక్షకోట్ల రూపాయ లుగా ఉన్నాయి. అలాగేక్రెడిట్ స్యూస్సీ, గోల్డ్‌మాన్‌శాక్స్,మాక్వారీ బ్యాంక్, మోర్గాన్ స్టేన్లీ అంచనాలుచూస్తే 65వేలకోట్లనుంచి 90వేల కోట్ల రూపాయల వరకూ ఉండవచ్చని అంచనావేస్తున్నాయి. ఎయిర్‌ఇండియా పెట్టుబడుల ఉప సంహారణ 2018లోనే పూర్తవుతుందని అంచనా. నాలుగుప్రభుత్వ రంగంలోని కంపెనీలు భారత్ డైనమిక్స్, రైట్స్ కంపెనీ గతనెలలోనే ఐపిఒలకు దరఖాస్తులుచేసాయి. అలాగే మరో 20 కంపెనీల్లో వాటాలవిక్రయానికి సిద్ధం అవుతోంది. మరిన్ని ఐపిఒలు వస్తాయని అధికారులే చెపుతున్నారు. ఇండియన్ ఆయిల్,కోల్ ఇండియా, సెకండరీ సేల్స్‌గావచ్చాయి. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఐపిఒకు వస్తోంది.కోల్ ఇండియాలో 10శాతంవాటా విక్రయం 18,500 కోట్లు సమకూరుతున్నది.

మూడుశాతం వాటా ఇండి యన్ ఆయిల్‌లో 57వేల కోట్లు వచ్చేఅవకాశం ఉంది. ప్రభుత్వం కోల్ ఇండియాలో 78.6శాతం, ఇండియన్ ఆయిల్‌లో 57శాతం వాటాలను కలిగి ఉంది. ప్రభుత్వపరంగా మరో మూడు బీమారంగ కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. బ్యాంకర్లు కనీసం ఒక ఐపిఒ అయినా 2018/19లో వస్తుం దని అంచనావేస్తున్నారు. మరింతగా చమురు రంగం డీల్స్ ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వపరంగా అందిస్తున్న సూటీ విక్రయాలను మూడు ప్రైవేటు పెద్ద కంపెనీల వాటాలను విక్రయించి 800కోట్ల డాలర్లను సమీక రించేందుకు నిర్ణయించింది. వీటన్నింటి దృష్ట్యా వచ్చే ఏడాది కనీసం లక్షకోట్ల రూపాయల లక్ష్యాన్ని సులువుగా చేరుకోగల మనిప్రభుత్వం ధీమాగా ఉంది.

ఐకియా వ్యవస్థాపకులు ఇంగ్వార్డ్ కాంప్రాడ్ మృతి



స్టాక్‌హోమ్,జనవరి 28: స్వీడిష్ ఫర్నిచర్ తయారీ దిగ్గజం ఐకియా వ్యవస్థాపకుడు ఇంగ్‌వార్ కాంప్రాడ్ మృతి చెందారు. ఆయన వయసు 91 ఏళ్లు. ఐకియా సంస్థను ఆయన 17ఏళ్ల వయసులో ఉండగా 1943లో స్థాపించారు. అయితే 1956 వరకూ ఆయన పట్టిందల్లా బంగారం కాలేదు. కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా ఫ్లాట్‌ఫాక్ ఫర్నిచర్ తయారీదిగ్గజంగా వెలుగొందుతోంది. ఈ రిటైలర్ సంస్థ ప్రుతం 62 బిలియన్ డాలర్ల వార్షికరాబడులతో నడుతోసంది. 20వ శతాబ్దకు అత్యంత అరుదైన పారిశ్రామికవేత్తల్లో ఒకరుగా ఇంగ్వార్ నిలిచారు.

ఆయన నివాసం స్మలాండ్‌లో ఈనెల 27వ తేదీ పరమపదించారని కంపెనీ వెల్లడించింది. విత్తనాలు, క్రిస్మస్ ట్రీ డెకరే షన్స్, పెన్సిళ్లు, బాల్‌పాయింట్ పెన్నుల్లోనికి సైతం విస్తరించారు. ప్రత్యేకించి ఫర్నిచర్ స్వీడిష్ సామ్రాజ్యాన్ని దేశవిదేశాల్లో విస్తరించేందుకు ఆయన అవిరళ కృషిచేసారు. భారత్‌లో కూడా ఐకియా షోరూంల స్థాపనకు ఎంతో కృషిజరిగింది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ పొలిమేరల్లో కూడా పెద్ద ఎత్తున ఐకియాను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (29 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	380	Hyderabad
(రిటైల్ ధర రూ.4.40		(Retail Price Rs.4.40)
విజయవాడ	380	Vijayawada
గోదావరి	380	Godavari
విశాఖపట్నం	402	Visakha
వరంగల్	382	Warangal
చిత్తూరు	383	Chittoor
చెన్నై	390	Chennai
ముంబయి	425	Mumbai
న్యూఢిల్లీ	400	New Delhi
కోల్‌కతా	413	Kolkata
బెంగళూరు	390	Bangalore
నమక్కల్	375	Namakkal

బులియన్ ధరలు

	28 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30690	30600
22 క్యారెట్లు (10గ్రా)99.5	28810	28720
వెండి .999 (కేజీ)	41977	42446
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30670	30580
22 క్యారెట్లు (10గ్రా)99.5	28790	28700
వెండి .999 (కేజీ)	41969	42464
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	30700	30610
22 క్యారెట్లు	28820	28730
వెండి బార్ (కేజీ)	41985	42456
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	30750	30650
22 క్యారెట్లు (10గ్రా)	28870	28770
వెండి (కేజీ)	41992	42482
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	30700	30610
22 క్యారెట్లు (10గ్రా)99.5	28820	28730
వెండి .999 (కేజీ)	41977	42446

జిఎస్‌టి తర్వాత మొదటి బడ్జెట్ ఇదే

న్యూఢిల్లీ,జనవరి28: కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ ఎన్‌డిఎ ప్రభుత్వ ఐదేళ్లకాలంలోచివరి పూర్తిస్థాయి బడ్జెట్‌ను గత బడ్జెట్‌ల తరహాలో కాకుండా విభిన్నంగా ఉండబోతోంది. పరోక్ష పన్నులరంగంప్రక్షాళన తర్వాత పూర్తిస్థాయిలో ప్రవేశపెడుతున్న బడ్జెట్ ఫిబ్రవరి ఒకటవ తేదీ పార్లమెంటుకు ప్రవేశపెడుతున్నారు. జిఎస్‌టి అమలయిన తర్వాత వస్తున్నమొదటి బడ్జెట్ ఇదే. 2019లో సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాల్సిన ఎన్‌డిఎ, ప్రత్యేకించి బిజెపికి ఇదే చివరి బడ్జెట్ అవుతుంది. బడ్జెట్ ప్రధానంగా రెండు కేటగిరీల్లో ఉంటుందని అంచనా. మొదటిభాగం కొత్త స్కీమ్‌లు, ప్రస్తుతం అమలవుతున్న వివిధ పథకాలు, ఈఆర్థికసంవత్సరంలో ప్రకటించే కొత్త పథకాలు వంటివి ఈ మొదటిభాగానికి వర్తిస్తాయి. అలాగే రెండోభాగం మొత్తంప్రత్యక్ష పరోక్ష పన్నులు ఇమిడి ఉంటాయి. జిఎస్‌టి ద్వారా ఒకే దేశం ఒకే పన్నువిధానాన్ని వర్తింపచేసామని ప్రభుత్వం చెపుతున్నది. అంతకుముందున్న బహుళ పన్నులవిధానం కేంద్ర,రాష్ట్రాల ఎన్నికల పరంగా చూస్తే ఈఏడాది ఇప్పటికీ జిఎస్‌టి పరిధి లోనికి రాని ఉత్పత్తుల్లో పెట్రోలియంఉత్పత్తులు



ప్రధానంగా ఉన్నాయి. 2018-19 ఆర్థికసంవత్సరం బడ్జెట్‌కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ సుంకాల్లో కొన్ని మార్పులు సూచిస్తుందని అంచనా. మిగిలి ఉన్న ఉత్పత్తులపై కూడా ఈసుంకాలు వస్తాయన్నది అంచనా. ఇతర వాటికి జిఎస్‌టిపరిధిలోనే ఉంటాయి. ఇకప్రత్యక్ష పన్నులపరంగా ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్నులపరంగా జైట్లీ ఇప్పటికే పన్నుచెల్లింపుదారులకు కొన్ని సంకేతాలిచ్చారు. ప్రత్యక్షపన్నుల విధానంలో హేతుబద్ధీకరణజరుగుతుందని, ట్యాక్స్ పరిధిని పెంచేందుకు ఈ వ్యవస్థ తప్పదని అన్నారు. ఆదాయపుపన్ను పరంగా బేస్ మరింత పెద్దదిగా ఉండాలని, మరింతపెరగాల్సి ఉందనిఅన్నారు. కొన్ని ఎంపిక చేసినగ్రూపులద్వారా ఎక్కువ రేట్లను ఛార్జి చేయాల్సి వస్తోంది. సాంప్రదాయంగా అమలవుతున్న ఈ విధానంలో మార్పులు తీసుకురావాల్సి ఉందని అన్నారు. దేశం మొత్తంప్రత్యక్ష పన్నుల వసూళ్ల 18.7శాతంగా ఉంటాయి. సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం అవుతున్న తరుణంలో బడ్జెట్‌ను వోటాన్ అకౌంట్‌బడ్జెట్‌గా మాత్రమే ప్రవేశపెడుతుంది. కేవలం వ్యయం ఆధారంగా మాత్రమే ఉంటుంది. కొత్త పథకాలు,మార్పులు పన్నులరంగ సంస్కరణలు వోటాన్ అకౌంట్‌లో ఉండవు. అలాగే ఈ ఏడాది మరిన్ని ఎక్కువ రాష్ట్రాలు ఎన్నికలకు వస్తున్నాయి. వ్యవసాయ రంగానికి బడ్జెట్‌పరంగా కొంత ఊతం ఇవ్వాల్సిన తరుణం ఇదేనని సూచిస్తోంది. వివిధ రాష్ట్రాలఎన్నికలపై కూడా ఈ బడ్జెట్ప్రభావంచూపిస్తుందని అంచనా. వ్యవసాయరంగ వృద్ధి ఇప్పటికే ఒత్తిళ్లకు లోనవుతున్నందున ఆరంగంపై జైట్లీ బడ్జెట్‌లోప్రాధాన్యత నిస్తారని అంచనా.

భారత్‌లో పి.నోట్స్ పెట్టుబడులు రూ.1.50లక్షలకోట్లు

న్యూఢిల్లీ,జనవరి 28: పార్టిసిపేటరీ నోట్స్‌లో పెట్టుబడులు ఆరునెలల గరిష్టస్థాయికి చేరుకున్నాయి. డిసెంబరు చివరినాటికి రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఉన్నట్లు సెబీ గణాంకాలు చెపుతున్నాయి. పినోట్స్ పెట్టుబడులు భారతీయ మార్కెట్లలో 1.52 లక్షలకోట్లుగా ఉన్నాయ,ఇ నవంబరునెల చివరికి రూ.1.28 లక్షలకోట్లు వరకూ ఉన్నట్లు అంచనా వేసింది. ఈపెట్టుబడులు దుర్వినియోగం కాకుండా కఠినమైన నిబంధనలు సెబీ అమలుచేయడంతో వీటిపై అంచనాలు పెరిగాయి.పినోట్స్‌ను రిజిస్టరయిన విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఇతర విదేశీ ఇన్వెస్టర్లకు జారీచేసి భారతీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు అందిస్తారు. కీలక పెట్టుబడిదారులునేరుగా రిజిష్టరుచేసుకోకుండా ఇతరులద్వారా పెట్టుబడులు పెడుతుంటారు. ఈపెట్టుబడులు భారత్ మార్కెట్లలో ఈక్విటీ, డెట్, డెరివేటివ్స్ రంగాల్లో 1.52 లక్షలకోట్ల రూపాయలుగాఉన్నాయి. నవంబరులో మొత్తం పెట్టుబడులపరంగాచూస్తే పినోట్స్ పెట్టుబడులు ఈక్విటీ రంగంలో రూ.1.2 లక్షల కోట్లుగా ఉన్నాయి. మిగిలిన మొత్తం డెట్, డెరివేటివ్స్ మార్కెట్లలో ఉన్నాయి. ఇక విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులపరంగా చూస్తే వయా పినోట్స్ పెట్టుబడులు 4.6శాతం పెరిగాయి. అంతకుముందు నెలలో నాలుగుశాతం నుంచి గణనీయంగాపెరిగాయి. ఇటీవలి వృద్ధికి ముందు



పినోట్స్ పెట్టుబడులు జూన్‌నెలవరకూ తగ్గాయి. సెప్టెంబరులో అయితే ఎనిమిదేళ్ల కనిష్టంగా ఉన్నాయి.

అక్టోబరునుంచి పెరిగినా మళ్లీ నవంబరులో తగ్గాయి. సెబీ ఇటీవలి కాలంలో అమలు చేసిన నియమనిబంధనలే ఇందుకు కీలకమనినిపుణుల అంచనా. పినోట్స్ పెట్టుబడులతో నల్లధనాన్ని వైట్‌చేసుకునేందుకు తరలిస్తున్నారన్న ఆరోపణలే ఎక్కువ ఉన్నాయి.సిట్ వంటి దర్యాప్తుసంస్థలు సైతం వీటిపై కన్నేయడంతో ఆనెలల్లో పినోట్స్ పెట్టుబడులు తగ్గిపోయాయి. అందువల్లనే సెబీ ఎఫ్‌పిఐలను పినోట్స్‌పరిధినుంచి తప్పించింది. ఏప్రిల్‌నెలలోనే సెబీ భారతీయ నివాసితులు, ప్రవాసభారతీయులు, సంస్థలు వారిఅధీనంలో ఉన్న సంస్థలు పినోట్స్‌ద్వారా పెట్టుబడులపై నిషేధంప్రకటించింది. పినోట్స్ పెట్టుబడులను క్రమబద్ధీకరించేందుకేనని ఈచర్యలు చెపుతున్నాయి. విదేశాలనుంచి నల్లధనం పినోట్స్‌ద్వారా మార్కెట్లకు ప్రవేశించి చట్టబద్ధం అవుతున్నదన్న ఆరోపణలతో సెబీ ఈ వేటు వేసింది.

హైటెక్స్‌లో 'అపారెల్' ఎక్స్‌పో

హైదరాబాద్,జనవరి 28: ఉత్పత్తిదారులు, వాణిజ్య వేత్తలతో కూడిన అపెరల్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నగరంలో తన 13వ ఎడిషన్ ప్రదర్శనను నిర్వహిస్తోంది. వచ్చే నెల ఆరునుంచి తొమ్మిది తేదీలమధ్య హైటెక్స్‌లో ఈప్రదర్శన నిర్వహిస్తోంది. ఈ నాలుగురోజుల ప్రదర్శనద్వారా సుమారు రూ.50 కోట్ల ఆర్డర్లను సాధించే లక్ష్యంతో అపెరల్ తయారీదారులు పేర్కొంటున్నారు. జోనల్‌స్థాయిలో నిర్వహిస్తున్న ఈట్రేడ్‌ఫెయిర్‌కు కర్నాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాల్లోని రిటైలర్లు, ఎంబిఒలు, ఉత్పత్తిదారులు,చైన్‌స్టోర్సు సంస్థలు పాల్గొంటున్నాయి. ముంబైనుంచి సైతం 135కు పైగా బ్రాండ్లు తమతమకొత్త డిజైన్లను రిటైలర్లు, ఎంబిఒలకోసం ప్రదర్శిస్తున్నారు. ఎథోస్, జీవాన్కీ,ఎరా,ఫైనల్‌ఛాయిస్, టోర్సో షర్ట్స్, దియా డిజైన్‌స్టూడియో, బిగ్‌బ్రదర్, ఫయాన్‌ట్రూప్, ఫెమీ డిజైన్స్ వంటివ ఇఉన్నాయి. ఈ బ్రాండ్లు అన్నీ కూడా అపెరల్‌ఉత్పత్తిదారుల సమాఖ్యతో 12 ఏళ్లుగా భాగస్వామ్యం వహిస్తూనే ఉన్నాయి. అపెరల్ ఉత్పత్తిదారులసంఘం ప్రతినిధి నిఖిల్ పురియా మాట్లాడుతూ జోనల్‌స్థాయిలో మొదటిసారి ఈ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నామని అన్నారు. అత్యుత్తమ ఫ్యాషన్లతోపాటు రిటైలర్లందరినీ ఒకేవేదికపైకి తెచ్చేప్రయత్నమే ఈ జాతా అని ఆయనఅన్నారు. మొట్టమొదటిసారిగా రెండేళ్ల క్రితం కొచ్చిన్‌లో ప్రారంభించి ఇప్పటివరకూ దక్షిణ భారత్‌దేశంలో 12ప్రదర్శనలు పూర్తిచేసామని పురియాఅన్నారు. మూడురోజుల ప్రదర్శనలో వెయ్యి మందికిపైగా పరిశ్రమ ప్రముఖులు పాల్గొంటున్నారన్నారు. గతంలో చెన్నైలోఐదు, హైదరాబాద్‌లోఒక ప్రదర్శన నిర్వహించామన్నారు.

మల్టీమోడ్‌ట్రాన్స్‌పోర్ట్‌లో సింగిల్‌రేట్ జిఎస్‌టి అమలు

న్యూఢిల్లీ,జనవరి 28: ఆటోమొబైల్‌రంగానికి మల్టీమోడల్‌ట్రాన్స్‌పోర్టు విధానంలో ఒకే జిఎస్‌టి పన్ను విధానం అమలుచేయాలని వాణిజ్య మంత్రిత్వశాఖ ఆర్థికశాఖకు ప్రతిపాదనలు పంపించింది. ఇప్పటికే ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సమాఖ్య (సియామ్) వాణిజ్యమంత్రిత్వశాఖకు ఎంఎంటి విధానంలో సింగిల్ ట్యాక్స్‌కే పరిమితం చేయాలనిప్రతిపాదనలుపంపించింది. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టేషన్ అంటే ఒకటికంటే ఎక్కువ రవాణా విభాగాలు అంటే రైలు, రోడ్డు, సముద్రరవాణా వంటివాటి రవాణాతో ఉత్పత్తులను పంపిణీచేయడంగా వాణిజ్యశాఖ నిర్వచిస్తోంది. సియామ్ ఈనెల్లోనే వాణిజ్య మంత్రిత్వ శాఖ పరిధిలోని రవాణా విభాగాన్ని సంప్రదించి కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించాయి. ప్రస్తుత తరుణంలో ఉత్పత్తిదారులు వారి రవాణా సేవల సంస్థలు విభిన్న జిఎస్‌టి రేట్లను ఎదుర్కొంటున్నాయని వివరించారు. మొత్తం మల్టీమోడల్‌ట్రాన్స్‌పోర్టేషన్ విధానంలో విభిన్నరంగాలకు విభిన్న పన్నులు వర్తింపచేస్తున్నట్లు సియామ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇప్పటికిప్పుడు జిఎస్‌టిలో మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టుపై జిఎస్‌టి విధానంపై స్పష్టతలేదు. ప్రస్తుత విధానం సంక్లిష్టంగా ఉందని, కొన్ని లోపాలు కూడా వెలుగులోనికి వస్తున్నట్లు అధికారులే అంగీకరించారు. జిఎస్‌టి మండలతికి మంత్రిత్వశాఖ సూచనలు సైతం జారీచేసింది. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టేషన్‌కు



సింగిల్ జిఎస్‌టిరేట్‌ను అమలుచేయాలని సూచించింది. బహుళవిధానంలో రవాణా వ్యవస్థల్లో ఉత్పత్తిదారులు తమతమ వాహనాలను రవాణా చేయడం జరుగుతుందని,ప్రస్తుత జిఎస్‌టి వ్యవస్థ కారణంగా కన్సల్టెంట్లకు ప్రాధాన్యం పెరిగిందని వారు పేర్కొంటున్నారు. మెరుగైన వర్తించదగిన పన్నురేట్లు ట్యాక్స్ కన్సల్టెంట్లకు మాత్రమే తెలియడంతో ఉత్పత్తిదారులు విధిలేక వీరినే ఆశ్రయించాల్సివస్తోంది. వాణిజ్యమంత్రిత్వ శాఖలో రవాణా విభాగానికి ఒక ప్రత్యేకకార్యదర్శిని కేటాయించినందున సింగిల్‌జిఎస్‌టి పన్నురేట్‌కే ప్రాధాన్యత నివ్వాలని దీనివల్ల రవాణా వ్యయం, లావాదేవీల ఖర్చులు సైతం ఆటోమొబైల్ రంగానికి తగ్గుతాయని సియామ్ సూచించింది.

విదేశీ పెట్టుబడులు రూ.18వేల కోట్లు



న్యూఢిల్లీ,జనవరి 28: కార్పొరేట్‌త్రైమాసిక ఆర్థికఫలితాల్లో రికవరీ కనిపిస్తుండటంతో విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు జనవరిలో ఇప్పటివరకూ 300 కోట్ల డాలర్ల పెట్టుబడులుపెట్టారు. మొత్తం 2017 పూర్తిసంవత్సరకాలంలో విదేశీ ఇన్వెస్టర్లు రెండులక్షల కోట్ల రూపాయలమేర ఈక్విటీ, డెట్‌రంగాల్లో పెట్టుబడులు పెట్టినట్లు అంచనా ఒక్కజనవరినెలలోనే భారతీయకరెన్సీలో 18వేల కోట్ల వరకూ పెట్టుబడులు పెట్టినట్లు అంచనా. అలాగేమార్కెట్లనుంచి విదేశీ ఇన్వెస్టర్లు రూ.3500 కోట్లు పెట్టుబడులు ఉపసంహారించుకున్నారు. ఈక్విటీ డెట్ రెండురంగాల్లోనే ఈపెట్టుబడులు కీలకంగా ఉన్నాయి. కార్పొరేట్ రాబడులు ఆశాజనకంగా పెరుగుతాయన్న అంచనాలు, డెట్ రంగంలో బాండ్లరాబడులు గరిష్టంగా ఉంటాయన్న అంచనాలే పెట్టుబడులు పెరగడానికి దోహదం చేసిందని 5నాన్స్ ఆన్‌లైన్‌ప్లాట్‌ఫామ్ సంస్థ సిఇఒ దినోష్‌రోహిరా వెల్లడించారు. డిపాజిటరీస్ డేటా ప్రకారంచూస్తే నికరంగా 11,759 కోట్ల రూపాయలు ఈక్విటీరంగంలోను, 6127 కోట్ల రూపాయలు డెట్‌రంగంలోను జనవరిలో పెట్టుబడులు పెట్టారు. దీన్నిబట్టి నికరంగాచూస్తే 17,866 కోట్ల పెట్టుబడులు పెట్టారు. గత ఏడాది మొత్తంగా చూస్తే రెండులక్షల కోట్లు ఈక్విటీడెట్‌రంగాల్లో పెట్టుబడులున్నాయి.

క్వాంటమ్ ఎంఎఫ్‌ఫండ్ మేనేజర్ పంకజ్ పాథక్ మాట్లాడుతూ 2018లో ఇదిఎంతమాత్రం సాధ్యం కాకపోవచ్చని నగదు లభ్యత ఉపసంహరించుకోవడం, అగ్రరాజ్యాల్లో వడ్డీరేట్ల పెంపుకారణంగా కొంత ఉపసంహారణ ఉంటుందని అంచనావేసారు. సర్వాత్రిక ఎన్నికలు కూడా సమీపంలోనే ఉన్నందున ఇతర ఆర్థికరంగ సంస్కరణలు ప్రభుత్వం నుంచి ఉంటాయని ఇన్వెస్టర్లు అంచనాలువేస్తున్నారు. మొత్తంగాచూస్తే పెట్టుబడులపరంగా భారత్ ఇతర వర్ధమాన దేశాలతో పోటీపడుతోందని, రిస్క్‌ప్రొఫైల్ కూడా అధిగమించగలదని మార్నింగ్‌స్టార్ ఇండియా సీనియర్ విశ్లేషకులు హిమాంశు శ్రీవాస్తవ అన్నారు.

భూషణ్‌స్టీల్‌పై జెఎస్‌డబ్ల్యు బిడ్ రెట్టింపు



న్యూఢిల్లీ,జనవరి 28: రుణభారంతో సతమతం అవుతున్న భూషణ్‌స్టీల్స్‌ను కొనుగోలుచేసేందుకు జెఎస్‌డబ్ల్యు కంపెనీ తన బిట్‌ను 30 వేల కోట్ల రూపాయలకు పెంచింది. బిడ్‌లో పోటీ సంస్థలు పాల్గొనేందుకు వీలులేకుండా జెఎస్‌డబ్ల్యు ఈ చర్యలు తీసుకున్నట్లు అంచనా. ఈనెల 24వ తేదీ దివాలా పరిష్కార నిపుణులు వీటిన పరిష్కార ప్రణాళికలను ఫిబ్రవరి 3వ తేదీ వరకూ వ్యవధిని పొడిగించారు. ఈ కంపెనీ అమ్మకపు విలువలు 15 వేల కోట్ల రూపాయలుగా నిర్ణయించారు. అంతకు తక్కువగా ఈ బిడ్‌ను ఆమోదించే అవకాశం లేదు. పోటీని పరిగణనలోనికి తీసుకున్న జెఎస్‌డబ్ల్యుస్టీల్ తన బిడ్‌ను రెట్టింపుచేస్తోంది. ఈ మొత్తం రూ.25వేల కోట్లనుంచి 30 వేల కోట్ల రూపాయలవరకూ ఉండవచ్చని అంచనా. సమస్యాత్మక ఆస్తుల విక్రయానికి ఆ సంస్థ మొత్తం విలువలనుమదించే విలువలనే లిక్విడేషన్ విలువలుగా పరిగణిస్తారు.రుణదాతలకమిటీ ఈ మొత్తం నిర్ణయిస్తుంది. అంతకు తక్కువగా వచ్చే బిడ్లను ఆమోదించవు. లగ్జెంబర్గ్ కేంద్రంగా ఉన్న బహుళజాతి ఉకుక్కసంస్థ ఆర్సిలర్‌మిట్టల్ దేశీయంగా టాటాస్టీల్ వంటిసంస్థలు భూషణ్ స్టీల్‌కొనుగోలుకు పోటీపడుతున్నాయి. ఈ సంస్థ ప్రస్తుతం దివాలా చట్టంపరిధిలో పరిష్కారానికి వేచి ఉంది.

భూషణ్ స్టీల్ ఆటోగ్రేడ్ ఉక్కును తయారు చేస్తోంది.జపాన్ బిజినెస్ భాగసా ్వమిగా జెఫ్ఇ స్టీల్ కార్ప్,పిరమల్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థలతు భాగస్వాములుగా ఉన్నాయి. భూషణ్‌స్టీల్ రిజర్వు బ్యాంకుప్రకటించిన 12 నిరర్థక ఆస్తుల్లో ఒకటి కంపెనీని ఎన్‌సిఎల్‌టికి సైతం దాఖలుచేసింది. మొత్తం 44,478 కోట్ల రూపాయల రుణభారంతో ఉన్నట్లు అంచనా. కంపెనీ వెబ్‌సైట్‌ను బట్టిచూస్తే భారత్‌లో మూడో అతిపెద్ద ఉక్కుతయారీ కంపెనీగా ఉంది. ప్రస్తుతం ఉక్కు ఉత్పత్తి సాలీనా 5.6 మిలియన్‌టన్నులుగా ఉంది.

తొమ్మిది కంపెనీల్లో రూ.98వేల కోట్లుపెరిగిన సంపద

న్యూఢిల్లీ,జనవరి 28: బిఎస్ఇ సెన్సెక్స్‌లోనిటాప్ పది సంస్థల్లో తొమ్మిదిసంస్థల మార్కెట్ విలువలు 97,931.85 కోట్ల రూపాయలు పెరిగాయి. గత వారంలో ఈ తొమ్మిదిసంస్థల్లో ఇసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ గరిష్ట లాభాలు ఆర్జించాయి. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు,ఐటిసి, హిందూస్థాన్ యూనిలీవర్, ఒఎన్‌జిసి సంస్తలు లాభాల్లో నడిచాయి. మార్కెట్ విలువల్లో గరిష్టస్థాయికి పెంచుకో గలిగాయి. మారుతిసుజుకి ఇండియా తన విలువల్లో తగ్గింది. రిపబ్లిక్‌డే సందర్భంగా స్టాక్ మార్కెట్లు మూతపడ్డాయి. టిసిఎస్ మార్కెట్ విలువలు 31,222.03 కోట్లుపెరిగి 5,96,846.16 కోట్లకుపెరిగింది. బుధవారం టిసిఎస్ మార్కెట్ టర్నోవర్ ఆరులక్షలకోట్లకు పెరిగాయి. కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్‌తర్వాతస్థానంలో నిలిచింది. రిలయన్స్ మార్కెట్ విలువలు 22,295.4 కోట్లుపెరిగి ఆరు లక్షల కోట్లను దాటాయి. రూ.6,10,938.21కోట్లకు పెరిగాయి. ఒఎన్‌జిసి 18,800.69 కోట్లుపెరిగి 2,67,252.12కోట్లకు పెరిగాయి. ఇక ఐటిసి విలువలు 8533.32 కోట్లుపెరిగి మూడులక్షల 42వేల 368.98 కోట్లకు పెరిగాయి. ఇన్ఫోసిస్ విలువలు 6016.78 కోట్లుపెరిగి 2,55,696.84 కోట్లకు పెరిగాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుపరంగా 5316.73 కోట్లు పెరిగి 5,0,701.65 కోట్లకు చేరాయి. ఎస్‌బిఐ 3539.14కోట్లుపెరిగి 2,70,32.76కోట్లకు పెరిగింది. మార్కెట్ విలువలపరంగా హిందూస్థాన్ యూనిలీవర్ 1872.27 కోట్లుపెరిగి 2,96,793.30 కోట్లకు పెరిగింది. హెచ్‌డిఎఫ్‌సి విలువలు 335.49కోట్లుపెరిగి 3లక్షల03,949.77 కోట్లకు చేరింది.ఇరత్రా మారుతిసుజుకి మార్కెట్ విలువలు 1333.69 కోట్లు క్షీణించి 2న,80,245.71 కోట్లకు చేరాయి. ర్యాంకులవారీగాచూస్తే పది సంస్థల్లో రిలయన్స్ అగ్రస్థానంలో నిలిచింది.

'పద్మ' అవార్డుల ఎంపిక విధానంలో పారదర్శకత

వ్యక్తులు కాదు, వారి కృషి కీలకం: మోడీ



న్యూఢిల్లీ, జనవరి 28: పద్మ అవార్డుల ఎంపిక విధానంలో పారదర్శకతను పెంపొందించామని, సామాన్య మానవులు సైతం వారు చేసిన అవిరళకృషికి నిదర్శనంగా పద్మ అవార్డు విజేతలుగా ఎదిగేందుకువీలుగా ఎంపిక విధానాన్ని ఆసాంతం మార్చామని ప్రధానినరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ ఏడాది మొట్టమొదటి 'మన్‌కీబాత్' ఆకాశవాణి కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ పెద్దనగరాల్లో నివసించేవారే కాదని, దినపత్రికలు,టివిల్లో కనిపించే వారికేకాదని, సామాన్య మానవులుచేసిన అద్వితీయ కృషికిసైతంగుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ విధానంతో మొత్తం పారదర్శకంగా మార్చామన్నారు. ఎలాంటి సిఫారసులు లేకుండాప్రజలు గౌరవింపబడుతున్నారని ఆయన మన్‌కీబాత్‌లో వెల్లడించారు. ప్రస్తుత విజేతలను చూస్తే సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఉన్నారా అనిపిస్తుందని, ఇలాంటి వారి ఇక గుర్తింపునివ్వడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్లుమోడీ వెల్లడించారు. ఎలాంటి సిఫారసులు ఉండవనిఆయనఅన్నారు. పద్మా అవార్డుల విజేతలు వారుచేసినకృషికిమాత్రమే గుర్తింపు లభిస్తుందని,వ్యక్తులను బట్టి కాదని ఆయనఅన్నారు. విజేతలను పాఠశాలలు, కళాశాలలకు తీసుకువచ్చి వారి అనుభవాలను ఇతరులకు స్ఫూర్తినిచ్చేవిధంగా ప్రసంగాలు ఇప్పించాలని సూచించారు. కేరళనుంచి వచ్చిన ఒక గిరిజన మహిళ ఆయుర్వేద ఔషధాలను రూపొందించిందని, ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి అరవింద్ గుప్తా సైన్స్‌బోధనలో అవిరళకృషిచేసారని ఇలాంటి వ్యక్తులకృషికి మాత్రమే అవార్డులు లభిస్తాయన్నారు. మొదటిసారి రిపబ్లిక్‌డే వేడుకలకు పది మంది విదేశీ అతిథులు వచ్చారని అన్నారు. ఒక పౌరుడు తన యాప్‌కు పంపించిన ఒక లేఖను ప్రస్తావిస్తూ వ్యోమగామి కల్పనాచావ్లా వర్ధంతి ఫిబ్రవరి ఒకటవ తేదీ వస్తోందని, ఆమెజీవితం లక్షలాదిమంది యువతకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నాడన్నారు. మహిళా శక్తికి అవధుల్లేవని, ప్రతిరంగంలోను భారత్‌లో మహిళలు ముందుకువస్తున్నారని అన్నారు. ప్రాచీనభారత్‌లోకూడా మహిళల విజయాలు స్ఫూర్తినిచ్చాయమన్నారు. అంతేకాకుండా ఒక కుమార్తె పదిమంది కుమారులతో సమానమనిచెపుతూ రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ సుఖోయ్ 30 విమానంలోప్రయాణాన్ని ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ కార్యాచరణను గుర్తుంచుకోవాలని, అత్యంత కృషిసలిపిన విశేష మహిళలతో ఒక గ్రూప్‌ను ఏర్పాటుచేయాలనివారి లక్ష్యసాధనలో వారి విజయాలు ఇతరులకు మార్గదర్శకం కావాలని సూచించారన్నారు. మొట్టమొదటి నేవికెప్టెన్, మహిళా ప్యాసింజర్‌రైలు డ్రైవర్, ఫైర్‌ఫైటర్ మహిళ వంటి వారిని కలుసుకున్నారని ఆయన అన్నారు. ఈరంగాల్లోవారే ప్రథమ మహిళలని మోడీ ప్రశంసించారు. ఇందుకోసమే అందరూ మహిళలే ఉనన బిఎస్‌ఎఫ్ కంటింజెంట్ రిపబ్లిక్ పెరేడ్‌లో నిర్వహించిన సాహసకృత్యాలు అందరినీ ఆశ్చర్యచకితులను చేసాయని, విదేశీ అతిథులనుసైతం అబ్బురపరిచిన అంశాన్ని గుర్తుచేసారు. ఛత్తీస్‌ఘర్‌లోని నక్సల్ పీడిత జిల్లాల్లో మహిళల ఇ-రిక్షా డ్రైవర్లుగా పనిచేస్తున్నారని సమస్యాత్మకప్రాంతంలో కూడా వారు సజావుగావనులుచేసుకుంటు న్నారన్నారు. ముంబైలోని మాతుంగ రైల్వేస్టేషన్‌లో అందరూ మహిళా సిబ్బందే పనిచేస్తున్నారన్నారు. అలాగే సమాజంలో పెరిగిపోతున్న రుగ్మతలను కూడా ఆయనప్రస్తావిస్తూ వీటిపై పోరాడాలని స్ఫూర్తిగాబీహార్‌ప్రభుత్వం 13వేల కిలోమీటర్ల మానవహారం నిర్మించడాన్ని ప్రశంసించారు. జనవరి 30వ తేదీ మహాత్మాగాంధీ వర్ధంతి వస్తోందని, ఆయన అనుసరించిన అహింసామార్గం, శాంతిబోధనలే అందరికీ మార్గదర్శకమని ఆయన అన్నారు. జనౌషధి ద్వారా 50నుంచి 90శాతం చౌకధరలకే మందులను అందిస్తున్నామని, వైద్యం అందుబాటులోనికి తీసుకురావాలన్న ప్రయత్నమే ఇదని ఆయన అన్నారు. ప్రవాసభారతీయ దివస్ సందర్భంగా వివిధ దేశాల్లో ఎన్నికవుతున్న ప్రవాసభారతీయులను ఆయన ఉటంకించారు. యూరోపియన్‌యూనియన్ తనకు పంపించిన కేలండర్‌లో ఆయాదేశాల్లో భారతీయులు నివసిస్తున్న ప్రాంతాల్లో వారుచేసిన కృషిని వివరిస్తున్న చిత్రాలను ఎంతో గొప్పగా చూపించిన అంశాన్నిమోడీ తన మన్‌కీబాత్‌లో వివరించారు.

మోడీ విదేశ పర్యటనల్లో ప్రతినిధి బృందాల పేర్లు ఇవ్వాల్సిందే

పిఎంఒ కార్యాలయానికి ఆర్‌టిఐ ముఖ్యకమిషనర్ ఆదేశం



న్యూఢిల్లీ, జనవరి 28: ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించే విదేశీ పర్యటనల్లో ఆయన వెంట వెళుతున్న ప్రతినిధి బృందాల సభ్యుల పేర్లను కూడా ప్రకటించాలని ముఖ్యసమాచార కమిషనర్ ఆర్‌కెమాథుర్ ప్రధాని కార్యాలయానికి సూచించారు. జాతీయ భద్రతపేరిట ప్రధాన మంత్రి కార్యాలయం ఈ వివరాలను వెల్లడించేందుకు నిరాకరించడాన్ని ఆయన వ్యతిరేకించారు. రెండు ప్రత్యేక కేసులపై ఆయన తీర్పుచెపుతూ రక్షణసిబ్బంది పేర్లను చెప్పకుండా ఉండవచ్చని, ప్రధాని సెక్యూరిటీకి నియమితులైనవారి పేర్లు ఆర్‌టిఐ పరిధిలో ఇవ్వకూడదని కూడా సూచించారు. ప్రభుత్వేతర వ్యక్తులు, రక్షణసిబ్బందికి సంబంధం లేని వారిని ప్రధానమంత్రితో విదేశీ పర్యటనలకు వెళ్లేవారి పేర్లను వెల్లడించవచ్చని అప్పిలెంట్ వ్యక్తులకు అందించాలని ఆదేశించారు. అప్పిలెంట్లు నీరజ్‌శర్మ, ఆయుబ్ ఆలీలు ముఖ్య సమాచాక కమిషన్ కమిషనర్‌కు అప్పీలుచేస్తూ తమకు సరైన స్పందన ఇవ్వలేదని విదేశీ పర్యటనల్లో ప్రధాని వెంట వెళ్లేప్రతినిధిబృందం సభ్యులపేర్లను కోరితే ఇవ్వలేదని ఫిర్యాదుచేసారు. ప్రైవేటు బిజినెస్‌లలోని సిఇఒల జాబితా ఇవ్వాలని శర్మకోరితే ఆలి అనే మరో వ్యక్తి ప్రధాని కార్యాలయ నెలవారీ ఖర్చువివరాలు కోరారు. అలాగే ప్రధానిని కలుసుకునే విధానం తెలియజేయాలని ప్రధాని నివాసంలో ప్రజలతో ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించిందీ తెలపాలన్నారు. అలాగే ప్రభుత్వఖర్చుతోమోడీ నిర్వహించిన ఎన్నికల ప్రచారం సభలు ర్యాలీల వివరాలు అందచేయాలని కోరారు. శర్మ ఆర్‌టిఐ దరఖాస్తును 2017 జులైలో దాఖలుచేస్తే ఆలి అనే ఆర్‌టిఐ కార్యకర్త 2016 ఏప్రిల్‌నెలలో పిఎంఒకు దరఖాస్తుచేసారు. వీరిద్దరికీ కూడా సంబంధిత కార్యాలయం పిఎంఒ కార్యాలయం 30రోజుల్లోపు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. ఒకసారి పిఎంఒ కార్యాలయం శర్మ పిటిషన్‌పై స్పందిస్తూ భద్రత దృష్ట్యా ఈజాబితా ఇవ్వలేమని వెల్లడించింది. ఆర్‌టిఐ చట్టపరిధిలో మినహాయింపు ఉందని వెల్లడించింది. అయితే ఈ సమాచారం వెబ్‌సైట్‌లో ఉందని,మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌హయాంలో వెల్లడించారనిశర్మ ఉటంకించిన అంశాన్ని కమిషనర్ మాథుర్ స్పష్టంచేసారు. ప్రధాని కార్యాలయానికి సంబంధించినముఖ్య మాచార అధికారి బడ్జెట్‌వివరాలను కూడా వెబ్‌సైట్‌లో ఉంచినట్లు వెల్లడించారని, అప్పిలెంట్‌కు వెబ్‌లింక్‌కకూడా అందించామని సిపిఐఒ వెల్లడించారు. అయితే తమ వద్దప్రధానినిర్వహించిన ఎన్నికల ప్రచారసభల వివరాలు, అందుకు అయిన ఖర్చువివరాలు లేవని సిపిఐఒ వెల్లడించారు.

సంపన్న ఎంపిలు జీతాలు వదులుకోవాలి

స్పీకర్‌కు ఎంపి వరుణ్‌గాంధీ లేఖ

న్యూఢిల్లీ, జనవరి 28: ఆర్థిక అసమానతలు తొలగించేందుకు మిగిలి ఉన్న ఎన్నికైన కాలంలో సంపన్న పార్లమెంటు సభ్యులు వేతనాలను స్వచ్ఛందంగా వదులుకోవాలని బిజెపి ఎంపి వరుణ్‌గాంధీ విజ్ఞప్తి చేసారు. భారత్‌లో పార్లమెంటు సభ్యులు ప్రస్తుతం 100 శాతం వేతనాల్లో పెంపు కోరుతున్నారని ఆయన ప్రస్తావించారు. లోక్‌సభ స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని, ఎంపిలకు ఆర్థికంగా లబ్ధిపొందే విధానాలను కట్టడిచేసేందుకు 16వలోక్‌సభలో మిగిలి ఉన్న కాలంలో సంపన్న ఎమ్మెల్యేలు వేతనాలు తీసుకోకుండా వారినిచైతన్యపరచాలని వరుణగాంధీ స్పీకర్ సుమిత్రామహాజన్‌కు లేఖరాసారు. తమవేతనాలను స్తంభింపచేయడం స్వాగతించదగిన నిర్ణయమవుతుందని ఆయన అన్నారు. దేశంలో సంపన్నులు మొత్తం ఒకటిశాతం ఉంటే వారి సంపద మొత్తం సంపదలో 60శాంవరకూ ఉందని, 1930ప్రాంతంలో కేవలం 21శాతం మాత్రమే ఉండేదని ఆయన గుర్తుచేశారు. సామాజిక ఆర్థిక అసమానతలు వాస్తవాలపై ఎన్నికైనప్రజాప్రతినిధులుగా తాము స్పందించాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేసారు. ఎంపిలకు మూలవేతనం నెలసరి రూ.50వేలు, రూ.45వేలు నియోజకవర్గ భత్యం, ఇతర మరికొన్ని భత్యాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇంచుమించుగాప్రతి ఎంపిపైనా రూ.2.7 లక్షలరూపాయలునెలసరి ఖర్చుచేస్తోంది. 2016లో ప్రభుత్వం ఎంపిల వేతనాలకు రూ.176కోట్లు ఖర్చుచేసిందని మొత్తం 543 ఎంపిలకు ఈ మొత్తం పంపిణీ అయిందని ఆయన అన్నారు. సుల్తాన్‌పూర్ ఎంపిగాప్రాతినిధ్యం వహిస్తున్న వరుణ్‌గాంధీ స్పీకర్‌కు రాసిన లేఖలో ఒక చట్టపరమైన సంస్థను ఏర్పాటుచేసి మొత్తం సమీక్షించాలని,ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లో సీనియర్ సిటిజన్లపై అదే సమీక్ష చేస్తోందని పేర్కొన్నారు. రూ.10 మిలియన్‌లకు పైబడిన ఎంపిల సంఖ్య 2009లో 319 మంది ఉంటేప్రస్తుతం ఆ సంఖ్య 449కిచేరిందన్నారు. 132మంది సిట్టింగ్‌లోక్‌సభ సభ్యులు 24శాతంమందిమొత్తం ఎంపిల్లో వారికి రూ.10 కోట్లకుపైబడిన ఆస్తులున్నట్లు వెల్లడించిన అంశాన్ని వరుణ్‌గాంధీ గుర్తుచేసారు. 96శాతం రాజ్యసభ ఎంపిలు కూడా కరోడ్‌పతిలున్నారని, వారి సగటు ఆస్తులు ఎగువసభలో రూ.20 కోట్లకుపైబడి ఉన్నాయని అన్నారు. భారత్‌లో ఆర్థిక అసమానతలు మరింతగాపెరుగుతున్నాయనడానికి ఇదే ఉదాహరణఅని ఆయనపేర్కొన్నారు. భారత్‌లో ఒకటిశాతం మంది సంపన్నులవద్దనే 73శాతం సంపద కేంద్రీకృతం అయిఉందని, ఆదాయవనరుల్లో కూడా తారతమ్యాలున్నాయని ఆయన పేర్కొన్నారు. వీటికితోడు 67కోట్ల మంది భారతీయులు పేదరికంలో మగ్గుతున్నారని వారి సంపద కేవలం ఒకటిశాతం మాత్రమే పెరిగిందని వరుణ్‌గాంధీ స్పష్టంచేశారు.

ఎంఆర్‌ఐ మిషన్‌లో తల ఇరుక్కుని పేషెంట్ మృతి

- ముంబాయిలో ఓ ప్రైవేటు ఆసుపత్రి నిర్వాకం
- పూర్తిగా మిషన్‌లోకి చేర్చకుండానే స్విఛ్ ఆన్
- ఆసుపత్రి నిర్వావాకులపై కేసుపెట్టిన పోలీసులు






ముంబాయి,జనవరి 28, ప్రభాతవార్త: ముంబాయిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో దారుణం జరిగింది. రాజేష్ మారుతి మారు అనే పేషంటుకు ఎంఆర్‌ఐ తీసే క్రమంలో అక్సిజన్ సిలెండరుకు ఎంఆర్‌ఐ మిషన్‌కు మధ్య తల ఇరుక్కు పోవటంతో రాజేష్ అక్కడిక్కడే మృతిచెందాడు. ముంబాయికి చెందిన రాజేష్ ఒక గార్మెంట్ షాపులో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. శనివారం సాయంత్రం ఎంఆర్‌ఐ పరీక్ష చేయించుకొనే నిమిత్తం స్థానిక నాయర్ ఆసుపత్రికి వచ్చారు. అయితే పరీక్ష కోసం ఎంఆర్‌ఐ మిషన్ లోపలకు చేర్చి స్ట్రెక్చెర్ నుండి మిషన్ లోని స్ట్రెక్చెర్‌పైకి మార్చే ప్రయత్నం చేస్తుండగా ఆక్సిజన్ సిలెండరుకు రాజేష్‌కు ఉన్న లింక్ తెగి ద్రవరూపంలో ఉన్న విష వాయువు లీక్ అయింది. ఆయనను రక్షించే ప్రయత్నంలో కంగారుగా లాగటంతో రాజేష్ తల సిలెండరుకు ఎంఆర్‌ఐ మిషన్‌కు మధ్య ఇరుక్కు పోయి ఆక్సిజన్ అందక మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ముంబాయిలోని అగ్రిపద పోలీసులు ఆసుపత్రి నిర్వాహకులపై కేసును నమోదుచేసారు. అయితే రాజేష్ బంధువులు ఆసుపత్రి వర్గాలను తప్పుపట్టారు. పూర్తిగా మిషన్‌లోకి చేర్చకుండానే మిషన్‌ను స్విచ్ వేయటంవల్ల అయసా ్కంతశక్తితో నడిచే మిషన్‌లోని లోహాలు రాజేష్ ప్రాణం తీసాయని ఆరోపించారు.

లోక్‌సభ ఉప ఎన్నికలకు సర్వం సిద్ధం


న్యూఢిల్లీ, జనవరి 28: రాజస్థాన్‌లోని రెండు లోక్‌సభా స్థానాల ఎన్నికలకు సర్వంసిద్ధమైంది.అజ్మీర్, ఆల్వార్‌రెండు లోక్‌సభ స్థానాలతోపాటు మందల్‌ఘర్‌అసెంబ్లీ స్థానాలకు సైతం ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. సోమవారం ఉప ఎ న్నిక పోలింగ్ ఉదయం ఎనిమది గంటలనుంచి జరుగుతుంది. సాయంత్రం ఆరుగంటలకు ముగుస్తుందని ముఖ్యఎన్నికల అధికారి అశ్విని భగత్ వెల్లడించారు. స్వేఛ్ఛాయుత ఎన్నికలకోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లుచేశామన్నారు. కేంద్ర బలగాలతోపాటు ప్రతి పోలింగ్ బూత్‌కు మైక్రో పరిశీలకులను సైతం నియమించామన్నారు. వీడియో, ఫోటోగ్రఫీ, వెబ్‌క్యాస్టింగ్ వంటి వాటినిసమస్యాత్మక కేంద్రాల్లో ఏర్పాట ుచేశామన్నారు. మొత్తం 1987 పోలింగ్‌కేంద్రాలు అల్వార్‌లోక్‌సభనియోజకవర్గంలోను 1925 పోలింగ్‌కేంద్రాలు అజ్మీర్‌నియోజక వర్గంలోను, మండ్‌ఘర్ నియోజకవర్గంలో 282 బూత్‌లను ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. ఆల్వార్‌లో 18.27 లక్షలమంది ఓటర్లు ఉన్నారని, అజ్మీర్‌లో 18.42లక్షల ఓటర్లు, మందల్‌ఘర్‌లో 2.31లక్షల మంది ఓటర్లు ఉన్నారన్నారు. మొత్తం ఆల్వార్‌లో 11 మంది అభ్యర్థులు, అజ్మీర్‌లో 23 మంది, మందాల్‌ఘర్‌లో ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలోఉన్నారని ముఖ్య ఎన్నికల అధికారివెల్ల డించారు. పోలింగ్‌కుముందు అన్నికేంద్రాల్లోను మాక్‌డ్రిల్‌నిర్వహించామని వీటిలోపోలింగ్‌ఏజెంట్లు కూడా పాల్గొన్నట్లు భగత్ వెల్లడించారు. ఇవిఎంలతోపాటు వివిపాట్‌లుకూడా వెల్లడించామని,అభ్యర్థులపేర్లతోపాటు ఫోటోలు కూడా ఏర్పాటుచేశామని తెలిపారు. రెండుప్రధాన పార్టీల అభ్యర్థులు బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు చెందినవారుఇంటింటిప్రచారంలో బిజీగా గడిపారు. అజ్మీర్‌పార్లమెంటరీనియోజకవర్గంలోఅజ్మీర్‌నార్త్, అజ్మీర్‌సౌత్, కిషన్‌ఘర్, పుష్కర్,నాసిరాబాద్,కేరాని, మసుదా, దుదు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. జిల్లాయంత్రాంగం ఎన్నికలకోసం విస్తృత ఏర్పాట్లుచేసిందన్నారు. మొత్తం 131 ఏరియా సెక్టార్‌మేజిస్ట్రేట్లను ఎన్నికలకు నియమించామని,నియమావళి ఉల్లంఘించినవారిపైచర్యలు తీసుకుంటారన్నారు. అజ్మీర్‌లో 731 బూత్‌లు సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. ఎస్‌పి



రాజేందర్‌సింగ్‌చౌదరిమాట్లాడుతూ 11 అదనపు సూపరింటెండెంట్లు, 30మంది డిప్యూటీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లకు ఎన్నికల విధులకు నియమించామన్నారు. ఇరుగుపొరుగు తొమ్మిదిజిల్లాలపోలీసులు విధుల్లో ఉంటారన్నారు. 16 కంపెనీల పారామిలిటరీదళాలు,ఆరుకంపెనీల రాజస్థాన్‌సాయుధ దళాలు, మొత్తం6300మందికిపైగా సిబ్బంది ఉన్నారన్నారు. మొత్తం 499సమస్యాత్మకం గాపోలింగ్‌కేంద్రాల ున్నాయని, వీటిలో190 తీవ్ర సమస్యాత్మకమైనవిఉన్నాయన్నారు. మొదటిసారి ఆల్వార్‌కు 9223 మంది ఉద్యోగులను బైటివారినిని యమించామన్నారు. సాయుధదళాల్లో పనిచేసేవారు కూడా ఎలక్ట్రానిక్‌ఓటింగ్‌విధానంలో ఓటువేసే వ్యవస్థను ఏర్పాటుచేసామన్నారు. 200కిలోమీటర్ల హర్యానాతో ఉన్న సరిహద్దును మూసివేసామని, 26 చెక్‌పోస్టులను కూడా ఏర్పాటుచేసి చౌరబాట్లను కట్టడిచేసినట్లు వెల్లడించారు.

అంతరిక్షంలో ఏలియన్ల బాక్టీరియాలు?

- కుజుడు, గురుడు, శని నుండి బాక్టీరియాలు
- ఐఎస్ఎస్ దగ్గరలోనే ఏలియన్ల జాడలు
- మరో జీవులున్నాయంటున్న శాస్త్రవేత్తలు



వార్త సైన్స్‌డెస్క్: విశ్వంలో మనవుడు ఒంటరివాడు కాదు. మరో ప్రపంచం ఉంది, మరో జీవి ఉందని అమెరికా శాస్త్రవేత్తలు ఘంటాపథంగా చెబుతున్నారు. మనలాంటి సౌరవ్యవస్థలు విశ్వంలో అనంతంగా ఉన్నాయట. ఒక్కొక్క సౌర వ్యవస్థ మధ్య శకలాలతో కూడిన ధూళిలో అనేక బ్యాక్టీరియాలు దాగున్నాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. అవన్నీ బహుశా ఏలియన్స్ నుండో లేదా వారు పంపిస్తేనో మన వైపునకు దూసుకువస్తున్నాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అసలు భూమిమీద కూడా జీవం మొదట బ్యాక్టీరియా రూపంలోనే పుట్టిపెరిగిందట. ఇలా సౌరవ్యవస్థలమధ్య ఉన్న బ్యాక్టీరియాలను అధ్యయనంచేసే శాస్త్రాన్ని ఏస్ట్రోబయాలజీ అంటారు. ఈ శాస్త్రంలో ఇటీవల వచ్చిన విప్లవాత్మక సిద్ధాంతాలనుబట్టి ఎక్కడో దూరంగా ఉన్న శనిగ్రహం దగ్గరనుండి సూర్యుడికి దగ్గరగా ఉన్న బుధగ్రహం వరకు అసంఖ్యాకంగా కంటికి కనిపించని బ్యాక్టీరియాలు ఉన్నాయట. ఉండటమే కాదు.. వాటికీ పరిణామక్రమం ఏర్పడుతోందట. కుజుడు, గురుడు, శనిగ్రహాలలో ఉన్న వివిధ పదార్థాలలోకానీ, వాటివల్ల అంతరిక్షంలో ఎర్పడే దుమ్ము, ధూళిలలోగానీ బ్యాక్టీరియాలుపుట్టి వివిధ గ్రహాల ఆకర్షణశక్తికిలోనై తమలో తామే ఏంటీ బయాటిక్స్‌గా పరిణామం చెందుతాయని అంచనాకు వచ్చారు. ఎప్స్టీన్ బార్, బలిసెల్లా జోస్టర్, సైటోమెగలో వైరస్, హెర్‌పెస్ సింప్లెక్స్.. ఇలాంటివి అంతర్జాతీయ అంతరిక్షకేంద్రం దగ్గరలో కూడా ఉండవచ్చని నిర్ధారణకు వచ్చారు. మబ్బుల మాటున సూర్యుడు మెల్లగా బయటకు వచ్చినట్లు ఈ అనంత విశ్వంలో భూమిమీదేకాదు మరికొన్నచోట్ల కూడా జీవాలున్నాయి. అవి త్వరలో మన ముందుకు రాబోతున్నాయని అంటున్నారు శాస్త్రవేత్తలు.

హిమాయత్‌నగర్, కొండాపూర్‌లలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్స్‌ను ప్రారంభించిన సినీనటి తమన్నా



కొండాపూర్‌లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న సినీనటి తమన్నా

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ప్రముఖ బంగారు ఆభరణాల విక్రయసంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఆదివారం నగరంలోని హిమాయత్‌నగర్, కొండాపూర్‌లలో రెండు షోరూమ్‌లను ఒకే రోజున ప్రారంభించింది. సౌత్ ఇండియన్ ఫిల్మ్‌స్టార్ ప్రముఖ వర్ధమాన సినీనటి తమన్నా ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఆభరణాలు అందించడంలో మలబార్ గోల్డ్ అండ్ డైమెండ్స్ సంస్థ తమ ప్రత్యేకతను చాటుకుంటుందని తమన్నా పేర్కొన్నారు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చైర్మన్ అహ్మద్ మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఆఫర్‌గా ప్రతి 30వేల రూపాయల కొనుగోలుపై ఒక బంగారు నాణాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆఫర్ ఫిబ్రవరి 11వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. తెలంగాణలో కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మంలలో తమ షోరూమ్‌లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 209 మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఉన్నాయని, వాటిలో 91షక్షరూమ్‌లో భారత్‌లోనే ఉన్నాయని తెలిపారు. మరో 118షోరూమ్‌లో ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్నాయని చెప్పారు.గత జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా 6 దేశాల్లో 11షోరూమ్‌లను ప్రారంభించామని చెప్పారు. తెలంగాణలోని వరంగల్‌తో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్‌లోని అల్‌ఖైల్‌మాల్, ఆల్ ఖజానా లులు మాల్, ఆల్ బుహెరా లులు మాల్, సహారా సెంటర్ ఆజ్‌మాన్ సిటీ సెంటర్, ఖతార్‌లోని ఖతార్‌మాల్, ఓమన్‌లోని లగూనామాల్, మస్కట్ సిటీ సెంటర్, సింగపూర్‌లోని ఎఎన్‌కె హాజ్, మలేషియాలోని హంపంగ్ మాల్‌లో తమ షోరూమ్‌లను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌గ్రూపు ప్రారంభించిందని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తృత ఆదరణ లభిస్తోందని, విశ్వవ్యాప్తంగా విస్తరించడానికి ఇదే ప్రధాన కారణమని తెలిపారు. విలువైన సేవలతో పాటు పారదర్శకత, నిజాయితీ, నాణ్యత, వ్యాపార విలువలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సరిపోయే విధంగా రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సంస్థ ప్రతినిధులు షామ్‌లాల్ అహ్మద్, కెపి సలామ్, అషర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తమన్నాకు చేదు అనుభవం

- బూటు విసిరిన ఆకతాయి - పోలీసుల అదుపులో నిందితుడు
- తెలుగు సినిమాల్లో నటించడం లేదనే దాడి!

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ప్రముఖ సినీనటి తమన్నాకు హైదరాబాద్‌లో చేదు అనుభవం ఎదురైంది. ఆదివారం ఓ ప్రముఖ బంగారు నగల దుకాణాన్ని ప్రారంభించడానికి తమన్నా హిమాయత్‌నగర్‌కు వచ్చారు. తమన్నాను చూసేందుకు పెద్దఎత్తున అభిమానులు ఎగబడ్డారు. అభిమానులను కట్టడి చేసేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేశారు. ప్రారంభోత్సవం అనంతరం తిరుగు ప్రయాణంలో అభిమానులకు చేతులూపుతూ అభివాదం చేస్తుండగా.. అభిమానులు దూసుకు వచ్చారు. దీంతో పోలీసులు, తమన్నా బౌన్సర్లు వారిని కంట్రోల్ చేశారు. అభిమానులతో తమన్నా సెల్ఫీ తీసుకుంటుండగా.. జనం మధ్యలో ఉన్న ఓ అగంతకుడు ఆమెపై బూటు విసిరాడు. అయితే ఆ బూటు తమన్నాకు తగలకుండా మలబార్ గోల్డ్ సేల్స్‌మెన్‌కు తగలింది. దీంతో అక్కడే ఉన్న నారాయణగూడ పోలీసులు అప్రమత్తమై బూటు విసిరిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో విచారించగా.. ముషీరాబాద్‌కు చెందిన సయ్యద్ సలీమ్ కుమారుడు కరీముల్లా(31)గా పోలీసులు గుర్తించారు. బి.టెక్ పూర్తిచేసిన కరీముల్లా తాను తమన్నా వీరాభిమానినని, ఆమె నటించిన అన్ని సినిమాలూ చూస్తానని పోలీసుల విచారణ తెలిపాడు. ఇటీవల ఆమె తెలుగు సినిమాల్లో నటించడం లేదనే కోపంతోనే ఆమెపైకి బూటు విసిరానని కరీముల్లా పోలీసులకు వివరించారు. పోలీసులు కరీముల్లాపై న్యూసెన్స్ కేసు బుక్‌చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తమిళనాడులో పల్స్‌పోలియో ప్రారంభం

చెన్నై, జనవరి 28, ప్రభాతవార్త : తమిళనాడు రాష్ట్రంలో ఆదివారం పల్స్‌పోలీయో ప్రారంభమైంది. ముఖ్యమంత్రి పళనిస్వామి చెన్నైలో ఆదివారం ఉదయం పల్స్‌పోలియోను ప్రారంభించారు. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు రెండు విడతలుగా పోలియో చుక్కలను వేస్తారు. తొలివిడతగా ఆదివారం నుంచి 31వ తేదీ వరకు, రెండవ విడతగా మార్చి 11 నుంచి 14వ తేదీ వరకు పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విజయభాస్కర్ తెలిపారు. వీలైనంతవరకు ఆదివారమే రాష్ట్రంలోని చిన్నారులందరికి పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాటు్లు చేశారు. ఒకవేళ ఎవరైనా వేయించుకోకపోతే వారికోసం 29,30,31 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు. చెన్నై మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నగరంలో సుమారు 7.06 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 1,640 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. జీసీఎంసీ ఆధ్వర్యంలో ఉన్న ప్రసూతి కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, అంగన్‌వాడీలలో ప్రభుత్వ వైద్య అధికారులు, సిబ్బంది, లయన్ క్లబ్ ప్రతినిధులు పోలియో చుక్కలు పంపిణీ చేశారు. అంతేకాకుండా ప్రైవేటు ఆసుపత్రులు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లు, విమానాశ్రయం, ఒడరేవులు, జనసంచారం అధికంగా ఉండే మెరీనా బీచ్, పర్యాటక ఎగ్జిబిషన్‌గా కొనసాగుతున్న ఐలాండ్ గ్రౌండ్, స్నేక్‌పార్క్, చిల్డ్రన్స్‌పార్క్, వండలూర్ జూపార్క్‌లలో సంచార వైద్య కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు పంపిణీ చేశారు.



చెన్నైలో పల్స్‌పోలియో ప్రారంభించిన తమిళ సీఎం పళనిస్వామి

పెన్నా కాలనీలో భారీ లూటీ

98 తులాల బంగారం, 198 తులాల వెండి చోరీ

ఏడడుగుల ప్రహారీ, మూడడుగుల విద్యుత్ ఫెన్సింగ్ దాటొచ్చిన దొంగలు

సిమెంట్ కంపెనీ సెక్యూరిటీ విభాగం వైఫల్యం

చోరీ సొత్తు విలువ రూ.అర కోటి పైమాటే?

సెలవుల్లో వెళ్లిన ఉద్యోగులు

9 ఇళ్లకు కన్నం, మూడిళ్లు నిలువు దోపిడీ



దొంగలు ప్రవేశించిన చోటును పరిశీలిస్తున్న డిఎస్పీ, సిఐ, పెన్నా అధికారులు

తాండూరు, జనవరి 28, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో నెలకొల్పిన పెన్నా సిమెంట్స్ కాలనీలో శనివారం రాత్రి భారీ చోరీ జరిగింది. ఉద్యోగుల క్వార్టర్స్‌లో 9 ఇళ్లకు కన్నం వేశారు. అందులో మూడు ఇండ్లలో 98 తులాల బంగారం, 198 తులాల వెండి, 12 వేల నగదు దోచుకున్నారు. మిగిలిన ఇండ్లలో ఎలాంటి సొత్తు చోరీకి గురి కాలేదని పోలీసులు గుర్తించారు. చోరీకి గురైన సొత్తు విలువ కనీసం రూ.అర కోటికి పైగా ఉంటుందని చెబుతున్నారు. తాండూరు సబ్‌డివిజన్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ దొంగతనం జరిగినట్లు స్థానికులు అంటున్నారు. డిఎస్పీ రామచంద్రుడు, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతల సైదిరెడ్డి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. వివరాల్లోకి వెళితే.. తాండూరు నుంచి కరణ్‌కోట వెళ్లే ప్రధాన రహదారిపై బెల్కటూరు గ్రామ శివార్లలో పదేళ్ల క్రితం పెన్నా సిమెంట్ కర్మాగారం నెలకొల్పారు. పరిశ్రమ ఆవరణలోనే అధికారులు, ఉద్యోగుల కోసం నివేశనా గృహాలు కూడా నిర్మించారు. చుట్టూ ఏడు అడుగుల ఎత్తుగల ప్రహారీ, దానిపైన మరో మూడు అడుగుల ఎత్తులో సోలార్ విద్యుత్ కనెక్షన్‌తో ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టారు. దొంగలు బయటి నుంచి లోపలకు రావాలంటే విద్యుత్ తీగలు కత్తిరించాల్సి ఉంటుంది. కానీ తీగలను ఎవరైనా తాకితే వెంటనే సైరమ్ మోగుతుంది. సెక్యూరిటీని అప్రమత్తం చేస్తుంది. దొంగలు అత్యంత చాకచక్యంగా వ్యవహరించారు. బయట నుంచి ప్రహారీ ఎక్కి తీగలు కట్ చేసి లోపలకు ప్రవేశించారు. తాళం వేసివున్న ఉద్యోగులు రామప్రసాదరెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, కరుణాకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఒబుల్‌రెడ్డి, రాఘవరావు ఇండ్ల తాళాలు పగులగొట్టారు. రాఘవరావు ఇంట్లో 66 తులాల బంగారం, శ్రీనివాస్ ఇంట్లో 26 తులాల బంగారం ఆభరణాలు దోచుకున్నారు. మిగిలిన మరో ఇంట్లో కూడా బంగారం, వెండి ఎత్తుకుపోయారు. బాధితులు పూర్తిస్థాయిలో సమాచారం ఇస్తే సొత్తు విలువ ఇంకా ఎక్కువగానే ఉండవచ్చని భావిస్తున్నారు. ఆదివారం ఉదయం కాలనీవాసులు గమనించి యాజమాన్యానికి సమాచారం ఇచ్చారు. దాంతో ఉన్నతాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు డిఎస్పీ రామచంద్రుడు, సిఐ సైదిరెడ్డి, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వేలి ముద్రల ఆధారాలను సేకరించారు. క్లూస్‌టీమ్ కూడా రప్పించారు. కంపెనీలో పనిచేసే కొంతమంది వ్యక్తుల ప్రమేయంతో చోరీ జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. పరిశ్రమలో సెక్యూరిటీ వింగ్ ఉన్నా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నా ఇంత భారీ చోరీ జరుగడం పట్ల పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ త్వరలో దొంగలను పట్టుకుంటామని సిఐ తెలిపారు.

చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌గా అర్జున్‌రావు నియామకం

సైదాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: చర్లపల్లి జైలులో డిప్యూటీ సూపరింటెండెంగా ఉన్న కె.అర్జున్‌రావుకు పదోన్నతి కల్పిస్తూ చంచల్‌గూడలోని కేంద్ర కారాగారం సూపరింటెండెంట్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్.మురళీ బాబును వరంగల్ కేంద్ర కారాగారం సూపరింటెండెంట్‌గా నియమించారు. కాగా చంచల్ గూడ కేంద్ర కారాగారం సూపరింటెండెంట్‌గా ఉన్న రాజేష్‌ను చర్లపల్లి ఓపెన్ ఎయిర్ జైలు సూపరింటెండెంట్‌గా బదిలీ చేసినట్లు సమాచారం. ఇటీవల చంచల్‌గూడ జైలులో ఉన్న ఒక ఉద్యమ నాయకుడి ములాఖత్‌ల విషయంలోనే రాజేష్‌ను బదిలీ చేసినట్లుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

బిసి బిల్లుపై ప్రధాని అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త: జాతీయ బిసి కమీషన్‌కు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించే బిల్లుకు ఆమోదం పొందడానికి ప్రధాని మోదీ అధ్యక్షతన జాతీయ స్థాయిలో అఖిల పక్ష పార్టీలన్నింటితో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ బిసి కమిషన్ బిల్లుకు బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్న రాజకీయ పార్టీలు పార్లమెంట్‌లో ఓటింగ్ సమయం వచ్చే సరికి కీలుగుర్రంగా వ్యవహరిస్తున్నాయన్నారు. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్,ప్రాంతీయ పార్టీలు కూడా రేపటి నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలలో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. రాష్ట్ర అసెంబ్లీ లో తీర్మానం ప్రకారం బీసీలకు చట్టసభల్లో 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి వెళ్ళాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసారైనా కేంద్రం బడ్జెట్‌లో బీసీలు సంక్షేమానికి యాభైవేల కోట్లు కేటాయించాలన్నారు. జాతీయ బిసి కమిషన్ బిల్లుకు మద్దతు కూడగట్టడానికి వచ్చేనెల 3వ తేదీన హైదరాబాద్‌లో అఖిల పక్ష పార్టీలతో బిసి ప్రజాప్రతినిధులతో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని,రెండవ వారంలో బిసి ప్రతినిధుల బృందం చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం ఉన్న 32రాజకీయ పార్టీల పక్షనేతలను కలువనున్నట్లు ఆయన తెలిపారు. బిసి బిల్లుకు మద్దతు ఇవ్వని పార్టీలను బిసి వ్యతిరేక పార్టీలుగా ప్రకటిస్తామని హెచ్చరించారు.

కన్నుల పండువగా సిక్కుల నగర కీర్తన



కార్యక్రమంలో పాల్గొన్న సిక్కు మతస్థులు

చార్మినార్,జనవరి 28 ప్రభాతవార్త : పాతబస్తీ కిషన్‌బాగ్ చిక్‌చావనీలో సిక్కు మతస్థులు ఆదివారం కన్నుల పండువగా నగర కీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు.సిక్కుల మత గురువు గురు హర్ రాయ్ జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు జరిగాయి.కాగా కొత్తగా నిర్మించిన చిక్‌చావనీ దర్బార్ సాహెబ్ గురుద్వారా సాహెబ్ బరంబాలను ఢిల్లీ సిక్ గురుద్వారా మేనేజ్‌మెంట్ కమిటి అధ్యక్షులు సర్దార్ మంజిత్ సింగ్‌జీ జి.కె.,బహదూర్‌పుర శాసన సభ్యులు మో జంఖాన్‌లు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సయ్యద్ అక్బర్ హుస్సేన్, చిక్‌చావునీ గురుద్వారా బరంబాల కమిటి ప్రతినిధులు హార్బన్ సింగ్,సుర్జీత్ సింగ్, రవీందర్ సింగ్‌తో పాటు వేలాది మంది సిక్కు మతస్థులు పాల్గొన్నారు.

కేంద్రంలో ఖాళీగా ఉన్న 14 లక్షలు ఉద్యోగాలను భర్తీ చేయాలి

ప్రధాని మోడీకి లేఖ రాసిన ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు.

ఇందుకోసం వివిధ శాఖలకు తగు ఆదేశాలను జారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాయడం జరిగిందని ఆదివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో మొత్తం 56 లక్షలు ఉద్యోగాలు ఉండగా ప్రస్తుతం 42 లక్షల మంది ఉద్యోగులు మాత్రమే పనిచేస్తున్నారని, రైల్వేలో 2 లక్షల 40వేలు, 244 ప్రభుత్వ రంగ సంస్థల్లో 4 లక్షలు, జాతీయ బ్యాంకులో ఒక లక్షా 20వేలు, రక్షణ శాఖలో 3లక్షల 30వేలు, అలాగే 72 ప్రభుత్వ శాఖలలో 2 లక్షల 80 వేలు ఖాళీలు ఉన్నాయని, ఈ ఖాళీలను భర్తీ చేయకపోవడం వల్ల ఒక వైపు ప్రభుత్వ సామర్ధ్యం దెబ్బతినడమే కాకుండా యువతరం శక్తి యుక్తులు సమాజాభివృద్ధికి వినియోగం కావడం లేదని, దీనికితోడు పాలనలో అధికార యంత్రాంగంలో బిసిల ప్రాధాన్యత పెరగడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు.

1994 నుంచి 27 శాతం బిసి రిజర్వేషన్‌లు అమలు జరుగుతున్నాయని, కాని రిక్రూట్‌మెంట్ జరగడం లేదని, దీంతో బిసిల ప్రాతినిధ్యం ఉద్యోగ రంగంలో పెరగడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 7దశాబ్దాలు గడిచినా 56 శాతం జనాభా కలిగిన బిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 9 శాతం ప్రాతినిధ్యం కూడా లేదంటే ఈ వర్గాలకు ఎంత అన్యాయం జరుగుతున్నదో తెలుస్తున్నదని, మొత్తం ఉద్యోగాలు భర్తీ చేస్తే బిసి ఉద్యోగుల శాతం పెరుగుతుందన్నారు. దేశంలో ఖాళీగా ఉన్న 1,360 ఐఎఎస్, 1,037 ఐపిఎస్ ఉద్యోగాలను ఒకే దఫా భర్తీ చేయాలని, దేశంలోని వివిధ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ఐఎఎస్, ఐపిఎస్‌ల పోస్టుల ఖాళీగా ఉన్నాయని, ప్రభుత్వ లెక్కల ప్రకారమే 1360 ఐఎఎస్, 1037 ఐపిఎస్ పోస్టులు వివిధ రాష్ట్రాలలో ఖాళీగా ఉండటం వల్ల పాలనా సామర్ధ్యం దెబ్బ తింటున్నదని, డైరెక్ట్ రిక్రూట్ ఐఎఎస్, ఐపిఎస్‌లు లేకపోవడంతో రాజకీయ నాయకుల అధిపత్యం పెరిగి అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాలలో వందల సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని, వీటన్నింటిని భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదన్నారు.

గతంలో బిసి సంక్షేమ సంఘం ప్రధాన మంత్రికి చేసిన విజ్ఞప్తికి స్పందించి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేఖ రాయగా యుపిఎస్‌సి వారు ఇచ్చిన వివరణలో ఏలాంటి హేతుబద్ధత, శాస్త్రీయుత లేదని, ప్రస్తుతం పెద్ద ఎత్తున ఉన్న ఖాళీలలో ఇన్‌చార్జ్‌లు, నాన్-ఐఎఎస్, ఐపిఎస్‌లు పనిచేస్తున్నారని దీంతో పాలనా సామర్ధ్యం దెబ్బ తినడం లేదా? అని ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. 12 లక్షల మంది నిరుద్యోగులు సివిల్స్ రాస్తున్నారని ఇందులో 1470 ఐపిఎస్, 906 ఐఎఎస్‌లను సెలెక్ట్‌చేస్తే బాగుంటుందని చెప్పారు. మొత్తం ఉద్యోగాలు భర్తీకి ప్రధాని తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు.

తెలంగాణపై కెసిఆర్‌కు ఎలాంటి మమకారం లేదు

మండిపడ్డ మాజీఎంపి మధుయాష్కీగౌడ్



ప్రసంగిస్తున్న మాజీ ఎంపి మధుయాష్కీగౌడ్

చిక్కడపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: సంపూర్ణ సామాజిక తెలంగాణ సాధన కోసం కృషి చేదామని మాజీ ఎంపి, ఏఐసీసీ అధికార ప్రతినిధి మధుయాష్కీగౌడ్ అన్నారు.

ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య కళానిలయంలో తెలంగాణ సామాజిక జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ చైర్మన్ జస్టిస్ బి.చంద్రకుమార్ అధ్యక్షతన 'తెలంగాణ రాష్ట్రంలో భావ ప్రకటనా స్వేచ్ఛ-ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ' అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఎవరైతే మా వెలమ దొరలను తరిమికొట్టారో వారే మమ్ములను ఉద్యమంలో భాగంగా నెత్తికి ఎత్తుకుంటున్నారని, ఇది చాలు తెలంగాణ వస్తే ఎంత రాకపోతే ఎంత అని కెసిఆర్ అన్నట్లు తమ స్నేహితుడు ఒకరు చెప్పారని ఆయన గుర్తు చేస్తూ తెలంగాణపై కెసిఆర్‌కు ఎలాంటి మమకారం లేదన్నారు. టిఆర్ఎస్ తెలంగాణ రాబంధుల పార్టీ అని ఎద్దేవా చేశారు. హామీలు అమలు చేయలేము కాబట్టే కెసిఆర్ అధికారంలోకి రాగానే పోలీసులకు కొత్త వాహనాలు ఇచ్చారని, వారి చేతుల్ల పెట్టుకుని పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. బడుగు, బలహీనవర్గాల వారి పొలాలను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఇక తెలంగాణలో భావప్రకటన స్వేచ్ఛ, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు ఎక్కడ స్థానం ఉందని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వ పాలన దరిద్రంగా ఉందని, అయితే తెలంగాణ సమాజం పిరికిది కాదన్నారు. టిఆర్ఎస్ దోపిడీ పాలన గురించి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలపై నిర్బంధాన్ని ప్రతి ఘటించాలని, ప్రజల వత్తిడి పెరిగితే కెసిఆర్ ప్రభుత్వం భయపడే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భావప్రకటన స్వేచ్ఛను కాపాడుకోవాలని, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని ఈ సందర్భంగా సమావేశంలో ప్రతిపాదించారు. సమావేశంలో ప్రజాయుద్ధనౌక గద్దర్, ప్రొఫెసర్ పిఎల్.విశ్వేశ్వరరావు, విశ్రాంత ఐఎఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, ఓయు విద్యార్థి జేఏసీ నేత బాలలక్ష్మి, ప్రొఫెసర్ ఈశ్వరయ్య, చిక్కుడు ప్రభాకర్, గొరె రమేశ్, పశ్య పద్మ, కాసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల మేధస్సుపై సెల్‌ఫోన్లు, కంప్యూటర్ల ప్రభావం: డాక్టర్ నిర్మల



ఫిడియాట్రిక్ అకాడమి నూతన కార్యవర్గ సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న డాక్టర్ డాక్టర్ దిగంత్ డి.శాస్త్రీ, జంటనగరాల అధ్యక్షురాలు డా॥నిర్మల తదితరులు

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త అనారోగ్యానికి కారణమవుతున్న సెల్‌ఫోన్లు, కంప్యూటర్లను పిల్లలకు దూరంగా ఉంచాలని ఇండియన్ అకాడమి ఆఫ్ ఫిడియాట్రిక్స్ జంటనగరాల అధ్యక్షురాలు డాక్టర్ సి.నిర్మల అన్నారు. ఆదివారం ఫిడియాట్రిక్ అకాడమి జంటనగరాల విభాగం-2018 నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ విభాగానికి నగర అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు పిల్లల మేధస్సును తగ్గిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కంటి చూపు మందగించడం, చదువుపై ఆసక్తి తగ్గిస్తాయన్నారు. ప్రతి ఏటా 0-5ఏళ్ల వయస్సు గల పిల్లల్లో మరణాలు ఎక్కువ శాతం జరుగుతున్నాయని చెప్పారు. ఇది ప్రపంచంలో మన దేశంలోనే ఎక్కువగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. శిశువులకు ఆరు నెలల పాటు ఖచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. అవి పిల్లలకు అత్యంత శ్రేష్ఠమైనవని పేర్కొన్నారు. జింక్ ఫుడ్ వల్ల పిల్లలు అధిక బరువుతో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని చెప్పారు. స్వైన్‌ఫ్లూ, మలేరియా, డెంగ్యూ, డయేరియా, నిమోనియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంచాలన్నారు. పిల్లలకు 14 రకాల భయంకర వ్యాధులు దరిచేరకుండా టీకాలు ఇప్పించాలన్నారు. పిల్లలకు పరిశుభ్రమైన పౌష్టికాహారం, స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని, వీటిపై తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది జంటనగరాల విభాగం ఆధ్వర్యంలో విస్తృతంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఇండియన్ అకాడమి ఆఫ్ ఫిడియాట్రిక్స్ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన డాక్టర్ దిగంత్ డి.శాస్త్రీ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచే టిబీ వ్యాధి వస్తోందన్నారు. తల్లి ద్వారా కాని, ఇతరులు దగ్గడం ద్వారా పిల్లలకు టిబి వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పిడియాట్రిక్ అకాడమి విభాగం ప్రమాదకర వ్యాధుల నుండి పిల్లలను కాపాడటం తొలి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తల్లి పాలు, టీకాల ప్రముఖ్యత తల్లిదండ్రులకు వివరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇండియన్ అకాడమి ఆఫ్ ఫిడియాట్రిక్స్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ హిమబిందు సింగ్, నియో బిబిసి చిల్డ్రన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ ఎం.రంగయ్య,ఫిడియాట్రిక్స్ అకాడమి జంటనగరాల కార్యదర్శి డాక్టర్ ఇ.అర్జున్, డాక్టర్ శిరీషరాణి, డాక్టర్ ఎల్.లోకేష్, డాక్టర్ టి.ఉషారాణి, డాక్టర్ పి.ప్రీతం, డాక్టర్ వి.సత్యప్రసాద్ తదితరులు పిల్లల అనారోగ్య సమస్యలు, వ్యాధుల మార్పులు, వాటికి చికిత్స విధానంపై ప్రసంగించారు.

కౌలు రైతులకు పెట్టుబడి పథకం నిల్

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న పెట్టుబడి సాయం కౌలు రైతులకు అందే అవకాశం లేదు. కౌలు రైతులకు పెట్టుబడి పథకం వర్తింప చేయడం సాధ్యం కాదని ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 14 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందని పరిస్థితి ఏర్పడింది. రానున్న వానాకాలం సీజను నుండి రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు చురుకుగా ఏర్పాట్లు చేస్తోంది. వానాకాలం, యాసంగి సీజన్లకు రెండు పంటలకు ఎకరానికి 8 వేల రూపాయల చొప్పున సాగు చేసే భూమికి పెట్టుబడి కింద రైతులకు ఇవ్వనుంది. అయితే కౌలు రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేసే అవకాశం లేదని ప్రభుత్వం చెబుతుండడంతో వారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ భూములను వాస్తవంగా సాగు చేస్తున్నది తామేనని తమకు పెట్టుబడి సాయాన్ని అందచేయాలని కౌలు రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 1956 కౌలుదారు చట్టం ప్రకారం తమకు హక్కులున్నాయని, తమను గుర్తించి, కార్డులు ఇచ్చి ఈ పథకాన్ని వర్తింప చేయాలని కోరుతున్నారు. రాష్ట్రంలోని చాలా మంది పెద్ద రైతులు, ఇతర వృత్తుల్లో ఉన్నవారు తమ భూములను సొంతంగా సాగు చేయకుండా కౌలుకు ఇవ్వడం సర్వసాధారణం. అయితే ప్రభుత్వ సాయం కౌలు రైతులకు అందకుండా భూ యజమానులకే అందుతుంది. రాష్ట్రంలోని 71.71 లక్షల మంది రైతులకు సంబంధించి 1.42 కోట్ల ఎకరాల భూమి ఉంది. ఇందులో సాగుయోగ్యమైన భూములకు ఎకరానికి ఒక్కో సీజనులో 4 వేల రూపాయల చప్పున 8 వేల రూపాయల మేర ఆర్థిక సాయం అందుతుంది. దీంతో వాస్తవంగా సాగు చేసి తమకు పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్ర బ్యాంకర్ల కమిటీ తేల్చిన లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రలో 14 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. వారు ఒక్కొక్కరూ ఎకరం నుండి నాలుగైదు ఎకరాల వరకూ కౌలుకు తీసుకుని సాగు చేస్తుంటారు. వీరికి అమలు చేయకపోవడం పథకం స్ఫూర్తికి విఘాతమే అవుతుందని అంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారవర్గాల వద్ద ఉన్న లెక్కల ప్రకారం 61.96 శాతం మంది సన్నకారు రైతులే. వారి చేతిలో సరాసరి ఎకరా రెండున్నర ఎకరాల భూమి ఉంది. ఇక 23.9 శాతం ఉన్న చిన్నకారు రైతుల చేతిలో 2.50 ఎకరాల నుండి 5 ఎకరాల వరకూ భూమి ఉంది. అంటే రాష్ట్రంలో ఉన్న 85.86 శాతం మంది సన్న, చిన్నకారు రైతుల చేతిలో కలిపి 55.45 శాతం భూమి ఉంది. అయితే భూమి తక్కువగా ఉన్న సన్నకారు రైతులు, భూమిలేని వ్యవసాయ కార్మికులు కొందరు కౌలుదారులుగా ఉన్నారు. ఎక్కువ భూమి ఉన్న పెద్ద రైతులు, భూములు సాగు చేయని ధనికులు, వ్యాపారస్తులు, ఇతర రంగాలవారు తమ భూములను కౌలుకు ఇస్తున్నారు. కౌలుదారులే ఆ భూములపై పెట్టుబడి పెట్టి పంటలను పండిస్తారు. పంట విక్రయించిన అనంతరం భూ యజమానికి కౌలు సొమ్మును చెల్లిస్తారు. అంటే వాస్తవంగా పెట్టుబడి సాయం అందాల్సింది కౌలు రైతులేనని, సాగు చేయని యజమానులకు ఎందుకని ప్రశ్నిస్తున్నారు.

కాగా ప్రస్తుత యాసంగి సీజనులో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. రుణాలు ససేమిరా ఇచ్చేది లేదంటున్న బ్యాంకుల వైఖరికి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. బ్యాంకుల నుండి సరైన సహకారం అందక పలువురు కౌలు రైతులు వ్యవసాయం చేసేందుకు అష్టకష్టాలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రుణాలలోనూ బ్యాంకుల వివక్షతే పరిహారంలోనూ చిన్నచూపే

వ్యవసాయంలో సుమారు 70 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నా, వారి సమస్యలను గూర్చి తెలంగాణ పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లోన్ ఎలిజబులిటీ పత్రాలు (ఎల్ఇసి) ఇచ్చిన కౌలు రైతులకు కూడా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదు. దీంతో సాగుకు పెట్టుబడులు అందక కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు దారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అరకొరకగా గుర్తింపు కార్డులు ఇచ్చిన ప్రభుత్వం చేతులు దులుపుకొందని పలువురు కౌలు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ అర్హత పత్రాలు ఇచ్చిన కౌలు రైతులకు కూడా బ్యాంకులు మొండి చెయ్యి చూపించడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. యాసంగి సీజను ప్రారంభమై నెలలు కావస్తున్నా వ్యవసాయ పెట్టుబడులకు అవసరమైన రుణాలను బ్యాంకులు ఇవ్వకపోవడంతో ప్రధానంగా కౌలు రైతులు అయోమయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కౌలు రైతుల పేరుతో పాస్ పుస్తకాలు లేకపోవడం కారణంగా వీరికి వ్యవసాయ రుణాలు ఇచ్చేందుకు వాణిజ్య, సహకార బ్యాంకులు ముందుకు రావడం లేదు. దీంతో వీరికి ప్రైవేటు అప్పులే దిక్కవుతున్నాయి. అవసరాన్ని ఆసరాగా చేసుకుని 15 నుండి 25 రూపాయల వరకూ వడ్డీ చెల్లించాల్సిన దీనస్థితి కౌలు రైతులకు తప్పడం లేదు. అయితే ప్రతీ ఏటా ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ విధానాల కారణంగా పంటలు దెబ్బతిని కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. పెరిగిపోతున్న అప్పులను తీర్చే పరిస్థితి లేక, గత్యంతరం లేని పరిస్థితుల్లో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో అత్యధిక మంది కౌలు రైతులేననేది అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. కాగా రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం అర్హతా పత్రాలు ఉన్న కౌలు రైతులు లక్ష రూపాయల రుణం పొందేందుకు అర్హులవుతున్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వెళ్లి కౌలు రైతులకు రుణ అర్హత పత్రాలు ఇవ్వాలని 2011 భూ అధీకృత సాగుదారు చట్టం చెబుతునాన్న దాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ఈ చట్టాన్ని రాష్ట్రంలో ఎక్కడా అమలు చేస్తున్న దాఖలాలు లేవని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కౌలు రైతులు పోరాడిన ప్రాంతాల్లో మాత్రమే రుణ అర్హత పత్రాలను రెవెన్యూ అధికారులు ఇస్తున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కౌలు రైతులకు ఎటువంటి అర్హతా పత్రాలు ఇవ్వకపోవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. కౌలు రైతులకు అర్హత పత్రాలు ఇస్తే వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం అవసరమైన రుణాలు ఇవ్వడంలో బ్యాంకులు ముందుకు వస్తాయి. అంతేకాకుండా విత్తనాలు, ఎరువులకు సంబంధించి సబ్సిడీ కూడా కౌలు రైతులకు అందుతుంది. వీటితోపాటు పంటలు దెబ్బతిన్న సమయంలో నష్టపరిహారం వారికి ఇచ్చేందుకు అర్హత సాధిస్తారు. దీనికి తగినట్లుగా ఇప్పుడు పెట్టుబడి సాయం కూడా అమలు చేయక కౌలు రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వం తీవ్ర వివక్షత చూపుతోందనే వ్యాఖ్యలు చోటు చేసుకుంటున్నాయి.

బిసి ఉపాధ్యాయుల పట్ల వివక్ష చూపరాదు: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్,జనవరి 28 ప్రభాతవార్త : రాష్ట్రంలో బిసి ఉపాధ్యాయులపై వివక్షత చూపకుండా సమాన అవకాశాలు కల్పించాలని, పాలన, యంత్రాంగంలో బిసిలకు ప్రాతినిద్యం పెరగడంలేదని, 27శాతమే బిసి రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని బిసి సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు.

ఆదివారం సుందయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్రస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగాహాజరై ప్రసంగించారు. నియామకాలు జరగడంలేదని,దీంతో బిసి ప్రాతినిద్యం ఉద్యోగరంగంలో తగ్గుతుందని,స్వాతంత్ర వచ్చి 70ఏళ్లు గడించిన 56శాతం జనాబాగల బిసిలకు ఉద్యోగాల్లో ఆశించిన స్థాయిలో ప్రాతినిద్యం లేదంటే ఈవర్గాలకు ఎంత అన్యాయం జరుగుతుందో తెలుస్తుందన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తే బిసి ఉద్యోగుల శాతం పెరుగుతుందన్నారు.అదే విధంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగిస్తూ బిసిలను చైతన్య చేసేందుకు ఉపాధ్యాయులు తమవంతు పాత్ర పోషించాలని, టీచర్లు దేశానికి ఉత్తమ నాయకుని అందించే సామర్ధ్యం ఉందన్నారు.త్వరలో భారీగా ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఈసంఘం అధ్యక్షులు కె.కృష్ణుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసి నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని,తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా నిరుద్యోగులకుపెద్దగా ప్రయోజనం లేదన్నారు. ఉపాధ్యాయులు కూడా రిజర్వేష్ల సాధించుకునేందుకు ఉద్యమించాలని,హక్కుల సాధన కోసం వెనకంజ వేయరాదని పేర్కొన్నారు.

రూ.50వేల కోట్లకు పెరుగుతున్న ఆక్వా ఎగుమతులు

న్యూఢిల్లీ,జనవరి 28: సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు వచ్చే కొన్నేళ్లలోనే రూ.50వేల కోట్లకు పెరుగుతాయని ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు అంచనావేస్తున్నారు.ప్రస్తుతం ఆశించినస్థాయిలోనే ఎగుమతులు జరుగుతున్నాయని,దేశంలో ఆక్వా సాగు పెరుగుతున్నందున ఉత్పత్తి సైతం పెరుగుతోందని వివిధ ఎగుమతిదారులసంస్థలు వెల్లడించారు. తూర్పుకోస్తాప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో చేపలపెంపకం, పశ్చిమకోస్తాలో వస్తున్న దిగుమతులు ఎగుమతులు పెంచుతున్నాయన్నారు. ఎంపెడా లెక్కలప్రకారంచూస్తే వచ్చేకొన్నేళ్లలోనే సముద్ర ఉత్పత్తులసంపద 50వేల కోట్లకు పెరుగుతుందన్న అంచనాలున్నాయి. అండమాన్ నికోబార్ కోస్తా వెంబడికూడా ప్రోత్సాహంపెరిగితే ఉత్పత్తిపెరిగి ఎగుమతులు పెరుగుతాయని భావిస్తోంది. గత ఏడాది భారత్‌నుంచి 11,34,948



మిలియన్ టన్నుల సముద్ర ఉత్పత్తులు శీతలీకరించేసిన మత్స్య ఉత్పత్తులను ఎగుమతిచేసారు. వీటి విలువ రూ.37,870.90 కోట్లుగా ఉంటుందని ఎంపెడా అంచనావేసింది. ఏప్రిల్ నవంబరు నెలల్లో ఈ ఎగుమతులు 18.72 శాతం సంఖ్యాపరంగాను, విలువలపరంగా 15.16 శాతం పెరిగాయి. ఎగుమతులద్వారా రాబడులు 600 కోట్ల డాలర్లకు పెరిగినట్లు ఎంపెడా ఛైర్మన్ జయతిలక్ చెపుతున్నారు. సీఫుడ్ ఎక్స్‌పోర్టు అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు వి.పద్మనాభమ్ మాట్లా డుతూ సీఫుడ్ ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వీటినిపరిష్కరించాల్సి ఉందన్నారు.

15ఏళ్ల తర్వాత మూడురోజులపాటు జరిగిన అంతర్జాతీయ సదస్సులో మూడు వేల మందికిపైగాప్రతినిధులు వచ్చారు. ఇటీవల గోవాలోజరిగిన ఈ సదస్సుకు భారత్‌నుంచే 2వేల మంది రాగా అమెరికా, యుకె, స్పెయిన్, జపాన్, ఆస్ట్రేలియా,చైనా, వియత్నాం, దక్షిణ కొరియా, థాయి లాండ్, మలేసియా, మధ్యతూర్పు దేశాల నుంచి అత్యధికసంఖ్యలో ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు పాల్గొని వృత్తి పరంగా తమకు ఎదురవుతున్న సవాళ్లను ఏకరువుపెట్టారు.



రిపబ్లిక్‌డే పెరేడ్‌లో బెస్ట్ స్కూల్ చిల్డ్రన్ అవార్డ్ పొందిన బాలలు న్యూఢిల్లీలో ఆదివారం రక్షణ మంత్రి నిర్మలా సీతారామను కలుసుకొన్న దృశ్యం

రైల్వే ఉద్యోగుల విదేశీ విహారయాత్ర ప్రారంభం

అడ్డగుట్ట,జనవరి 28 ప్రభాతవార్త: భారత రైల్వే చరిత్రలోనే మొదటి సారిగా రైల్వే ఉద్యోగుల విదేశీ విహారయాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో హర్షించదగిన విషయమని, చరిత్రలో ఈ యాత్ర నిలిచిపోతుందని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జోనల్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆండ్రూస్, మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.శంకర్‌రావులు అన్నారు. ఆదివారం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో 100 మంది రైల్వే ఉద్యోగులను సింగపూర్, మలేషియా విహారయాత్రకు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం వద్ద విదేశీ యాత్రకు వెళ్తున్న బస్సులను వివిధ యూనియన్‌ల నాయకులు, రైల్వే అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు ఈ బస్సుల్లో వెళ్లి అక్కడి నుంచి విమానంలో సింగపూర్, మలేసియాలకు వెళ్లనున్నట్లు తెలిపారు. తిరిగి ఫిబ్రవరి 3వ తేదీన అక్కడి నుంచి బయలుదేరనున్నట్లు తెలిపారు. విదేశీ విహార యాత్రకు బయలు దేరిన ఉద్యోగుల



రైల్వే ఉద్యోగుల విదేశీ విహారయాత్ర ప్రారంభిస్తున్న రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య తదితరులు

బస్సులను జెండా ఊపి ప్రారంభించిన అనంతరం వివిధ సంఘాల నేతలు మాట్లాడుతూ కింది స్థాయి ఉద్యోగుల నుంచి పై స్థాయి ఉద్యోగుల వరకు అందరిని విదేశీ యాత్రకు పంపించినటువంటి ఘనత రైల్వే జిఎం వినోద్ కుమార్ యాదవ్‌కే దక్కుతుందన్నారు. చరిత్రలో ఇది ఒక తీపి జ్ఞాపకంగా నిలిచిపోతుందన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్కరూ కూడా ఈ విధమైన వినూత్న ఆలోచన చేయలేదన్నారు.

ప్రతి సంవత్సరం రెండు, మూడు సార్లు మామూలుగా మన దేశంలోనే వివిధ విహార యాత్రలకు పంపించే వారని, కానీ ఈ సారి రైల్వే జిఎం వినోద్ కుమార్ వినూత్న ఆలోచనతో విదేశీ యాత్రకు పంపించడం చెప్పుకోదగిన విషయమన్నారు.

యాత్ర ఖర్చు 75 శాతం రైల్వేకు సంబంధించిన స్టాఫ్ బెనిఫిట్ ఫండ్ నుంచి అందజేస్తారని, మిగితా 25 శాతం విహార యాత్రకు వెళ్తున్న ఉద్యోగి భరిస్తున్నారని తెలిపారు. విదేశీ యాత్రకు వెళ్తున్న 100 మందిలో హెడ్ క్వార్టర్స్‌నుంచి 22, సికింద్రాబాద్ డివిజన్ నుంచి 15, హైదరాబాద్ డివిజన్ నుంచి 7, విజయవాడ డివిజన్ నుంచి15, గుంటూర్ డివిజన్ నుంచి 7, గుంతకల్ ననుంచి 15, నాందేడ్ నుంచి 7, లాలాగూడ వర్క్‌షాప్ నుంచి 4, రాయన్‌పాడు నుంచి 4, తిరుపతి నుంచి నలుగురు ఉద్యోగులు ఉన్నట్లు వెల్లడించారు.

అదే విధంగా పర్సనల్ డిపార్ట్‌మెంట్ నుంచి పలువురు అధికారులు, మెడికల్ అధికారి కూడా వెళ్లినట్లు తెలిపారు.

కేన్సర్, మూత్రపిండాల వ్యాధులకు ప్రభుత్వసేవలు, కార్యచరణకు సిబ్బంది కొరత అడ్డంకి

ప్రభాతవార్త-నందిగామ్మ నందిగామ. జనవరి 28.ప్రభాతవార్త: సామాన్య,మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ వైద్య శాలల్లో ఆధునీక వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి.వీటి కార్యచరణకు సిబ్బంది కొరత ప్రధాన అడ్డంకి మారింది.ఖరీదయిన వైద్యసేవలు,పలురకాల వ్యాధుల నిర్ధారణ పరీక్షలు ఇప్పుడు పూర్తిగా ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి.ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పలు నూతన పథకాలను అమలుకోసం ఇబ్బడి ముబ్బడిగా నిధులు మంజూరు చేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పోషకాం లభ్యత, ప్రాథమిక, సాధారణ వైద్యసేవల పరంగా పొరుగుదేశాలకన్నా చాలా దిగువస్థాయిలో వున్న దేశాన్ని ముందంజన ఉంచేందుకు ప్రభుత్వం ప్రయత్ని స్తుంది. ఆరోగ్యభద్రత,బీమా విషయాల్లో ప్రజలకు పలు పథకాలను అందుబాటులోకి తీసుకుని వస్తుంగి. ఇందుకు అనుగుణంగా కేంద్రం 2016–17 ఆర్థిక ప్రణాళికలో రూ.37061కోట్లు కేటాయించింది. దీనివలన జిల్లా ఆరోగ్యకేంద్రాలు, ప్రాంతీయ, సామాజిక, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు పలురకాల వైద్యపరీక్షలు అందుబాటులోకి వస్తాయి. భారతదేశంలో అత్యధికంగా వున్న మూత్రపిండాల వ్యాధి, రొమ్ము, సర్వికల్ క్యాన్సర్‌ల నియంత్రణకు అవసమయిన చర్యలనుకేంద్రం తీసుకొంది.వీటిలో అతి ముఖ్యంగా క్యాన్సరును నిర్ధారణ పరీక్షలు, డయాలిసిస్ సేవలు అందుబాటులోకి వస్తాయి. వాటితో పాటుగా క్యాన్సర్ నియంత్రణకు ఉద్దేశించిన మందుల ధరలను సగానికి సగం తగ్గిస్తారు,ఇందుకు అనుగణంగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వీటిని అమలుచేస్తుంది.కేంద్రం అమలులోకి తెచ్చిన పథకాలయినా ఆయా రాష్ట్రాల్లో ఆయా పేర్లతో ఈ



క్యాన్సర్,మూత్రపిండాల వ్యాధిగ్రస్తులు

పథకాలు అమలులో వున్నాయి.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ ఆరోగ్యమస్తు తదితర పేర్లతో వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి.మేడ్‌ఆల్ ప్రయోగశాల ద్వారా స్కాన్, రక్తపరీక్షలు, అత్యవసరంగా అన్‌లైన్ నివేదికలు అందుబాటులోకి వచ్చాయి.నిజానికి ఆరోగ్యసేవలు పరంగా చూసుకున్నప్పుడు భారతదేశం ప్రపంచంలో 125వ స్థానంలో వుంది.పోషకాహారం లభ్యత,ప్రాథమిక వైద్యసేవలు పరంగా భారతదేశం 95వ స్థానంలో వుంది.మనదేశం కన్నా బాగా వెనుకబడి వున్న బంగ్లాదేశ్ వైద్యసేవలు పరంగా30 స్థానంలో, పోహకాహారం,ప్రాథమిక ఆహారం లభ్యతపరంగా 94స్థానంలో ఉంది.అంతేకాకుండా మనదేశంతో పొల్చుకుంటే ఆరోగ్యసేవలు పరంగాని, పోషకాహం లభ్యత పరంగా గాని శ్రీలంక,బ్రెజిల్,దక్షిణాఫ్రికా, చైనా, రష్యాలు అత్యంతమెరుగ్గా వున్నాయి. అత్యాధునీకవైద్యసదుపాయాలను గ్రామీణ ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తుంది. భారతదేశంలో ప్రస్తుతం ఆరోగ్యరక్షణ చర్యలకోసం జిడిపిపరంగా చూస్తే 1.3శాతం నిధులు మాత్రమే కేటాయిస్తున్నారు.తాజాగా కేంద్రం ప్రభుత్వం 2.5శాతంకు పెంచాలని ప్రయత్నిస్తుంది. భారత వైద్య సంఘం ఈ మొత్తాన్ని 5శాతం పెంచాలని కోరుతుంది. జౌట్‌ఆఫ్ ప్యాకెటలే ప్రోబల్సమ్, జనజౌష దీయో జన, నేషనల్ డయాలాసిస్ సర్వీసెస్ ప్రోగామ్ (ఎన్‌డిఎస్‌పి)లను స్థిరంగా అమలుచేయాలని యత్నిస్తుంది.అత్యదికంగా వున్న మూత్రపిండాల సమస్యను గుర్తించి చర్యలు తీసుకుంటుంది.గత ప్రభుత్వ కాలంలోనే జాతీయ ఆరోగ్యమిషన్ పరిధిలో ఈ ప్రతి పాదనలు వచ్చినా, ఇప్పుడు కార్యచరణ ముమ్మరం చేస్తు న్నారు. అందులో భాగంగానే రాష్ట్రీయ స్వస్థతాబీమా యో జన స్థిరంగా అమలు చేస్తు న్నారు.ప్రస్తుతం ఈ పథకం కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ పరిదిలోకి వచ్చింది.ఈ పథకం పరిధిలో దారిద్ర్యరేఖకు దిగు వనున్న కుటుంబాలకు రూ.30000 వార్షిక ఆరోగ్య బీమా వర్తిస్తుంది.11 అసంఘటిత వృతి రంగాలకు చెందిన వారికి ఈపథకం ప్రధానంగా ఉపాధిహామీ వర్గాలకు ప్రయోజన లభిస్తుంది.ఇందుకోసం రూ.1500కోట్లు కేటాయించారు.వీటిని వేర్వేరు పేర్లుతో ఆయా రాష్ట్రాలను అమలులోకి తీసుకుని వస్తుంది.జన్‌జౌషదీ కార్యక్రమం ద్వారా జనరిక్మ ఒదులను 15 రాష్ట్రాల్లో 170 మందుల దుకాణాల ద్వారా అమలులోకి తీసుకుని వస్తున్నారు.దీనివలన గ్రామీణ ప్రాంతాల్లో మందుల వినియోగంపై ప్రజలకు 80శాతం ఖర్చు తగ్గుతుంది.ఎన్‌డిఎస్పీ కార్యక్రమం కింద మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు, ప్రధానం మధుమేహం ద్వారా మూత్రపిండాల సమస్య ఎదుర్కొనేవారికి సేవలంది స్తారు.అయితే దురదృష్టవశాత్తు ప్రభుత్వం అనేక పథకాలను అమలులోకి తీసుకుని వస్తున్నా, వాటిని కార్యచరణలోకి తీసుకుని రావటానికి ఆరోగ్యకేంద్రాల్లో భారీగా సిబ్బంది కొరత వుంది.దేశంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో నిపుణత కలిగిన మూడువేలమంది వైద్యుల పోస్టులు భర్తీ కావాల్సివుండగా ఆంధ్రప్రదేశ్‌లో 420మంది పిహెచ్‌సిలో తగినంత మంది వైద్యులు లేరు.సామాజిక,ప్రాంతీయ,జిల్లా వైద్య కేంద్రాల్లో రెడియా లాజీ, సోన టాలాజీ, రక్త పరీక్షల సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితి అధికమిస్తే సామాన్యలకు ఖరీదయిన వైద్యముంగి టకొచ్చి నట్లే.!

రెండు దశాబ్దాలలో గోవా సమాజ సంపద మాయం?

-ప్రముఖ జియాలజిస్టు ప్రొఫెసర్ అశోక్‌దేశాయ్

-అరుదైన లాటిరైట్ నిల్వలు ఖాళీ అవుతున్నాయి

-దేశసంపదైన గోవా సంపదను కాపాడుకోవాలి



పనాజి,జనవరి28,ప్రభాతవార్త గోవా పరిసర ప్రాంతాలలోనూ సముద్ర గర్భంలోనూ సహజసిద్ధంగా విరివిగా దొరికే వివిధ రకాల ఖని జాలురబోయే రెండు దశాబ్దాలలో కనుమరుగయ్యే అవకాశం ఉందని ప్రముఖ జియాలజిస్టు ప్రొఫెసర్ అశోక్‌దేశాయ్ గోవాలో జరిగిన పుస్తకా విష్కరణ సభలో అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆయన రాసిన జియాలజీ అండ్ మినరల్ రిసోర్సెస్ ఆఫ్ గోవా పుస్తకాన్ని ఆదివారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ డైరెక్టర్ ప్రొఫెసర్ సునీల్ కుమార్ సింగ్ ఆవిష్కరించారు.

అశోక్ దేశాయ్ తన పుస్తకంలోని విషయాలను వివరిస్తూ.... గోవా సంపద తరిగిపోకుండా అరుదైన ఖనిజాలను కాపాడుకొనే ప్రయత్నంతో ప్రభుత్వాలు ముందుకు రావాలని అన్నారు. ఎర్రటి ముద్దలా ఉండి గోవా అంతటా విరివిగా దొరికే లాటిరైట్ అనే ఖనిజం చాలా అరుదైనదని, అందులో 15 రకాల పదార్థాలు ఉంటాయని వివరించారు.అవి భూమిపై అరుదుగా లభించేవని తెలిపారు. అభివృద్ధిచెందిన దేశాలు వర్ధమాన, అభివృద్ధిచెందుతున్న దేశాల ఖనిజ సంపదపైనే ఎక్కువగా ఆధారపడి ఉండటంవల్ల ఆయా దేశాలలో సంపద ఆవిరైపోతోందని ఆందోళన వెలిబుచ్చారు.

గోవా సంపద జాతీయ సంపద అని భారతదేశానికి ఆదాయంతో పాటు పేరు ప్రతిష్టలను తెచ్చిపెడుతున్న ఖనిజ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

సీమలో హైకోర్టు ఏర్పాటుకు ఆందోళన

--మూకుమ్మడిగా రోడ్డెక్కిన న్యాయవాదులు

-తెరపైకి శ్రీబాగ్ ఒప్పందం

--శివరామన్ కమిటీ సిఫారసు అమలుకు సూచన

--ఇతర రాష్ట్రాల తరహా హైకోర్టు ఏర్పాటుకు డిమాండ

(వి.ఎ.నారాయణ అమరావతి)

అమరావతి,జనవరి28,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర విభజన అనంతరం అత్యంత వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు పెద్దగా చెప్పుకోతగ్గ కేంద్ర సంస్థలు,పరిశ్రమలు,సంస్థలు ఏర్పాటులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూపారనేది జగమెరిగిన సత్యం.అత్యంత వెనుకబడిన సీమ జిల్లాల్లో ఏప్రాంతంలోనైన హైకోర్టునైనా స్థాపించాలని సీమ జిల్లాలతోపాటు నెల్లూరు జిల్లాలకు చెందిన న్యాయవాదులు గత కొంతకాలంగా ఆందోళన చేపట్టారు.అయితే ప్రభుత్వం నుంచి ప్రకటన రాకపోవడంతో న్యాయవాదులు మూకుమ్మడిగా రోడ్డెక్కి ఆందోళనను ఉధృతం చేస్తున్నారు.ఆంధ్ర,రాయలసీమ ప్రాంతాల ప్రజలమధ్య నెలకొన్న విభేదాలను తొలగించడానికి 1937లో ఇరుప్రాంతాల ప్రజలను ఏకం చేయడానికి శ్రీబాగ్ ఒప్పందంతో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కావడం ఆ ఒప్పందంలోనే రాష్ట్ర రాజధాన్ని కాని,హైకోర్టును కాని సీమవాసులు కోరితే ఏదోఒకటి తప్పక ఇవ్వాల్సి ఉంది.రాష్ట్రం ఏర్పడిన అనంతరం 1953అక్టోబర్ 1న కర్నూల్ కేంద్రంగా రాజధానిని,1954లో జూలై 5న గుంటూరులో హైకోర్టును ఏర్పాటుచేశారు.ఈ నేపథ్యంలో సీమ జిల్లాల్లో ఏదో ఒక ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటుపై శ్రీబాగ్ ఒప్పందాన్ని న్యాయవాదులు తెరపైకి తెచ్చారు.అలాగే రాష్ట్ర విభజన సమయంలో శివరామన్ కమిటీ రాష్ట్రంలోని 13జిల్లాల్లో పర్యటించి హైకోర్టు సీమలో ఏర్పాటుకు సానుకూలత వ్యక్తం చేస్తూ 2014,ఆగస్టు 30న కేంద్ర హోంశాఖకు ఆకమిటీ నివేదిక సమర్పించినా ఆనివేదిక బుట్టదాఖలైనట్లు ఆరోపణలున్నాయి.ఇకపోతే పలు రాష్ట్రాల్లో హైకోర్టుల ఏర్పాటు విషయానికొస్తే కేరళలోని కొచ్చిన్,మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్,ఒడిశాలోని కటక్, చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్,ఉత్తరాఖండ్‌లోని నైనిటాల్‌లో ఏర్పాటుచేసిన హైకోర్టులన్నీ రాష్ట్ర రాజధానిలో ఏర్పాటుచేయలేదు.అలాగే సంబంధిత రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల హైకోర్టు బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఒక మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రెండు బెంచ్‌లను ఏర్పాటుచేసినా ఆ రాష్ట్ర రాజధానిలో బెంచ్‌లను కూడా ఏర్పాటు చేయలేదు. 29రాష్ట్రాల్లోను,9కేంద్ర ప్రాంతాల్లో 24హైకోర్టులు, 14హైకోర్టు బెంచ్‌లుండగా దేశంలో ఏడు రాష్ట్రాల్లో రాజధాని కేంద్రాల్లో హై కోర్టు ఏర్పాటు చేయలేదని పాఠకులకు విధితమే. ఇదిలా ఉండగా విభజన చట్టంలో సెక్షన్ 30 ప్రకారం నూతన హైకోర్టు ఏర్పాటు చేసేవరకు హైద రాబాదలోని ఉమ్మడి రాష్ట్రంలో హైకోర్టును కొనసాగించవచ్చు.సెక్షన్ 31ప్రకారం ఆంధ్రరాష్ట్రానికి ఒక ప్రత్యేకకోర్టు ఏర్పాటుపై రాష్ట్రపతి నోటిఫై చేయడానికి సమయం ఆసన్నమైనందున సీమ జిల్లాలలో ఏర్పాటుకు నోటిఫైకి న్యాయవాదులు విజ్ఞప్తిచేస్తున్నారు.ఉమ్మడి రాజధానిలో హైకోర్టును విభజన చట్టంప్రకారం పదేళ్ళపాటు హైదరాబాదును ఉమ్మడి రాజధానిలో కొనసాగించుకోవచ్చని ఇప్పటికే కేంద్రహోం శాఖ ప్రకటించింది. అయితే రాష్ట్రపతి నోటిఫైచేస్తే ఎప్పటికైనా ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పవచ్చును.రాష్ట్ర రాజధాని ఏర్పాటుపై ఏ ప్రాంతంలో ఏర్పాటుచేయాలనేది విభజన చట్టంలో కనబరచలేదు.విభజన చట్టం పార్టు–2లోని 5వసెక్షన్‌లో అవతరణ దినం అనంతరం పదేళ్ళ తర్వాత హైకోర్టును ఆంధ్రప్రదేశ్‌కు తూ.చ.తప్పక తరలించాల్సి ఉంటుంది.ఇక రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వస్తే ఇప్పటికే గుంటూరు జిల్లాలో అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అలాగే అమరావతి రాజధానిలో హైకోర్టు భవనాలు, న్యాయ మూర్తులు, ఉద్యోగుల నివాసం నిమిత్తం స్థలసేకరణ చేసి న్యాయస్థానం నిర్మాణం కోసం స్థలసేకరణ పూర్తిచేసి లండన్‌కు చెందిన నార్మన్‌ఫోస్టర్ అండ్ పార్టనర్స్ సంస్థ డిజైన్లను ఇవ్వడం వాటిని ప్రభుత్వం ఆమోదించడం జరిగింది.రాష్ట్ర విభజన ముందు తెలంగాణ ఉద్యమం తరహాలో సమైఖ్యాంధ్ర ప్రజలు ఆందోళన చేపట్టడంలో విఫల మయ్యారనేది జగమెరిగిన సత్యం.ఇకపోతే గుంటూరు జిల్లాలో హైకోర్టు నిర్మాణానికి స్థలసే కరణ, నిధులు సమకూర్చుకోవడం ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది.అయితే సీమ జిల్లాలకు చెందిన న్యాయవాదులు ప్రస్తుతం హైకోర్టును సీమజిల్లాల్లో ఏర్పాటుకు సీమజిల్లాల వ్యాప్తంగా న్యాయవాదులు రోడ్డెక్కారు.ఒకవేళ అమ రావతిలో హైకోర్టు ఏర్పాటు చేసినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదు.

మంగంపేటలో భాగస్వామ్యంతో భారీ ప్రాజెక్టు

రూ.130కోట్లతో 123ఎకరాల్లో బెరైటిస్ కర్మాగారం

65లక్షల టన్నుల సిఅండ్‌డి ముగ్గురాయి అమ్మకానికి అద్భుత అవకాశం

ఓబులవారిపల్లె, జనవరి28, ప్రభాతవార్త ఎపిఎండిసి యాజమాన్యం మిగిలి ఉన్న ముగ్గురాయి అమ్మకానికి మంచి ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఓఎన్‌జిసికి సంబంధించి నీవ్‌అయోబ్ అనే శాఖతో ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో మంగంపేట ప్రాంతంలో ఎపిఎండిసి, ఓఎన్‌జిసి భాగస్వామితో దాదాపు 130కోట్ల వ్యయంతో భారీ బెనిఫికేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది. దీంతో గత కొన్ని దశాబ్ధాలుగా మరుగున పడి ఉన్న 65లక్షల టన్నుల సిఅండ్‌డి ముగ్గురాయికి మోక్షం లభించింది. ఈ భారీ పరిశ్రమను ఓఎన్‌జిసి 49శాతం, ఎపిఎండిసి 51శాతంతో నిర్మించేందుకు కంఖనం కట్టుకుంది. రేపో మాపో దీన్ని ఒప్పందం కుదుర్చుకునేందుకు నీవ్‌అయోబ్ శాఖతో అగ్రిమెంట్ చేసుకోనుంది. ఇదే జరిగితే మంగంపేటలో ముగ్గురాయికి మరింత గిరాకీ పెరిగినట్లే అవుతుంది. ఈ ప్రాజెక్టుతో ప్రతి రోజు 4వేల టన్నుల సిఅండ్‌డి ముగ్గురాయిని పొడర్ చేసి ఓఎన్‌జిసి కంపెనీకి విక్రయించనుంది. యేటా లక్షా50వేలు నుంచి 2లక్షలు టన్నుల వరకు ముగ్గుపొడిని ఓఎన్‌జిసికి విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతి యేటా 4లక్షల టన్నుల ముగ్గురాయిని కూడా విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు సన్నద్ధం చేసుకుంది. ఇదే జరిగితే 6,7సంవత్సరాల్లో మంగంపేట బెరైటిస్ కంపెనీలో ఎన్నో దశాబ్ధాలుగా నిల్వ ఉన్న సిఅండ్‌డి ముగ్గురాయి పూర్తిగా విక్రయానికి నోచుకుంటుంది. గతంలో ఓ ప్రైవేటు కంపెనీకి చెందిన ఐబిసితో ఓఎన్‌జిసి పొడర్ వాడేందుకు ఎపిఎండిసి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. రాయిని ప్రైవేటు కంపెనీకి విక్రయించి ముగ్గురాయి వ్యాపారాన్ని



అమ్మకానికి సిద్ధంగా ఉన్న సిఅండ్‌డి ముగ్గురాయి

నిర్వహించేందుకు చేసుకున్న ఒప్పందం ధరల వత్యాసంతో బెడిసి కొట్టింది. దీంతో గత ఐదారేళ్లుగా ప్రైవేటు సంస్థ పొడర్‌ను వాడేందుకు సిఅండ్‌డి ముగ్గురాయిని కొనుగోలు చేయలేకపోయింది.

గతంలో 1500 లోగ్రేడ్ బెరైటి టన్ను ధర ఉన్నప్పటికీ ఈ ఖనిజాన్ని విక్రయించి సంస్థకు ఆదాయం తేవాలన్న యోచనతో అప్పటి ఎండిలు టన్ను వెయ్యిరూపాయలకే ప్రైవేటు కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఆ సంస్థ యజమానులు వెయ్యిరూపాయలు కంటే మరీ తక్కువతో టన్ను ముగ్గురాయి అందచేయాలని కోర్టును ఆశ్రయించారు. దీంతో ఒకటికి ఒకటి ముడిపడి ఖనిజాభివృద్ధి సంస్థ అభివృద్ధి కుంగిపోయి ఆదాయానికి భారీ గండి పడింది.

ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా అంచలంచెలుగా ఆదాయం వైపు సంస్థ ఖనిజాన్ని ఉత్పత్తి చేసి విక్రయించి నెట్టుకొస్తున్న ప్రస్తుత ఎండి వెంకయ్యచౌదరి మంచి నిర్ణయమే తీసుకున్నారు. భారీ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ఓఎన్‌జిసి కంపెనీని భాగస్వామ్యంగా చేర్చుకోవడం విశేషం. ఇదే జరిగితే మంగంపేట బెరైటిస్ ఖనిజానికి మహార్ధశ వచ్చినట్లవుతుంది. గతంలో ఎంతో మంది ఎండిలు విక్రయించలేని లోగ్రేడ్ ముగ్గురాయిని ప్రస్తుతం ఉన్న ఎండి విక్రయించి ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయాన్ని సంపాదించి పెట్టిన ఘనత కూడా ఈయనకే దక్కుతుంది. దీని కోసంగానే 123ఎకరాల బంజర భూమిని కూడా ఎపిఎండిసి సంస్థ కొనుగోలు చేయడం జరిగింది. పరిశ్రమను ఎపిఎండిసి నేరుగా స్థాపించడం కంటే భాగస్వామ్యంతో స్థాపించడమన్నది విశేషం. ఎంతో కాలం నుంచి ఓఎన్‌జిసి ఆటల కోసం పడరాని పాట్లు పడుతున్న ఎపిఎండిసి యాజమాన్యం ఒక్కసారిగా సంస్థ వ్యాపారాన్ని ముందంజలో నడిపేందుకు ఓఎన్‌జిసిని భాగస్వామి పేరుతో వలలో వేసుకుంది. దీనికి గాను 49శాతం ఓఎన్‌జిసి కంపెనీలోనే నీవ్‌అయోబ్ శాఖ పెట్టుబడులు పెట్టే 51శాతం ఎపిఎండిసి పెట్టుబడులు పెట్టి భారీ స్థాయిలో ఎక్కడా ఏ కంపెనీలు ఏర్పాటు చేయని విధంగా బెనిఫికేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి భారీ స్థాయిలో మిగిలి ఉన్న ముగ్గురాయిని విక్రయించేందుకు శ్రీకారం చుట్టింది.

భూ వివాదంలో ఉమామహేశ్వరరావు

బోండా ఉమా భార్య సుజాతపై కేసు నమోదు
స్వాతంత్ర్య సమరయోధుల భూమిపై వివాదం
రూ.40 కోట్ల విలువైన భూమి కబ్జా



విజయవాడ క్రైం,జనవరి 28,ప్రభాతవార్త: టిడిపి అధినాయకులు కొంత మందికి నేరచరిత ఉందని, అక్రమాలకు, భూకబ్జాలకు పాల్పడుతున్నారనే వార్తలు రాష్ట్ర వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నేపథ్యంలో తాజాగా విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు కుటుంబ సభ్యులపై మరో భూ వివాదం వెలుగులోకి వచ్చింది. ఉమా భార్య సుజాతతో పాటు మరో ఏడుగురిపై అక్టోబరు 23 2017న మంగళగిరి సిఐడి అధికారులు కేసు నమోదు చేశారు. తనను మోసం చేశారని మొగల్రాజపురానికి చెందిన కె.సురేష్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళగిరి సిఐడి పోలీసులు ఛీటింగ్, ఫోర్జరీ,కుట్ర తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఇందులో నిందుతులుగా ఉన్న బోండా ఉమామహేశ్వరరావు భార్య సుజాత అప్పట్లో రవితేజ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈమెతో పాటు విజయవాడకు చెందిన అబ్దుల్ మస్తాన్ ,విజయవాడ, కృష్ణలంక, భ్రమరాంబపురానికి చెందిన రామిరెడ్డి కోటేశ్వరరావు,తూర్పు గోదావరి జిల్లా,కొంగొండు గ్రామానికి చెందిన తిరుమలరాజు వీర వెంకట సూర్యనారాయణ వర్మ,హైదరాబాద్,అమీర్‌పేటకు చెందిన గుంటుపల్లి అశ్వథ వెంకట రామారావు,నున్నకు చెందిన యెరకరెడ్డి సింధూష్‌రెడ్డి, సత్యన్నారాయణపురానికి చెందిన వోలేటి సీతామహాలక్ష్మి,విజయవాడ లబ్బీపేటకు చెందిన మాగంటి బాబులపై ఎసి సిఐడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎంఎల్‌ఏ అనుచరులు స్వాతంత్ర్య సమరయోధుల భూమిని తప్పుడు పత్రాలతో తనఖా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారనే ఆరోపణలు ప్రసార మాధ్యమాలలో వెల్లువెత్తాయి. సురేష్ బాబు ఫిర్యాదుపై పై 8 మందిపై సిఐడి అధికారులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా ఇందులోని ఒక వ్యక్తి తనను బోండా ఉమా అనుచరులు బెదిరిస్తున్నారంటూ విజయవాడ పోలీస్ కమీషనర్ గౌతం సవాంగ్‌ను ఆశ్రయించినట్లు తెలియవచ్చింది.భూమి విలువ రూ.40 కోట్ల వరకు ఉంటుందని అంచనా.రిజిస్ట్రేషన్ కార్యాలయంకు తీసుకెళ్ళి తనఖా రిజిస్ట్రేషన్ పేరుతో సంతకాలు పెట్టించుకొని,ఆనక భూమిని కొనుగోలు చేసినట్లుగా రికార్డులు తారుమారు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అంతేకాక ఇందులోని ఒక వ్యక్తిని తమకు అనుకూలంగా సిఐడి అధికారులకు స్టేట్‌మెంట్ ఇవ్వాలంటూ బోండా అనుచరులు బెదిరింపులకు గురిచేస్తున్నారని సదరు వ్యక్తి ఆరోపించడంతో అది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనానికి తెరతీసింది.ఈ నేపథ్యంలో సదరు వ్యక్తి అయిన కోటేశ్వరరావు తనకు ప్రాణ రక్షణ కల్పించాలని విజయవాడ పోలీస్ కమీషనర్ గౌతం సవాంగ్‌ను ఆశ్రయించాడు.అసలే ఎన్నికలు త్వరలో రానున్న నేపథ్యంలో బోండా ఉమామహేశ్వరరావుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఇది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనానికి తెరతీసింది.

తన కుటుంబ సభ్యులపై భూ కబ్జా చేసినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కొందరు వైసిపి నేతలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గతంలో అబ్దుల్ మస్తాన్ అనే వ్యక్తి నుండి రవితేజ బయోటెక్ కంపెనీ డైరెక్టర్‌గా ఉన్న తన భార్య సుజాత పేరు మీద డెవలప్‌మెంట్‌కు తీసుకున్నామని, దాని నిమిత్తం అగ్రిమెంట్ చేయించుకున్నామన్నారు. అయితే ఇది స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిందా కాదా అనేది తమకు తెలియదని, మస్తాన్,సురేష్ అనే వ్యక్తుల మధ్య ఈ భూమికి సంబంధించి సివిల్ తగాదాలు ఉన్నాయని తెలిసిన తర్వాత తాము చేసుకున్న అగ్రిమెంటును కూడ రద్దు చేసుకున్నామన్నారు. వైసిపి లోని కొంతమంది వ్యక్తులు,కొన్ని మీడియా సంస్థలు ఆరోపిస్తున్నాయే తప్ప ఎటువంటి వాస్తవం లేదని బోండా ఉమా అన్నారు. దీనిపై కొనుగోలు చేసేటపుడు లీగల్ ఒపీనియన్ కూడ తీసుకున్నామని, రద్దు చేసుకున్న పత్రాలను సిఐడి డిజికి ఇప్పటికే సమర్పించామన్నారు.కావాలని దీనిని వైసిపి నాయకులు రాజకీయంగా వివాదం సృష్టించాలనే ఉద్దేశ్యంతోనే దీనిని తనకు వ్యతిరేకంగా తెరపైకి తీసుకొచ్చి,లబ్ది పొందాలని చూస్తున్నారని పేర్కొన్నారు.



ఆదివారం బాలోత్సవాలు ముగిసిన అనంతరం చిన్నారులకు బహూమతులను అందజేస్తున్న రయలసీమ రంగస్థలి కళా ఛైర్మన్ గుండాలగోపినాధరెడ్డి, తదితరులు

తిరుపతిలో ముగిసిన బాలోత్సవాలు

తిరుపతి,జనవరి 28 ప్రభాతవార్త: రాయల సీమరంగ స్థలి కళాసంస్థ ఆధ్వర్యంలో మూడురోజులపాటు అంగరంగవైభవంగా జరిగిన శ్రీకృష్ణదేవరాయ సంగీత సాహిత్యనృత్యకళాత్సోవాలు ఆదివారంతో ముగిశాయి. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో జరిగిన ఈ కళోత్సవాలలో చివరిరోజు ఆదివారం అద్భుతంగా ప్రావీణ్యం కనబరిచిన కళాకారులకు,చిన్నారులకు రాయలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాలగోపీనాధరెడ్డి బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఉదయం 10.30గంటలకు జరిగిన నృత్యపోటీల్లో శ్రీనివాసకల్యాణం నాటకం ఆహుతులను ఆకట్టుకుంది. ఎంతో నైపుణ్యంతో కళాకారులు అలనాటి చరిత్రను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. తెలంగాణారాష్ట్రం కరీంనగర్‌కు చెందిన శనిగరం శ్రేష్ట,కృష్ణాజిల్లాకు చెందిన చావలి ఆమని, కాకినాడకు చెందిన నీలిమలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

తిరుమలలో కొనసాగుతున్న భక్తులు

శ్రీవారి దర్శనానికి 12గంటలు

తిరుమల,జనవరి 28 ప్రభాతవార్తప్రతినిధి: వారాంతపు సెలవులతో కలియుగవైకుంఠం ఏడుకొండలు ఆదివారం సాయంత్రానికిభక్తజనసంద్రంగా మారింది. తిరుమలకు లక్షలమంది భక్తులు చేరుకోవడంతో భక్తులు గదులకోసం బారులుతీరారు. శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తిరుమలకొండకు చేరుకున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో ఆదివారం సాయంత్రానికి వైకుంఠం-2లో అన్నికంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 10గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 55,545వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. పెరిగినభక్తులతో తిరుమలకొండ కిటకిటలాడుతోంది. భక్తులు సమర్పించిన హుండీ కానుకల లెక్కింపుల్లో 3.01కోట్లు ఆదాయం చేకూరింది.



అదనపు కట్నం వేధింపులకు వివాహిత బలి..!

తీవ్ర మనస్తాపంతో పుట్టినింట్లో ఆత్మహత్య చేసుకున్న వైనం

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త: పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నం చాలదని అదనపు కట్నం తీసుకురావాలన్న అత్తింటి వేధింపులు అధికం కావడంతో అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణానికి చెందిన వివాహిత మహిళ నాగమల్లి అరుంధతి (27) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకొంది. మృతురాలి తండ్రి గోపాల్, ఉరవకొండ సీఐ సయ్యద్ చిన్నగౌస్, ఎస్ఐ పి.జనార్ధనాయుడు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే.. పట్టణంలోని శ్రీ లక్ష్మినరసింహ కాలనీలో నివాసముంటూ రేడియో మెకానిక్‌గా జీవనం సాగిస్తున్న నాగమల్లి గోపాల్ రెండో కుమార్తె అయిన నాగమల్లి అరుంధతికు 4 సంవత్సరాల క్రితం కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా మోకా గ్రామానికి చెందిన మేడం దేవేంద్రతో వివాహం జరిగింది. బళ్లారి అపోలో మెడికల్ దుకాణంలో పనిచేస్తున్న దేవేంద్రకు పెళ్లి సమయంలో 60వేల రూపాయల నగదుతోపాటు 5 తులాల బంగారాన్ని కట్నంగా ఇచ్చారు. అయితే పెళ్లైన నాటి నుండి భర్తతోపాటు అత్త హనుమక్క, బావ పాలాక్షి (భర్త అన్న)లు నీవు కట్నం తక్కువగా తెచ్చావని, నీపై మాకు అనుమానాలు వున్నాయని అదనపు కట్నం తీసుకురావాలని ప్రతినిత్యం ఇబ్బంది పెడుతూ వచ్చేవారు. ఈక్రమంలోనే అరు ంధతి తల్లిదండ్రులు రాధమ్మ, గోపాల్ దంపతులు ఇతర పెద్ద మనుషులతో కలిసి భర్త, అత్త, బావలకు ఎంత నచ్చజెప్పినా వారిలో మార్పు రాలేదు. ఈక్రమంలో గత రెండు నెలల క్రింద అరుంధతిని అదనపు కట్నం తీసుకురమ్మని తిట్టి, కొట్టి ఇంటి నుండి గెంటి వేయడంతో ఏడాదిన్నర వయస్సుగల పాపతో ఆమె పుట్టినింట్లో వుంటోంది. ఇటీవల భర్తతోపాటు అత్తింటివారు ఫోన్‌చేసి అదనపు కట్నం తీసుకురావాలని లేకుంటే మరో పెళ్లి చేసుకుంటానని బెదిరించడంతో తీవ్ర మనోవేదనకు గురైన అరుంధతి జీవితంపై విరక్తి చెంది గత 26వ తేదిన పుట్టినింట్లో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి ఆందోళనకరంగా వుందన్న వైద్యుల సూచనల మేరకు అనంతపురంలోని సవేరా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి ఆమె మృతి చెందడటంతో మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. మృతురాలి తండ్రి గోపాల్ పిర్యాదు మేరకు స్థానిక తహశీల్దార్ అనీల్‌కుమార్‌కు సమాచారం అందించిన పోలీసులు గుంతకల్లు డీఎస్పీ శ్రీధర్‌రావు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసుకొని శవ పరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అదనపు కట్నం వేధింపులపై పలు సెక్షన్ల క్రింద కేసు నమోదుః

వివాహిత మహిళ అరుంధతిని అదనపు కట్నం తీసుకురమ్మని వేధించడంతోపాటు ఆమె ఆత్మహత్య చేసుకోవడానికి పురిగొల్పడంపై 498 (ఎ), 304 (బి), 34 ఆర్/డబ్ల్యూ ఐపిసి, 3 అండ్ 4 డౌరి ప్రొబిషన్ యాక్ట్ క్రింద మృతురాలి తండ్రి గోపాల్ పిర్యాదు మేరకు మృతురాలి భర్త దేవేంద్ర, అత్త హనుమక్క, బావ పాలాక్షిలపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉరవకొండ సీఐ సయ్యద్ చిన్నగౌస్, ఎస్ఐ పి.జనార్ధననాయుడులు తెలిపారు.

ఆసుపత్రిలో మిన్నంటిన రోదనలుః

ఆసుపత్రికి పెద్దఎత్తున తరలివచ్చిన మృతురాలి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో ప్రభుత్వాసుపత్రి మిన్నంటింది. అమాయకురాలిని అదనపు కట్నం కోసం వేధించి ప్రాణం తీశారని మృతురాలి తల్లిదండ్రులతోపాటు బంధువులు బోరున విలపించారు. కాగా తల్లి మరణించిందని తెలుసుకోలేని ఏడాదిన్నర వయస్సుగల మృతురాలి కుమార్తె శ్రీ శరణ్య అమాయకత్వం పలువురిని కలిచివేసింది.

తిరుపతి వేదవర్సిటీలో సరస్వతీ యాగం



ఆదివారంతి రుమలలో భీష్మ ఏకాదశి పురస్కరించుకుని సరస్వతీయాగం నిర్వహిస్తున్న దృశ్యం

తిరుమల,జనవరి 28ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఆదివారం భీష్మ ఏకాదశి పురస్కరించుకుని సరస్వతీయాగం నిర్వహించారు. వేదవర్సిటీ ప్రాంగణంలోని మహావిష్ణువు యాగశాలలో ఆచార్య అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు నిర్వహించారు. సరస్వతి ఆలంకారంలో శ్రీరూ సమేత శ్రీశ్రీనివాసమూర్తి ఉత్సవమూర్తులను కొలువుతీర్చారు. ముందుగా విశ్వక్సేన పూజ,పుణ్యాహవచనం, సరస్వతి కంకణపూజ కుంభారాధన,అగ్నిప్రతిష్ట చేశారు. పూర్ణాహుతితో యాగం ముగిసింది. అనంతరం వేదవిద్యార్థులకు కంకణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్‌వో ఆకేరవికృష్ణ దంపతులు, రిజిస్ట్రార్ విశ్వనాథ్, సుబ్రమణ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం రీజియన్‌కు త్వరలో 50 కొత్త బస్సులు..!

గత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే రూ.34 కోట్ల నష్టం తగ్గింది
రాత్రి ఉరవకొండ డిపో ఆకస్మిక తనిఖీలో ఆర్టిసి ఆర్ఎం చిట్టిబాబు

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త: అనంతపురం రీజియన్‌కు కొన్ని నెలల్లో 50 కొత్త బస్సులు వస్తున్నాయని ఇదివరకే 15 ఎక్స్‌ప్రెస్ బస్సులు రాగా వాటిని ఆయా డిపోలకు కేటాయించడం జరిగిందని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ చిట్టిబాబు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని ఆర్టీసీ డిపోను ఆదివారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన ఆయన ప్రాంగణంలోని ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నిర్వహణ అధ్వాన్నంగా వుండటంపై అసహనం వ్యక్తం చేసి సిబ్బందికి క్లాస్ తీసుకున్నారు. మీ ఇళ్లలోని మరుగుదొడ్లను ఇంత అధ్వాన్నంగా పెట్టుకుంటారా అంటూ సిబ్బందిని ప్రశ్నించారు. మరుగుదొడ్లలో నీళ్ల మాత్రమే వుంటే సరిపోతుందా వాటిని వినియోగించాలంటే చంబులు కూడా లేకపోతే ఎలా అంటూ ఆయన దగ్గరుండి చంబులు, డ్రమ్ములు తెప్పించి ఏర్పాటు చేయించారు. అంతే కాకుండా మరుగుదొడ్ల ముందున్న రాళ్ల రప్పలు, చెత్తాచెదారాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు. అనంతరం ఆయన తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్ వెడల్పు కోసం 25 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. రీజియన్‌లో ఆక్యుపెన్సీ రేషియో (ఒఆర్) 65 నుండి 70కు పెరిగిందని ఈపీకే 27 నుండి 30కు చేరిందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో రీజియన్‌కు 90 కోట్ల రూపాయలు నష్టం రాగా ఈ ఆర్థిక సంవత్సరంలో 34 కోట్ల రూపాయలు నష్టం తగ్గిందని తెలిపారు. నష్ట నివారణలో భాగంగా వృధా కిలోమీటర్లను తగ్గించి ఆదాయం తక్కువగా వచ్చే రహదారుల్లో బస్సులను నడుపడంలేదన్నారు. రోజుకు 1.5 కోట్ల రూపాయలు ఆదాయం రావాల్సి వుండగా కోటి రూపాయలు మాత్రమే వస్తోందని వివరించారు. ఈ సందర్భంగా డిపో నిర్వహణ తీరు, లాభనష్టాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

వెనుకబడ్డ బెస్తలను ఎస్టీల్లో చేర్చాలి

బెస్త గంగపుత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భీష్మ ఏకాదశి



ఆదివారం అనంతపురం పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బెస్త గంగపుత్ర సేవా సంఘం

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త: ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా విద్యాపరంగా చాలా వెనుకబడివున్న బెస్త, గంగపుత్ర, మత్స్యకారులను ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చి అన్నివిధానాలుగా ఆదుకోవాలని బెస్త గంగపుత్ర సేవా సంఘం డిమాండ్ చేసింది. భీష్మ ఏకాదశి, ద్వాదశిని పురస్కరించుకొని సంఘం ఆదివారం అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక క్లాక్‌టవర్ సర్కిల్‌లోగల తెలుగుతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించింది. అనంతరం ప్రభుత్వాసుపత్రికి చేరుకొని డాక్టర్ ఎర్రిస్వామిరెడ్డి సమక్షంలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రోత్సాహకాలులేక బెస్త కులస్థులు, గంగపుత్రులు, మత్స్యకారులు ఎదుగూ బొదుగూ లేకుండా కొట్టుమిట్టాడున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబు మాటలకే పరిమితం

పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధిపై శ్వేతపత్రం విడుదలకు డిమాండ్
ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బొత్స

ప్రభాతవార్త, విశాఖపట్నం : రాష్ట్రంలో పరిశ్రమలు వెల్లువెత్తితున్నాయని లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని, లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న ప్రచారం గ్లోబల్ ప్రచారం అని, వీటి వివరాలను పొందుపరుస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పని తీరును ఎండగడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై విరుచుకు పడ్డారు. నాలుగేళ్ళుగా అబద్దాలను ప్రచారం చేస్తూ చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలు వంచిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాలుగేళ్ళలో వచ్చిన పరిశ్రమల వివరాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై జిల్లాల వారీగా శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెట్టుబడుల కోసమే తాను దావోస్ పర్యటనకు వెళ్ళాలని నమ్మబలుకుతున్న చంద్రబాబు తాను నాలుగేళ్ళలో దోచుకున్నది స్విస్ బ్యాంకులో దాచుకోవడానికే దావోస్ పర్యటన లక్ష్యమని ఆరోపించారు. రాష్ట్రానికి పెట్టుబడుల కోసం దావోస్ వెళ్ళనక్కరలేదని ప్రత్యేక హోదా తీసుకువస్తే పెట్టుబడులు వాటంతట అవే వస్తాయని ఆయన వివరించారు. రాజశేఖర్ హయాంలో వచ్చిన పరిశ్రమలు తప్ప టీడీపీ హయాంలో రాష్ట్రంలో ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. బ్రాండిక్స్ కర్మాగారం స్థాపన ఘనత వైయస్‌దేనన్నారు. ఇలాంటి పరి శ్రమ ఒక్కటైనా రాష్ట్రానికి తెచ్చారా అన్ని ఆయన ప్రశ్నించారు విభజన చట్టంలో పొందుపర్చిన ప్రత్యేక హోదా, రైల్వేజోన్, దుగరాజపట్నం పోర్టు సాధన ఏపీ రాష్ట్ర హక్కని వాటిని దేహీ అంటూ అడుక్కోవాల్సిన అవసరం లేదని ఆయన ఎద్దేవా చేశారు. రైల్వేజోన్ విషయమై కేంద్ర మంత్రి సుజనా చౌదరి చేసిన వ్యాఖ్యలు అభ్యంతర కరమన్నారు. అనారోగ్యంతో బాధపడుతూనే దావోస్ పర్యటనకు వెళ్ళానని ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించుకుంటూ సానుభూతిని పొందడానికి కొత్త ఎత్తుగడలకు తెర తీశారని ఆయన ఆరోపించారు. మోసం, దగా, మాయ, వంచనలతోనే రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కేసుల నుంచి బైటపడేందుకే వైఎస్ఆర్‌సీపీ బీజేపీతో పొత్తుకు పాకులాడుతోందని చంద్రబాబు వ్యాఖ్యలుచేస్తున్నారని నోటుకు ఓటు కేసు నుంచి బైట పడేందుకే నేడు బీజేపీతో పొత్తు కొనసాగిస్తూ ప్రత్యేక హోదా, రైల్వేజోన్ అంశాలను కేంద్రానికి తాకట్టు పెట్టారని ఆరోపించారు. విభజన హామీల సాధనలో టీడీపీ పూర్తిగా విఫలమైందన్నారు. దైవ భక్తి ఉన్నట్టు సూర్య నమస్కారాల కార్యక్రమంలో మతాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారని ఇది భావ్యం కాదన్నారు. భక్తి ఉన్న వారు క్షుద్ర పూజలు నిర్వహించరని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు మానిఫెస్టో విడుదల చేసి ప్రజలను నమ్మించి అధికారం చేజిక్కించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటలకు మాత్రమే పరిమితం అయ్యారని బొత్స సత్య నారాయణ ఆరోపించారు. అధికారం చేపట్టి నాలుగేళ్ళు గడుస్తున్నా వెనక్కుతిరిగి చూస్తే అంతా శూన్యమేనని ఆయన ఎద్దేవా చేశారు.

సత్యసాయి సేవలు అమోఘం



ఆదివారం పర్యటనలో పవన్‌కు సత్యసాయి చిత్రపటాన్ని బహూకరించిన అభిమానులు

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

పుట్టపర్తి టౌన్, జనవరి 28 ప్రభాతవార్త: సత్యసాయి బాబా ప్రపంచ మానవాళికి అందించిన సేవలు అమోఘమని సినీనటుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన పుట్టపర్తికి చేరుకున్నారు. ఆయనకు చిత్రావతి బ్రిడ్జి వద్ద అభిమానులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి వాహనంలో పవన్‌కళ్యాణ్ ప్రజలకు అభివాదం చేస్తూ హనుమాన్ కూడలికి చేరుకున్నారు. అక్కడ అభిమానులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా విద్య, వైద్యం, తాగునీరు పథకాలతో ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, సత్యసాయి బాబా ఈ ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంతవాసులు చేసుకున్న అదృష్టమన్నారు. అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తికి రావడం సత్యసాయి పుట్టినగడ్డ నుంచి రాజకీయ యాత్ర చేపట్టడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. సత్యసాయి చేసుకున్న సేవలకు ముగ్దుదయ్యానని, ఆయన సేవాస్పూర్తితో ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తానన్నారు. ఏపీలో జిల్లాల విభజన ప్రక్రియ ప్రారంభమైతే ఆధ్యాత్మికంగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పుట్టపర్తిని జిల్లాగా చేయడానికి తనవంతు కృషిచేస్తానని ఈ విషయంపై ప్రభుత్వ పెద్దలతో చర్చిస్తానన్నారు. అనంతరం అక్కడ నుంచి ప్రశాంతి నిలయంలోని శాంతిభవన్ అతిథి గృహానికి చేరుకున్నారు. ఈరాత్రికి అక్కడ బసచేసి ఈరోజు ఉదయం సాయికుల్వంత్ సభామండపంలో ఉన్న సత్యసాయి మహాసమాధిని దర్శించుకోనున్నారు. అనంతరం సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించి ఇక్కడి నుంచి బయల్దేరి ధర్మవరం వెళ్లనున్నారు. పవన్‌కళ్యాణ్‌ను చూడటానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలతోపాటు సమీప నియోజకవర్గాల నుంచి అభిమానులు భారీగా తరలిరావడంతో పట్టణ పురవీధులు కిటకిటలాడాయి.

ప్రకృతితోమనస్సును అనుసంధానం చేస్తే ఏదైనా సాధించవచ్చు

మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జనవరి 28 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రకృతితో మన శరీరాన్ని, మనస్సును అనుసంధానం చేయగలిగితే ఏదైనా సాధించవచ్చని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమ శాఖామంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. సూర్యారాధన, సూర్యనమస్కారం, సూర్యప్రక్రియ చేయడం వల్ల మనస్సు, శరీరం సంపూర్ణంగా, ఆనందంగా ఉంచడం జరుగుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు ఆదివారం నగర శివారులోని శిల్పారామంలో సూర్యారాధన కార్యక్రమం జిల్లా అధికారయంత్రాంగం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు. మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, నగరమేయర్ స్వరూప, జిల్లా కలెక్టర్ వీరపాండియన్, జాయింట్ టి.కె.రమామణి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, జెసి-2 సయ్యద్‌ఖాజామొహిద్దీన్, డిఆర్‌ఓ రఘునాథ్, డిఆర్‌డిఏ పిడి రామారావు, నగరపాలక సంస్థ కమిషనర్ వి.వి.ఎస్.మూర్తి, డిప్యూటి కమిషనర్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు. మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం సమయంలో అర్ధగంట సేపు సూర్యున్ని ఆరాధించడం వల్ల ప్రతి మనిషికి చాలా ప్రయోజనాలు వున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్య భద్రతతో పాటు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈమేరకు చర్యలు తీసుకుందన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన కలిగ్గి వుండాలని అపుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్య వంతులు అవుతారన్నారు

సింగపూర్‌లో వాక్ విత్ జగనన్న కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ప్రజాసంకల్ప యాత్ర 1000 కిలోమీటర్ల దాటిన నేపథ్యంలో సింగపూర్‌లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులు వాక్‌విత్ జగనన్న యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. సింగపూర్ వైఎస్సార్సీ ఎన్ఆర్ఐ వింగ్ ఆధ్వర్యంలో జరిగిన వాక్‌విత్ జగనన్న కార్యక్రమానికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి, జగన్ అభిమానులు భారీగా తరలివచ్చారు. జగన్‌ను ఆంధ్రప్రదేశ్‌గా సిఎంగా చూడాలన్నది తెలుగువరాఇ ఆకాంక్షగా వాక్‌విత్ జగనన్న కార్యక్రమంలో పాల్గొన్న ప్రవాసాంధ్రులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకోసం కలిసికట్టుగా వైఎస్ జగన్‌కు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ వైఎస్సార్సీ విభాగం ఎన్ఆర్ఐ వింగ్ కన్వీనర్లు శ్రీనివాసులు, జయప్రకాష్, మహేష్, కృష్ణారెడ్డి, సంతోష్, మురళీ, రామచంద్ర్,, సంకీర్తి పాల్గొన్నారు.

సర్దార్ బచ్చు నరసింహారావు కన్నుమూత

విజయవాడ సిటీ, జనవరి 28, ప్రభాతవార్త: ప్రముఖ పారిశ్రామికవేత్త ఆర్యవైశ్య ప్రముఖుడు బచ్చు నరసింహారావు ఆదివారం కన్నుమూశారు. రాష్ట్రంలోనే ప్రముఖ వస్త్ర వ్యాపార ప్రముఖునిగా వున్న బచ్చు నరసింహారావు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా, నగరంలోని కృష్ణవేణి హోల్‌సేల్ క్లాత్ మార్కెట్ కాంప్లెక్స్ వ్యవస్థాపకునిగా వున్నారు. విజయవాడ అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం వ్యవస్థాపకాధ్యక్షునిగా పనిచేశారు. పురాతన సంస్థగా వున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. క్లాత్‌మర్చంట్ అసోసియేషన్లో పలు పదవులను నిర్వహించారు.

కృష్ణాజిల్లాకు సాగర్ జలాలు

విజయవాడ సిటీ, జనవరి 28, ప్రభాతవార్త: కృష్ణాజిల్లాకు సాగర్ జలాలు చేరుకున్నాయి. ఎన్ఎస్‌పి 3జోన్‌కు సాగర్ జలాలను మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విడుదల చేశారు. ఆదివారం రెడ్డిగూడెంలో మంత్రి దేవినేని ఉమా పర్యటించి 412 మందికి ఇళ్ళపట్టాలను పంపిణీ చేశారు. పేదవాళ్లకి సాయం చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. 3వజోన్‌కు రైతుల అవసరాల దృష్ట్యా సాగర్ జలాలు 50 రోజుల విరామానంతరం జిల్లాకు రామచంద్రాపురం 117.007 కిమి. రెగ్యులేటర్ చేరాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రెగ్యులేటర్ వద్ద సాగర్‌జలాలను మంత్రి ఉమా పరిశీలించారు.

క్షయ నిర్మూలనలో ప్రభుత్వాల సమష్టి కర్తవ్యం

2022 నాటికి పూర్తిగా క్షయ నిర్మూలన జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. క్షయ చికిత్సకు కావలసిన వైద్యం ఎంత వరకు అందుబాటులో ఉందో 195 దేశాల్లో అధ్యయనం చేయగా శ్రీలంక, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌ల కంటే భారత్ చాలా వెనుకబాటులో ఉన్నట్టు స్పష్టం కావడం శోచనీయం, ఈ పరిస్థితి మారాలంటే కేంద్రం, రాష్ట్రాలు కలసి కట్టుగా వ్యాధినివారణకు నిర్దిష్ట ప్రణాళికాలు రూపొందించాలి. ప్రజల్లో క్షయ వ్యాధిపై నివారణ చర్యలపై అవగాహన పెంపొందించాలి.



అంటువ్యాధుల్లో అతి భయంకరమైనది క్షయ. భారత్,చైనా, దక్షిణాఫ్రికా, ఇథియోపియా, నైజీరియా ,జింబాబ్వే తదితర ముప్పయి దేశాల్లో క్షయ వ్యాధి తీవ్రంగా విస్తరిస్తోంది. ప్రపంచం మొత్తం మీద క్షయ పీడితుల్లో 27శాతం మంది భారత్‌లోనే ఉన్నారు. ప్రపంచం మొత్తం మీద ప్రతి రోజూ దాదాపు 29వేల మంది క్షయ బారిన పడుతున్నారు. మొండి క్షయ కేసుల్లో దాదా పు సగం వరకు భారత్, చైనా, రష్యాల్లోనే నమోద వుతున్నా యి. హెచ్.ఐ.వి గుండె, మూత్ర పిండ వ్యాధుల బాధితుల్లో చికిత్తకు లొంగని క్షయ రాను రానుగా విస్తరిస్తోంది. భారత్‌లో ఏటా 29 లక్షల కేసులు కొత్తగా నమోదవుతున్నాయి. ఏటా నాలుగు లక్షల ఇరవై వేల ప్రాణాలు గాలిలో కలిసిపోతు న్నాయి. 2025నాటికి దేశంలో క్షయ నిర్మూలన పూర్తిగా జరిగేలా వివిధ రాష్ట్రాల్లో ముఖ్యమం త్రులంతా సహకరించాలని ప్రధాని మోదీ లేఖల ద్వారా అభ్యర్థించారు. ఇదే విధంగా 2030 నాటికి క్షయ జాడ లేకుండా నిర్మూలించా లని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆకాంక్షిస్తోంది. ప్రజవైద్య సేవా రంగంలో క్షయవ్యాధి గుర్తింపు,చికిత్స కోసం అనేక సదుపాయాలున్నా ఏం ప్రయోజనం? ప్రత్యక్ష పర్యవేక్షణ చికిత్సా విధానం పేరుకే తప్ప ఆశించిన ఫలితాలు అందించడం లేదు.వ్యవస్థా గతమయిన అవకతవకలు, నిధులలోటు, సిబ్బంది కొరత ఇవన్నీ కలసి మొక్కుబడిగా చికిత్సలు జరుగుతు న్నాయి. ప్రాథమిక దశలోనే రోగనివారణ కోసం రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక సాయం అంది స్తామని కేంద్రం ఇటీవలనే ప్రకటించింది. రోజూ రోగులకు మందుల పంపిణీ, రోగులకు నెలవారీ రూ.500 సామాజిక భృతి కల్పించడానికి కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. అయితే కేంద్రం ఒక్కటే చొరవ చూపిం చడం కాదు. రాష్ట్రాలు కూడా తమ వంతు బాధ్య తగా ఈ కర్తవ్యంలో పాలు పంచుకోవడం అవస రం, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు 2022 నాటికి పూర్తిగా క్షయ నిర్మూలన జరిగేలా ప్రణాళిక లు రూపొందిస్తున్నాయి. క్షయ చికిత్సకు కావలసిన వైద్యం ఎంత వరకు అందుబాటులో ఉందో 195 దేశాల్లో అధ్యయనం చేయగా శ్రీలంక, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌ల కంటే భారత్ చాలా వెనుక బాటులో ఉన్నట్టు స్పష్టం కావడం శోచనీ యం, ఈ పరిస్థితి మారాలంటే కేంద్రం, రాష్ట్రాలు కలసి కట్టుగా వ్యాధినివారణకు నిర్దిష్ట ప్రణాళికాలు రూపొందించాలి. ప్రజల్లో క్షయ వ్యాధిపై నివారణ చర్యలపై అవగాహన పెంపొందించాలి. మద్యం, దూమపానాలు, పొగాకు వినియోగం, గుట్కా తిన డం వంటి వ్యసనాలున్నవారికి, హెచ్ఐవి, మధుమే హ బాధితులకు క్షయసోకే ప్రమాదం ఎక్కువ, పోషకాహార లోపాలు దుర్భర జీవన స్థితిగతులు, వీటి కారణంగా రోగనిరోధక శక్తి బలహీనమై క్షయ రెచ్చిపోడానికి వీలవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికలన్నీ ప్రజలకు కను విప్పు కలిగేలా ప్రచారం ముమ్మరంగా సాగాలి. తెలుగు రాష్ట్రాల్లో మెదడు క్షయ మెల్లగా వ్యాపిస్తోం దని వైద్య నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితులన్నీ గమనించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా చర్యలు చేపట్టడం ఎంత యినా అవసరం.

క్షయరోగం వల్ల భారతదేశంలో అనేక వేల మంది పసి పిల్లలు మృతి చెందుతున్నారు.2015లో 55 వేల మందికిపైగా పిల్లలు చనిపోయారని లాన్సెట్ అధ్యయనం వెల్లడించింది. 2015లోనే ప్రపంచ వ్యాప్తంగా 15ఏళ్ల లోపు పిల్లలు దాదాపు ఒక మిలి యన్‌కుపైగా మృతిచెందారు. పిల్లల్లో క్షయవ్యాధి లక్షణాలను గుర్తించడం ఒకసమస్యగా తయారైంది. పసిపిల్లలు ఎక్కువగా ఈ వ్యాధికి గురయ్యే ప్రమా దం ఉన్నప్పటికీ అయిదేళ్లలోపు పిల్లలు ఎంతమంది మృత్యువాత పడుతున్నారో అంచనాలకు అంద డం లేదు. 2015లో మొత్తం 217 దేశాల్లో 14 ఏళ్లలోపు బాలలు 2,39,000 మంది మృతిచెందా రని అంచనాగా తెలుస్తోంది. వీరిలో 80 శాతం మంది అయిదేళ్లలోపు వయస్సు వారే. దీన్నిబట్టి చిన్నపిల్లల మరణానికి దారితీసే 10 కారణాల్లో క్షయవ్యాధి ఒకటని బ్రిటన్‌లోని షెఫీల్డు యూని వర్శిటీకి చెందిన పెటెడాడ్ చెప్పారు. ఈ మరణాల్లో 96 శాతం క్షయపీడితులయిన పిల్లలకు సరైన వైద్య చికిత్స అందకపోవడమేనని ఆయన వివరించారు. వైద్యచికిత్స సౌకర్యాలు బాగా అభివృద్ధి చేస్తే ఈ మరణాల సంఖ్య బాగా తగ్గుతుందని అన్నారు. ఎక్కువశాతం మరణాలు ఆఫ్రికా, ఆగ్నేయా సియా లకు చెందినవే. ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల లోపు వారే మరణిస్తున్నారు. భారత్, నైజీరియా, చైనా, ఇండో నేషియా, కాంగో దేశాలలోనే ఈ మరణాలు ఎక్కువ సంఖ్యలో సంభవిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రస్తుతం రూపొందించిన జాబితాలో 30 దేశాలలో క్షయ రోగులు అధిక సంఖ్యలో ఉన్నారని వెల్లడయింది.2025నాటికి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్న సంకల్పం తో కేంద్ర ప్రభుత్వం సమగ్రప్రణాళికను రూపొందించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పెట్టుకున్న లక్ష్యంకన్నా అయిదేళ్లు ముందుగానే ఈ లక్ష్యాన్ని నెరవేర్చా లన్న పట్టుదలతో కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. అయితే క్షయ రోగులకు వైద్యచికిత్స పూర్తిగా అందించేందుకు కావలసిన మౌలిక సౌకర్యాలు ప్రస్తు తం లోపించాయి.క్షయ బాగా ముదిరిన రోగులు కుటుంబాల ఉదాసీనతకు గురవుతున్నారు. ఈ పరిస్థితిని తట్టుకో లేక ఆఖరిదశలోఉన్న క్షయరో గులు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఈ దశలో మల్టీడ్రగ్ రెసిస్టెంట్(ఎండిఆర్), డ్రగ్‌రెసిస్టెంట్ (ఎక్స్‌డిఆర్) స్థాయిలో ఉన్న రోగులు అంటే ఎలాం టి మందులకు చికిత్సకు లొంగని దుర్భరస్థితిని ఎదుర్కొంటున్న క్షయరోగులకు ఆరోగ్యభద్రత కల్పించడం ఆస్పత్రులకు తీరని సమస్యగా వెంటాడుతోంది. దేశంలో ఛాతీ ఆస్ప త్రుల్లో పెద్దదైన ఛాతీ ఆస్పత్రి హైదరాబాద్‌లో ఉన్న ప్పటికీ చరమాంకంలో ఉన్న క్షయరోగులకు ప్రత్యే కమైన సౌకర్యాలు ఏవీ లేకపోవడం గమనార్హం. వీరికి ఆర్థికపరంగా, పోషకాహార సౌక ర్యాలపరంగా తగిన సహకారం లేకుంటే కేంద్ర ప్రభుత్వం ఆశిం చిన లక్ష్యం నెరవేరడం కష్టం అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ రోగుల ఆరోగ్య భద్రత విషయంలో అత్యంత శ్రద్ధ అవసరం. అదే విధంగా వ్యాధిని నియంత్రించే సమగ్ర యంత్రాంగం కూడా అవసరం. దురదృష్టవశాత్తు ఇలాంటివేవీ హైదరా బాద్ వంటి నగరా ల్లో ఎక్కడా కనిపించడంలేదు. నివారించలేని రోగకారక బ్యాక్టీరియా ప్రభావం తోక్షయ రోగులుకుమి లిపోతున్నారు.భారత్ తోపాటు స్వల్ప, మధ్యతరహా ఆదాయాలు గల దేశాల్లో ఎక్కువమంది నయంచేయలేని 'ఎక్స్‌డి ఆర్'క్షయతో పీడితులవుతున్నా సరైన వైద్యం అందక ఆస్పత్రుల నుంచి వెంటనే ఇళ్లకు పంపించి వేయడ మవుతోందని జెనీవా కేంద్రంగా ఉన్న ప్ర పంచ ఆరోగ్య సంస్థకు చెందిన డాక్టర్ ఎరిక్ ఎల్ క్రేకొర్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ రోగులు ఇళ్లకు వెళ్లిన కొద్దికాలంలోనే చనిపోవడం జరుగుతోంది.

-వార్త రీసెర్చ్ డెస్క్

పాఠశాలల్లో కనిపించని క్రీడా మైదానాలు

ఆటలల్లేవు, ఆడుకోవడాల్లేవు..
వ్యాయామ ఉపాధ్యాయుల నియామకం లేదు



హైదరాబాద్,జనవరి 28 ప్రభాతవార్త : విద్యారు లకు చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యమని సూక్తులు వల్లించే ప్రభుత్వ పెద్దలు ఆదిశగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్న దాఖాలాలు మచ్చుకు కనిపించడం లేదు.ఈమధ్య కాలంలో క్రీడల్లో పతకాలు సాధించిన వారిని దేవుళ్లతో సమానం చూస్తూ కోట్లా రూపాయల బహుమతులు అందజేస్తూ క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని సూచనలు చేస్తు న్నారు.గతంలో ప్రతి ఏటా ప్రభుత్వం నిర్వహించే స్వాతంత్ర్య,గణతంత్ర దినోత్సవాలను పురస్కరిం చుకుని విద్యార్థులకు ఆటలు నిర్వహించి ప్రోత్స హకాలు అందజేశారు.అప్పట్లో చాలామంది చదువు కంటే,క్రీడలపట్ల శ్రద్ధ చూపేవారు.దీనికి తోడు ప్రతి ఉన్నత పాఠశాల్లో వ్యాయామ ఉపాధ్యాయులు ఉండేవారు.పాఠాలు ముగిసిన తరువాత సాయం త్రం ఆటలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించేవారు.వాల్‌బాల్,కోకో,కబాడ్డీ,క్రికెట్,పరు గు పందెం లాంటి ఆటలు నిర్వహించే సంప్రదా యం ఉండేది.కానీ నేడు ఏస్కూళ్లు చూసి బహుళ అంతస్తులు తప్ప పదిమంది విద్యార్థులు ఆడుకోవ డానికి స్థలం కనిపించడం లేదు.గ్రేటర్ నగరంలో ప్రభుత్వం పాఠశాలలు 836 ఉన్నాయి.నిర్మాణాలు చేపట్టినప్పుడు అన్ని బడులకు ఆట స్థలం ఉంది. రానురాను ఆయా పాఠశాలలపై కబ్జాకోరుల కన్ను పడింది.మహానగరంలో భూముల ధరలకు రెక్కలు రావడంతో నిర్మాణాల పేరుతో కొంత బడ్జెట్ కేటా యించి ఉన్న భవనాలను కూల్చివేసి,మళ్లీ ముందు కు భవనాలు నిర్మించి ఆరునెలల తరువాత కొంద రు నాయకులు వెనకవైపు కబ్జాకు పాల్పడ సంఘ టనలు కూడ ఉన్నాయి.దీంతో నగరంలో సుమారు నేటికి 123 పాఠశాల్లో విదా ర్యర్థులు ఆటలు ఆడే విధంగా ఉన్నాయి.కానీ పిఇటి ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ప్రపంచమంతా ప్రాచుర్యం పొందిన ఒక క్రికెట్ ఆట మాత్రమే ఆడుతున్నారు.అది కూడా సొంతంగా బ్యాట్,బాల్ వాటికి సంబంధించిన వస్తువులు సొంతంగా కొనుగోలు చేసుకుని ప్రాక్టీసు చేస్తున్నారు.గతంలో ఉన్న ఆటల గురించి వారికి చెప్పేవారు లేరు. గడించిన పదేళ్ల కితం ప్రతి పాఠశాల్లో అందరు ఉపాధ్యాయులతో పాటు వాయామ ఉపాధ్యాయ దు తప్పకుండా నియమాకం ఉండేది. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి వారి రోజు వారిగా శిక్షణ ఇచ్చేవారు.ప్రతి సంవత్సరం జిల్లాలో జరిగే టోర్నమెంటు పోటీల్లో పాల్గొనే విధంగా సిద్ధం చేసేవారు.

వ్యాయామ ఉపాధ్యాయులంటే తెలీని విద్యార్థులు : నేడు విద్యార్థులకు వ్యాయమా ఉపాధ్యాయులంటే కూడా తెలియని దుస్థితి నెలకొంది.క్రీడలపై కొంద రు సీనియర్లు ప్రాక్టీసు చేయాలని చెప్పితే,ఆసలు ఆటలు ఆడటానికి స్థలం ఎక్కడ ఉందని,స్థానికంగా ఏదైనా మైదానం ఉంటే తప్ప వారికి మరో అవకాశం లేదంటున్నారు.ఆట స్థలాలు ఉన్న పాఠశాల విద్యార్థులకు మాత్రమే కొద్దో గొప్ప క్రీడలంటే అర్థమైతుంది.శారీరకంగా ఉండాలంటే ఖచ్చితంగా ఆటలు అవసరం వాటిని ప్రోత్సహించ కుండా,కేవలం పుస్తకాలతో కుస్తీ పట్టిస్తూ ఉపాధ్యా యులు విధులు నెట్టుకొస్తున్నారు.ఉమ్మడి రా ష్ట్రంలో మూడుసార్లు డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన అందులో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు జాడేలేదు.పదేళ్లగా అసలు ఈపోస్టుల గురించి పలువురు క్రీడాకారులు ప్రభుత్వానికి కోరిన హామీలు ఇచ్చారనే తప్ప నియామకం చేపట్టిన దాఖలాలు లేవు.గతంలో నియమితులైన ఉపా ధ్యాయులు అడపాదడపా ఉన్న వస్తువులతో విద్యా ర్థులకు సానబెడుతున్నారు.నగర పరిధిలో సుమారు 215పోస్టుల వరకు భర్తీ చేసే విద్యార్థులు క్రీడాల్లో రాటుదేలి ప్రపంచ స్థాయిలో పోటీ పడేందుకు సిద్ధమైతారని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

చిక్కడపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: పేదరికం పోవాలని రాజ్యాంగం చెప్పిందని, కానీ నేడు ఆ విధంగా లేవని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళణ వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో కేంద్రం ఆధ్వర్యంలో 'రాజ్యాంగంపై దాడి-ఎవరి కోసం' అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగింది. రాజకీ య సమానత్వం సాధిస్తే సరిపోదని, ఆర్థిక సమాన త్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. కుల నిర్మూలన సాధించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ హక్కులు ఇంకా కాలరాయబడుతు న్నాయని, ప్రతి మనిషికి ఓటు ఉంటుందని, ఓటు కు విలువ ఉంటుందని, కానీ ఓటు ఉన్నా మను షులు సమానంగా ఉండలేరనే విషయాన్ని అంబే ద్కర్ తెలిపారన్నారు. రాష్ట్ర ఆధాయాన్ని కొల్లగొట్ట డానికే జిఎస్‌టిని ప్రవేశపెట్టారని, ఫలితంగా ఆర్థిక నష్టాలతో పాటు హక్కులు కూడా లేకుండాపోయే ప్రమాదం ఉందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షిం చాల్సిన పాలకులు హక్కులను భంగం కలిగే విధంగా చర్యలున్నాయన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది మహమూద్ ఆలీ, కాకతీయ విశ్వ విద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ కె.మురళీమ నోహర్, ప్రజాయుద్ధనౌక గద్దర్ తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ ఔషధాలకు నాణ్యత లోపమే అవరోధం

ధర ఎక్కువైనా బ్రాండెడ్ మందుల వైపే జనం చూపు

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త : వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు జనరిక్ ఔషధాలను రాయకపోవడానికి నాణ్యతా లోపమే ప్రధాన కారణమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రజలు ధర ఎక్కువైనప్పటికీ బ్రాండెడ్ మందుల వైపే మొగ్గు చూపుతున్నారు. జనరిక్ మందుల ధరలతో పోలిస్తే బ్రాండెడ్ మందుల ధరలు దాదాపు రెట్టింపు ఉన్నప్పటికీ ప్రైవేటు ఫార్మా కంపెనీలు పరిశోధనలు, నిర్వహణా వ్యయం పేరుతో ప్రతీ ఏటా తాము మార్కెట్‌లోకి విడుదల చేసే ఔషధాల ధరలను పెంచుతుం డటంతో పాటు కొత్తగా తయారు చేసే ఔషధాలను సైతం ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నాయి. దీంతో రోగులు వైద్య చికిత్సలతో సమానంగా ఔషధాల కొనుగోలుకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో వైద్యులు చికిత్సలో భాగంగా బ్రాండ్ పేరుతో కాకుండా జనరిక్ పేరుతోనే ఔషధాలను రాయాలని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) సూచించింది. ఈ నేపథ్యంలో జనరిక్ ఔషధాల వినియోగం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే, ప్రస్తుతం బీ ఫార్మసీ, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన వారికి మందుల షాపులు నిర్వ హించుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తోంది. వీరికి జనరిక్ ఔషధంలో ఉపయోగించే సాల్ట్‌లు, మాలిక్యూల్స్ మిశ్రమానికి సరైన పరిణామాని్న గుర్తించడం అంత తేలిక కాదనీ, అందువల్ల అత్యున్నత నాణ్యత లేని ఔషధాలు రోగుల పాలిట ప్రమాదకరంగా పరిణమిస్తాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. మరోవైపు, వైద్యులు జనరిక్ ఔషధాలను మాత్రమే రాసి ఇస్తే రోగులు అంత సమర్థవంతం కాని ఔషధాలతోనే సర్దుకోవాల్సి వస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పేద రోగులకు సైతం తక్కువ ధరలకే ఖరీదైన మందులను అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశ్యంతో గతంలో ప్రభుత్వం తొలిసారిగా రాజధాని హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో జనరిక్ మందుల షాపును ప్రారంభించింది. ఆ తరువాత వాటిని క్రమంగా ఉస్మానియా వంటి కొన్ని ప్రధాన ఆసుపత్రులకు విస్తరించింది. ఆ తరువాత రాష్ట్రం లోని అన్ని ప్రధాన ఆసుపత్రులకు ఈ కార్యక్రమా న్ని విస్తరించాలని భావించినప్పటికీ అది అంతగా సాధ్యం కాలేదు.. అయితే, ప్రభుత్వం దీనిపై ప్రజలకు తగిన విధంగా అవగాహన కలిగించడంలో శ్రద్ధ చూపించని కారణంగా అసలు ప్రజలకు దీనిపై అవగాహన లేకుండా పోయింది. గాంధీ ఆసుప త్రిలో జనరిక్ మందుల షాపును ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ లక్ష్యానికి ఆమడ దూరంలో ఉంది. వైద్యుల స్వార్థం, అధికారుల అలసత్వంతో నీరసించి పోయింది. ఈ ఆసుపత్రికి ప్రతీ రోజూ దాదాపు 1000కి పైగా రోగులు వస్తుంటారు. ఇక్కడ జనరిక్ ఔషధాల విక్రయాలను పరిశీలిస్తే ఆశ్చర్యం కలిగించక మానదు.

సమాజానికి దిక్సూచి కవులు, రచయితలు : జస్టిస్ బి.చంద్రకుమార్

రవీంద్రభారతి, జనవరి 28 ప్రభాతవార్త : కవులు, రచయితలు, సాహితీవేత్తలు సమాజానికి దిక్సూచి వంటివారని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఉదయం నుండి రాత్రివరకు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో మాఘ కవిత/116 కవుల కలాల గళా ల ఉత్సవం కార్యక్రమ ముగింపుకు సభకు జస్టిస్ బి.చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడు తూ సహృదయం ఉన్నవారు కవులన్నారు. జీవి తంలో కష్టసుఖాలు, విలువలు, మంచితనం, మానవత్వం, క్రూరత్వం, పెత్తందారీతనం ఇలాం టివి ఎన్నో దైనందిక జీవితంలో చూస్తూ ఉంటా మని, వాటిని హృదయాంతరాలలో దాచుకొన్నటు వంటి భావాన్ని మన హృదయాలకు హత్తుకు పోయేటట్లు, ఆలోచన చేసేటట్లు, ఆనందం కల్గించే టట్లు అనేకరకాలుగా ఆలోచించి కవులు, కళాకా రులు చైతన్యవంతం కావిస్తారన్నారు. సామాజిక విషయాలు, విలువలు వీటిని తమ కవితల ద్వారా రచనలుచేసి సమాజానికి అందిస్తారని చెప్పారు. కవులు, రచయితలు, సాహితీవేత్తలు సమాజం, నేటితరం పాఠకుల హృదయాలను మంచిమార్గం లో పయనించే విధంగా కదిలించాలని, మానవీయ విలువలను పెంచేవిధంగా తమ తమ రచనలను కావించాలని జస్టిస్ ఈ సందర్భంగా వారిని కోరా రు. ముందుగా ఉదయం ప్రముఖ కవి, పొట్టి శ్రీరా ములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్య క్షుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా. ఎన్.గోపి ఈ ఉత్సవాన్ని లాంఛనంగా ప్రారం



ఆదివారం సభలో మాట్లాడుతున్న జస్టిస్ బి.చంద్రకుమార్ తదితర అతిథులు

బి ఈ సందర్భంగా 'పలుకు' వచన కవితలు, పద్యాలు, గుజళ్ళ సంకలనం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, డా. నాళేశ్వరం శంకరం తదితరులు పాల్గొన్నారు.

ఇంటికో ఉద్యోగం ఇస్తామన్న హామీ పట్ల నిర్లక్ష్యం

-నిరుద్యోగ భృతిలో కూడా కోతే
-నిరాశ, నిశ్పృహాల్లో యువత
-ఆత్మహత్యలు దిశగా నిరుద్యోగులు
-నియామకాల కోసం ఎదురు చూపులు

హైదరాబాద్ జనవరి 14, ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటి వరకూ రైతులకే పరిమితమైన ఆత్మహత్యలు నిరుద్యోగులనూ తాకుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్యల వైపు చూస్తున్నా రు. ఉద్యోగాల కోసం ఎదురు చూసి అలసిపోయి అనంతపురంలో నవీన్, విశాఖపట్నంలో పితాని శివదుర్గాప్రసాద్, పాయకరావుపేట్లలో ఆంధ్రా విశ్వవిద్యాలయ గోల్డ్ మెడలిస్ట్ గాంధీ, కడపలో నాగార్జున, ప్రకాశంలో పాతపాటి సాయిచంద్ ఇలా నిరుద్యోగులు ప్రభుత్వ మోసానికి బలైపోయారనే అభిప్రాయం పలువురిలో వ్యక్తమవుతోంది. ఉద్యో గాల విషయంలో ప్రభుత్వం మోసం చేయడంతో లక్షల రూపాలయు అప్పులు చేసి ఉన్నత చదువులు చదివిన యువకులు ఆత్మహత్యల వైపు దృష్టిసా రిస్తున్నారు. ఉద్యోగ నియామకాలు చేపట్టక రాష్ట్రం లోని యువత తీవ్ర నిరాశనిశ్పృహాల్లో కొట్టుమిట్టా డుతున్నారు. ఎన్నికల్లో ఇంటికో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిన తెలుగుదేశం మూడేళ్లు దాటుతున్నా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో యువతలో నైరాశ్యం నెలకొంది. ప్రభుత్వం మాటలు నమ్మి ఉద్యోగాల కోసం ఎదురు చూసి నోటిఫికేషన్లు రాక ఇటీవల పలువురు నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. రాష్ట్రం లో ఖాళీగా ఉన్న 2.21 లక్షల పోస్టులను భర్తీ చేస్తే కొంత మందికైనా ఉద్యోగాలు వచ్చేవని అంటు న్నారు. యువతలో ఆశలు చిగురించేవి. నైరాశ్యం తగ్గేదని, ఆత్మహత్యలు జరిగేవి కావని వ్యాఖ్యానిసు న్నారు. రాష్ట్ర విభజనలో భాగంగా ఉద్యోగాల పంపకాలపై వేసిన కమలనాథన్ కమిటీ రాష్ట్రంలో 1,42,825 పోస్టులు ఖాళీగా ఉన్నాయని లెక్క తేల్చింది. ఇవి కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వయోపరిమితి గడువు ముగియడంతో ఈ కాలంలో 45 వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయడంతో అవి ఖాళీగా ఉన్నాయి. వీటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాల్లోని రకరకాల విభాగాల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను తొలగించి నవి రాష్ట్ర వ్యాప్తంగా 79,559 పోస్టులు సైతం ఖాళీగా మిగిలాయి. ఇవన్నీ కలుపుకొంటే రాష్ట్రంలో మొత్తం పదవీ విరమణ చేసినవి కాకుండానే 2.21 లక్షల ఉద్యోగాలు ఖాళీగా మిగిలాయి. ఇవి కాకుం డా రాష్ట్ర ప్రభుత్వమే విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భరీ చేస్తామని రెండేళ్ల నుండి ఆశ పెడుతూ వస్తోంది. కాగా ఏపీపీఎస్సీ క్యాలండర్ ఏమైందనేది నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. కేరళలో సంవత్స రానికి 40 వేల ఉద్యోగులు కేపీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రతీ ఏడాది ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు అనుగుణంగా గత ఏడాది ఏపీపీఎస్సీ చరిత్రలో మొదటి సారిగా వార్షిక క్యాలండర్‌ను ప్రకటించింది. దాని ప్రకారం అక్టోబర్ నాటికి 32 నోటిఫికేషన్లు రావల్సి ఉంది. అయితే ఒక్కటీ రాలేదు. అందులో భాగంగానే పంచాయితీ కార్యదర్శి పోస్టులను భర్తీ చేస్తామని క్యాలండర్‌లో ప్రభుత్వం పేర్కొంది. ఈ పోస్టులను పంచాయితీరాజ్ శాఖ మంత్రిగా చింతకాయల అయ్యనపాత్రుడు ఉన్నప్పటి నుండి ప్రకటిస్తూనే ఉన్నారు. ఇప్పుడు ఈ శాఖకు నారా లోకేష్ మంత్రి అయ్యాక ఆ పోస్టులను ఔట్ సోర్సింగ్‌లో భర్తీ చేయాలని మంత్రిమండలిలో నిర్ణ యం తీసుకుని నిరుద్యోగులను నిలువునా ముం చారు. శాశ్వతప్రాతిపదికన భర్తీ చేస్తామన్న విఆర్ ఏ, పంచాయితీ కార్యదర్శి, విఆర్‌వో పోస్టులను ఔట్‌సోర్సింగ్‌లో భర్తీ చేయనున్నారు. ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు ఈ వార్త అశనిపాతమే అయ్యింది. ఏపీపీఎస్సీ ద్వారా శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేస్తామన్న ఈ ఉద్యోగాల ప్రకటన నిరుద్యో గులను మోసం చేయడమే నని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క రాష్ట్రంలో 16,653 ప్రభు త్వ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇదికూడా తప్పుడు లెక్కలేనని ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇంగ్లీష్ మీడియం, ఎయిడెడ్, కస్తూరీబా, మోడల్ స్కూల్, గురుకులాల్లో ఖాళీలను కలుపుకొంటే వేలాది పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరు. విద్యార్థులకు చదువులు లేవు, టీచర్ ట్రైనింగ్ అయిన వారికి ఉద్యోగం లేద. తెలుగుదేశం ఎన్నికల మేనిఫేస్టోలో పేర్కొన్న ప్రతీ ఏడాదీ డిఎస్సీ ఏదని నిరుద్యోగులు ప్రశ్నిసు్తన్నారు. ఇక గిరిజనులకు ప్రత్యేక డిఎస్సీ, మైనార్టీలకు డిఎస్సీ ప్రకటిస్తామన్నది అమలు కాలేదు.

మరోపక్క ఇంటికో ఉద్యోగంతోపాటు, నిరుద్యోగ భృతిని కూడా ఇస్తామని తెలుగుదేశం ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. ఉద్యోగం లేదు సరికదా ని రుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదు. మూడున్నరేళ్ల నుండి అప్పుడిస్తాం, ఇప్పుడిస్తాం అంటూ నిరం తరం వాయిదాలే తప్ప ఇచ్చింది లేదు. రాష్ట్రంలో 10వ తరగతి పైన చదువుకున్న నిరుద్యోగులు 33, 88,425 మంది ఉన్నారని ప్రభుత్వ సాధికారిక సర్వేలో తేలింది. వీరు కాకుండా 10వ తరగతి లోపు నిరక్షరాస్యులుగా ఉన్న నిరుద్యోగులు మరో 30 లక్షల మంది ఉంటారు. వీరికి నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేస్తోందని విమర్శలు వెల్లువె త్తుతున్నాయి. అయితే ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో నిరుద్యోగ భృతిని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో నిరుద్యో గులందరికీ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభు త్వం ఇప్పుడు మాట మార్చింది. సవాలక్ష నిబంధన లతో నిరుద్యోగ భృతిని ఎగ్గొట్టేందుకు దొడ్డిదారి మార్గాలను అమలు చేస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుడా ప్రభుత్వ మార్గదర్శకాలను అధికమించిన నిరుద్యోగులకు భృతి ఇవ్వకుండా కొందరికి ఉపాధి శిక్షణ ఇప్పించే ఆలోచణ చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల్లో దాదాపు 34 లక్షల మంది నిరుద్యోగులకు ఎలా కోతలు పెట్టాలా అని ఆలోచన చేస్తోంది. ఇందులోభాగంగానే నిరుద్యోగ భృతికి సంబంధించి ఎవరికి వర్తించుతుంది తదితర వివరాలు, మార్గదర్శకాలతో డిసెంబర్ 25వ తేదీన ఏపీ ప్రభుత్వం ఒక డ్రాఫ్ట్‌ను విడుదల చేసింది. అందులో పేర్కొన్న ప్రకారం దరఖాస్తుదారుని పేరు ఉపాధి కల్పన కేంద్రంలో నమోదై ఉండాలి. ఆన్‌లైన్‌లో కూడా రిజిస్టరై ఉండాలి. కనీసం ఇంటర్ చదవాలి, టెక్నికల్ అయితే కనీసం ఐటిఐ చదివి ఉండాలి. 18 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి. పేద కుటుంబంలో ఒకరికి మాత్రమే వర్తింపు, సంబంధిత కుటుంబం రేషన్ తీసుకుంటూ ఉండాలి. అంతేకాకుండా స్వయం ఉపాధి పథకాల్లో కాని, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల పథకాల్లో కాని లబ్దిదారులుగా ఉన్నవారు అనర్హులు. ఇక ప్రైవేటు రంగంలో పనిచేస్తున్నవారు, ప్రభుత్వ సర్వీసుల నుండి తొలగింపబడినవారు అనర్హులు. దరఖాస్తు చేసుకున్న వారు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ పొందా ల్సి ఉంటుంది. ఎక్కువ వయస్సు ఉన్నవారికే ప్రాధాన్యత కల్పిస్తారు. ఒకే వయస్సు ఉన్నవారు ఎక్కువ మంది ఉన్నట్టయితే అవసరమైన విద్యార్హత ఉన్నవారిని సీనియర్‌గా పరిగణిస్తారు. వయస్సు, విద్యార్హతలు సమానంగా ఉంటే మార్కులను కొలమానంగా తీసుకుంటారు. ఒకటి కంటే ఎక్కువ డిగ్రీలు ఉన్నవారు కూడా అర్హులైనని డ్రాఫ్ట్‌లో ప్రభు త్వం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 10.50 లక్షల మంది నిరుద్యోగులు ఉంటారని ఆ డ్రాఫ్ట్‌లక్ష ప్రభుత్వం వెల్లడించింది. నిరుద్యోగ భృతిపై రూ పొందించిన ముసాయిదా మార్గదర్శకాల ప్రకారం ఏడాదికి సుమారు 650 కోట్ల రూపాయల మేర నిధులు అవసరం ఉంటుందని అంచనా. నిరుద్యోగ భృతికి సంబంధించిన ప్రకటన విడుదల చేసిన 15 నుండి 21 రోజుల్లోపు నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో రియల్‌టైమ్ గవర్నెన్స్ విభాగం వెబ్‌సైట్‌లో నమో దు చేసుకోవాల్సి ఉంటుంది. ఏ రంగంలో సామ ర్థ్యం పెంపు, శిక్షణ అవసరమనేది నమోదు సమ యంలో స్పష్టం చేయాల్సి ఉంటుంది. మొదట రాష్ట్రంలో ఉన్నంత మేర అవకాశాలు కల్పిస్తారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగవకాశాల కోసం శిక్షణ ఇస్తారు.

పంచాయతీల్లో పన్ను వసూళ్లు పూర్

పన్నులపై దృష్టి సారించని అధికారులు

లక్షలు...కోట్లలో పన్ను బకాయిలు

ముందస్తు ప్రణాళికలు ఎక్కడ?

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలలో వసూలు కావాల్సిన ఆస్తిపన్నులను పరిశీలిస్తే రూ.44,209లక్షల డిమాండ్ ఉంటే...పన్నులు వసూలు చేసింది 27,612లక్షలు మాత్రమే. పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేసేందుకుమరో రెండు నెలలు మాత్రమే గడువు ఉందన్నమాట. అంటే ఈ గడువులోపు ఎత మేర పన్నులు వసూలు అవుతాయో వేచిచూడాల్సిందే. పన్నులు వసూలు కాకపోతే గ్రామాల్లో పరిస్థితులు దయనీయంగా మారనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నులు వసూలుచేసేందుకు గడువు ముంచుకొస్తుంది. మరో మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ గడువులోపు అనుకున్న లక్ష్యాలను చేరుకునే పరిస్థితి కనిపించడం లేదు. కొత్త లక్ష్యాలతో పాటు బకాయి మొత్తాలు కూడా చాలా ఉన్నాయి. ప్రస్తుత ఉన్న పరిస్థితుల్లో ఈ మొత్తాలను వసూలు చేసేనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయితీలలో స్వీయ ఆర్థిక వనరులు, స్వయం సంవృద్ధి సాధ్యమేనా? అంటే కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. మరో మూడు నెలలు గడిస్తే ఆర్థిక సంవత్సరం పూర్తి కానుంది. అయినప్పటికీ ఇప్పటి వరకు సగం కూడా పన్నులు వసూలు కాలేదు. పన్నులు వసూలైతే తప్ప ఆర్థికంగా ముందుకు సాగేలా కనిపించడం లేదు. కానీ పన్నులు మాత్రం వసూలు కావడం లేదు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలలో చాలా వరకు ఆర్థిక పరిస్థితులు ఆశించినంత స్థాయిలో ఎదుగుదల లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏ ఒక్క పంచాయితీ కూడా ఆర్థిక స్థితి బాగుంది అన్నట్లుగా కనిపించడం లేదు. పంచాయితీలకు వచ్చే ఆదాయ వనరులు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వస్తున్న సహకారం కూడా అంతంత మాత్రంగానే చెప్పాలి. ప్రతి సంవత్సరంలో ఆర్థికంగా నిధులు లేకపోవడంతో ఉన్న నిధులతో ఏదోవిధంగా నెట్టుకుని



వస్తున్నారు. కానీ రానురాను పరిస్థితి దయనీయంగా మారింది. ఇటీవల కాలంలో గ్రామపంచాయితీలలో పరిస్థితి ఆశించినంత స్థాయిలో ఎదుగుదల కనిపించడం లేదు. స్వీయ ఆర్థిక వనరులు, స్వయం సంవృద్ధి కలిగి ఉండాలంటే ఆర్థిక వనరులపై దృష్టిసారించాలి్సన అవసరం ఉంది. అందులో భాగంగానే పన్నుల వసూళ్లు అంటే కీలకమైంది. ఆస్తిపన్ను, భవన నిర్మాణ పన్నులు, వాణిజ్య లైసెన్సులు ఇలా పలు రకాల పన్నులపై దృష్టిసారించాలి. వాటిపై దృష్టిసారించాలంటే ముందుగా అధికారుల వద్ద ఎన్ని నివాసాలు ఉన్నాయో లెక్కలు అవసరం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయితీలలో చెల్లించాల్సిన ఆస్తిపన్నులను పరిశీలిస్తే రూ.44,209లక్షల డిమాండ్ ఉంటే వసూలు చేసింది 27,612లక్షలు మాత్రమే వసూలు జరిగింది. వీటితో పాటు నాన్‌టాక్స్, అసైన్డ్ రెవెన్యూ, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు కూడా చాలా తక్కువగానే ఉన్నాయని చెప్పొచ్చు. వసూళ్లు తక్కువగానే ఉన్నాయి, ప్రభుత్వం దృష్టి సారించడం కూడా చాలా తక్కువగా ఉందని చెప్పొచ్చు. వాస్తవంగా గ్రామస్థాయిలో ఎన్ని నివాసాలు ఉన్నాయి, వాటికి సంబంధించిన పన్నులు ఎంత మంది చెల్లిస్తున్నారు, ఎంత మంది చెల్లించడం లేదన్న పూర్తిస్థాయి వివరాలు సేకరించాలి. కానీ ఇప్పటి వరకు అలా సేకరించిన దాఖలాలు కనిపించడం లేదు. ఉన్న నివాసాలు ఎన్ని, వాటిని ఎన్ని అంతస్థులలో భవనాలు నిర్మించారు...అందులో ఎంత స్థలం వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు... వీటికి సంబంధించి ఎంత మేర పన్నులు చెల్లిస్తున్నారన్న అంశాలను పరిశీలించాలన్నమాట. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితులు, పన్ను చెల్లించే పరిస్థితులు అందుకు చాలా భిన్నంగా కనిపిస్తున్నాయి. గృహ అవసరాలను, వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి సంవత్సరం పన్ను రూపంలో గ్రామ పంచాయితీలకు పన్నుల ఎగవేతల శాతం పెరుగుతూ పోతుంది. ఇకపోతే ప్రతి సంవత్సరం పూర్తిస్థాయిల్లో వంద శాతం పన్నులు మాత్రం చెల్లింపులకు నోచుకోవడం లేదు. అధికారుల లెక్కల ప్రకారం వంద శాతం పన్నులు చెల్లిస్తున్న గ్రామాలు చాలా తక్కువగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30జిల్లాలో 438 మండలాలు, 8684 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఇక వీటిలో 6441 మంది ఎంపిటిసిలు, 87838 వార్డు సభ్యులు ఉన్నారు. ఒక్కొక్క వార్డు నుంచి గానీ వార్డు సభ్యులుగానీ, పరిశీలించిన నిధులను వసూలు చేయాల్సి ఉండగా అలాచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. అంతేకాకుండా గ్రామ పంచాతీలలో పూర్తిస్థాయిలో ఎన్ని నివాసాలు ఉన్నాయన్న విషయంపైనే స్పష్టత కనిపించడం లేదని చెప్పొచ్చు. కొత్త కొత్తగా నివాసాలు పుట్టుకొస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇకపోతే కొత్తగా ఎంత మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు, పాతవి ఎన్ని నివాసాలు ఉన్నాయి, పాతవాటిలో ఎన్ని నివాసాలు కూల్చివేతలు జరుగుతున్నాయి, కొత్తగా ఎన్ని నిర్మాణాలు జరుగుతున్నాయన్న వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ ఉండాల్సి ఉండగా అలా జరగడం లేదు. వాస్తవంగా ఉన్న పరిస్థితులకు అధికారులు చెప్పిన సమాధానాలకు, రికార్డులకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు. దీంతో పన్నుల రూపంలో రావాల్సిన మొత్తాలు చేరడం లేదు. దీంతో కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. గ్రామపంచాయితీలలో అధికారులు ఇంటింటికి తిరిగి సర్వేనిర్వహించి పన్నులు వసూలు చేస్తే భారీగా ఆదాయం సమకూరేది. ప్రస్తుతం వస్తున్న ఆదాయం కంటే మూడు, నాలుగు రెట్లు అదాయం వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా నివాసాల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైనా ఇప్పటికైన ఆదాయాలపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



గౌహతి విమానాశ్రయంలో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నిర్మాణపనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు. చిత్రంలో అసోం ముఖ్యమంత్రి శర్వానంద సోనోవాల్

గౌహతి ఎయిర్‌పోర్టులో సమీకృత టెర్మినల్‌కు కేంద్రమంత్రి శంకుస్థాపన

గౌహతి,జనవరి 28: రాష్ట్రరాజధానిలో ఉన్న లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయి అంతర్జాతీయ విమానాశ్రయంలో రెండో సమీకృత టెర్మినల్‌భవన నిర్మాణానికి కేంద్ర పౌరవిమానయాన మంత్రి అశోక్ గజపతిరాజు ఆదివారం శంకుస్థాపనచేసారు. కేంద్ర ప్రభుత్వం తూర్పువైపుచూపు అన్న మిషన్ కింద ఈశాన్యరాష్ట్రాల్లో పౌరవిమానయాన రంగంలో రవాణా సౌకర్యాలను వృద్ధిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని ఈశాన్యరాష్ట్రాల్లో కనెక్టివిటీని పెంపొందిస్తే ఆసియాన్ దేశాలతో ఈ రాష్ట్రాలకు కనెక్టివిటీ పెరుగుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం మొత్తం వ్యయంరూ.1232కోట్లు అని మంత్రి వెల్లడించారు. 90వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈటెర్మినల్‌నిర్మాణం జరుగు తుందని, దేశీయ, ఇంటర్నేషనల్ టెర్మినల్స్ పరంగా మొత్తం 3100 మంది ప్రయాణీకులను పర్యవేక్షించే సామర్థ్యం ఉంటుందని అన్నారు. అలాగే విమానాల పార్కింగ్ బేస్ కూడా 20వరకూ ఉంటాయన్నారు. అసోం సిఎం సర్వానంద సోనోవాల్‌తోపాటు ఇతర ప్రముఖులు మొత్తం ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

సిపిఎం కార్యదర్శి వీరభద్రంతో మందకృష్ణ భేటీ

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: సిపిఎం కార్యదర్శి టి.వీరభద్రంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని సీపీఎం ప్రధాన కార్యాలయంలో ఆదివారం వీరిద్దరూ సమావేశమైనట్లు సీపీఎం కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ఎస్సీ వర్గీకరణపై సోమవారం నిర్వహించబోయే అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాలని వీరభద్రంను మందాకృష్ణ అహ్వానిం చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిం చారు. వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెడితే దానికి తాము మద్దతు ఇస్తామని గతంలోనే చెప్పామని వీరభద్రం తెలిపారు. ఇప్పుడు కూడా బీజేపీ పార్టీ బిల్లు పెడితే తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చినట్లు ఆ ప్రకటనలో వెల్లడించింది.



వీరభద్రంతో మందకృష్ణ మాదిగ

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు భారీ నిధులు

మేడారానికి జాతీయ ఉత్సవంగా గుర్తింపు అవకాశం

ఒబిసి కమిషన్ బిల్లు రాజ్యసభలో

పాస్ అయ్యేందుకుకాంగ్రెస్ నేతలు ఒత్తిడి తేవాలి: మీడియా సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ



హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణకు భారీ నిధులు కేటాయించే అవకాశం ఉందని కేంద్ర మాజీ మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు దత్తాత్రేయ వెల్లడించారు. ఆదివారం బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని చెప్పారు. బడ్జెట్ కేటాయింపుల్లో పేద, దళిత, బడుగు, బలహీన వర్గాల వారికి అధిక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో భారీ నిధులు కేటాయించనుందన్నారు.మేడారం జాతరను జాతీయ ఉత్సవంగా గుర్తించే అంశంపై కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని దత్తాత్రేయ పేర్కొన్నారు. మేడారం జాతరకు కేంద్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి జువాల్ ఓరా, జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ నందకిశోర్, మరికొందరు కేంద్ర మంత్రులు రానున్నట్లు వెల్లడించారు. ఓబిసి కమిషన్ బిల్లు రాజ్యసభలో పాస్ అయ్యేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతలు జాతీయ స్థాయిలో ఒత్తిడి తేవాలని అన్నారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీకి బిసిల గురించి మాట్లాడే నైతికహక్కు ఉండదన్నారు. రాష్ట్రంలో 24గంటల విద్యుత్ సరఫరాకు కేంద్రం రూ.5658కోట్లను విడుదల చేసిందని తెలిపారు. 24గంటల విద్యుత్ సరఫరా అనేది రాష్ట్రంలో ఒక నినాదం కాకూడదని, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పనితీరును సమీక్షించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సరిగా అమలు చేయడం లేదని విమర్శించారు. కేవలం 15శాతం మంది రైతులకు మాత్రమే పథకం ఫలాలు అందాయని చెప్పారు. కౌలు రైతులకు ప్రభుత్వం చేయూత నివ్వాలని కోరారు. రాష్ట్రం ప్రభుత్వం 506,507సెక్షన్‌లను అమలు చేయడం బాధాకరమని చెప్పారు. ఇది ప్రజల గొంతునొక్కడమేనని అన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ భర్త శ్రీనివాస్ హత్యను దత్తాత్రేయతీవ్రంగా ఖండించారు. రాజకీయ హత్యలు జరుగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. హోంమంత్రి నాయిని నరసింహారెడ్డిని కలిసి దీనిపై చర్చిస్తానని తెలిపారు.

ఇక ఎవరి కుంపటి వారిదే!

వి.ఎ.నారాయణ / అమరావతి

రాష్ట్ర బిజెపి నేతనే స్వయంగా టిడిపిపై కాలు దువ్వుతుండడం,కేంద్రపెద్దల్తో రాష్ట్రానికి చేయూత నివ్వడంలో దోబూచులాటల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం పొత్తుల విషయంలో బిజెపి వద్దనుకుంటే నమస్కారం పెట్టి తప్పుకుంటామని ప్రకటించడంతో సంచలనం రెకెత్తించింది.ఇటీవల గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఫలితాలు వెలువడిన నేపథ్యంలో బిజెపి నేతలు తాము రాష్ట్రంలో తెదేపా పొత్తుతో రాష్ట్రంలో నష్టపో యామని సంచనల ప్రకటన చేశారు. బిజెపి సీనియర్ నేత,ఎమ్మెల్సీ సోమువీర్రాజు రాష్ట్రంలో తమ పార్టీ బలం పుంజుకొందని ఒంటరిగా పోటీ చేసినా ఫలితాలు మెరుగ్గా ఉంటాయని పేర్కొన్నారు. దీంతో టిడిపి నేతలు వీర్రాజు ప్రకటనపై స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు.మరో సీనియర్‌నేత, కేంద్ర మాజీ మంత్రి దగ్గుపాటి పురందేశ్వరీ సైతం టిడిపి పంటికిందరాయిలాగా వ్యవహరించడం,పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై తెదేపాపై ఫిర్యాదుతో తెదేపా నేతలు ప్రతిఆరోపణలు చేశారు. దీనిపై బాబు తెలుగుతమ్ముళ్ళను హెచ్చరిస్తూ వస్తున్నారు.తాజాగా బిజెపి శాసనసభ పక్షనేత విష్ణుకుమార్‌రాజు వైసీపీ శాసనసభపక్ష కార్యాలయంలో ప్రత్యక్షమై వైసీపీ నేతల సమక్షంలో ఇటీవల వైసిపిఎమ్మెల్యేలు తెదేపాలో చేరి మంత్రిపదవులు దక్కించుకొన్న నేతలు ఫిరాయింపు చట్టంపై పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. సోము వీర్రాజు, పురంధేశ్వరీ తెదేపాపై ఆరోపణలతో సీఎం బాబు చలించి ఇదేనా మిత్రధర్మం అని మంచికత్తని గొంతుకోసు కోలేమనే చందంగా బాబు బిజెపి రాష్ట్ర నేతల వ్యవహారంపై అసహనంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ప్రకటనతో ఇక బిజెపి,తెదేపాలు ఎవరికుంపటి వారిదేననే సంకేతాలు వెలువడ్డాయి.



ఆదివారం చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎపి సిఎం చంద్రబాబు

పోలియోను తరిమేద్దాం

సిఎం చంద్రబాబు

విజయవాడ సిటీ, జనవరి 28, ప్రభాతవార్త: రాష్ట్రాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దాలనే మహా సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏడాది పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆదివారం ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన సూర్యారాధన కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రంలో ముఖ్యమంత్రి చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లకు పోలియో చుక్కలు వేసేలా తల్లి దండ్రులంతా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా చేయడం తోపాటు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా తీసుకెళ్లాలంటే భవిష్యత్తుకు ఈ చిన్నారులే దిక్సూచిలా పనిచేస్తారన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు సూర్యారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

బైబుల్‌ను దగ్ధం చేసిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవులు నిరసన ప్రదర్శన




ఆదివారం ట్యాంక్‌బండ్‌పై గలఅంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు

హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 28, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలోని సింగోటం గ్రామంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పరిశుద్ధమైన బైబులును నడిరోడ్డుమీద దగ్ధం చేశారని ఆరోపిస్తూ అనేక మంది క్రైస్తవులు ఆదివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంతేకాకుండా కొద్ది సేపు రాస్తారోకో కూడా చేపట్టడం జరిగింది. ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ, అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటేడ్ క్రిస్టియన్ కౌన్సిల్ తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు డా.కె.విద్యాసాగర్, ఆనంద్‌గ్లోరి, కె.దయాకర్, సిఎ డానియేలుఅడమ్స్, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, జెరుషాలెం మత్తయ్య తదితరులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రోజురోజుకు క్రైస్తవులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయని, చర్చిలు ధ్వంసం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్ని దారుణాలు జరుగుతుంటే ముఖ్యమంత్రిగాని, ఇతర ప్రజాప్రతినిధులుగాని నోరు మెదపకపోవడం దారుణమన్నారు. బైబులను దగ్ధం చేసిన దుండగులను తక్షణమే పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిఎం క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్‌కు చెందిన కార్యకర్తలు దారుణాలకు పాల్పడుతుంటే ముఖ్యమంత్రి కెసిఆర్ తన కుమార్తెకు మంత్రి పదవి కోసం కేంద్రంపైన ఏలాంటి వత్తిడి తీసుకురావడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంశాఖ మంత్రికి వినతి పత్రాలు సమర్పిస్తామని. తక్షణమే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో క్రైస్తవ సంఘాల నాయకులు అబ్రహాం, నవీన్, వినయ్, సువర్ణ, సువర్ణప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధిచెందితేనే దేశాభివృద్ధి సాధ్యం

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: గ్రామాలను యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినపుడే దేశ ప్రజలు మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. ఆదివారం లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో నూతన పంచాయితీరాజ్ చట్ట సవరణపై అఖిలపక్షం నేతలతో విస్తృతస్థాయి చర్చా కార్యక్రమం జరిగింది. నగరంలోని హిమాయత్‌నగర్‌లో జరిగిన ఈ సమావేశంలో లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు పాండు రంగారావు, టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి, డాక్టర్ టివి రాంనర్సయ్య, తెలంగాణ లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్నారం నాగరాజు, ఆమ్ ఆద్మీపార్టీ నేత శ్రీనివాస్ తదిర నేతలు పాల్గొన్నారు. నూతనంగా సరవరణలతో వస్తున్న పంచాయితీరాజ్ చట్టంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. స్థానిక సంస్థలకు నిధులు, విధులు, అధికారాలు బదిలీ చేసి, అభివృద్ధిలో సామాన్యులకు వాటా వచ్చే విధంగా సంస్కరణలను ప్రభుత్వం తీసుకొని రావాలన్నారు. యువనేతలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో నూతన ఆవిష్కరణలు, చిన్నతరహా పరిశ్రమలు, ఔట్‌సోర్సింగ్ కేంద్రాలు రావాలని భావిస్తున్న తరుణంలో ఇంకా వెనక్కు వెళ్లే విధమైన చట్టాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు రాంమోహన్ రావు, గంగాధర్, టిడిపి నుంచి బుచ్చిలింగం, సోషల్ జస్టిస్ పార్టీనుంచి డా. టివి రామనర్సయ్య, ఆప్‌నుంచి ఆనంద్, ఎన్‌పిఐ నుంచి సయ్యద్ కమల్ అక్తర్, సామాజిక కార్యకర్త విష్ణు కిషోర్,యూత్ బెటర్ ఇండియా నుంచి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

87 వేల టన్నుల మిర్చి దిగుబడి




హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: రాష్ట్రంలో 87,220 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఖరీఫ్ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 68,414 హెక్టార్లలో ఎర్ర మిచ్చి సాగు చేసినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. కాగా తెలగాణ రాష్ట్రంలో ఎండు మిర్చిని మద్దతు ధరలకు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు. గత అనుభవాల దృష్ట్యా ప్రస్తుత మార్కెట్‌లో ఎండు మిర్చి కొనుగోళ్లలో సమస్యలు లేకుండా, రైతులు నష్టపోకుండా ఏర్పాట్లు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం మిర్చి క్వింటాలుకు 4,700 రూపాయల నుండి 9,600 రూపాయల వరకూ ధర పలుకుతోంది. ప్రధానంగా ఎండు మిర్చి ఎక్కువగా సాగయ్యే ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ తదితర ప్రాంతాల్లో కొనుగోళ్ల సక్రమంగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ధరలు రానప్పుడు నిల్వ ఉంచేలా అవసరమైన కోల్డ్ స్టోరేజీలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. రైతుల వద్ద ఉన్న మిర్చిలో కనీసం 50 శాతం నిల్వ ఉంచేలా చర్యలు చేపట్టారు. ఇందుకుగారె జాయింట్ కలెక్టరు ఛైర్మన్‌గా జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎండు మిర్చి కొనుగోళ్లపై సమీక్షించి తదనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు.

అక్రమ పత్తిని అరికట్టాలి: కాటన్ మిల్లర్స్ అసోసియేషన్

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ఎటువంటి పన్నులూ చెల్లించకుండా ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తున్న పత్తిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. మధ్య దళారులు పత్తిని తక్కువ ధరలకు కొనుగోలు చేసి పన్నులు, మార్కెట్ ఫీజులు చెల్లించకుండా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని అసోసియేషన్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈవిధంగా రాష్ట్రం నుండి ప్రతీ రోజూ వందలాది లారీల పత్తిని మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తరలిపోతోందని అంటున్నారు. ఇందువల్ల తెలంగాణలోని కాటన్ జిన్నింగ్ మిల్లులు, కార్మికులు నష్టపోతున్నారని చెప్పారి. అంతే కాకుండా రాష్ట్రంలో మార్కెట్‌లకు రావాల్సిన ఒక శాతం మార్కెట్ ఫీజు, 2.5 శాతం జిఎస్టీ ఆదాయాన్ని ప్రభుత్వం కోల్పోతోందని చెబుతు న్నారు. రాష్ట్రంలో ఆయిల్ మిల్లులు లేకపోవడం, ఇతర రాష్ట్రాల్లో గింజలకు 200 నుండి 300 రూపాయలవరకూ రేటు ఎక్కువగఉన్న కారణంగా ఇతర రాష్ట్రాలకు మధ్య దళారులు పత్తిని తరలిస్తున్నారని వివరించారు. తెలంగాణలో ప్రతీ ఏడాది 50 నుండి 60 లక్షల బేళ్ల ప్రాసెసింగ్ జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగా రాష్ట్రంలో ఒక కోటి బేళ్ల పత్తిని ప్రాసెసింగ్ చేసే సామర్థ్యం పెరిగిందన్నారు. అయితే దళారుల కారణంగా రాష్ట్రంలోని కాటన్ జిన్నింగ్ మిల్లులు తెచ్చిన అప్పులు కూడా తీర్చే పరిస్థితి లేకుండా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కెసిఆర్‌కు బిసిలు గుణపాఠం చెబుతారు

ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే హత్య, వీరేశంను అరెస్టు చేయాలి: విహెచ్



హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సారథ్యంలోని తెలంగాణ సర్కార్‌కు బిసిలు అందరు గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నల్గొండలో ఎదుగుతున్న బిసి నేత శ్రీనివాస్‌ను టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రోత్సాహంతోనే హత్య చేయించారని ఆరోపించారు. బొడ్డుపల్లి శ్రీనివాస్ అయ్యప్ప భక్తుడని గురుస్వామిని చంపిన పాపం ఊరికే పోదన్నారు. ఈ పాపం కెసిఆర్ కుటుంబంకు చుట్టుకుంటుందన్నారు. శ్రీనివాస్ హత్య కేసును సిబిఐకి అప్పగించాలని అప్పుడే నిజాలు బయటపడతాయన్నారు.వేముల వీరేశంను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేకు ఒక రూలు, నయాంకు ఒక రూలా అని ప్రశ్నించారు. బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యను ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎమ్మెల్యే గాదరి కిషోర్ అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కోమటిరెడ్డిని టిఆర్ఎస్‌లో చేరమని శ్రీనివాస్‌పై ఒత్తిడి తెచ్చారని ఆరోపిం చారు. వేముల వీరేశంను వెంటనే అరెస్టు చేయా లని డిమాండ్ చేశారు. టిపిసిసి నుంచి సరైన సమాచారం అందకపోవడం వల్లే దానం, రాపోలు ఆనంద బాస్కర్ గవర్నర్ ఎట్ హోమ్‌కు కార్యక్రమానికి వెళ్లారని తెలిపారు.